ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
హైదరాబాద్
24
గురువారం 24 ఆగస్టు 2017



బుధవారం గరిష్ఠ ఉష్ణోగ్రత 32.7 | కనిష్ఠం 23.8 | వర్షసూచన

'సెకండ్' చాన్స్

● నిర్ణీత గడువులోగా రిజిస్ట్రేషన్ చేయించుకుంటే చార్జిషీట్స్

సెకండ్‌హ్యాండ్ వాహనాలు కొనుగోలు చేసి ఓనర్‌షిప్ బదిలీ చేసుకోలేదా.. అయితే.. వీలైనంత తక్కువ సమయంలో వాహనం విక్రయించిన వారి నుంచి రిజిస్ట్రేషన్ చేయించుకోండి. ఒకవేళ ఇప్పటికిప్పుడు ట్రాన్స్‌ఫర్ చేసుకునే అవకాశం లేకపోతే కనీసం హైదరాబాద్ ట్రాఫిక్ ఈ-చలానా వెబ్‌సైట్‌లో వివరాలను నమోదు చేసుకోవచ్చని సిటీ ట్రాఫిక్ డీసీపీ ఏ.వి.రంగనాథ్ తెలిపారు.

వివరాలు 5 లో

హైదరాబాద్ కలెక్టర్‌గా యోగితారాణా చార్జి తీసుకొని సరిగ్గా వారం రోజులవుతోంది. ఈ వారం రోజులలో ఏర్పడిన అవగాహనతో పరిపాలనపై పట్టుసాధించడంతోపాటు అనుకున్న దిశలో అభివృద్ధి సాధించడానికి కలెక్టర్ నలుగురితో ఒక టీమ్‌ను తయారు చేసుకున్నారు. ఈ నలుగురికీ కలెక్టర్ కీలక విభాగాల పర్యవేక్షణ బాధ్యతలు అప్పజెప్పారు. ఈ నలుగురి వివరాలు...

కష్ట చతుష్టయం

- ఐసీడీఎస్- డిప్యూటీ కలెక్టర్ రాధికారమణి
- వైద్యశాఖ- డిప్యూటీ కలెక్టర్, ఎస్టేట్ అధికారి నిఖిల
- విద్య - డిప్యూటీ కలెక్టర్ సరళావందనం
- ప్రజావాణి -డిప్యూటీ కలెక్టర్ శ్రీవత్సకోట

వేగం, అంకితభావం ఆశించే కలెక్టర్ ఎవరి ఊహకూ అందనంత వేగంగా తీసుకొంటున్న నిర్ణయాలతో హైదరాబాద్ కలెక్టరేట్‌కు , జిల్లా ప్రజలకు మంచి రోజులు వచ్చినట్లే...!

వివరాలు 2 లో

లైఫ్ is బ్యూటిఫుల్

హైదరాబాద్‌లో కుక్కల సంఖ్యను నియంత్రించేందుకు యానిమల్ బర్త్‌కంట్రోల్ (కుటుంబ నియంత్రణ) ఆపరేషన్లు చేయిస్తామంటున్నారు బ్లూక్రాస్ సంస్థ నిర్వాహకురాలు అక్కినేని అమల. జూబ్లీహిల్స్‌లోని తమ కార్యాలయంలో స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు , జీహెచ్‌ఎంసీ వెటర్నరీ అధికారులతో కలిసి మాట్లాడారు.

వివరాలు 23 లో

కిషోర్ 'పాయింట్'

ప్రధాని కార్యాలయం (పీఎంఓ) నుంచి వచ్చిన ఆహ్వానాన్ని పురస్కరించుకొని వాటర్‌బోర్డు ఎండీ దానకిషోర్ బుధవారం ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. మురుగునీటి పారుదల వ్యవస్థను మెరుగుపరిచేందుకు అమలు చేస్తున్న విధానాలను వివరించాల్సిందిగా పీఎంఓ ఇంతకు ముందు ఆయనను కోరింది. ప్రతిష్ఠాత్మక స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా మురుగునీటి పారుదల వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు వాటర్‌బోర్డు చేసిన ప్రయోగాలను ఆయన ఈరోజు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించనున్నారు.

వివరాలు 5 లో

ప్రక్షాళన

ఒకేసారి 23మందిని బదిలీ చేస్తూ సైబరాబాద్ కమిషనర్ నిర్ణయం తీసుకున్నారు. 11మంది ఇన్‌స్పెక్టర్లు, 12మంది ఎస్సైలను బదిలీచేస్తూ సీపీ శాండిల్య ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీల్లో కమిషనర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వారే అధికంగా ఉండడం విశేషం.

వివరాలు 11 లో

ఫిక్స్‌డ్ రేట్స్

సిటీనెట్‌వర్క్

కార్పొరేటర్ - 17

ఎల్‌బీనగర్, మలక్‌పేట, అంబర్‌పేట నియోజకవర్గాలలో కొందరు కార్పొరేటర్లపై వచ్చిన, వస్తున్న ఫిర్యాదులపై 'ఆంధ్రజ్యోతి' బృందం చేసిన అధ్యయనంలో దిగ్భ్రాంతికరమైన వాస్తవాలు వెలుగుచూశాయి. మిగతా నియోజకవర్గాలన్నీ ఒక ఎత్తయితే.. ఎల్‌బీనగర్‌లో కొందరు కార్పొరేటర్ల ధోరణి అన్ని లిమిట్స్ దాటిపోయింది. సాధారణ పౌరుల నుంచి వసూళ్ల పర్వంలో మిగతా వారికంటే ఒకడుగు ముందు వేశారు కొందరు ప్రజాప్రతినిధులు. ప్రజలు చేసుకునే పనులకు 'ఫిక్స్‌డ్ రేట్లు' కట్టి వసూలు చేసే క్రమంలో రౌడీయిజం చేయడానికి కూడా వెనకాడడంలేదు. ఇక్కడ జరిగిన ఘన కార్యాలలో కొన్ని

- క్రిమినల్ కేసుల్లో ఇరుక్కున్న కార్పొరేటర్
- లీడర్ పుట్టినరోజు పేరుతో ఒకరి కలెక్షన్స్
- విద్యాలయాలే ఒక కార్పొరేటర్‌కు ఆదాయ వనరు
- సీసీ కెమెరాల పేరుతో ఒకరి ఫ్రాడ్
- వాటా ముట్టేదాకా గొడవలు..

ఆ తర్వాత సైలెంట్..మరొకరి స్టైల్

వివరాలు 4 లో

ఆరోగ్య హైదరాబాద్‌గా తీర్చిదిద్దాలి

• ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు వందశాతం జరిపించాలి • సెప్టెంబర్ నుంచి పాఠశాలల్లో విద్యార్థులకు కంటిపరీక్షలు • వైద్య, ఆరోగ్యశాఖ అధికారుల సమావేశంలో కలెక్టర్ యోగితారాణా

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : ఆరోగ్యరంగంలో హైదరాబాద్‌ను నంబర్‌వన్‌గా నిలిపేలా జిల్లా అధికారయంత్రాంగం సమష్టిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ యోగితారాణా వైద్యాధికారులకు సూచించారు. వైద్య, ఆరోగ్యశాఖ కార్యక్రమాలపై బుధవారం జాయింట్ కలెక్టర్ ప్రశాంతితో కలిసి వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను వందశాతం జరిగేలా ఎన్.పీ.హెచ్.వోల వారిగా కార్యచరణ రూపొందించాలని జిల్లావైద్య, ఆరోగ్యశాఖాధికారులను ఆదేశించారు. ఇందుకు వైద్యాధికారుల స్థాయినుంచి ఏఎన్ఎంల వరకు అందరు పనిచేయాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు బాగా పెంచాలని అప్పుడే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టి కేసీఆర్ కిట్ ప్రయోజనాలు పేద మహిళలకు చేరుతాయన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగితే మాతాశిశు మరణాలు తగ్గి మదర్‌చైల్డ్ సంరక్షణ మెరుగుపడుతుందన్నారు. ఎస్.పి.హెచ్‌ఓలు, సీహెచ్‌సీ, పీహెచ్‌సీల వారిగా ఈడీడీ (ఎక్స్పెక్టెడ్ డేట్ ఆఫ్ డెలవరీ) క్యాలెండర్‌ను రాబోయే 15 రోజులకు తయారు చేయాలని ఆదేశించారు. ఈ క్యాలెండర్ వలన గర్భిణుల వివరాలు ట్రాక్ చేయవచ్చని, ఆ వివరాలతో సంబంధిత మహిళల ఆరోగ్యాన్ని గర్భం దాల్చినప్పటి నుంచి ప్రసవం వరకు పర్యవేక్షించవచ్చన్నారు. ఏ ఆస్పత్రిలో ఏ రోజు ఎన్ని ప్రసవాలు జరుగుతాయి, అందులో గల వసతులేమిటి, ప్రసవాలు అధిక సంఖ్యలో జరిగితే ఆస్పత్రిలో సౌకర్యాలు సరిపోతాయా లేదా అదనపు సిబ్బంది అవసరమా అన్న అంశాలు ముందుగానే ప్లాన్ చేసుకుని డెలివరీలు నిర్వహించేందుకు అవకాశం ఉంటుందన్నారు. సిజేరియన్లు తగ్గించేందుకు కూడా అవకాశం ఉంటుందన్నారు. ఆస్పత్రుల్లో ఈడీడీని తయారు చేసుకునే విధానాన్ని అధికారులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్‌తో వివరించారు.

ప్రభుత్వ బడుల్లో కంటి పరీక్షలు నిర్వహించకపోవడంపై విస్మయం

ప్రభుత్వం పాఠశాలల్లో గత ఆరె నెలల్లో ఒకసారి కూడా కంటి పరీక్షలు నిర్వహించకపోవడంపై కలెక్టర్ విస్మయం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ నుంచి పాఠశాలల విద్యార్థులకు కంటిపరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన కార్యచరణ తయారు చేయాలని జిల్లా అంధత్వ నివారణ అధికారిని ఆదేశించారు. జిల్లా క్షయ నివారణ కార్యక్రమాలను రివ్యూచేస్తూ టీబీవ్యాధిని గుర్తించే కేసులు అధికంగా పెరగాలని, ఇందుకు అవసరమైన అవగాహనను క్షేత్రస్థాయిలో కలిగించాలన్నారు. అశావర్కర్లతో కార్యక్రమాలు నిర్వహించాలని, ట్రైనింగ్ మాడ్యూల్లను రూపొందించి శిక్షణనివ్వాలని ఎస్టేట్ ఆఫీసర్ నిఖిలకు సూచించారు. వైద్య, ఆరోగ్యశాఖ కార్యక్రమాలు పర్యవేక్షించేందుకు సికింద్రాబాద్ ఎస్టేట్ అధికారి నిఖిలను నియమించినట్లు ఇకపై మెడికల్ అండ్ హెల్త్‌లోని విభాగాల పనితీరును మానిటర్ చేస్తూ సూచనలిస్తారని తెలిపారు. సమావేశంలో డీఎంఅండ్‌హెచ్‌ఓ డా.పద్మజ, డీసీహెచ్‌ఎస్ డా.సుజాత, డీఐఓ డా. జయమాల, జిల్లా అంధత్వ నివారణాధికారి డా.రవీందర్‌గౌడ్, క్షయ నివారణాధికారి డా.విజయ్‌కుమార్, డా.శ్రీధర్‌లు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో వైద్యాధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ యోగితారాణా, జేసీ ప్రశాంతి

యోగితా మార్క్..

• ప్రక్షాళన షురూ చేసిన కలెక్టర్

కలెక్టర్ యోగితా పాలనపై పట్టు సాధించడానికి తనదైన వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. అధికారుల అలసత్వాన్ని, వారి అవినీతిని కట్టడి చేసేందుకు ప్రణాళిక రచించారు. ఎంపిక చేసిన కొన్ని ముఖ్యమైన శాఖల బాధ్యతలు డిప్యూటీ కలెక్టర్లకు అప్పగించారు. ప్రజావాణి, ఐసీడీఎస్, హెల్త్ డిపార్ట్‌మెంట్లలో అసలు ఏం జరుగుతోంది? అధికారులు ఎలా పనిచేస్తున్నారు? అవినీతి ఏస్థాయిలో ఉంది? అధికారులు కార్యాలయాలకు వస్తున్నారా? లేదా? వారు వాళ్లకు నిర్దేశించిన టార్గెట్ పూర్తి చేస్తున్నారా? ప్రజా సమస్యలను పెండింగ్‌లో పెట్టి నాన్చుతున్నారా? తదితర వివరాలపై డిప్యూటీ కలెక్టర్లు వివరాలు సేకరిస్తారు. ఎప్పటికప్పుడు ఆ శాఖల పనితీరుపై కలెక్టర్‌కు సమాచారం అందిస్తారు. ఇన్నాళ్లు ఆ శాఖల పనితీరును పట్టించుకునే వారు కరువవడంతో వారిపై ఎన్నో ఆరోపణలు వచ్చాయి. కలెక్టర్ నిర్ణయం అధికారుల్లో మార్పు తీసుకురానుంది.

అడిగేవారు లేక ఆటలు..

తమను అడిగేవారు లేరని అధికారులు ఇన్నాళ్లు వారి ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. తమకు నచ్చిన సమయాల్లో కార్యాలయాలకు వచ్చేవారు. కొన్ని సమయాల్లో అధికారులు అందుబాటులో లేక ప్రజలు నానా అవస్థలు పడేవారు. ఐసీడీఎస్ పథకం అమలులో అవినీతి జరుగుతుందని విమర్శలున్నాయి. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలు తినే బాలామృతం పక్కదారి పడుతుండటం.. చిన్నారులకు సరైన వైద్య పరీక్షలు చేయకపోవడం.. వారి సంక్షేమాన్ని అధికారులు గాలికొదిలేయటం.. మహిళా ఉద్యోగినులపై వేధింపులు తదితర అంశాలను పట్టించుకునే వారే కరువయ్యారు. ఇలాంటి పరిస్థితుల్లో పూర్తిగా మార్పు తీసుకురావటానికి, పరిపాలన సజావుగా జరిగేందుకు కలెక్టర్ ఐసీడీఎస్ బాధ్యతను డిప్యూటీ కలెక్టర్ రాధికా రమణికి అప్పగించారు. జిల్లా వైద్య శాఖలో కొంతమంది అధికారులు యథేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్నారు. ఆసుపత్రుల్లో సమయానికి వైద్యులు అందుబాటులో ఉండటం లేదు. పరికరాల కొనుగోళ్లలో అవకతవకలకు పాల్పడ్డారనే ఆరోపణలున్నాయి. ఉద్యోగ భర్తీ ప్రక్రియ పేరుతో నిరుద్యోగుల నుంచి డబ్బులు దండుకుంటున్నారని కొంతమంది బాధితులు కలెక్టరేట్ అధికారులకు ఫిర్యాదులు చేశారు. వైద్య శాఖపై పర్యవేక్షణ కోసం డిప్యూటీ కలెక్టర్ ఎస్టేట్ అధికారి నిఖిలను నియమించారు. విద్యాశాఖలో కూడా అధికారుల పరిస్థితి అంతే ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించడంలో విఫలమయ్యారు. డీఈవో రమేష్ ఉత్తమ పనితీరు కనబరుస్తున్నా.. అనుకున్న లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. సంఘాల అండ ఉందని కొంత మంది అధికారులు కార్యాలయాలకు కూడా రాని పరిస్థితి దాపురించింది. ఈ పరిస్థితి మార్చేందుకు డిప్యూటీ కలెక్టర్ సరళా వందనంను కలెక్టర్ ఎంచుకున్నారు.

ప్రజావాణిని నిర్లక్ష్యం చేస్తే అంతే సంగతులు..

ప్రజల వాణి వినని అధికారులపై చర్యలు తీసుకునేందుకు కలెక్టర్ సిద్ధమయ్యారు. అందులో భాగంగానే ప్రజావాణి బాధ్యతను కూడా డిప్యూటీ కలెక్టర్, స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ శ్రీ వత్సకోటకు అప్పగించారు. దూర ప్రాంతాల నుంచి తమ సమస్యలు చెప్పుకోవడానికి కార్యాలయాలకు వస్తే కనీసం వారిని పట్టించుకున్న దాఖలాలు ఉండటం లేదు. ప్రజావాణి దరఖాస్తులను పట్టించుకోవడం లేదు. పెండింగ్ దరఖాస్తులు పేరుకుపోతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజావాణి పూర్తిబాధ్యతను ఇక నుంచి డిప్యూటీ కలెక్టర్ శ్రీవాత్స చూసుకుంటారని కలెక్టర్ యోగితా ప్రకటించారు.

ఆచితూచి ఎంచుకున్న కలెక్టర్

ఎలాంటి అవినీతి ఆరోపణలు లేని అధికారుల ను కలెక్టర్ ఎంచుకున్నారు. తమపని తాము చేసుకుపోయే అధికారులకు పలు శాఖల బాధ్యతలు అప్పగించడంలో కలెక్టర్ యోగితా మార్క్ కనిపించింది. విధి నిర్వహణలో నిక్కచ్చిగా ఉండే శ్రీవత్సకోట, రాధికారమణి, సరళావందనం తదితర అధికారులకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించడం ఆమె ఆలోచనకు అద్దం పడుతోంది.

DHFL దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
శాఖ కార్యాలయం: V C ప్లాజా, 1వ అంతస్తు, టీటీ కార్యాలయం ఎదురుగా, బషీర్‌బాగ్, హైదరాబాద్-29

సవరణ

22.08.2017న ప్రచురితమైన ప్రకటనలో మూడవ పేరాలో ఆస్తి మరియు ఇతర వివరములను దిగువ విధంగా చదువుకొనగలరు. "దిగువ ఆస్తితో జరిపే ఏ వ్యవహారమైనా పైన ఇందులో తెలిపిన విధంగా 04.08.2015 నాటికి చెల్లించాల్సిన బకాయి మొత్తం రూ. 11,98,88,714/- (రూపాయలు పదకొండు కోట్ల తొంభై ఎనిమిది లక్షల ఎనభై ఎనిమిది వేల ఏడు వందల పద్నాలుగు మాత్రమే)లను లోన్ అకౌంట్ కోడ్ నం. 0000242లో పూర్తి బకాయి తిరిగి చెల్లింపు తేది వరకు, 04.08.2015 నుండి దానిపై తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులతో దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (DHFL)కు చెల్లించుటకు వారి చార్జీకి లోబడి ఉంటాయి".

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్
చీమకుర్తి బ్రాంచి: 7-319, మెయిన్ రోడ్, చీమకుర్తి - 523 226.
ఫోన్: 08592273455. ఈ-మెయిల్: iob2339br@iob.in

డిమాండ్ నోటీసు

1. ది సెక్యూరిటీ (ఇంటరెస్ట్) ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్సు, 2002 (రూల్సు)లోని రూలు 3(1)తో చదివే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (సర్ఫేసి యాక్ట్)లోని సెక్షన్ 13(2) ప్రకారం.
2. దిగువ సంతకందారు అయిన ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి గారు సర్ఫేసి యాక్ట్ ప్రకారం మరియు సదరు రూల్సులో రూల్ 3తో చదివే సెక్షన్ 13(12) ప్రకారం లభించిన అధికారాలు వినియోగిస్తూ సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(2) ప్రకారం దిగువ ఋణగ్రహీతలు/ తనఖాదారులు / హామీదారులను నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా దిగువ తెలిపిన వివరాల ప్రకారం నోటీసులో తెలిపిన బకాయిలు చెల్లించమని కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేసినారు. (అప్పటి నుండి ఋణగ్రహీతలు అని పిలువబడెను). సదరు నోటీసును తపాలావారు బట్వాడా చేయలేకపోయినారు. అందుకే తిరిగి వచ్చినది. ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారులు సరిగా అక్నాలెడ్జ్‌మెంట్ పంపలేదు. అందుచే ఎంతో జాగ్రత్తగా ఈప్రచురణ ద్వారా డిమాండ్ నోటీసు ప్రకటించినారు. సదరు యాక్ట్ ప్రకారం దిగువ సంతకందారు ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారులు ఆఖరి సారి తెలిపిన చిరునామా పరిసరాలలో సదరు నోటీసు అతికించినారు. సదరు నోటీసు కాపీలను కావలసిన ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారులు అన్ని పనిదినములలో, గంటలలో దిగువ సంతకందారు వద్ద వారి కార్యాలయంలో స్వీకరించవచ్చును.
3. పై కారణంగా మరొక్కసారి ఇందుమూలంగా సదరు ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారులు, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ వారికి ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా బకాయిలు చెల్లించవలసినదిగా కోరుతూ ఈ నోటీసు జారీచేయబడినది. లోను మరియు ఇతర పత్రాలు చెల్లించవలసిన /తెలిపిన సొమ్ములు అంగీకరించిన కాంట్రాక్ట్ రేటు & కాల పరిమితి ప్రకారం, చెల్లించవలసిన తేది నుండి పూర్తి చెల్లింపు వరకు అయిన వడ్డీ మొదలవి అన్నిటితో సహా వివరాలు దిగువ తెలపబడినవి, బకాయి చెల్లించుటకు ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్‌కు తనఖా/తాకట్టు ఉంచిన ఆస్తుల వివరాలు దిగువ విధంగా ఉన్నవి.

క్ర సం.	ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా	15-06-2017 నాటికి బకాయి* మొత్తం	డిమాండ్ నోటీసు తేది
1	మెస్సర్స్ శరణ్య మినరల్స్ ఎక్స్‌పోర్ట్స్ & ఇంపోర్ట్స్, సర్వే నం. 230/2, ఉప్పలపాడు గ్రామం, పొదిలి మండలం, ప్రకాశం (జిల్లా) 523 240. కార్పొరేట్ కార్యాలయం: నమోదిత కార్యాలయం: మెస్సర్స్ శరణ్య మినరల్స్ ఎక్స్‌పోర్ట్స్ & ఇంపోర్ట్స్, 19-26/బి, వివేకానంద నగర్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ - 500036. దీని భాగస్వాములచే ప్రాతినిధ్యం వహించబడుతుంది. 1) శ్రీ ఇరిగినేని వెంకట కృష్ణ, (మేనేజింగ్ పార్టనర్) తండ్రి వెంకట నరసయ్య, ఇంటి నం. 7-99/ఎ, మైనంపాడు గ్రామం & పోస్ట్, సంతనూతలపాడు మండలం, ప్రకాశంజిల్లా,పిన్ నం. 523225. 2) శ్రీమతి ఇరిగినేని సుజాత, (భాగస్వామి & తనఖాదారు) భర్త వెంకట కృష్ణ, 19-26/బి, వి.వి నగర్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ - 500036. 3) శ్రీమతి పెంట్ల అనిత, (భాగస్వామి & హామీదారు) భర్త కిరణ్ కుమార్, ప్లాట్-బి, నం. 540, ఫ్లాట్ నం. 403, శ్రీ లక్ష్మీ బాలాజీ టవర్స్, 6వ ఫేజ్, కె.పి.హెచ్.బి. కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్ - 500072, నివాసులు. 4) శ్రీ శ్రీ ఇరిగినేని వెంకట నరసయ్య, (హామీదారు & తనఖాదారు) తండ్రి లక్ష్మీ నరసయ్య, ఇంటి నం. 7-99ఎ, మైనంపాడు గ్రామం & పోస్ట్, సంతనూతలపాడు మండలం 523225.	రూ. 1,21,76,866/- (రూపాయలు ఒక కోటి ఇరవై ఒక్క లక్షల డెబ్బై ఆరు వేల ఎనిమిది వందల అరవై ఆరు మాత్రమే)	21.06.2017

సెక్యూర్డ్ ఆస్తుల వివరణ

మార్ట్‌గేజ్ ప్రాపర్టీ: దిగువ 3 ఆస్తులు నమోదిత మెమోరాండం ద్వారా దిగువ విధంగా టైటిల్ డీడ్స్ డిపాజిట్ చేయబడినవి.
1. శ్రీమతి ఇరిగినేని సుజాత పేరునగల 1160 చ॥ అ॥లు లేదా 115.42 చ॥ గజాల మొత్తం విస్తీర్ణంకు పట్టా నం. 3066, సర్వే నం. 27, డోర్ నం. 39-1-1/62, కమ్మపాలెం ఎక్స్‌టెన్షన్, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్‌లోని నివాస ఆస్తి. సరిహద్దులు: తూర్పు: ఈ దిశలో 15.6 అడుగులలో బజార్, దక్షిణం: ఈ దిశలో 78.6 అడుగులలో బజార్, పడమర: ఈ దిశలో 14.6 అడుగులలో బొల్లినేని రామయ్య గారి స్థలం, ఉత్తరం: ఈ దిశలో 78.6 అడుగులలో ముప్పా రత్తయ్య మరియు ధనలక్ష్మి గార్ల ఆస్తి.
2. శ్రీ ఇరిగినేని వెంకట నరసయ్య పేరునగల పొదిలి మండలం, ఉప్పలపాడు పంచాయితీ ఏరియా, ఉప్పలపాడు గ్రామంలో సర్వే నం. 230/2లోని ఎ॥ 2.73 లేదా 1.092 హెక్టార్ల విస్తీర్ణ భూమి యావత్తు. సరిహద్దులు: తూర్పు: బుచ్చి రామిరెడ్డి గారి స్థలం, దక్షిణం: బుచ్చి యలమంద గారి స్థలం, పడమర: ఉప్పపాడు నుండి పాన్నూరు రోడ్, ఉత్తరం: కుమ్మరి కుంట.
3. శ్రీమతి ఇరిగినేని సుజాత పేరునగల ప్రకాశం జిల్లా, అమ్మనబ్రోలు గ్రామం మరియు పంచాయితీ ఏరియా, సర్వే నం. 1015/2లో విస్తీర్ణం 10.45 ఎకరాలలో గల 1.94 ఎకరంలో 1 ఎకరం వ్యవసాయ భూమి యావత్తు. సరిహద్దులు: తూర్పు: ఎద్దూరి సాల్మన్ గారికి చెందిన స్థలం, దక్షిణం: ఉప్పం రంగారావు గారికి చెందిన స్థలం, పడమర: అమ్మకందారు యొక్క మిగిలిన స్థలం, ఉత్తరం: జాగర్లమూడి వెంకట రావు గారికి చెందిన స్థలం.
4) మెస్సర్స్ శరణ్య మినరల్స్ ఎక్స్‌పోర్ట్స్ అండ్ ఇంపోర్ట్స్‌కు చెందిన మెషనరీ మరియు స్టాక్ తనఖా.

*పైన తెలిపిన తేదీ నుండి పూర్తి చెల్లింపు తేదీ వరకు తదుపరి వడ్డీ అంగీకరించిన కాంట్రాక్టు రేట్లు/రెస్ట్‌లు ప్రకారం చెల్లించవలసినది.
4. ఒక వేళ, ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారులు ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ వారికి పైన తెలిపిన విధంగా బకాయిలు చెల్లించని యెడల ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు వారు సర్ఫేసి యాక్ట్‌లోని సెక్షన్ 13(4) ప్రకారం సదరు సెక్యూర్డు ఆస్తులపై చర్యలు తీసుకొందురు. దీనికి అగు ఖర్చులు & పరిణామాలకు, ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారులు బాధ్యులు.
5. ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారులు సెక్యూర్డు ఆస్తుల విమోచనమునకు గల కాలపరిమితి గురించి సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)సందలి నిబంధనలపై శ్రద్ధ వహించవలెను.
6. మీరు సర్ఫేసి యాక్ట్ ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతర పద్ధతులలో గాని ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ వారి అనుమతి లేకుండా బదిలీ చేయుటకు హక్కు లేదు. ఎవరైనా అట్లు చేయుట విఫలమైనచో సదరు వ్యక్తులకు సదరు యాక్ట్‌లోని సెక్షన్ 29 ప్రకారం జైలు మరియు జరిమానా శిక్షలు విధించెదరు.

తేది: 24-08-017
ప్రదేశం: చీమకుర్తి

సం/-, అధీకృత అధికారి
ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్

హైదరాబాద్ మహా నగర పాలక సంస్థ

NIT నం.	పని పేరు	అంచనా మొత్తం/ ECV	బిడ్ స్వీకరణకు ప్రారంభ తేదీ/ చివరి తేదీ & సమయం	అధికారి పేరు & చిరునామా, సెల్ నం.
31/SE(H) GHMC/ 2017-18	రూ.310.00 లక్షల నుండి రూ.17438.40 లక్షల వ్యయంగల హౌసింగ్ పనుల కోసం Sft. (స్క్వేర్ ఫీట్) రేట్ ప్రాతిపదికన మరియు ఇన్‌ఫ్రా పనుల కోసం ఐటం రేట్ ప్రాతిపదికన కన్వెన్షనల్ RCC ఫ్రేమ్డ్ స్ట్రక్చర్ లేదా ఏదేని ప్రూవెన్ టెక్నాలజీతో 12 ప్రాంతాలలో 2BHK హౌసింగ్ నిర్మాణం & ఇన్‌ఫ్రా పనులు, వగైరా.	83707.00 లక్షలు	24.08.17న సా.4.00 గం./ 12.09.17న మ.3.30 గం.	S.E.(H) GHMC సెల్ నం.9963333741
GHMC/KC/E/01/28 /2017-18	CC రోడ్లు వేయుట, ప్రస్తుతమున్న ఓపెన్ డ్రైయిన్‌పై రోడ్ క్రాసింగ్ RCC స్లాబ్ కల్వర్ట్ నిర్మించుట (9 పనులు), వగైరా	208.00 లక్షలు	26.08.17న మ.3.00 గం./ 06.09.17న మ.3.00 గం.	E.E.-Kapra.Div.No.1 సెల్ నం.9989094468
22/EE/GHMC/DIV-21 /WZ/2017-18	CC రోడ్లు, UGD పైప్ లైన్లు & BT రోడ్, వగైరా	109.95 లక్షలు	28.08.17న ఉ.10.00 గం./ 05.05.17న సా.4.00 గం.	E.E.Div-21. GHMC.WZ ఫోన్ నం.040-23033163
19/EE/Cir.No.18/CZ/ /GHMC/2017-18	GHMC పార్క్‌కు మరమ్మతులు, JCB నియోగించుట, వెట్ మిక్స్ సరఫరా, MS గ్రిల్స్ ఏర్పాటు చేయుట, కమ్యూనిటీ హాల్ మిగిలిన పని, CC రోడ్ వేయుట వగైరా.	51.10 లక్షలు	24.08.17న ఉ.10.00 గం./ 31.08.17న మ.2.45 గం.	E.E.Cir.No.18/CZ/ సెల్ నం.9989930363
37/EE/Div.19(10C) /CZ/GHMC/2017-18	మొక్కలు ఏర్పాటు చేయుటకు విశాల భాగానికి చైన్ లింక్ మెష్ ఫెన్సింగ్ ఏర్పాటు మరియు మిగిలిన పని, వగైరా.	36.32 లక్షలు	24.08.17న మ.12.00 గం./ 06.09.17న సా.4.00 గం.	E.E.Div.19(10C) CZ GHMC
36/EE/Div.5A/SZ /GHMC/2017-18	CC రోడ్ వేయు పనులు, వగైరా.	34.86 లక్షలు	24.08.17న సా.4.00 గం./ 05.05.17న మ.2.00 గం.	E.E.Div.5A/SZ. సెల్ నం.9849906775
36/EE-14/GHMC/ DB/2017-18(3rd Call)	GHMC డివిజన్ 14 క్రింద వినాయక చవితి దృష్ట్యా ఒక నెల కాలానికి రోడ్లపై గుంతలు 64-దత్తాత్రేయనగర్, 63-మంగళ్‌హాట్ కొరకు DCM నియామకం మరియు 77 జాంబాగ్‌లో బిటుమెన్ రోడ్ల రీకార్పెటింగ్, వగైరా.	11.43 లక్షలు	24.08.17న ఉ.10.00 గం./ 28.08.17న మ.1.30 గం.	E.E.Div.14,GHMC ఫోన్ నం.04024740213
17/Cir.16/(.Div-9B) /GHMC/2017-18	డివిజన్ 16, CZ, GHMCలో ట్యాంక్ సరఫరా మరియు అమర్చుట, PVC పైప్‌లైన్ ఏర్పాటు చేయుట వగైరా.	4.70 లక్షలు	24.08.17న మ.2.00 గం./ 28.08.17న మ.3.00 గం.	E.E.Cir.16(Divn.9B,) సెల్ నం.9989930620
15/EE/DB/Circle.No.26 /GHMC/2017-16	బక్రీద్ పండుగ ఏర్పాట్లను ఏర్పరుచుట, వగైరా	2.23 లక్షలు	24.08.17న మ.1.00 గం./ 29.08.17న సా.4.00 గం.	E.E.-Gajularamaram Circle. No.26/GHMC

తదుపరి వివరాల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @-https://www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును

R.O.No.151/CPRO/GHMC/2017-18 24x7 జిహెచ్‌ఎంసి సేవల కొరకు 040-21111111కు కాల్ చేయండి. కమిషనర్

జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన గుండా విజయ్‌కుమార్ వ్యాపారి. జూన్ 16న హైదరాబాద్‌కు వస్తుండగా కారు ప్రమాదానికి గురయ్యారు. తలకు బలమైన గాయాలయ్యాయి. బంధువులు నగరంలోని ఓ కార్పొరేట్ ఆస్పత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో వైద్యులు బ్రెయిన్‌డెడ్‌గా ప్రకటించారు. గతంలో ఆయన ఓ సందర్భంలో అవయదానం చేస్తానని కుటుంబ సభ్యులకు చెప్పారు. దీంతో వారు అవయవాలు దానం చేయడానికి అంగీకరించారు. వైద్యులు రెండు మూత్రపిండాలు, కాలేయాన్ని సేకరించి ఇద్దరు బాధితులకు ప్రాణం పోశారు.

అవయవ దాతా..

నమో.. నమః

- చీకటి జీవితాల్లో వెలుగులు నింపుతున్న దాతలు
- మరణించినా.. జీవించే ఉంటున్న కొందరు
- బ్రెయిన్‌డెడ్ మరణాల్లో ఇలాంటి కేసులు
- ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న జీవన్‌దాన్
- ఇప్పటి వరకు 372 మంది నుంచి 1529 అవయవాల సేకరణ

ఏటా అవయవాల దానం కోసం ఎదురుచూస్తున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. మూత్రపిండాలు, కాలేయం కోసం ఎక్కువ మంది బాధితులు ఎదురు చూస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రం (2013)లో జీవన్‌దాన్ (మరణాంతరం అవయవ మార్పిడి) కార్యక్రమాన్ని అప్పటి ప్రభుత్వం చేపట్టింది. కొన్ని సంవత్సరాలుగా జీవన్‌దాన్‌లో ఎంతో మంది రోగులు అవయవాల కోసం తమ పేర్లను నమోదు చేసుకుంటున్నారు. నిమ్స్, గాంధీ, ఉస్మానియాతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని మరో 21కి పైగా ఆస్పత్రులు జీవన్‌దాన్‌లో నమోదై ఉన్నాయి.

మరణానంతరం అవయవ మార్పిడి..

ప్రపంచ వ్యాప్తంగా కాలేయం, మూత్రపిండాలు, గుండె, తదితర వ్యాధులతో బాధపడుతున్నవారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఆహారపు అలవాట్లు, ఇతర కారణాలతో ఆయా అవయవాలు పూర్తిగా దెబ్బతింటున్నాయి. అవయవాలను మార్పిడి చేస్తే జీవన ప్రమాణాన్ని మరికొన్ని రోజులు పెంచవచ్చు. దేశంలో కొంత కాలం నుంచి అవయవ మార్పిడి జరుగుతోంది. అవయవ మార్పిడిపై ప్రజల్లో అవగాహన లేక చాలా మంది వ్యాధిగ్రస్తులు అవయవ మార్పిడి కోసం ఎదురుచూస్తున్నారు. కొంత మందికి అవయవమార్పిడి ఒక కలగానే మిగిలిపోతోంది. అవయవాలు దొరకక పోవడమే ప్రధాన అడ్డంకిగా మారుతోంది. విదేశాలతో పోల్చుకుంటే మన దేశంలో అవగాహన చాలా తక్కువ. అవయవ మార్పిడి చేయాలంటే బ్రెయిన్‌డెడ్ అయిన వారి నుంచి కుటుంబ సభ్యుల అనుమతి, నిబంధనల ప్రకారం అవయవాలు సేకరించవచ్చు.

జీవన్ దాన్ ఫోన్ నెం.
040-23489494
www.jeevandan.gov.in

అవయవాలు ఇలా సేకరిస్తారు..

బ్రెయిన్‌డెత్ రోగి నుంచి అవయవాలు తీసిన తర్వాత వాటి నాణ్యతను, వాటి స్థితిని నిపుణులైన వైద్యులు పరిశీలిస్తారు. వాటిని నిబంధనల ప్రకారం జాగ్రత్త పరిచి వెంటనే ఆయా ఆస్పత్రులకు తరలిస్తారు. కొన్ని సందర్భాల్లో గ్రీన్ ఛానల్ కూడా ఏర్పాటు చేస్తారు. గుండె, ఊపిరితిత్తులు 4 నుంచి 6 గంటలు, కాలేయం 12 నుంచి 20 గంటలు, మూత్రపిండాలు 48 గంటలు, క్లోమ గ్రంధి 12 నుంచి 24 గంటల మధ్య సమయం ఉంటుంది. ఆ సమయంలోనే ఆస్పత్రికి తరలించి అమర్చాలి.

బ్రెయిన్‌డెడ్ అనగా..

ప్రమాదాల్లో తలకు బలమైన గాయాలు తగలడం, ఆరోగ్యవంతులైన వారు అకస్మాత్తుగా అనారోగ్యానికి గురవడం, బతకడానికి అవకాశం లేని పరిస్థితుల్లో అవయవాలు దానం చేయవచ్చు. 1986 కన్నా ముందు వరకు ఒక వ్యక్తి ఊపిరితిత్తులు, గుండె పని చేయడం ఆగిపోయినప్పుడే మాత్రమే వారి మరణాన్ని ధ్రువీకరించేవారు. తర్వాత క్రమంలో పరిస్థితుల్లో మార్పులు వచ్చాయి. రోగి నాడీ వ్యవస్థకు ప్రమాదం ఏర్పడి మెదడు పని తీరు ఆగిపోతే వారిని బ్రెయిన్‌డెడ్‌గా ప్రకటిస్తారు. రోగికి ఎట్టిపరిస్థితుల్లోనైనా మరణం తప్పనిసరి బ్రెయిన్‌డెడ్ రోగులు అవయవ దానానికి అర్హులు, వెంటిలేటర్ సహాయంతో లేదా కోమాలో ఉండడం, బ్రెయిన్‌స్టెమ్ పని చేయని వారిని బ్రెయిన్ డెడ్‌గా పరిగణిస్తారు. ఒక వ్యక్తి బ్రెయిన్‌డెడ్ అని నిర్ధారించడానికి ప్రత్యేకంగా నలుగురు వైద్యులతో కమిటీ కూడా ఉంటుంది. కమిటీ నిర్ణయం తీసుకున్న తర్వాత జీవన్‌దాన్ కో ఆర్డినేటర్ రోగి కుటుంబ సభ్యులకు అవయవదానంపైన అవగాహన కల్పిస్తారు. అన్ని లాంఛనాలు పూర్తయిన తర్వాతనే కుటుంబ సభ్యుల అనుమతితో వెంటిలేటర్ తొలగించి రోగి నుంచి అవయవాలను సేకరిస్తారు. ఒకవైపు రోగి, వారి బంధువులను ప్రోత్సహిస్తూనే మరోవైపు మరణానంతరం అవయవ మార్పిడి టీమ్‌ను అప్రమత్తంగా ఉంచుతారు.

ఎలా దానం చేయాలి..

అవయవాలు కావాల్సిన వారు నిమ్స్ ఆస్పత్రిలోని జీవన్‌దాన్ కేంద్రంలో తమ పేర్లు నమోదు చేసుకోవాలి. అక్కడ డోనార్ కార్డు దొరుకుతుంది. తమ పేరు, చిరునామా, సెల్ ఫోన్ నంబరు, బ్లడ్‌గ్రూపు నమోదు చేసుకోవాలి. ఏ అవయవం అవసరమో అందులో పొందుపరచాలి. ఆరోగ్యశ్రీ కింద అర్హులైన వారికి ఉచితంగాను, మిగతా వారు 5వేలు చెల్లించాల్సి ఉంటుంది. ఎక్కడ పేరు నమోదు చేసుకున్నా మోడల్ కేంద్రానికి ఆ సమాచారం చేరుతుంది. జీవన్ దాన్ ఫోన్ నం. 040-23489494 నంబరులో సంప్రదించవచ్చు.

(పంజాగుట్ట)



ఇప్పటి వరకు ఇలా...

- జీవన్‌దాన్ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు వివిధ ఆస్పత్రుల్లో 372 మంది బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తుల నుంచి 1,529 అవయవాలను సేకరించారు.
- వాటిలో మూత్రపిండాలు 629, కాలేయం 357, గుండె 47, గుండె కవాటాలు 166, కంటి కార్నియాలు 315, ఊపిరితిత్తులు 8, ఫ్యాంక్రియాస్ 7 ఉన్నాయి.
- ఇప్పటి వరకు 3,800 మందికి పైగా రోగులు అవయవాల కోసం తమ పేర్లను నమోదు చేసుకున్నారు.
- మూత్ర పిండాల కోసం 2,025 మంది, కాలేయం కోసం 1,716 మంది ఎదురు చూస్తున్నారు.
- 2013లో 41 మంది, 2014లో 51, 2015లో 89, 2016లో 106, 2017లో ఇప్పటి వరకు 85 మంది తమ అవయవాలను దానం చేశారు.
- 2013లో 41 మంది దాతల నుంచి 188 అవయవాలు, 2014లో 52 మంది నుంచి 232, 2015లో 89 మంది నుంచి 366, 2016లో 106 మంది నుంచి 411, 2017లో ఇప్పటి వరకు 85 మంది నుంచి 332 అవయవాలను సేకరించారు.
- ఈ సంవత్సరం జనవరి నెలలో 11 మంది, ఫిబ్రవరిలో 13, మార్చిలో 14, ఏప్రిల్‌లో 15, మేలో 11, జూన్‌లో 15, జూలైలో ఆరుగురు అవయవాలను దానం చేశారు.

దాతలు ముందుకు రావాలి..

అవయవాల కోసం ఎదురుచూస్తున్నవారు వేల సంఖ్యలో ఉన్నారు.. దాతలు మాత్రం చాలా తక్కువ. అవయవదానంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. ప్రతి సంవత్సరం ఆగస్టు 2వ వారంలో అవగాహన కార్యక్రమాలు, నవంబర్ 27, 28 తేదీల్లో జాతీయ అవయవదానం దినోత్సవం నిర్వహిస్తున్నాం. అవయవదానం చేసిన వారి కుటుంబ సభ్యులను, అవయవాలను పొందిన వారిని సమావేశ పరుస్తున్నాం. వారి అనుభవాలను తెలుపుతున్నారు. వివిధ కార్యక్రమాలను కూడా చేపడుతున్నాం. అవయవాలు దానం చేయాలని అనుకునేవారు, కావాలి అనుకునేవారు తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు. ముందుగా ఎవరైతే పేర్లు నమోదు చేసుకుంటారో వారికే అవయవాలను అందజేయడం జరుగుతుంది.

-డాక్టర్ జి.స్వర్ణలత, ఇన్‌చార్జి జీవన్‌దాన్

ఫిక్స్‌డ్ రేట్స్

ఎల్‌బీనగర్ జోన్ బృందం

ఎల్‌బీనగర్, మలక్‌పేట, అంబర్‌పేట నియోజకవర్గాల్లోని కొంతమంది కార్పొరేటర్ల వసూళ్ల దందాపై ప్రత్యేక కథనం..

శంకుస్థాపనల్లో ఆమె... వసూళ్లలో ఆయన

ఎల్‌బీనగర్ నియోజకవర్గంలోని ఓ డివిజన్ మహిళా కార్పొరేటర్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో చురుగ్గా పాల్గొంటారు. అయితే ఏ సమస్య వచ్చినా ఆమె భర్తనే కలవాలి. అభివృద్ధి పనులతో పాటు ఇతర వ్యవహారాలన్నీ ఆయనే చూసుకుంటారు. భార్య పదవిని అడ్డుపెట్టుకొని వసూళ్ల పర్వానికి తెరతీశారని ఆరోపణలున్నాయి. ఇళ్లు నిర్మించుకునే వారి వద్ద నుంచి కార్పొరేటర్ భర్త డబ్బు వసూలు చేస్తున్నట్టు సమాచారం.

బేరసారాలతో వివాదంలోకి

మూడు నెలల క్రితం బిల్డర్లతో బేరసారాల విషయంలో ఓ కార్పొరేటర్ పేరు ప్రముఖంగా బయటకు రావడం వివాదాస్పదమైంది. ఆ తరువాత నుంచి జాగ్రత్తగా ఉంటూ వివాదాలు రాకుండా చూసుకుంటున్నారు.

ఆయన వివాదాలకు కేరాఫ్

నగర శివారులోని మరో డివిజన్ కార్పొరేటర్ మొదట్లో కాలనీల్లో పాదయాత్రలు చేసి పారిశుధ్య నిర్వహణ, అభివృద్ధి పనులపై దృష్టి సారించాడు. ఆ తరువాత నిత్యం ఏదో ఒక వివాదంలో తలదూరుస్తున్నాడన్న ఆరోపణలున్నాయి. ఓ ప్రాంతంలో స్థల యజమానుల నుంచి ఐదు లక్షలు డిమాండ్ చేసినట్టు ఆరోపణలున్నాయి. గ్రామ కంఠం భూమి అక్రమ నిర్మాణాల విషయంలో చాలా రోజులు గొడవలు చేసి ఆ తర్వాత హఠాత్తుగా ఆ మాటే ఎత్తకపోవడం వెనుక రహస్యం ఏమిటన్నది ప్రశ్న. ఈయన అనుచరుడికి సంబంధించిన విషయంలోనే కలగజేసుకోవడంతో ఆ అనుచరుడే తాజాగా పోలీసులను ఆశ్రయించాడు. మరో కాలనీలో మటన్ షాపు యజమానిని లక్ష రూపాయలు డిమాండ్ చేసి, ఇవ్వకపోవడంతో టౌన్‌ప్లానింగ్ అధికారులతో కలిసి షాపు కోసం నిర్మించిన ఇంటిని కూల్చేయించడం వివాదాస్పదమైంది.

కార్పొరేటర్ భర్త... వివాదాలకు పెద్ద

ఓ కార్పొరేటర్ కుమారుడు టోల్‌ప్లాజా వద్ద స్నేహితులతో కలిసి సిబ్బందిపై కత్తితో దాడి చేసి జైలుకు వెళ్లాడు. మరో కార్పొరేటర్ గతంలో బిల్డర్స్ అసోసియేషన్ నాయకులు, కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించి కమిషన్ల గురించి చర్చించి వివాదంలో చిక్కుకున్నాడు. అభివృద్ధి కార్యక్రమాల్లోనే కాదు అధికారులతో సమీక్షల్లో కూడా పాల్గొంటాడు. ఓ చౌరస్తాలో నిర్మించిన బహుళ అంతస్థుల భవన నిర్మాణదారుడి వద్దకు వెళ్లి టౌన్‌ప్లానింగ్ అధికారులతో పాటు ఎవరూ రాకుండా చూసుకుంటానని చెప్పి భారీగా నగదు తీసుకున్నట్టు ఆరోపణలున్నాయి. కాలనీల్లో నిర్మించిన భవనాల యజమానుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బు వసూలు చేసినట్టు సమాచారం. స్థల వివాదాల్లో సెటిల్‌మెంట్లు చేస్తుంటాడనే ఆరోపణలున్నాయి.

భవనాలు, ప్రభుత్వ స్థలాలే ఆయన టార్గెట్

ఓ కార్పొరేటర్‌గా డివిజన్‌లోని స్థిరాస్తులపై నజర్ వేశాడు. ప్రభుత్వ స్థలాలపై కన్నేశాడన్న ఆరోపణలు ఎదుర్కొన్నాడు. డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం కోసం సేకరించిన స్థలం నుంచి బలవంతంగా స్థానికులను ఖాళీ చేయించాడన్న ఆరోపణలు వచ్చాయి. నిర్మాణదారుల నుంచి బలవంతంగా వసూళ్లు చేస్తున్నాడన్న ఆరోపణలూ ఉన్నాయి. బహుళ అంతస్థుల భవన నిర్మాణదారుడి నుంచి 10 లక్షలు డిమాండ్ చేసి, అంత మొత్తం ఇవ్వకపోవడంతో అనుచరులతో కలిసి నిర్మాణ స్థలం వద్దకు వెళ్లి దాడికి పాల్పడ్డాడు. దానిపై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అప్పట్లో అది రాష్ట్రస్థాయిలో సంచలనం రేకెత్తించింది

ఆమెదీ అదే దారి

ఓ కార్పొరేటర్ చెత్త గోడౌన్లను తరలించాలని అధికారులకు ఫిర్యాదు చేసి తర్వాత వాళ్లతో సర్దుబాటు చేసుకున్నట్టు సమాచారం. ఈ అక్రమ వసూళ్ల విషయంలో మంత్రి కేటీఆర్‌కు ఫిర్యాదు వెళ్లినట్టు తెలిసింది. ఓ బహుళ అంతస్థుల భవన నిర్మాణదారుడి నుంచి భారీగా నగదు డిమాండ్ చేసినట్టు ఆరోపణలున్నాయి. అతడు ససేమిరా అనడంతో అక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇవ్వకూడదని అధికారులపై ఒత్తిడి తెచ్చినట్టు సమాచారం.

అక్రమ నిర్మాణాలకు అండ

మరో కార్పొరేటర్ అక్రమ నిర్మాణదారులతో నేరుగా మాట్లాడతాడు. వాటి జోలికి ఎవరూ రాకుండా చూసుకుంటాడు. టౌన్‌ప్లానింగ్ అధికారులు వస్తే నానాయాగీ చేసి వెళ్లిపోయేలా చేస్తాడు. ఇంకొకరు గతంలో ఓ ఇంట్లో పరాయి స్త్రీతో ఉన్నప్పుడు పోలీసులు దాడి చేసి అరెస్ట్ చేయడం సంచలనం సృష్టించింది. తనకెలాంటి సంబంధం లేదని అప్పటి ఎమ్మెల్యే కావాలని తనను ఇరికించాడన్నది ఆ కార్పొరేటర్ వాదన.

ఓ కార్పొరేటర్ నిబంధనలకు విరుద్ధంగా సాగుతోన్న నిర్మాణాలకు మద్దతుగా నిలిచి ప్రోత్సహిస్తుంటాడని అతడి సన్నిహితులే పేర్కొంటారు.

అక్కడ అనుచరుల దందా...

మరో కార్పొరేటర్ భవన నిర్మాణదారుల వద్ద డబ్బు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఓ డివిజన్‌లో నాయకుడి పుట్టినరోజు పేరిట లక్షలు వసూలు చేసినట్టు సమాచారం. ఈ వ్యవహారంపై పార్టీలోని ప్రముఖ నేతకు, కార్పొరేటర్ మధ్య వాగ్వాదం జరిగినట్టు సమాచారం.

చాకచక్యంగా వసూళ్లు...

మరో డివిజన్‌లో కార్పొరేటర్ అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తున్నాడన్న ఆరోపణలున్నాయి. వివాదాస్పద భూమి వ్యవహారంలో తలదూర్చి ఓ ప్లాటును ఆక్రమించాడన్న ఆరోపణలున్నాయి. ఈయన కార్పొరేటర్ కాకముందు ఆక్రమించారంటున్న భూ వివాదానికి సంబంధించి ఓ పోలీసు అధికారిపై వేటు పడింది. ఆ వివాదం ఇంకా నడుస్తూనే ఉంది.

రూటే సప'రేటు'

రూట్ మార్చిన ఆయన విద్యాసంస్థలు, కోచింగ్ సెంటర్లపై తనకున్న పట్టుతో వాటిని ఆదాయవనరులుగా మార్చడంపై దృష్టిసారించినట్టు సమాచారం. కోచింగ్ సెంటర్లు, వర్కింగ్ హాస్టళ్ల నిర్వాహకులతో చర్చలు జరిపిన ఆయన ప్రతి నెలా మామూళ్లు ఫిక్స్ చేసినట్టు సొంత పార్టీ నేతలే గుసగుసలాడుతున్నారు. ఆ రెండింటి నుంచి లక్షల్లో నెలవారీ మామూళ్లు తీసుకుంటున్నట్టు ప్రచారంలో ఉంది. తన మాట వినని వారిపై అధికారులను ప్రయోగిస్తున్నట్టు వినికిడి.

భర్తలదే పెత్తనం

ఓ మహిళా కార్పొరేటర్ కొన్ని కాలనీల్లో సీసీ కెమెరాలు పెట్టిస్తానని హామీ ఇచ్చినట్టు సమాచారం. సీసీ టీవీల కోసమని బిల్డర్ల నుంచి డబ్బు వసూలు చేస్తున్నట్టు ఆరోపణలున్నాయి. మరో డివిజన్ కార్పొరేటర్ భర్త అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారి నుంచి డబ్బు వసూలు చేస్తున్నట్టు సమాచారం.

దిల్‌సుఖ్‌నగర్ జోన్ బృందం

మలక్‌పేట నియోజకవర్గం నాలుగు డివిజన్లను మహిళలకు రిజర్వు చేయగా ఇక తమ డివిజన్‌లోని దౌర్జన్యాలు, అక్రమాలు, వసూలు ఉండవని అంతా భావించారు. మహిళా కార్పొరేటర్ అయితే తమ డివిజన్‌లో ఏ సమస్యలు విన్నవించినా పట్టించుకుంటారనుకున్న స్థానికుల ఆశకు విరుద్ధంగా ఇద్దరు కార్పొరేటర్లు వ్యవహరిస్తున్నారు. ఇదివరకు కార్పొరేటర్ పురుషుడైతే ఒక్కరికి సమస్యను విన్నవిస్తే సరిపోయేది. ఇప్పుడు మహిళ కార్పొరేటర్ కావడంతో ప్రజా ప్రతినిధిగా ఆమెకు, వాటిని పరిష్కరించే బాధ్యతలు నిర్వహించే ఆమె భర్తకు విన్నవించాల్సిందే. సొంతగా ఏదైనా పనిచేయించుకోవాలంటే ఇరువురిని మెప్పించి ముట్టజెప్పుకుంటే గానీ పని కాదనేది వాస్తవం.

భర్త అడుగుజాడల్లో

ఓ కార్పొరేటర్ భర్త లేనిదే దాదాపు ఏ ఒక్క కార్యక్రమానికి సొంతగా వెళ్లిన దాఖలాలు అరుదు. భర్తతోనే తాను రాజకీయాల్లోకి అడుగుపెట్టానని, కార్పొరేటర్ హోదాలో ఏ కార్యక్రమానికి వెళ్లినా భర్తను వెంట పెట్టుకుని వెళ్తుండడం వాస్తవం. ఇక వసూళ్ల విషయానికి వస్తే మొదట్లో పారిశుధ్య కార్మికులు, సూపర్‌వైజర్లపై దృష్టి సారించారు. అది బెడిసి కొట్టడంతో వెనక్కి తగ్గిన కార్పొరేటర్ పార్టీ చందాల పేరుతో హోటళ్లు, టిఫిన్ సెంటర్లను టార్గెట్ చేశారు. అందినకాడికి దండుకున్నారు. అపార్ట్‌మెంట్లు, కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణంలో మొదట్లో దూకుడు పెంచారు. స్థానిక ఎమ్మెల్యే బంధువునే డబ్బు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే స్వయంగా ఫోన్ చేసి బెదిరించడంతో కొంత వెనక్కి తగ్గారు. స్థానికంగా కొంతమంది కార్యకర్తలను ఏజెంట్లుగా పెట్టుకుని వసూళ్లకు పాల్పడుతున్నట్టు సమాచారం.

కార్పొరే'డర్'-17

కార్యకర్తలకే అంతుపట్టదు

డివిజన్‌లో ఇద్దరు కార్పొరేటర్లు అభివృద్ధి పనులను వెంట ఉన్న కార్యకర్తలకే తెలియకుండా జాగ్రత్త పడుతుంటారు. కాంట్రాక్టర్ల నుంచి తీసుకునే కమిషన్ నుంచి ఇతర అక్రమ వసూళ్ల వరకు అంతా సీక్రెట్. వారికి నచ్చిన చోటే అభివృద్ధి. మిగతా చోట్ల కేవలం ప్రతిపాదనలకే పరిమితం చేసి కాలయాపనచేయడం వారి వంతు.

నెలవారీ పర్సంటేజీలు

ఓ కార్పొరేటర్ విద్యాలయాలనే టార్గెట్ చేశాడు. విద్యార్థులున్న ప్రాంతాలనే ఆదాయ వనరులుగా మార్చుకున్నాడు. ప్రజాసేవ సరే..ఎన్నికల్లో ఖర్చుపెట్టి వచ్చానంటూ..ఎన్నికైన కొద్ది నెలలకే రికవరీపై దృష్టిసారించాడు. భవన నిర్మాణాల యజమానుల నుంచి డబ్బు వసూలు చేస్తున్నట్టు ఆరోపణలున్నాయి. డివిజన్‌లో ఏ కాలనీలో నిర్మాణం ప్రారంభమైనా ఆయన కనుసన్నల్లో పనులు చేపట్టాల్సిందేనన్న విమర్శలున్నాయి. డివిజన్ టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ నిర్మాణం దగ్గర వాలిపోయి కార్పొరేటర్‌ను కలిసిన తరువాత పనులు ముందుకు సాగనివ్వాలంటూ సెలవిస్తాడు. ఎంతో కొంత వారి దరికి అందిన తరువాతే నిర్మాణ అనుమతులున్నా? లేకున్నా? పనులు ముందుకు సాగుతాయన్న విమర్శలున్నాయి. డివిజన్‌లో అనుమతి లేకుండా కొనసాగుతున్న బహుళ అంతస్థుల నిర్మాణదారుని వద్ద నుంచి లక్షల్లో తీసుకున్నట్టు ఆరోపణలు వచ్చాయి.

ఇతర డివిజన్లలో జోక్యం

ఓ కార్పొరేటర్ తమ డివిజన్‌లో కాకుండా సమీప డివిజన్లలో సైతం తమ ప్రాబల్యాన్ని చూపిస్తున్నాడు. గతంలో అతడి పక్క డివిజన్‌లో ప్రభుత్వ స్థలంలో అనుమతి లేకుండా అతడికి చెందిన వ్యక్తులు అక్రమ నిర్మాణం చేపడుతుండగా జీహెచ్‌ఎంసీ అధికారులు మందీమార్బలంతో కూల్చేందుకు వచ్చారు. విషయం తెలుసుకున్న సదరు కార్పొరేటర్ వెంటనే అక్కడికి చేరుకుని జీహెచ్‌ఎంసీ డీసీ, ఏసీపీలకు హెచ్చరికలు జారీ చేయడంతో అధికారులు కిమ్మనకుండా వచ్చిన దారినే వెళ్లిపోయారు. కార్పొరేటర్ ఆగడాలకు ఇది మచ్చుతునక.

అంబర్‌పేట జోన్ బృందం

అంబర్‌పేట నియోజకవర్గంలోని ఓ మహిళా కార్పొరేటర్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటారు. వాళ్ల సమస్యలు వింటారు. అయితే ఆమె ఎక్కడికెళ్లినా భర్త వెంట ఉంటారు. అన్ని విషయాల్లో చక్రం తిప్పుతారు. వసూళ్ల వ్యవహారాలన్నీ ఆయనే చక్కబెడతారు. అభివృద్ధి పనుల ప్రతిపాదనల దగ్గరి నుంచి అధికారులతో మాట్లాడే వరకూ అన్నీ ఆయనే చేస్తారు. డివిజన్‌లో ఎక్కడ ఏ అపార్ట్‌మెంట్ కట్టినా, ఇంటి నిర్మాణం జరిగినా ఆయన అనుచరులు రెక్కలు కట్టుకు వాలిపోతారు. డబ్బు వసూలు చేస్తారు. ఉదయం నిద్రలేచింది మొదలు సాయంత్రం వరకు బస్తీలు తిరగడం, ఎక్కడ ఏ నిర్మాణం జరుగుతుందో తెలుసుకొని వసూలు చేయడమే వాళ్ల పని.

ఆమె వెంటే ఆయన... వసూళ్లలో ఫస్ట్

ఆమె మురికివాడలు, కాలనీలు సమానంగా ఉన్న డివిజన్‌కు కార్పొరేటర్. భర్త వెంట లేనిదే అడుగు బయటపెట్టదు. ఆయనే అన్నీ తానై చక్రం తిప్పుతున్నాడు. వసూళ్లల్లో డివిజన్‌ను అగ్రగామిగా నిలిపాడు. బార్లు, రెస్టారెంట్లు, హోటళ్లు, ట్రావెల్స్ సంస్థల వద్ద మామూళ్లు వసూలు చేస్తున్నట్టు ఆరోపణలున్నాయి. ఆయన తమ డివిజన్‌తో పాటు పక్క డివిన్లలోనూ అనధికారికంగా హోర్డింగులను ఏర్పాటుచేసి జీహెచ్‌ఎంసీ ఆదాయానికి గండికొడుతున్నట్టు తెలిసింది. ప్రభుత్వ పాఠశాల సమీపంలోని కొన్ని గజాల స్థలాన్ని ఇటీవల కబ్జా చేయడానికి ప్రయత్నించాడు. స్థానికులు ప్రతిఘటించడంతో మిన్నకుండిపోయాడు. డివిజన్‌లో 1300 గజాల వక్ఫ్‌బోర్డు స్థలాన్ని లీజుకు తీసుకొని కొంతమంది ఇళ్లు నిర్మించుకొని ఉంటున్నారు. లీజు గడువు ముగిసింది. ఆ స్థలంలో ఇళ్లు నిర్మించుకున్న కొంతమందిని తనవైపు తిప్పుకుని ఆ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నించినట్టు ఆరోపణలున్నాయి. అయితే ఈ స్థలంలో ఇళ్లున్న మరికొంతమంది స్థానిక ఎమ్మెల్యేను ఆశ్రయించడంతో ఆయన స్పందించి లీగల్ నోటీసులు ఇప్పించారు. దాంతో ఆ కార్పొరేటర్ భర్త వెనుకంజ వేసినట్టు తెలిసింది. ఇళ్లు, అపార్ట్‌మెంట్లు నిర్మించే వారి వద్ద నుంచి పెద్దమొత్తంలో డబ్బు వసూలు చేస్తున్నట్టూ ఆయనపై ఆరోపణలున్నాయి. ఈయన సోదరుడు జీహెచ్‌ఎంసీ కాంట్రాక్టు పనుల అక్రమాల్లో జైలుకు వెళ్లారు.

ఆయనే పర్సంటేజీల కింగ్...

మరో మహిళా కార్పొరేటర్ నామమాత్రంగా వ్యవహరిస్తున్నారు. ఆమె భర్త హవా నడిపిస్తున్నాడు. ఇంటినే కార్యాలయంగా మార్చుకుని అన్ని వ్యవహారాలు నడుపుతున్నారు. అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో మాత్రం కార్పొరేటర్ కనిపిస్తారు. అధికారులతో, కాంట్రాక్టర్లతో పర్సంటేజీల విషయాన్ని ఆయనే చూసుకుంటారు. డివిజన్‌లో జరిగే ప్రతి అభివృద్ధి పనికీ కార్పొరేటర్‌కు రావాల్సిన వాటాను ఆయన డిసైడ్ చేస్తాడు. ఈయనపై గతంలో మూసీ పరివాహక ప్రాంతంలో భూములను కబ్జా చేశాడనే ఆరోపణలున్నాయి. ఆయన వెనుక ఉండి అనుచరులతో కబ్జా కథ నడిపారనే విమర్శలు ఉన్నాయి.

ఇసుక, కంకర కనిపిస్తే.. దందా

పేరొందిన డివిజన్ కార్పొరేటర్‌గా వసూళ్ల దందాలో దూకుడు ప్రదర్శిస్తున్నాడు. ఏ ఇంటి ముందైనా ఇసుక, కంకర కనిపిస్తే కార్పొరేటర్ అనుచరులు అక్కడికి వెళ్లిపోతారు. అన్నతో మాట్లాడమని ఫోన్ కలిపి ఇస్తారు. వాళ్లు అడిగినంత డబ్బు ఇచ్చుకోవాల్సిందే. లేకపోతే జీహెచ్‌ఎంసీ అధికారులకు సమాచారం పోతుంది. వెంటనే ఆ ఇంటి పనులు నిలిచిపోతాయి. ఆ భయంతోనే ఇళ్ల యజమానులు ఎంతో కొంత సమర్పించుకుంటున్నారు. గతంలో ఒక ఇంటి యజమాని హోమం చేయడానికి ఇటుక, ఇసుకను ఇంటి ముందు పోశారు. కార్పొరేటర్ అనుచరులు వచ్చి మామూళ్లు ఇవ్వాలని భయపెట్టారు. ఆ తర్వాత అసలు విషయం తెలుసుకొని వెనుదిరిగారు. మ్యాన్‌హోల్స్ నిర్మాణ పనులకూ కాంట్రాక్టర్ల నుంచి కార్పొరేటర్ పెద్ద మొత్తంలో కమీషన్లు తీసుకుంటున్నట్టు సమాచారం. అభివృద్ధి పనులకైతే కమీషన్ అందాలి. లేకపోతే కాంట్రాక్టర్‌పై చిర్రుబుర్రులాడతాడు.

వివాదాస్పద స్థలం... 25 లక్షల వసూలు...

మరో డివిజన్‌లో ఏ కార్యక్రమం జరిగినా మహిళా కార్పొరేటరే హాజరవుతారు. ఆమె భర్త మాత్రం తెరచాటున వసూళ్ల పర్వం సాగిస్తారు. డివిజన్‌లో ఓ వివాద స్థలాన్ని బిల్డర్‌కు అప్పగించడానికి కార్పొరేటర్ భర్త పెద్ద మొత్తంలో ముడుపులు తీసుకున్నట్టు ఆరోపణలున్నాయి. ఆ స్థలంలో నిర్మాణ అనుమతులు ఇప్పించడానికి ఆ బిల్డర్ నుంచి 25 లక్షల వరకు వసూలు చేసినట్టు సమాచారం. ఈ డివిజన్‌లో ఓ సొసైటీ ఇళ్ల స్థలాలున్నాయి. కొన్ని స్థలాల యజమానులు చనిపోయారు. సొసైటీ సభ్యులను మేనేజ్ చేసుకొని వాటిని విక్రయించడానికి ప్రయత్నిస్తున్నట్టు సమాచారం.

అనుటెక్స్‌లో ఉప్పందించిందెవరు..?

[క్రైం పాయింట్]

- ఆరితేరిన దొంగ పనే..
- రెక్కీతో పక్కా చోరీ
- ఆధారాలు లేకుండా చేసేందుకు హార్డ్‌డిస్క్‌తో పరారీ
- కీలక సమాచారం సేకరించిన పోలీసులు

దిల్‌సుఖ్‌నగర్ : ఆ వస్త్ర దుకాణం ప్రారంభమై పట్టుమని రెండు నెలలు కూడా కాలేదు. 35 రోజులకే భారీ చోరీ జరిగింది. అది కూడా రెండు రోజుల పాటు జమైన నగదును బ్యాంక్‌లో వేయకుండా ఉన్నప్పుడే. రెండో అంతస్థులో ఉన్న బాత్‌రూం గ్రిల్స్ తొలగించి షోరూంలోకి చొరబడ్డ దుండగులు క్యాష్ కౌంటర్‌ను బద్దలు గొట్టి సుమారు పది లక్షల నగదుతో పాటు.. తమ ఆనవాళ్లు దొరక్కుండా ఉండేందుకు సీసీ టీవీ సర్వర్ హార్డ్ డిస్క్‌ను సైతం ఎత్తుకెళ్లారు. ఇదీ మూడు రోజుల క్రితం సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపేట అనుటెక్స్ వస్త్ర షోరూంలో జరిగిన చోరీ తీరు. నిందితుల ఆనవాళ్ల కోసం పోలీసులు నానా తిప్పలు పడుతున్నారు. చోరీ జరిగిన తీరును పరిశీలించిన పోలీసు ఉన్నతాధికారులు ఈ భారీ చోరీ గుట్టవిప్పేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. అయితే షోరూంలోకి ఎలా చొరబడాలి..? ఎక్కడ్నుంచి వచ్చి సీసీ టీవీ సర్వర్‌ను ధ్వంసం చేయాలి..? పోలీసులకు తమ ఆచూకీ చిక్కకుండా ఎలా తప్పించుకోవాలి..? తదతర అంశాలకు ముందుగానే దుండగులు స్క్రిప్ట్ రూపొందించుకున్నారు. దానికనుగుణంగా కొద్ది రోజుల నుంచి షోరూంతో పాటు, పరిసర ప్రాంతాలలో పక్కా రెక్కీ నిర్వహించినట్లు పోలీసులు ఓ నిర్ధారణకు వచ్చారు. అయితే స్క్రిప్ట్ రూపకల్పనకు ఎవరెవరు ఉప్పందించారన్నది తేలాల్సి ఉన్నది. ఇంటి దొంగలే ఉప్పందించారా..? లేక నిందితులు రెక్కీ నిర్వహించి... రెండు రోజులు బ్యాంక్ సెలవులున్న నేపథ్యంలో క్యాష్ షోరూంలోనే ఉంటుందన్న అంచనాతో చోరీకి తెగబడ్డారా..? అన్న ప్రశ్నలకు నిగ్గు తేలాల్సి ఉంది.

భారీ చోరీతో రంగంలోకి దిగిన సరూర్‌నగర్ పోలీసులు, క్లూస్ టీం ఘటనా స్థలి నుంచి ఆధారాలు సేకరించారు. అయితే దుండగులు షోరూంలోకి ప్రవేశించి చోరీ చేసిన తీరు, సీసీ కెమెరాల సర్వర్ హార్డ్ డిస్క్‌ను

కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న దొంగపనే..!

ఎత్తుకెళ్లిన విధానాన్ని బట్టి ఇది దొంగతనాల్లో ఆరితేరిన వ్యక్తులే చేసినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చారు. అయితే నిందితులకు కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నారు. వారికి టెక్నాలజీపై అవగాహన ఉండడం మూలంగానే సర్వర్ హార్డ్ డిస్క్‌ను ఎత్తుకెళ్లినట్లు ఒక అంచనాకు వచ్చారు.

ఈ రంధ్రం ద్వారానే దుండగులు షోరూంలోకి ప్రవేశించింది

జూలైలో ప్రారంభం.. ఆగస్టులో చోరీ..

ప్రముఖ వస్త్ర దుకాణం అనుటెక్స్ దిల్‌సుఖ్‌నగర్ శాఖను కొత్తపేట అష్టలక్ష్మి కమాన్ ఎదురుగా గత నెల 15వ తేదీన ప్రారంభించారు. ప్రారంభించిన నాటి నుంచి ప్రతి రోజూ కలెక్షన్ అయిన నగదును మరుసటి రోజు ఉదయం బ్యాంక్‌లో జమ చేస్తుంటారు. అయితే ఈ నెల 19వ తేదీ శనివారం కలెక్షన్ అయిన నగదును, 20వ తేదీ ఆదివారం కలెక్షన్ అయిన నగదును బ్యాంక్‌లకు సెలవు ఉండడంతో ఆదివారం రాత్రి షోరూంలోని క్యాష్ లాకర్‌లో భద్రపరిచి, షోరూం బంద్ చేశారు. అయితే అదేరోజు అర్ధరాత్రి (21వ తేదీ సోమవారం తెల్లవారు జామున) దుండగులు షోరూంలోని రెండవ అంతస్థులో ఉన్న బాత్ రూం గ్రిల్స్ తొలగించి షోరూంలోకి చొరబడి క్యాష్ లాకర్ పగులగొట్టి అందులో ఉన్న రూ. 9.58 లక్షల నగదును ఎత్తుకెళ్లారు.

రంగంలోకి దిగిన ఐదు బృందాలు...

దొంగతనానికి కొద్దిరోజుల ముందు నుంచి దొంగలు షోరూంలో రెక్కీ నిర్వహించి ఉంటారని పోలీసులు నిర్ధారించారు. అయితే షోరూంలో పనిచేస్తున్న వ్యక్తులు ఎవరైనా దుండగులకు సహకరించి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఇంటి దొంగ సూచనల మేరకే ఎక్కడ్నుంచి చొరబడాలి..? సీసీ టీవీ సర్వర్ ఎక్కడ ఉంది అన్న అంశాలు దొంగలకు సులువుగా తెలిసి ఉంటాయన్న కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు. నిందితులకు సహకరించింది ఎవరనే విషయాన్ని తెలుసుకునేందుకు పోలీసులు షోరూంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కర్నీ విచారిస్తున్నారు. షోరూం హెడ్ నుంచి స్వీపర్ వరకు ఏ ఒక్కర్నీ వదలకుండా అందరి కదలికలపై దృష్టి పెట్టారు. దీంతోపాటు షోరూం నిర్మాణం చేసిన వారికి కూడా షోరూంలోని ప్రతి అంశంపై అవగాహన ఉంటుందన్న నేపథ్యంలో నిర్మాణ సమయంలో పనిచేసిన వ్యక్తుల్ని కూడా విచారిస్తున్నారు. షోరూంలో పనిచేసే ఉద్యోగుల కాల్ డేటాలను కూడా పరిశీలిస్తున్నారు. నిందితులను పట్టుకునేందుకు రాచకొండ క మిషనర్ మహేష్‌భగవత్ ఎల్‌బీ నగర్ సీసీఎస్ పోలీసులతో సహా ఐదు ప్రత్యేక బృందాలను రంగంలోకి దిపారు. ఎల్‌బీనగర్ జోన్ డీసీపీ వెంకటేశ్వరరావు, ఏసీపీ వేణుగోపాల్‌రావు ప్రత్యక్ష పర్యవేక్షణలో సరూర్‌నగర్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ మన్మోహన్ కేసు దర్యాప్తును ముమ్మరం చేశారు. అయితే షోరూంకు వచ్చి పోయే ప్రధాన రహదారితో పాటు కాలనీ మార్గాలలో ఉన్న సీసీ కెమెరాల దృశ్యాలను ప్రత్యేక బృందాలు సేకరించాయి. వీటిలో నిందితులకు సంబంధించి కొన్ని చిత్రాలు లభ్యమైనట్లు తెలుస్తోంది. ఈ దృశ్యాల ఆధారంగా ఇద్దరు వ్యక్తులు దొంగతనానికి పాల్పడినట్లు పోలీసులు ఓ అంచనాకు వచ్చారు. అంతర్రాష్ట్ర దొంగల్లో ఆరితేరిన ఓ వ్యక్తే చోరీకి సూత్రధారిగా భావిస్తున్నారు. పలు కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేసిన సరూర్‌నగర్ క్రైం పోలీసులు నిందితులు ఎంతమంది అనేది ఒక అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. దీంతో మరో రెండు, మూడు రోజుల్లో చోరీ గుట్టు తేలనుంది.

సీసీ టీవీ సర్వర్‌ను ధ్వంసం చేసి హార్డ్ డిస్క్ ఎత్తుకెళ్లిన దుండగులు

సెకండ్ హ్యాండ్ వాహనాలు

వాహనం అమ్మారా.. ఓనర్‌షిప్ ట్రాన్స్‌ఫర్ చేయండి

- ట్రాఫిక్ పోలీస్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోండి
- సెకండ్‌హ్యాండ్ వాహన యజమానులకు అవకాశం

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): సెకండ్ హ్యాండ్ వాహనాలు కొనుగోలు చేసిన యజమానులు వెంటనే ఓనర్‌షిప్‌ను బదిలీ చేసుకోవాలని, లేకుంటే పోలీసుల తనిఖీల్లో పట్టుబడితే ఇబ్బందులు తప్పవని, పోలీసు కేసులపాలు కావాల్సి వస్తుందని సిటీ ట్రాఫిక్ డీసీపీ ఏవీ రంగనాథ్ తెలిపారు.

ఇదీ అసలు సమస్య...

హైదరాబాద్ మహానగరంలో జనాభాతో పోటీపడుతూ వాహనాల సంఖ్య కూడా పెరుగుతోంది. రోజుకు కొత్తగా 1000కి పైగా వాహనాలు రోడ్లమీదకు చేరుతున్నాయి. ఇరుగు పొరుగు రాష్ట్రాలు, జిల్లాల నుంచి వచ్చేవి అదనం. దొంగలు, నేరస్తులు, అంతర్రాష్ట్ర ముఠాలు నగరంలోకి ప్రవేశించేందుకు రోడ్డుమార్గమే ఎంచుకుంటున్నారు. చైన్‌స్నాచర్లు, చోరులు నగరంలోని బైక్‌లను కొట్టేసి నెంబరు ప్లేట్ మార్చి చోరీలకు దిగుతుండటం ఆందోళన కలిగించే అంశం. రోడ్డు ప్రమాదాలు, నేరఘటనల్లో దొరికిన వాహనం యజమానుల నుంచి నాలుగైదు చేతులు మారినా మొదటగా కొనుగోలు చేసిన యజమాని పేరుతోనే ఉంటుంది. ఓనర్‌షిప్ మారకపోవటంతో సదరు వాహన యజమానులపై కొన్ని సందర్భాల్లో కేసులు నమోదు చేస్తున్న సంఘటనలు ఉన్నాయి. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి పోలీసు కెమెరా, సీసీ ఫుటేజ్‌లో చిక్కినా ఉల్లంఘనులకు కాకుండా ఇతరులకు ఈ-చలానాలు చేరుతున్నాయి. దీంతో ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ట్రాఫిక్ పోలీసులు సిద్ధమయ్యారు.

10 లక్షలకు పైగానే...

సెకండ్‌సేల్ మార్కెట్‌లో బైక్‌లు, కార్ల క్రయవిక్రయాలకు విపరీతమైన డిమాండ్ ఉంది. గతంలో కనీసం 3-4 సంవత్సరాల వరకూ బైక్‌లు ఉపయోగించేవారు. కానీ ఇప్పుడు బైక్ కొన్న రెండో ఏడాదే దాన్ని మార్చేస్తున్నారు. గ్రేటర్‌లో ప్రస్తుతం సెకండ్‌హ్యాండ్ వాహనాల సంఖ్య 10 లక్షల వరకూ ఉండవచ్చని పోలీసు అధికారుల అంచనా. రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ జరిమానాలు విధించటంలోనూ సమస్యలు మొదలవుతున్నాయి. రవాణాశాఖ రికార్డుల ప్రకారం పాత యజమానుల పేరుతో వాహనాలు రిజిస్ట్రేషన్ అయి ఉండటంతో ప్రస్తుతం ఆ నెంబరుతో ఉన్న వాహనం ఎవరు ఉపయోగిస్తున్నారనేది తెలుసుకోవటం ఇబ్బందిగా మారింది. ఓనర్‌షిప్ మార్చకుండా ఉన్న వాహనాలపై కఠినంగా వ్యవహరించేందుకు పోలీసు యంత్రాంగం సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే కొంతమేర గడువు ఇచ్చి తరువాత కేసులు నమోదు చేసి, చార్జిషీట్స్ దాఖలు చేయాలనే ఆలోచనలో ఉన్నారు.

ఇలా చేసినా బయటపడినట్లే...

వాహనాన్ని విక్రయించిన, కొనుగోలు చేసిన వ్యక్తులు తమ వివరాలను హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసు ఈ-చలానా వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చు. ట్రాఫిక్ చలానాలు, కేసులకు సంబంధించిన సమాచారాన్ని ప్రస్తుతం వాహనం ఉపయోగిస్తున్న వారికి చేరవేస్తారు. వాహనాన్ని ట్రాన్స్‌ఫర్ చేసేందుకు వీలుగా యజమాని /కొనుగోలుదారుల ఫోన్‌నెంబర్లను వాహనదారులకే మొబైల్ ద్వారా సమాచారం అందజేస్తారు. సెప్టెంబరు, అక్టోబరు నెలాఖరు వరకూ అధికారులు గడువు ఇవ్వాలని ఆలోచిస్తున్నారు. www.echallan.org/publicview/vehicleAddrStatus.jsp వెబ్‌సైట్‌లో ఓనర్‌షిప్ ట్రాన్స్‌ఫర్ కాని వాహనదారులు తమ పూర్తి వివరాలు నమోదు చేసుకోవచ్చని డీసీపీ రంగనాథ్ సూచించారు.

మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

- దరఖాస్తులను ఆహ్వానించిన మైనారిటీ స్టడీ సర్కిల్

హైదరాబాద్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): బ్యాంకుల్లో ప్రొబెషనరీ ఆఫీసర్ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఎస్ఏ.షకుర్ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు సెప్టెంబర్ 6 కల్లా దరఖాస్తు చేసుకోవాలని, 8 నుంచి శిక్షణ ప్రారంభమవుతుందని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను ఎస్‌బీఐ గన్ ఫౌండ్రీలోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్ కార్యాలయానికి పంపించాలని సూచించారు.

పీఎంఓ పిలుపుతో ఢిల్లీకి దానకిషోర్..!

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ప్రధాని కార్యాలయం ఆహ్వానం మేరకే వాటర్‌బోర్డు ఎండీ ఎం.దానకిషోర్ ఢిల్లీ వెళ్లారు. అక్కడ నేడు జరి గే సమావేశంలో మహానగరంలో అమలు చేస్తోన్న నూతన సివరేజ్ నిర్వహణ విధానాలను వివరించను న్నారు. ఢిల్లీ జల్‌బోర్డు, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ, పీఎంఓ అధికారులు హర్యానా, ఇతర మునిసిపల్ కా ర్పొరేషన్ల ప్రతినిధుల మీటింగ్‌లో.. నగరంలో అందు బాటులోకి తీసుకొచ్చిన మినీ ఎయిర్‌టెక్ యంత్రాల (జెట్టింగ్ మిషన్) పనితీరును పవర్ పాయింట్ ద్వారా వివరించనున్నారు. 8న పీఎంఓ నుంచి దానకిషోర్‌కు ఫోన్‌కాల్ వచ్చింది. మెరుగైన పారిశుధ్య నిర్వహణకు ఎలాంటి చర్యలు తీసు కుంటున్నారు..? ఫలితాలు ఎలా ఉన్నాయో వివరించేందుకు ఢిల్లీకి రావాలని కోరారు. పూర్తి వివరాలు సిద్ధం చేసుకున్న బోర్డు ఎండీ బుధవారం రాత్రి ఢిల్లీ బయల్దేరారు. స్వచ్ఛ భారత్‌ను ప్రతిష్ఠాత్మకంగా భావి స్తోన్న కేంద్ర ప్రభుత్వం సివరేజ్ నిర్వహణపైనా ప్రత్యేక దృష్టి సారించింది. మెట్రోలతో సహా ఇతర నగరాల్లో డ్రైనేజీ ఓవర్‌ఫ్లో నియంత్రణ కష్టసాధ్యమవుతోంది. ప్రస్తుతం మ్యానువల్‌గా (సిబ్బందితో) సివరేజ్ నిర్వహణ పనులు చేస్తున్నారు. ఈ క్రమంలో మిథేన్ వంటి హానీకర గ్యాస్ వెలువడే పై పులైన్లలోకి దిగి పూర్తిస్థాయిలో వ్యర్థాలు తొలగించడం సాధ్యపడడం లేదు. ఈ సమస్యకు పరిష్కారంగా మినీ ఎయిర్‌టెక్ యంత్రాలను అందుబాటులోకి తీసుకువచ్చింది.

మినీ.. ఎంతో మెరుగు...

నగరంలో 54 పెద్ద ఎయిర్‌టెక్ యంత్రాలు ఉన్నాయి. వీటికి అదనంగా 66 యంత్రాలను అందుబాటులోకి తీసుకువచ్చారు. మినీ ఎయిర్‌టెక్ యంత్రాలతో ఇరుకు గల్లీల్లో ప్రస్తుతం పూడిక వ్యర్థాలు తొలగిస్తున్నారు. రన్నింగ్ మీటర్‌కు రూ.11.70 చొప్పున... రోజూ ఒక్కో యంత్రం 500 మీటర్ల మేర వ్యర్థాలు తొలగించాలని నిబంధన పెట్టారు. ఈ లెక్కన ప్రతి యంత్రానికి నెలకు రూ.2.10 లక్షలు చెల్లించాల్సి వస్తోంది. నెలకు రూ.1.26 కోట్లు... యేటా రూ.15కోట్లకుపైగా వెచ్చిస్తున్నారు.

యాప్‌తో అక్రమాలకు చెక్...

మినీ ఎయిర్‌టెక్ యంత్రాల పనితీరును సాంకేతిక పరిజ్ఞానంతో సమీక్షిస్తున్నారు. అవకతవకలకు ఆస్కారం లేకుండా మొబైల్ యాప్ ద్వారా పర్యవేక్షించాలని నిర్ణయించారు. ప్రతి మిషన్‌ను టాబ్లెట్ పీసీతో అనుసంధానించి.. ఎక్కడ పనిచేస్తోంది..? ఎంత మేర వ్యర్థాలు తొలగించింది..? తదితర వివరాలు ఆన్‌లైన్‌లో నమోదయ్యేలా యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఆయా అంశాలను నేటి సమావేశంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా దానకిషోర్ వివరించనున్నారు.

డెయిలీ డైరీ
dailydairy

ఆప్కో చేనేత వస్త్ర ప్రదర్శన

హుడా కమ్యూనిటీ హాల్ వనస్థలిపురంలో... చేనేత వస్త్ర ప్రదర్శన (ఈ నెల 31 వరకు)

హ్యాండీ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్
స్వయంభర్ నారీ ఆధ్వర్యంలో... వైఎంసీఏ, గణేష్ ఆలయం దగ్గిర, వెస్ట్ మారేడ్‌పల్లి (సికింద్రాబాద్) ఉ. 10.30 నుంచి రాత్రి 8 వరకు

పుస్తకావిష్కరణ
డాక్టర్ విజయ్ ఆనంద్ రెడ్డి(అంకాలజిస్ట్ & డైరెక్టర్, అపోలో క్యాన్సర్ హాస్పిటల్) రచించిన 'ఐ యామ్ ఎ సర్వైవర్' ఆవిష్కరణ - తాజ్‌కృష్ణా(బంజారాహిల్స్)లో సా. 5. అతిథులు: ఎంపీ కవిత, సి.లక్ష్మారెడ్డి, వీవీఎస్ లక్ష్మణ్, సంగీతారెడ్డి

పురస్కారాల ప్రదానం
కమలాకర లలిత కళాభారతి ఆధ్వర్యంలో 'నెల నెలా సాహిత్య పరిమళాలు' కార్యక్రమంలో భాగంగా, డాక్టర్ సీఎన్ గోపీనాథ రెడ్డి(ఐపీఎస్)కి జీవిత సాఫల్య పురస్కార ప్రదానం - కళాసుబ్బారావు కళావేదిక, త్యాగరాయ గానసభలో సా. 5.30.

తెలుగు భాషా చైతన్య సమితి, ద్వానా సాహితీ కుటీరం ఆధ్వర్యంలో... రచయిత, డాక్టర్ దాశరథి రంగాచార్య స్మారక పురస్కారం.
పురస్కార గ్రహీత: డాక్టర్ జయప్రకాష్
సుందరయ్య విజ్ఞానకేంద్రం(బాగ్‌లింగంపల్లి) సా. 6.
అతిథులు: నందిని సిధారెడ్డి, తదితరులు

దేవులపల్లి శత జయంత్యుత్సవం

తెలంగాణ వైతాళికుడు డాక్టర్ దేవులపల్లి రామానుజరావు శత జయంత్యుత్సవం. ఈ సందర్భంగా ఆయన పుస్తకాల ఆవిష్కరణ. 'దేవులపల్లి విగ్రహావిష్కరణ', కపిలవాయి లింగమూర్తికి పురస్కార ప్రదానం - తెలంగాణ సారస్వత పరిషత్తు, తిలక్‌రోడ్, ఆబిడ్స్‌లో సా. 6. అతిథులు: ఎంపీ కవిత, అజ్మీరా చందూలాల్, తదితరులు

ఆర్ట్ ఫెస్ట్

'టెంపెర' ది ఆర్ట్ ఫెస్ట్.. చారిటీ ఆర్ట్ షో - వివంతా (బేగంపేట్) ఉ.11 నుంచి సా. 7. (ఈ నెల 30 వరకు)

'గణేషా' పెయింటింగ్ ఎగ్జిబిషన్

స్టేట్ గ్యాలరీ ఆఫ్ ఆర్ట్, రోడ్ నెం.1 (మాదాపూర్)లో సా. 5కు నవీన్ మిట్టల్ (ఐఏఎస్)తో ప్రారంభోత్సవం (ప్రదర్శన... 30 వరకు)

అభినందన సత్కారం
'ఈల రత్న' గడ్డం నర్సయ్యకు అభినందన సత్కారం. 'తెలంగాణ స్టేట్ ఫార్మేషన్ డే' సందర్భంగా సీఎం కేసీఆర్ నుంచి విజిల్ సింగర్ అవార్డు అందుకున్నందుకు హైదరాబాద్ సినీ కల్చరల్ అకాడమీ, ట్విన్ సిటీస్ కల్చరల్ ఆర్గనైజేషన్స్ ఆధ్వర్యంలో అభినందన - తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియం(నాంపల్లి) సా. 6

కళా పర్వ్
ఇండియన్ ఆర్ట్ & కల్చర్ సెలబ్రేషన్ రంగ్‌మంజరి ఆధ్వర్యంలో... స్టేట్ గ్యాలరీ ఆఫ్ ఆర్ట్ (మాదాపూర్) మ. 12.30 కు. (ఈ నెల 27 వరకు... ప్రతిరోజూ ఉ. 11 నుంచి సా. 5)

సినీ సంగీత విభావరి

జీయస్ ఆర్ట్స్ ఆధ్వర్యాన, ఆర్.దమయంతి నిర్వహణలో 'నీ కోసం జీవితమంతా వేచాను సంధ్యలలో', 'ఆజా ఆజా... మై హూ ప్యార్ తేరా', తెలుగు-హిందీ 'సినీ సంగీత విభావరి' - త్యాగరాయ గానసభలో సా.4.30

మీ సభలు, సమావేశాలకు సంబంధించిన సమాచారం, ఆహ్వాన పత్రికలు పంపవలసిన చిరునామా:
వాట్సప్ నెం. 9985411079, citybureau@andhrajyothy.com

ఇన్ఫర్మేషన్ పాయింట్

ABN ఆంధ్రజ్యోతి

మట్టి గణపతే.. మహా గణపతి..

- ఏబీఎన్ - ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో క్యాంపెయిన్
- గ్రేటర్‌లోని 12 కేంద్రాల్లో నేడు విగ్రహాల పంపిణీ

ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ: మట్టి గణపతే.. మహా గణపతి నినాదంతో ఏబీఎన్ - ఆంధ్రజ్యోతి ఎకో ఫ్రెండ్లీ వినాయక ప్రతిమల పంపిణీ చేపడుతోంది. పర్యావరణ పరిరక్షణకు ఏడేళ్లుగా నిర్వహిస్తున్న క్యాంపెయిన్‌లో భాగంగా ఈ సంవత్సరమూ ఉచిత ప్రతిమల పంపిణీ జరగనుంది. వినాయక చవితి సందర్భంగా గ్రేటర్‌లోని 12 కేంద్రాల్లో గురువారం (24-08-17) సాయంత్రం 4 గంటలకు విగ్రహాలను భక్తులకు అందజేస్తారు. పంపిణీ కేంద్రాల వివరాలు జోన్ పేజీలలో చూడొచ్చు.

ట్రిపుల్ ఐటీతో ఎంఏఎన్ఏజీఈ ఎంఓయూ

రాయదుర్గం: వ్యవసాయ రంగంలో సమస్యలపై చేసే పరిశోధనల్లో పరస్పర సహకారం కోసం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్(ఎంఏఎన్ఏజీఈ).. ట్రిపుల్ ఐటీ హైదరాబాద్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ట్రిపుల్‌ఐటీ క్యాంపస్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ పీజె.నారాయణన్, ఎంఏఎన్ఏజీఈ డైరెక్టర్ జనరల్ వి.ఉషారాణి అవగాహన ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. వ్యవసాయ రంగంలో మేనేజ్‌మెంట్ ట్రైనింగ్, కన్సల్టెన్సీ, మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్, పరిశోధన, ఇన్ఫర్మేషన్ సర్వీస్‌పై సహకారం అందించుకోనున్నట్లు ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్ తెలిపారు. అగ్రిటెక్ స్టార్టప్ ఎక్సలేటర్ ప్రోగ్రామ్‌లో ట్రిపుల్‌ఐటీ పరిశోధక విద్యార్థులు, ప్రొఫెసర్లకు ఎంఏ ఎన్ఏజీఈ సహకారం అందించనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.



ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ నారాయణ, ఉషారాణి

'రైతు నేస్తం యాప్'లో సేంద్రియ ఉత్పత్తుల విక్రయం

బంజారాహిల్స్: సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ రైతులు తమ ఉత్పత్తులను నేరుగా అమ్ముకునేందుకు రైతు నేస్తం సేంద్రియ యాప్‌ను రూపొందించింది. రైతులు తమ ఉత్పత్తులను ఈ యాప్‌లో నమోదు చేసుకొని దళారుల అవసరం లేకుండా లాభసాటి ధరకు అమ్ముకునేలా ఏర్పాట్లు చేసినట్టు రైతునేస్తం ఫౌండేషన్ చైర్మన్ వై.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ యాప్‌లో సాగుకు సంబంధించిన విధానాలను, రైతుల సలహాలను, వ్యవసాయ వార్తలను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచనున్నట్టు తెలిపారు. ఆండ్రాయిడ్ ప్లే స్టోర్ ద్వారా యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవచ్చు.

రాయదుర్గం మహాప్రస్థానం
నిర్మాణ సంస్థకు ఉత్తమ సీఎస్ఆర్ అవార్డు

రాయదుర్గం : శ్మశానవాటిక(వైకుంట మహాప్రస్థానం)ను ఆధునిక హంగులతో నిర్మించి ఆంతర్జాతీయ ప్రమాణాలతో సేవలు అందిస్తున్న ఫోనిక్స్ ఫౌండేషన్‌కు హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (హెచ్ఎంఏ) సీఎస్ఆర్ అవార్డును అందజేసింది. బుధవారం కేఎల్ఎన్ ప్రసాద్ ఆడిటోరియంలో నిర్వహించిన హెచ్ఎంఏ 44వ వార్షిక అవార్డు కార్యక్రమంలో గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నట్లు ఫోనిక్స్ ఫౌండేషన్ డైరెక్టర్లు శ్రీకాంత్ బడిగ, ఆకాశ్ చుక్కపల్లి తెలిపారు.



చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని బుధవారం దర్శించుకున్న మధ్యప్రదేశ్ సీఎం సతీమణి సాధన శివరాజ్‌సింగ్, తనయుడు కునాల్‌సింగ్‌కు ఆలయ ట్రస్టీలు శశికళ, సూర్యప్రకాశ్ స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. వారికి అమ్మవారి చీర, ఖజానా (సిల్వర్ కాయిన్), అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. **- చార్మినార్**

'చైతు, సమంత పెళ్లి పనులు మొదలయ్యాయి'

బంజారాహిల్స్: నాగచైతన్య, సమంత పెళ్లి పనులు మొదలయ్యాయని అక్కినేని అమల తెలిపారు. ఇందుకోసం తమ కుటుంబ సభ్యులు ఏర్పాట్లలో మునిగిపోయారన్నారు. ఇద్దరు సినిమా నటులే కావడంతో వీరి గురించి ఏ విషయమూ బయటికొచ్చినా అభిమానులు ఆసక్తిగా చూపిస్తున్నారన్నారు. కుటుంబ సభ్యుల మధ్య పెళ్లి నిరాడంబరంగా జరపాలని నిశ్చయించినట్టు చెప్పారు. సమంత, నాగచైతన్యది ముచ్చటైన జంట అన్నారు. వారిద్దరు పెళ్లి షాపింగ్‌లతో బిజీగా గడుపుతున్నారన్నారు.

రూ.5 కోట్లతో బొటానికల్ గార్డెన్ అభివృద్ధి

గచ్చిబౌలి: కొండాపూర్ కొత్తగూడ బొటానికల్ గార్డెన్, బర్డ్స్‌పార్కును రూ.5 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ చందన్‌మిత్ర, చైర్మన్ బండా నరేందర్ రెడ్డి చెప్పారు. బుధవారం వారు బొటానికల్ గార్డెన్, బర్డ్స్ పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా బొటానికల్ గార్డెన్ అభివృద్ధి బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ బొటానికల్ గార్డెన్, బర్డ్స్ పార్కులో ఇప్పటికే కోటి రూపాయలతో అభివృద్ధి పనులు పూర్తిచేశామని, మిగిలిన రూ.4 కోట్ల అభివృద్ధి పనులను నవంబర్ నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. అలాగే సెప్టెంబర్ 9న సైక్లింగ్ ట్రాక్‌ను రాష్ట్ర మున్సిపల్ శాఖమంత్రి కేటీఆర్ ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమంలో అటవీ అభివృద్ధి సంస్థ ఓఎస్‌డీలు తిమ్మారెడ్డి, నాగభూషణం, డివిజనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, బొటానికల్ గార్డెన్ ఇన్‌చార్జి రాజేంద్రకుమార్ పాల్గొన్నారు.

పదోన్నతులు కల్పించాలని
పే అండ్ అకౌంట్స్ ఉద్యోగుల ధర్నా

నాంపల్లి: పే అండ్ అకౌంట్స్ ఉద్యోగులకు 60 శాతం మేర పదోన్నతులు కల్పించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని నాంపల్లి మరోరంజన్ కాంప్లెక్స్‌లోని డైరెక్టర్ ఆఫ్ పే అండ్ వర్క్స్ కార్యాలయం ఎదుట తెలంగాణ ఉద్యోగులు బుధవారం ధర్నా నిర్వహించారు. తెలంగాణ పే అండ్ అకౌంట్స్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రమణారావు, సహాధ్యక్షుడు రాగి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగుల ప్రమోషన్లకు సంబంధించి డీసీపీని వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. సంస్థ డైరెక్టర్‌గా ఆల్ ఇండియా సర్వీస్‌కు చెందిన ఉన్నతాధికారులను నియమించాలని, దామాషా పద్ధతిలో ప్రమోషన్ల ప్రక్రియను అమలు చేయాలని కోరారు. ధర్నాలో శ్రీనివాస్ గౌడ్, ఆనందకుమార్ పాల్గొన్నారు. కాగా.. డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్లకు పదోన్నతల విషయంలో 510 జీవోను తక్షణమే అమలు చేయాలని తెలంగాణ పే అండ్ వర్క్స్ డివిజనల్ అకౌంట్స్ అధికారుల సంఘం అధ్యక్షుడు సయ్యద్ జియాఉల్లా ఆధ్వర్యంలో నాయకులు నాంపల్లిలోని జాయింట్ డైరెక్టర్ వర్క్స్ అకౌంట్స్ జాయింట్ డైరెక్టర్ దయాదేవికి వినతి పత్రం ఇచ్చారు.

సమాజంలో విలువలను పరిరక్షించాలి : గవర్నర్

అవార్డును అందజేస్తున్న గవర్నర్ నరసింహన్

నాంపల్లి : సమాజంలో నైతిక విలువలు దిగజారిపోతున్నాయని రాష్ట్ర గవర్నర్ ఈ ఎస్ఎల్ నరసింహన్ ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం రాత్రి రెడ్‌హిల్స్‌లోని ఫెడరేషన్ హౌస్‌లో హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ 44వ వార్షిక అవార్డుల ప్రదానం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. నేడు ప్రతి ఒక్కరూ విలువలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, అన్ని రంగాల్లో ఈ విలువలను తప్పకుండా పాటించేందుకు కృషి చేయాలని తెలిపారు. మేనేజ్‌మెంట్ రంగం దేశాభివృద్ధిలో అత్యంత కీలకపాత్ర పోషిస్తుందన్నారు. నిర్వహణ రంగాల్లో విశేష సేవలందించిన వారికి ఏటా ఈ సంస్థ పురస్కారాలతో గౌరవించడం సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. హరీష్ చంద్రప్రసాద్ సంస్థ నిర్వహిస్తున్న కార్యకలాపాలను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పి.రవీందర్, కార్యదర్శి సంజయ్‌కపూర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జి.ఉమా. టి.బాలకృష్ణ, కె.వి.ఎస్.ఎస్. నారాయణరావు, బి.శ్రీకాంత్, డాక్టర్ వి.కె.సరస్వత్ తదితరులు గవర్నర్ నుంచి అవార్డులు స్వీకరించారు.

'రూపన్‌వాలా నివేదికను తిరస్కరిస్తున్నాం'

పంజాగుట్ట : హెచ్‌సీయూ పరిశోధక విద్యార్థి రోహిత్ వేముల మృతిపై కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ నియమించిన జస్టిస్ అశోక్ కుమార్ రూపన్‌వాలా కమిటీ ఇటీవల సమర్పించిన నివేదికను తిరస్కరిస్తున్నామని, కొత్త కమిటీ వేసి పునర్విచారణ జరిపించాలని వక్తలు డిమాండ్ చేశారు. సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ ఆధ్వర్యంలో సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో ప్రముఖ విద్యావేత్త, చుక్కా రామయ్య, ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు, ప్రొఫెసర్‌లు లక్ష్మీనారాయణ, కేవై రత్నం, హెచ్‌సీ యూ అధ్యాపక సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ సత్యనారాయణ, మల్లెపల్లి లక్ష్మయ్య తదితరులు మాట్లాడారు. రోహిత్ వేముల బలిదానంతో విశ్వవిద్యాలయం లోపల దళితులు ఎలాంటి అన్యాయాలకు గురవుతున్నారో వెలుగులోకి వచ్చిందని చుక్కా రామయ్య పేర్కొన్నారు. రోహిత్ మృతికి కారకులైన వారిని కాపాడడానికి మొదటి నుంచి ప్రయత్నం జరుగుతోందన్నారు. రూపన్‌వాలా సింగిల్‌మెన్ కమిటీని హెచ్ఆర్‌డీ మంత్రిత్వ శాఖ నియమించిందని, ఆయన తన పరిధిని దాటి పలు అంశాలపైన విచారణ జరిపారని కాకి మాధవరావు అన్నారు.

బడా గణేశ్ వద్ద రాకపోకలు బంద్

బంజారాహిల్స్: ఖైరతాబాద్ భారీ గణపతిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో పలు దారుల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్టు నగర పోలీసు కమిషనర్ మహేందర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. 25 నుంచి సెప్టెంబరు 4 వరకు ఆంక్షలు అమలులో ఉంటాయన్నారు.

- మింట్ కాంపౌండ్ లేన్, నెక్లెస్ రోటరీ దారుల్లో వచ్చే వాహనాలను ఖైరతాబాద్ లైబ్రరీ వద్దకు అనుమతించారు. ఈ వాహనాలను ప్రభుత్వ ముద్రణాలయం మీదుగా మళ్లిస్తారు.
- రాజీవ్ గాంధీ విగ్రహం నుంచి ఖైరతాబాద్ లైబ్రరీకి వెళ్లే వాహనాలను రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద నిరంకారి నుంచి వెళ్లేందుకు అనుమతిస్తారు.
- రాజ్‌దూత్ హోటల్, ఖైరతాబాద్ మార్కెట్ నుంచి లైబ్రరీకి వెళ్లే వాహనాలను ఎంసీహెచ్ శానిటరీ దారిలో మళ్లిస్తారు.

ప్రైవేటు సెక్యూరిటీ సంస్థల సేవలు కీలకం

• డీజీపీ అనురాగ్ శర్మ

హైదరాబాద్, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర భద్రతకు ప్రైవేటు సెక్యూరిటీ సంస్థల సేవలు కీలకమని డీజీపీ అనురాగ్ శర్మ అన్నారు. ప్రైవేటు సెక్యూరిటీ సంస్థలకు ఇచ్చిన శిక్షణ ముగింపు కార్యక్రమం డీజీపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనురాగ్‌శర్మ మాట్లాడుతూ సెక్యూరిటీ ఏజెన్సీలు శాంతిభద్రతలకు తోడ్పడాలన్నారు. తమ వద్ద పనిచేసే వారికి సంబంధించిన పూర్తి సమాచారం సెక్యూరిటీ సంస్థల వద్ద తప్పక ఉండాలని చెప్పారు. సెక్యూరిటీ పరికరాలు, అత్యవసర సమయాల్లో ఎలా స్పందించాలి, అత్యవసర ఫోన్ నెంబర్లకు సంబంధించిన వివరాలు సెక్యూరిటీ సంస్థలకు అందించిన పుస్తకాల్లో ఉంటాయని, అవసరమైన సమయాల్లో వాటిని ఉప యోగించాలని డీజీపీ సూచించారు. సెక్యూరిటీ సంస్థలు టెక్నాలజీని ఉపయోగించుకోవాలని, తద్వారా భద్రతా చర్యల్ని మరింతగా పెంచుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. డైనమిక్ సెక్యూరిటీ మెకానిజం, పరిశీలన, సాంకేతిక పరిజ్ఞాన వాడకం భద్రతలో కీలకపాత్ర పోషిస్తాయని హోంశాఖ ముఖ్య కార్యదర్శి రాజీవ్ త్రివేది తెలిపారు. ప్రైవేటు సెక్యూరిటీ సంస్థల వద్ద సరిపడ సిబ్బంది, వనరులు ఉన్నాయని, వారి సేవల్ని తెలియజేసే విధంగా బ్రాండ్, ధ్రువీకరణ, లేబిలింగ్‌తో ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. సెక్యూరిటీ సంస్థలకు లైసెన్సుల జారీ విధానాన్ని త్వరలో క్రమబద్ధీకరించనున్నట్టు చెప్పారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న వారికి డీజీపీ అనురాగ్‌శర్మ సర్టిఫికెట్లు అంద జేశారు. కార్యక్రమంలో అదనపు డీజీపీ అంజనీకుమార్, ఐఎస్‌డబ్ల్యూ ఓఎస్‌డీ ఎంకే.సింగ్, ఇంటెలిజెన్స్ చీఫ్ నవీన్‌చంద్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీజీపీ అనురాగ్‌శర్మ

మెడికల్ ఆడిట్‌తో భద్రత

• హైమా-ఇండియా అధ్యక్షుడు ప్రొఫెసర్ మొగ్లీ

హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి : వైద్యరంగంలో మెడికల్ ఆడిట్ అనేది అత్యంతావశ్యకమని హైమా-ఇండియా ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డా.జీవీ మొగ్లీ అన్నారు. హెల్త్ ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (హైమా) ఇండియా సహకారంతో బుధవారం జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆస్పత్రిలో 'మెడికల్ ఆడిట్'పై వర్క్‌షాప్ నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మొగ్లీ మాట్లాడుతూ మెడికల్ రికార్డ్‌కు చెందిన సమాచారాన్నంతటినీ ఎప్పటికప్పుడు తాజాగా ఉంచాలని అన్నారు. అపోలో ఆస్పత్రి సీఈవో వై.సుబ్రమణ్యం మాట్లాడుతూ మెడికల్ రికార్డ్‌ను నిర్వహించుకోవడం వలన అటు వైద్య సమాజం, ఇటు ఆస్పత్రుల పరిపాలన విభాగం భద్రత సంస్కృతిని పెంపొందించినట్టవుతుందన్నారు. ఎన్‌ఆర్‌ఐ అకాడమీ కార్యదర్శి డా.రాజు, ఎన్.మంతెన మాట్లాడుతూ పశ్చిమదేశాల్లోని ఆస్పత్రుల్లో ఖచ్చితమైన మెడికల్ రికార్డ్‌లు నిర్వహిస్తున్న వారిని అభినందించారు. అపోలో హెల్త్‌సిటీ, మెడికల్ సూపరింటెండెంట్ డా. ఎ.రవీంద్ర బాబు మాట్లాడుతూ ఖచ్చితమైన మెడికల్ రికార్డ్‌లను నిర్వహించాలని పారామెడికల్, నర్సింగ్, వైద్య నిపుణులకు సూచించారు. కార్యక్రమంలో అపోలో హెల్త్‌సిటీ జూబ్లీ హిల్స్ జనరల్ సెక్రటరీ శుభాకర్, హైమా ఇండియా ప్రతినిధి వి.నరేందర్ పాల్గొన్నారు.

వర్క్‌షాప్‌ను ప్రారంభిస్తున్న ప్రొఫెసర్ డా. జి.వి మొగ్లీ

ఆర్టీసీని ప్రగతిపథంలో నడిపిస్తాం

• టీఎస్‌ఆర్‌టీసీ చైర్మన్ సత్యనారాయణ • ఆర్టీసీ మెకానిక్‌లు, సూపర్‌వైజర్లకు 'హై మైలేజీ అవార్డుల' ప్రదానం

హైదరాబాద్ సిటీ/ చిక్కడపల్లి , ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో ఆర్టీసీని ప్రగతిపథంలో నడిపించేందుకు అంకితభావంతో పనిచేస్తున్నట్టు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ సోమారపు సత్యనారాయణ తెలిపారు. ఆధునిక టెక్నాలజీ ఉపయోగించి ఏ బస్సు ఎన్ని నిమిషాల్లో వస్తుందో తెలియజేసే విధానాన్ని మరో ఆరేడు నెలల్లో అందుబాటులోకి తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నట్టు చెప్పారు. అశోక్ లేలాండ్ కంపెనీ తయారు చేసిన బస్సు ఇంజన్ల ద్వారా 10 లక్షల కిలోమీటర్ల దూరం ప్రయాణించి అద్భుతమైన ప్రగతిని చూపించిన సందర్భంగా ఆర్టీసీ మెకానిక్‌లు, సూపర్‌వైజర్లు, డ్రైవర్లను హై మైలేజ్ అవార్డులతో సత్కరించారు. ఈ కార్యక్రమం బుధవారం బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కల్యాణమండ పంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్రంలో బస్సు సౌకర్యం లేని 1400 గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించే దిశగా పనిచేస్తున్నట్టు తెలి పారు. గతంలో అయిదు డిపోలు లాభాల్లో ఉండేవని, ఇప్పుడు ఆ సంఖ్య 34కు చేరిందన్నారు. ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ జీవీ.రమణరావు మాట్లాడుతూ బస్సుల ఇంజన్ మెయింటెనెన్స్ సక్రమంగా ఉంటే ఫలితాలు అద్భుతంగా వస్తాయన్నారు. కరీంనగర్, ఖమ్మం, నల్గొండ రీజియన్లు సింహభాగంలో నిలిచాయని, ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మిగతా రీజియన్లు హై మైలేజ్ సాధించేందుకు కృషిచేయాలని సూచించారు. ఏడాది కాలంలో 130 కోట్ల రూపాయల ఆదాయాన్ని సమకూర్చుకున్నట్టు తెలిపారు. ఏడాది కాలంగా ఖర్చు పెరగలేదని, జూలై నాటికి 60 కోట్ల నష్టాలను తగ్గించుకున్నట్టు తెలిపారు. ఇంధన పొదుపు, ప్రమాదాల నివారణ తదితర అంశాల్లో టీఎస్ ఆర్టీసీ ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో అశోక్ లేలాండ్ సౌతిండియా ఉపాధ్యక్షుడు జలజ్‌గుప్త, ఆర్టీసీ ఈడీ రవీందర్, చీఫ్ మెకానికల్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, ఈడీలు, ఆర్‌ఎంలు పాల్గొన్నారు.

ఉద్యోగులకు అవార్డులు అందజేస్తున్న ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, ఆర్టీసీ ఎండీ రమణరావు

మొక్కలకు జియో ట్యాగింగ్

• నిర్వహణ.. మనుగడ పరిశీలనకే

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): హరితహారంలో నాటిన మొక్కల నిర్వహణను పర్యవేక్షించేందుకు జీహెచ్‌ఎంసీ జియో ట్యాగింగ్ చేస్తోంది. నాటిన ప్రతి మొక్క వివరాలను సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా భద్రపరుస్తోంది. ఏ ప్రాంతంలో ఎన్ని మొక్కలు నాటాం..? ఎన్ని పెరిగి పెద్దయ్యాయి..? అన్నది తెలుసుకునేందుకు ఇది ఉపకరిస్తుందని అధికారులు చెబుతున్నారు. ఈ ఏడాది హరితహారంలో భాగంగా ఇప్పటి వరకు 50.16 లక్షల మొక్కలు నాటామని (చాలా వరకు పంపిణీ చేశారు) జీహెచ్‌ఎంసీ వర్గాలు తెలిపాయి. ఇందులో 99 స్థలాల్లో నాటిన 36,58,600 మొక్కలకు జియో ట్యాగింగ్ చేశామని చెబుతున్నారు. నాటిన మొక్కల్లో 78 శాతం మొక్కలకు జియో ట్యాగింగ్ పూర్తి చేసి రాష్ట్రంలోనే జీహెచ్‌ఎంసీ అగ్రస్థానంలో నిలిచింది.

సీఎస్‌ఆర్‌లో ట్రీ గార్డులు..

మొక్కలు నాటడమే కాదు.. వాటి పరిరక్షణకూ జీహెచ్‌ఎంసీ చర్యలు చేపడుతోంది. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీలో భాగంగా వివిధ సంస్థల నుంచి ట్రీ గార్డులను సమీకరించారు. ఇప్పటి వరకు 6325 ట్రీ గార్డులను పలు సంస్థలు అందించాయి. మరిన్ని ట్రీ గార్డుల సమీకరణకు అధికారులు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. నాటిన మొక్కలను ప్రతి శుక్రవారం పరిశీలించి.. నిర్వహణ చర్యలు తీసుకోవాలని కమిషనర్ డాక్టర్ బీ.జనార్దన్‌రెడ్డి ఆదేశించారు. గతేడాది నాటిన మొక్కల్లో 90 శాతం మొక్కలు మనుగడ సాధించాయని ఆయన చెప్పారు. ఈసారి కూడా వీలైనంత ఎక్కువ మొక్కలు మనుగడ సాగించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

ASTROLOGY

★ "బాబాబషీర్‌ఖాన్": వ్యాపారంలో నష్టం, ప్రేమ వివాహం, విద్య విదేశీయానం, సంతానం, ఆర్థిక సమస్యలు మొ. సమస్యలకై సంప్ర:9989689194 AJH-11935

గోల్డ్ ఫైనాన్స్

★ మీ బంగారం బ్యాంకుల్లోగాని, మార్వాడీ షాప్ ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి: 9100329739 AJH-11519

★ మీ బంగారం ముత్తూట్, మణపురం ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ సంప్ర॥7731032401 AJH-11505

★ మీ గోల్డ్ & సిల్వర్ పెరిగిన ధరకు కొనబడును. బ్యాంక్‌ల నుండి తాకట్టు షాపుల నుండి మా డబ్బుతో విడిపించి కొనబడును. సంప్ర.ఫోన్:8688972609 AJH-11856

LOANS

★ హోమ్, మార్టిగేజ్, బీటీ+టాపప్, స్థలం కొని+కన్‌స్ట్రక్షన్ లోన్ (9L-1.5Cr.) బ్యాంకుల నుండి HYD-Around60km లలోని-MC/GP ప్రాపర్టీలపై కావాలనుకొనే ఉద్యోగ, వ్యాపారస్తులకు సిబిల్ & మరేదైనా ఇబ్బంది వున్నా ఇప్పిస్తాను. 9948942000 AJH-11936

SPOKEN ENGLISH

★ 30 DAYS FREE SPOKEN ENGLISH COURSE BY FACULTY FACTORY: BALARAM CONSULTANCY SERVICES mail: facultypoint@gmail.com Contact: 9885526890 AJH-11517

EDUCATION

★ LECTURERS TRAINING for NEET JEE-MAINS & IIT FOUNDATION TEACHERS. BALARAM-9885526890. facultypoint@gmail.com AJH-11566

OLD AGE HOME

★ కల్వరి హోంకేర్ & ఓల్డేజ్ హోం: వృద్ధులకు, పేషెంట్లకు సేవచేయడానికి, వంటచేయడానికి, పిల్లల్ని చూసుకోవడానికి పనివారిని పంపగలం. ☎ 7093153555 / 7032769777 AJH-14283

PLOT FOR SALE

★ గండి మైసమ్మ X రోడ్ వద్ద : ORR లోపల న్యూ HMDA అప్రూవ్డ్ వెంచర్‌లో ప్లాట్స్ LP NO: 46/HMDA/2017, చ.గ.రూ.13,700/-లకే, బ్యాంక్ లోన్స్ & స్పాట్ రి.9951381533. AJH-936

★ "ముద్ర రిసార్ట్స్" రామోజీ ఫిల్మ్ సిటీ చౌటుప్పల్ టోల్ ప్లాజా దగ్గర 100 ఎ॥లో శ్రీగంధం ప్లాంటేషన్స్‌తో ఫాంల్యాండ్ ప్లాట్స్ & రిసార్ట్స్‌లో మెంబర్‌షిప్ లైఫ్ టైమ్ ఫ్రీ. సెల్ : 8885675511 AJG-223

★ 99,000/-లకే 100 చ.గ.ల ఇంటి స్థలం. శంషాబాద్‌కు అతి దగ్గరలో రంగారెడ్డి జిల్లానందు డైరెక్ట్ కంపెనీ ఆఫర్. స్పాట్ రిజి॥ సైట్ విజిట్ ఫ్రీ. సంప్ర: 9949695027 AJH-6854

★ నవ్యాంధ్ర రాజధాని అమరావతికి ఆనుకొని నివాసయోగ్యమైన CRDA అప్రూవల్ పొందిన ప్లాట్లు కలవు. గజము ధర : 10,000/- డెవలప్‌మెంట్ చార్జీలు అదనం. సిరిభూమి డెవలపర్స్ A-49, మధురానగర్, వెంగళరావునగర్, అమీర్‌పేట, హైదరాబాద్. ఫోన్ : 8897544844 AJG-400905

★ విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్ దగ్గర ప్లాట్లు చ.గ. రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సెల్ : 92464 60822 AJB-394

SEX POWERFUL

★ ఆదివాసి ఆయుర్వేద వనమూలికలు, నవయవ్వన అద్భుత దివ్య ఔషధం. రతి సంభోగంలో అతిశక్తి కల్గించును. అంగం దృఢంగా ఉండును. వీర్యం గట్టిపడి స్తంభించును. వయస్సు పైబడిన వారు సైతం వాడవచ్చును. సెల్: 989274075 / 9030102200 AJH-11700

WANTED

★ స్పాట్ జాయినింగ్. చాక్లెట్, బిస్కెట్, బీరు, సెల్‌ఫోన్, ఫ్యాన్, సోలార్, కాటన్ ఫార్మా, కం.కై హెల్పర్స్, ప్యాకర్స్, సూ॥వైజర్స్, కా.జీ.12-18 వేలు, రూం+భో.ఫ్రీ. చదువు లేకున్నా జాబ్. సంప్ర.7075229766 AJH-11857

అర్జెంట్‌గా కావలెను

★ Bank Jobs స్పాట్ జాయినింగ్. జీ.18000/-, HDFC, ICICI, SBI బ్యాంక్స్, ఏజెన్సీలలో M/F స్టాఫ్ కావలెను. Q:10th to PG. All Areas, Age: 18 to 35. ☎ 8897051375 / 8374091793 AJH-11818

ఉద్యోగావకాశాలు

★ Wanted Sales Representatives in Siribhoomi developers. Attractive salary fixed. Cont : A-49, Maduranagar, Vengalaraonagar, Ameerpet, Hyderabad. Ph : 9885122345, 8897544844 AJG-400906

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

పొదుపైన మరియు ఫలితాన్నిచ్చే మార్గం... ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం.

ప్రతిరోజూ 4 లైన్లకు రూ. 690/-* ప్రతి అదనపు లైన్ రూ. 140/-* మాత్రమే

*01.07.2017 నుండి ప్రతి ప్రకటనపై GST (Goods and Service Tax) అదనం

పూర్తి వివరాలకు: ఆంధ్రజ్యోతి ప్రధాన కార్యాలయం, ప్లాట్ నెం. 76, హుడా హైట్స్, అశ్విని ఎన్‌క్లేవ్, జూబ్లీహిల్స్, హైదరాబాద్.

Cell: 9985921380

అమీర్‌పేట్ : 9703618806, సికింద్రాబాద్: 9985921363, కూకట్‌పల్లి: 9703618806
చిక్కడపల్లి: 9985423492, 9985921356, తార్నాక: 9985921363
మెహిదీపట్నం: 9985921386, చార్మినార్: 9985909122, దిల్‌సుఖ్‌నగర్: 9985921352, 9985401470

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు భాగస్వామి సహకారం లభిస్తుంది. కృషి రంగంలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. సంకల్పం నెరవేరుతుంది. ప్రియతములతో విందు వినోదాల్లో పాల్గొంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. క్యాటరింగ్, వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం.

మిథునరాశి: (మే21-జూన్21): ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల రాకతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. విద్యాసంస్థల్లో ప్రవేశం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ప్రోత్సాహకరం. సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రవాణా, ఏజెన్సీలు, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): పొదుపు పథకాలు లాభిస్తాయి. వ్యక్తిగత సౌకర్యాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో కొత్త ప్రయోగాలకు తగిన సమయం. సంకల్పం నెరవేరుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారికి ఉల్లాసంగా ఉంటుంది. ఒక సమాచారం ఆహ్లాదం కలిగిస్తుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ, ఫొటోగ్రఫీ, ఎగుమతుల రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉత్సాహం కలిగిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు సంబంధించిన పనులు పూర్తవుతాయి. ఆర్థిక వ్యవహారాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరం సమావేశాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వేడుకలు, సమావేశాల్లో ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్ల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రులతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పూర్వమిత్రులను కలుసుకుంటారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం లభిస్తుంది. భాగస్వామి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆరోగ్యంపై దృష్టి సారించాలి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో పాల్గొంటారు.

-బిజుమళ్ల బిందుమాధవశర్మ

తక్కువ ధరకే ఖరీదైన ఫోన్లంటూ బురిడీ

- ఇండియా మార్ట్ సైట్‌లో ప్రకటనలు
- నగరవాసికి రూ.3.56లక్షలకు కుచ్చుటోపీ
- నైజీరియన్ సహా ఇద్దరి అరెస్ట్

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ఇండియా మార్ట్ వెబ్‌సైట్‌లో తక్కువ ధరకే ఖరీదైన ఫోన్లంటూ ప్రకటనలిచ్చి మోసం చేసిన ఇద్దరిని సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసులో నైజీరియన్ గాడ్విన్ ఇబే, తనకు సహకరించిన రోహిలిన్ హమర్‌ను బుధవారం అరెస్ట్ చేశారు. ఇరిద్దరూ నగరవాసికి రూ.3.56లక్షల కుచ్చుటోపీ పెట్టారు. డీసీపీ(క్రైమ్స్) జానకీ షర్మిల కథనం ప్రకారం.. కొండాపూర్‌లో నివసించే ప్రైవేట్ ఉద్యోగి.. మొబైల్ ఫోన్ కోసం ఇండియా మార్ట్ వెబ్‌సైట్‌లో శోధించాడు. సామ్‌సంగ్ ఎస్7 ఎడ్జ్ రూ. 15వేలకే అని ఉన్న ప్రకటనను చూశాడు. వెంటనే ఆ ప్రకటనలో పేర్కొన్న నంబర్‌కు ఫోన్ చేశాడు. రొడరిక్ అనే వ్యక్తితో మాట్లాడాడు. నగదును ఆన్‌లైన్‌లో చెల్లిస్తే.. ఫోన్‌ను కొరియర్‌లో పంపిస్తానని అవతలి వ్యక్తి నమ్మించాడు. ఖరీదైన ఫోన్ రూ. 15వేలకే వస్తుండడంతో దుండగుడు చెప్పిన బ్యాంక్ ఖాతాలో నగదును జమ చేశాడు. ఆ తర్వాత కేంద్ర ఆర్థిక శాఖ నిబంధనల ప్రకారం కస్టమ్స్, ఆదాయపు, స్టాంపింగ్, డెలివరీ చార్జీలు చెల్లించాలని మాయమాటలు చెప్పాడు. నిజమేనని నమ్మిన బాధితుడు పలు విడతల రూ.3.56లక్షలను వివిధ బ్యాంకు ఖాతాల్లో జమ చేశాడు. ఆ తర్వాత ఫోన్ చేసినా స్పందించలేదు. మోసపోయానని భావించిన బాధితుడు.. సైబరాబాద్ సైబర్ ఠాణాలో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తును ప్రారంభించారు. మోసం ఢిల్లీ కేంద్రంగా జరిగినట్లు గుర్తించారు. రొహిలిన్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తే.. నైజీరియన్ గాడ్విన్ ఇబే సహకారంతో మోసాలు చేస్తున్నట్లు అంగీకరించాడు. దీంతో అతడిని అదుపులోకి తీసుకున్నారు. 'నైజీరియన్ గాడ్విన్ ఇబే బిజినెస్ వీసా మీద ఢిల్లీకి వచ్చాడు. మణిపూర్‌కు చెందిన రొహిలిన్‌తో అతడికి పరిచయం ఏర్పడింది. ప్రముఖ వెబ్‌సైట్లలో ప్రకటనలిచ్చి మోసం చేయవచ్చని ఇద్దరు పథకం రచించారు. ఆకర్షితులైన వారిని బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ చేయించుకుంటారు. ఆ తర్వాత మొబైల్ ఫోన్లను స్విచ్ఛాఫ్ చేస్తారు. "న్యూఢిల్లీ మునిరిక విలేజ్‌లో నిందితులను అదుపులోకి తీసుకున్నాం. వసంత్ విహార్ పోలీసులు సహకరించారు. వారిద్దరిని ట్రాన్సిట్ వారెంట్ మీద హైదరాబాద్‌కు తీసుకువచ్చాం." అని జానకీ షర్మిల తెలిపారు. తక్కువ ధరకే ఖరీదైన ఫోన్లంటే నమ్మొద్దని ఆమె చెప్పారు. కాగా కేసును ఛేదించిన సైబర్ క్రైం సిబ్బందిని సీపీ సందీప్ శాండిల్య అభినందించారు.

గాడ్విన్ ఇబే

రొహిలిన్ హమర్

గేదెల దొంగతనాలకు పాల్పడిన పాలవ్యాపారులు

- సీసీ పుటేజీతో గుట్టురట్టు - ఆరుగురి అరెస్ట్.. ఏడు గేదెలు, దూడ స్వాధీనం

సైదాబాద్: తన గేదెను దొంగిలించారని కసితో పాటు సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో ఓ పాలవ్యాపారి ఐదుగురితో కలిసి ముఠా ఏర్పరుచుకుని గేదెల దొంగతనాలకు పాల్పడ్డాడు. సీసీ పుటేజీ ద్వారా నిందితులను గుర్తించిన సైదాబాద్ పోలీసులు ఆరుగురు ముఠా సభ్యులతో పాటు వారు దొంగిలించిన ఏడు గేదెలు, ఒక దూడను స్వాధీనం చేసుకున్నారు. మాదన్నపేట సాయిలాల్‌తోటకు చెందిన అరె అనిల్(24) సైదాబాద్ వాణినగర్‌లో డైయిరీ నిర్వహిస్తున్నాడు. రెండు నెలల కిందట అతడి డైయిరీ నుంచి గేదెను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. దీనికి అదే ప్రాంతంలో పాల వ్యాపారం నిర్వహిస్తున్న గుండాల మల్లేష్‌గౌడ్ కారణమని బావించి కసి పెంచుకున్నాడు. సైదాబాద్ న్యూ మెస్కో హౌజ్ వద్ద పాల వ్యాపారి మహ్మద్ కలీముల్లా షరీఫ్(50), బండ్లగూడకు చెందిన పాల వ్యాపారి షేక్ హమీద్(28), హబీబ్ నగర్ యూసుఫేన్ కాలనీకి చెందిన పాల వ్యాపారి సాయం సురేష్(28) కలిసి ఈ నెల 18న రాత్రి వాణినగర్‌లోని గుండాల మల్లేష్‌గౌడ్ డైయిరీలో ఏడు గేదెలు, ఒక దూడను తస్కరించారు. వాటిని తుక్కుగూడ సంతలో అమ్మేందుకు ముందుగా డీసీఎంలో మంకాల్ గ్రామంలోని పాలవ్యాపారి ఉల్లా సురేష్, అందెల శ్రీకాంత్ వద్దకు తరలించారు. బాధితుడు మల్లేష్‌గౌడ్ ఫిర్యాదు మేరకు ఈ నెల 19న సైదాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. సంఘటన జరిగిన సమీపంలో సీసీ కెమెరా పుటేజీలను పరిశీలించి నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించగా దొంగతనం గుట్టురట్టయింది. ఆరుగురు నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు వారు దొంగిలించిన ఏడు గేదెలు, ఒక దూడను స్వాధీనం చేసుకున్నారు.

టీమ్ లీడర్ల వేధింపులు..!

- ఆరు నెలలుగా సహోద్యోగినికి వేధింపులు
- మూడు వారాల్లో 82ఫిర్యాదులు.. 20మందికి జైలు

హైదరాబాద్ సిటీ, ఆగసు 23 (ఆంధ్రజ్యోతి): సహోద్యోగిని వేధిస్తున్న ఇద్దరు టీమ్ లీడర్ల ఆటకట్టించాయి సైబరాబాద్ షీటీమ్స్. కేపీహెచ్‌బీ బ్రాండ్ ఫ్యాక్టరీలో విధులు నిర్వహిస్తున్న ఒక యువతిని ఇద్దరు టీమ్‌లీడర్లు ప్రేమ పేరుతో వేధించారు. ఆమె అంగీకరించకపోవడంతో కొపోద్రిక్తులయ్యారు. పని పేరుతో అసభ్యకరంగా ప్రవర్తించారు. ఆరు నెలలుగా ఇలాగే ప్రవర్తిస్తూ భయభ్రాంతులకు గురిచేశారు. ఆగడాలు శృతిమించడంతో బాధితురాలు సైబరాబాద్ షీ టీమ్స్‌కు ఫిర్యాదు చేసింది. ఇద్దరిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మరొక ఘటనలో.. ఒక ప్రైవేట్ లాబరేటరీలో విధులు నిర్వహిస్తున్న ఒక యువతిని పెళ్లి చేసుకోవాలని సహోద్యోగి వెంబడించాడు. వేరే వ్యక్తితో పెళ్లి సంబంధం కుదిరిందని చెప్పినా వినిపించుకోలేదు. పెళ్లి చేసుకుంటే చనిపోతానని సందేశాలు, ఫోన్లు చేసి ఇబ్బంది పెట్టాడు. పలుమార్లు బెదిరించాడు. ఎంతకూ వినకపోవడంతో బాధిత యువతి షీ టీమ్స్‌కు ఫిర్యాదు చేసింది. ఇలా సైబరాబాద్ పరిధిలో మూడు వారాల్లో 82మంది యువతులు ఆకతాయిలపై ఫిర్యాదు చేశారు. మొత్తం 30కేసులు నమోదవగా 20మంది ఈవ్‌టీజర్లను అరెస్ట్ చేశారు. వారందరికీ సైబరాబాద్ కమిషనరేట్‌లో బుధవారం తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చారు.

వరకట్న వేధింపులు తాళలేక అత్తారింటి ముందు ఆందోళన

బోడుప్పల్: వరకట్న వేధింపులు తాళలేక వివాహిత అత్తారింటి ముందు ఆందోళనకు దిగింది. ఈ సంఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని బోడుప్పల్ లక్ష్మీనగర్‌లో చోటు చేసుకుంది. సదరు వివాహిత, ఆమె తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. మీర్‌పేట్‌కు చెందిన యాదయ్య కూతురు దివ్యకు ముషీరాబాద్‌కు చెందిన జామకాయల రవికిరణ్‌తో రెండు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. పెళ్లి సమయంలో రూ.20లక్షల వరకు కట్న కానుకలు ఇచ్చారు. కొంతకాలం తరువాత భర్త రవికిరణ్‌తో పాటు అత్తమామలు, ఆడ పడుచులు అదనపు కట్నం తేవాలని వేధింపులను ప్రారంభించారు. అదే క్రమంలో వంట గ్యాస్‌ను లీక్ చేసి హత మార్చే ప్రయత్నం సైతం చేసినట్లు బాధితురాలు ఆరోపించింది. ఇదే విషయంపై సరూర్‌నగర్ మహిళా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా స్పందన లేదని, మేడిపల్లి పోలీసులు ఫిర్యాదు తీసుకోవడం లేదని సదరు వివాహిత వాపోయింది. దీంతో అత్తారింటి ముందు ఆందోళన చేస్తున్నట్లు ఆమె తెలిపింది. కాగా దివ్య నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదని మేడిపల్లి పోలీసులు పేర్కొన్నారు.

జైళ్లలో ఔషధ మొక్కల సేద్యం

-హిమాలయ కంపెనీతో జైళ్ల శాఖ ఒప్పందం

ఎంఓయూ కుదుర్చుకుంటున్న జైళ్ల శాఖ ఐజీ నర్సింహ

సైదాబాద్: తెలంగాణలోని కేంద్ర కారాగారాలలోని ఖాళీ భూముల్లో ఔషధ మొక్కలు సేద్యం చేసేందుకు జైళ్ల శాఖ హిమాలయ డ్రగ్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు బుధవారం చంచల్‌గూడలోని సికా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జైళ్ల శాఖ ఐజీ ఆకుల నర్సింహ, హిమాలయ కంపెనీ ఆగ్రిటెక్ ఆపరేషన్ హెడ్ డాక్టర్ ఎస్.వి.జి.కృష్ణశాస్త్రి ఏంఓయూపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ గతంలో ఉమ్మడి రాష్ట్రంలో విశాఖపట్నం, నెల్లూరు, అనంతపురం కేంద్ర కారాగారాలలో హిమాలయ కంపెనీ భాగస్వామ్యంతో ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అదే విధంగా తెలంగాణలో మొదటి సారిగా చర్లపల్లి ఒపెన్ ఎయిర్ జైలు వ్యవసాయ క్షేత్రంలో ఐదెకరాల స్థలంలో తులసీ, అల్ఫాల్ఫా మొక్కలు పెంచేందుకు ఒప్పందం కుదుర్చుకున్నామని వివరించారు. ఔషధ మొక్కల సాగుపై ఖైదీలకు హిమాలయ ప్రత్యేక శిక్షణ అందిస్తుందని తెలిపారు. తరువాత జైలు నుంచి విడుదలైన ఖైదీలు హిమాలయ కంపెనీలో ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఐజీ బి.సైదయ్య, జైలు సూపరింటెండెంట్లు బషీరాబేగం, రాజేష్, భాస్కర్, సికా వైస్ ప్రిన్సిపాల్ మురళీబాబు పాల్గొన్నారు.

టర్కీ నోట్ల పట్టివేత!

- ఇద్దరు నిందితుల అరెస్ట్

హైదరాబాద్‌సిటీ, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): టర్కీ దేశంలో నిషేధించిన లిరా కరెన్సీ మార్పిడికి ప్రయత్నించిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు టాస్క్‌ఫోర్స్ డీసీపీ బి.లింబారెడ్డి తెలిపారు. ప్రకాశం జిల్లా చీరాల నివాసి వల్లెపు సుబ్బారావు(43) జీవనోపాధికి హైదరాబాద్ చేరాడు. ఇక్కడే మేస్త్రీగా పనిచేస్తూ బేగంపేటలో ఉండేవాడు. ఆర్థిక ఇబ్బందులను అధిగమించేందుకు స్నేహితుడు నాగేశ్వరరావును సంప్రదించాడు. తన వద్ద ఉన్న టర్కీనోట్లను ఇండియన్ కరెన్సీగా మార్చితే కమీషన్ ఇస్తానంటూ ఆశ చూపాడు. అతడి నుంచి రూ.10లక్షల విలువైన 100లిరాస్‌ను తీసుకున్నాడు. బోలక్‌పూర్‌కు చెందిన ఎండీ జహంగీర్‌తో కలిసి నోట్లను మార్చుదామని ప్లాన్ వేశాడు. రూ.23లక్షలకు బేరం కుదుర్చుకున్నాడు. వచ్చే సొమ్ములో రూ.3లక్షలు జహంగీర్‌కు కమీషన్ ఇస్తానన్నాడు. కొందరు దళారుల సాయంతో బుధవారం సికింద్రాబాద్ బోయిగూడ హోటల్ ఫ్లోరా వద్దకు చేరారు. సమాచారం అందుకున్న సెంట్రల్‌జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్.శ్రీనివాసరావు, ఎస్సై జి.తిమ్మప్ప, కానిస్టేబుళ్లు సందీప్‌కుమార్, వై.నవీన్‌కుమార్ అక్కడకు చేరారు. ఇద్దరినీ అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.10లక్షల విలువైన 100టర్కీ నోట్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను గాంధీనగర్ ఠాణాలో అప్పగించారు.

రాణించిన జ్ఞానేశ్వర్, రవితేజ

● గోవా ఆంధ్రా కోల్ట్స్ గెలుపు ● మొయినుద్దౌలా గోల్డ్ కప్

0హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ప్రతిష్ఠాత్మక మొయినుద్దౌలా గోల్డ్ కప్ క్రికెట్ టోర్నీలో రెండో రోజు ఆంధ్రా కోల్ట్స్ బోణీ చేసింది. తొలి మ్యాచ్‌లో ఓడిన ఆంధ్ర.. బుధవారం జింఖానా గ్రౌండ్స్‌లో గ్రూప్-ఎలో జరిగిన మ్యాచ్‌లో 118 పరుగుల తేడాతో గోవా సీఏపై నెగ్గింది. సీఆర్ జ్ఞానేశ్వర్ (68), రవితేజ (55) అర్ధ శతకాలతో రాణించడంతో తొలుత బ్యాటింగ్ చేసిన ఆంధ్రా కోల్ట్స్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 292 పరుగులు చేసింది. మహీప్ కుమార్ (50), ధ్రువ్ కుమార్ రెడ్డి (33) సహకారం అందించారు. సౌరభ్ బండేకర్ (3/72) మూడు వికెట్లు పడగొట్టాడు. అనంతరం ఛేదనలో ఆంధ్రా బౌలర్లు నిలకడగా రాణించడంతో గోవా సీఏ 49.2 ఓవర్లలో 174 పరుగులకే కుప్పకూలింది. దర్శన్ మిషాల్ (48) టాప్ స్కోరర్. క్రముద్దీన్ (3/18) మూడు వికెట్లు పడగొట్టగా.. సురేందర్, శ్రీనివాస్‌కు చెరో రెండు వికెట్లు దక్కాయి. ఈ విజయంతో ఆంధ్రా కోల్ట్స్ 4 పాయింట్లు తమ ఖాతాలో వేసుకుంది.

అర్పిత్ సెంచరీ: ఐఓసీ గ్రౌండ్‌లో జరిగిన మరో మ్యాచ్‌లో అర్పిత్ వాసుదేవ్ (106) శతకంతో చెలరేగడంతో విదర్భ సీఏపై సీఏ అండ్ ఏజీ 4 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత బ్యాటింగ్ చేసిన విదర్భ సీఏ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 211 పరుగులు చేసింది. ఉర్వేష్ పటేల్ (73), అపూర్వ వాంఖడే (51) అర్ధ శతకాలు సాధించారు. సౌర్య (4/45) ప్రత్యర్థులను కట్టడి చేశాడు. ఛేదనలో అర్పిత్‌తోపాటు అంకిత్ శర్మ (57 నాటౌట్)రాణించడంతో సీఏ అండ్ ఏజీ 49.3 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది.

ఐదేసిన గౌరవ్: గ్రూప్-బిలో ఈసీఐఎల్ గ్రౌండ్స్‌లో కంబైన్డ్ డిస్ట్రిక్స్‌తో మ్యాచ్‌లో ఎయిరిండియా 9 వికెట్లతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన కంబైన్డ్ డిస్ట్రిక్ట్స్.. గౌరవ్ కుమార్ (5/6) దెబ్బకు 35 ఓవర్లలో 78 పరుగులకే కుప్పకూలింది. స్వల్ప లక్ష్యాన్ని ఎయిరిండియా కేవలం 9 ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి ఛేదించింది. మాన్వీందర్ బిస్లా (29 నాటౌట్), హితేన్ దలాల్ (40 నాటౌట్) అజేయంగా జట్టును గెలిపించారు. ఎయిరిండియాలో టీమిండియా క్రికెటర్ సురేష్ రైనా ఉన్నా.. అతడికి బ్యాటింగ్ చేసే అవకాశం దక్కలేదు. ఆర్ఆర్‌సీలో జరిగిన మ్యాచ్‌లో జోత్స్నిల్ సింగ్ (138 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 103) సెంచరీతో అదరగొట్టడంతో బరోడా సీఏ 95 పరుగుల తేడాతో కేరళ సీఏపై నెగ్గింది. బరోడా నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 222 పరుగులు చేసింది. ఛేదనలో నినాద్ రథ్వా (5/29) చెలరేగడంతో కేరళ సీఏ 34.1 ఓవర్లలో 127 పరుగులకే ఆలౌటైంది.

రైనాతో యువ ప్లేయర్ల సెల్ఫీ

క్వార్టర్స్‌లో సింధు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఏఐటీఏ ఓపెన్ టెన్నిస్ టోర్నీ మహిళల సింగిల్స్‌లో సింధు క్వార్టర్స్‌లోకి ప్రవేశించింది. మహిళల సింగిల్స్‌లో సింధు.. ప్రీతి (కర్ణాటక)పై నెగ్గింది. మొదటి సెట్‌లో సింధు 1-0తో ఉన్న సమయంలో ప్రీతి మ్యాచ్ నుంచి వైదొలిగింది.

విజేత రోహన్

యూసుఫ్‌గూడ: ఐటా టాలెంట్ సిరీస్ టెన్నిస్ టోర్నమెంట్‌లో నగరానికి చెందిన రోహన్ కావలి విజేతగా నిలిచాడు. బంజారాహిల్స్‌లోని సన్‌రైజ్ టెన్నిస్ అకాడమీలో నిర్వహించిన ప ఫైనల్లో ఏపీ ప్లేయర్ భీమ గుమిడిపై రోహన్ కావలి విజయం సాధించాడు.

హకీమ్ ముందంజ

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): తెలంగాణ సీనియర్ స్టేట్ ఓపెన్ ర్యాంకింగ్ క్యారమ్ చాంపియన్‌షిప్‌లో ఎంఏ హకీమ్ (బీఎస్ఎన్ఎల్), సూర్య ప్రకాష్ క్వార్టర్స్‌కు చేరుకున్నారు. బుధవారం జరిగిన పురుషుల సింగిల్స్ ప్రీ క్వార్టర్స్‌లో హకీమ్ 25-11, 25-14తో మహేష్ కుమార్‌పై, సయ్యద్ జహీర్ అహ్మద్ 10-14, 20-11, 25-06తో ఎస్కే జాఫర్‌పై, సూర్యప్రకాష్ (ఆర్‌బీఐ) 25-11, 25-20తో జై కుమార్‌పై, నవీన్ 20-19, 21-17తో కల్యాణ్‌పై నెగ్గారు.

చాంప్ షేర్‌వుడ్ స్కూల్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఐసీఎస్ఈ, ఐఎస్‌సీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఏపీ, తెలంగాణ ప్రాంతీయ పాఠశాలల క్రీడల్లో వాలీబాల్ పోటీల్లో సీనియర్ బాలికల విభాగంలో షేర్‌వుడ్ స్కూల్ టైటిల్ సాధించింది. బుధవారం జరిగిన ఫైన ల్లో షేర్‌వుడ్ స్కూల్ (2-0) 27-25, 25-17తో హెచ్‌పీఎస్ బేం గంపేట్‌పై విజయం సాధించింది.

షేర్‌వుడ్ స్కూల్ విద్యార్థినులు

మూసీ రివర్ ఫ్రంట్ కార్పొరేషన్ అభివృద్ధి సంస్థ కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి

మూసీ పరీవాహక ప్రాజెక్టు

అభివృద్ధికి రూ.1,000 కోట్లు

● మంత్రి నాయిని నరసింహారెడ్డి

నాంపల్లి : మూసీ నది పరీవాహక ప్రాంతాల సమగ్రాభివృద్ధి ప్రాజెక్టుకు ప్రభుత్వం రూ. 1,000 కోట్లు కేటాయించిందని హోంశాఖ మంత్రి నాయిని నరసింహారెడ్డి వెల్లడించారు. నది ప్రక్షాళనకు, పరిసరాలను అందంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. బుధవారం ఆర్‌బీఐ ఎదురుగా మూసీ రివర్ ఫ్రంట్ కార్పొరేషన్ అభివృద్ధి సంస్థ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూసీ నదిని త్వరలో భిన్నంగా చూస్తారని, ఈ దిశగా సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు. మూసీ నది రివర్ ఫ్రంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రేంసింగ్‌రాథోడ్ మాట్లాడుతూ మూసీ నది పరీవాహక ప్రాంతాల్లో సుందరీకరణతో పాటు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ అమీర్, టీఆర్ఎస్ నాయకులు పి.కృష్ణమూర్తి, శంకర్‌యాదవ్, ఆర్‌వీ.మహేందర్‌కుమార్, జీవన్‌సింగ్, కార్పొరేటర్ మమత గుప్తా పాల్గొన్నారు.

సైబరాబాద్‌లో 11 మంది ఇన్‌స్పెక్టర్ల బదిలీ

12 మంది సబ్‌ఇన్‌స్పెక్టర్లకు స్థాన చలనం

కమిషనరేట్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారులకు పోస్టింగ్‌లు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్‌లో 11 మంది ఇన్‌స్పెక్టర్లు, 12 మంది ఎస్సైలను బదిలీ చేస్తూ సైబరాబాద్ సీపీ సందీప్ శాండిల్య బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన వారిలో కమిషనరేట్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వారే అధికంగా ఉన్నారు. రాయదుర్గంలో ఓ ల్యాండ్ సెటిల్‌మెంట్ కేసులో నిందితుడిగా ఉన్న ఇన్‌స్పెక్టర్ దుర్గాప్రసాద్‌ను పేట్ బషీరాబాద్ డీఐగా, ఎస్సై రాజశేఖర్‌ను పోలీస్ కంట్రోల్ రూంకు బదిలీ చేశారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న షాద్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసచారి, ఎస్సై దాసులకు కూడా పోస్టింగ్‌లు ఇచ్చారు. వారం రోజుల క్రితం వారందరిని సీసీ ఆఫీస్‌కు అటాచ్ చేసిన విషయం తెలిసిందే. ఖాళీగా ఉన్న మాదాపూర్ ఎస్‌వోటీ స్థానానికి కె.పురుషోత్తాన్ని కేటాయించారు. కాగా, ఎస్సై నుంచి ఇన్‌స్పెక్టర్‌గా ఇటీవలే పదోన్నతి పొందిన ఇద్దరు అధికారులకు పోస్టింగ్‌లు ఇచ్చారు. స్థానచలనం లభించిన అధికారులు వెంటనే విధుల్లో చేరాలని సీపీ సందీప్‌శాండిల్య ఆదేశించారు. కొత్తగా విధుల్లో చేరిన నలుగురు ఎస్సైలకు పోస్టింగ్‌లు ఇచ్చారు,

ఇన్‌స్పెక్టర్ పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ అయిన స్థానం
కె.పురుషోత్తం	కమిషనరేట్ ఆఫీస్	ఎస్‌వోటీ మాదాపూర్
వి.రామకృష్ణ	కంట్రోల్ రూం	ఐటీ సెల్
టి.ఆనంద్ రెడ్డి	కమిషనరేట్ ఆఫీస్	సీఐ సెల్
ఏ.సత్తయ్య	కమిషనరేట్ ఆఫీస్	కూకట్‌పల్లి ట్రాఫిక్ పీఎస్
ఎస్.శ్రీనివాసచారి	కమిషనరేట్ ఆఫీస్	పోలీస్ కంట్రోల్ రూం
డి.దుర్గాప్రసాద్	కమిషనరేట్ ఆఫీస్	పేట్ బషీరాబాద్ డీఐ
సఫీయుద్దీన్	సీసీఆర్‌బీ	శంషాబాద్ డీఐ
జీ.సత్యనారాయణ	మైలార్‌దేవ్‌పల్లి	పోలీస్ కంట్రోల్ రూం
పీ.రాంచందర్‌రావు	ఐటీ సెల్	ట్రాఫిక్ అడ్మిన్, టీటీఐ

జీఎస్‌టీ అమలు చేయొద్దు

అడ్డగుట్ట : దక్షిణ మధ్య రైల్వేలో పాత పద్ధతినే అమలు చేయాలని, జీఎస్‌టీ అమలు చేయొద్దని ఇండియన్ రైల్వే ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడ్ అసోసి యేషన్ (ఐఆర్ఐపీఏ) అధ్యక్షుడు ఆష్షర్ రియాజ్ ఆధ్వర్యంలో రైల్వే కాంట్రాక్టర్లు బుధవారం సికింద్రాబాద్ రైల్వే జీఎం కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎస్‌టీ కారణంగా దక్షిణ మధ్య రైల్వేలో లక్ష కోట్ల పనులు నిలిచిపోయాయని, కాంట్రాక్టర్లపై ఐదు వందల కోట్ల భారం పడుతుందన్నారు. పాత పద్ధతిలో ఐదు శాతం ధర చెల్లిస్తామని, జీఎస్‌టీ ప్రకారం 18 శాతం చెల్లించలేమంటూ అనేక సార్లు రైల్వే జీఎం, ఉన్నతాధికారులకు వినతిపత్రాలు సమర్పించామని చెప్పారు. స్పందన లేకపోవడంతో ధర్నా చేయాల్సి వచ్చిందన్నారు. డిమాండ్లు పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

మరమ్మతులో శాస్త్రీయత ఎక్కడ

● వేసిన మూణ్నాళ్లకే మళ్లీ గుంతలు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): రహదారుల మరమ్మతుల్లో ఎప్పటిలానే శాస్త్రీయత లోపిస్తోంది. కొత్త అధికారి వచ్చిన ప్రతిసారి సైంటిఫిక్‌గా రోడ్ల నిర్వహణ అంటూ ప్రత్యేక పాఠాలు చెప్పినా.. క్షేత్రస్థాయిలో పనులు చేసి చూపించినా అమలుకు మాత్రం నోచుకోవడం లేదు. దీంతో వేసిన మూణ్నాళ్లకు రోడ్లపై గుంతలు తేలుతున్నాయి. చినుకు పడిన ప్రతిసారి చేసిన చోటే మరమ్మతులు చేస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. నెల రోజుల క్రితం జీహెచ్ఎంసీ రహదారుల నిర్వహణ విభాగం చీఫ్ ఇంజనీర్‌గా జియావుద్దీన్ బాధ్యతలు స్వీకరించారు. వెంటనే అధికారులతో సమావేశాలు నిర్వహించి.. శాస్త్రీయంగా మరమ్మతులు ఎలా చేయాలో జోన్ల వారీగా సమావేశాలు ఏర్పాటుచేసి వివరించారు. కొన్ని ప్రాంతాల్లో స్వయంగా పర్యటించి పనులు చేయించారు. అయినా ఇప్పటికీ మునుపటి లాగానే మరమ్మతులు జరుగుతున్నాయి. వాస్తవంగా రోడ్డుపై గుంత పడితే.. మొదట దానిని క్రమ ఆకారంలో తవ్వాలి. ఆ తరువాత బీటీ ద్రవం వేయాలి. దానిపై కంకర, బీటీ మిక్స్ వేసి రోలర్‌తో తిప్పాలి. చిన్న గుంతలైతే చిన్న రోలర్ తిప్పాలి. అప్పుడే అంతకుముందున్న రోడ్డుతో సమానంగా గట్టిపడుతుంది. కొన్ని ప్రాంతాల్లో రోలర్ తిప్పకుండానే బీటీ మిక్స్ వేసి మరమ్మతులను మమ అనిపిస్తున్నారు. వాహనాల రాకపోకల సమయంలో సగం బీటీ చెల్లా చెదురవు తుండగా... వర్షం పడితే మొత్తం కొట్టుకుపోయి ఎప్పటిలానే మారుతోంది. గణేశ్ నవరాత్రోత్సవాలు రేపట్నుంచి ప్రారంభమవుతోన్న నేపథ్యంలో రోడ్లపై కనిపిస్తోన్న గుంతలు కలవరపెడుతున్నాయి. ఇప్పటికే మండపాలకు వినాయక విగ్రహాల తరలింపు ప్రారంభమైంది. రోడ్లపై ఉన్న గుంతలతో కొన్నిచోట్ల విగ్రహాలు కిందపడుతున్నాయి. నిమజ్జనం నాటికైనా రహదారులను పూర్తిస్థాయిలో మరమ్మతు చేస్తే బాగుంటుందని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి నాయకులు కోరుతున్నారు.

గణపతి బొప్పా మోరియా... ఆదా లడ్డూ కాలియా నినాదాలు... యువత తీన్ మార్ డ్యాన్స్‌లు ఒకవైపు.. కలిసికట్టుగా పూజలు, భజనలు మరోవైపు.. ఇదీ నగరంలో వినాయక చవితి సందడి. ఇదంతా ఓ పది రోజులే.. తర్వాత ఎవరి దారి వారిదే అనుకుంటాం. కానీ.. గణపతి విగ్రహ ఏర్పాటుతో అనేక కొత్త విషయాలు తెలుసుకోవచ్చని మానసిక నిపుణులు చెబుతున్నారు. అవేంటో తెలుసుకుందామా..

- ఆర్థిక సర్దుబాట్లపై అవగాహన
- కొత్త స్నేహాలకు అవకాశం
- శ్రమపడే తత్వం అలవాటు

చవితి నేర్పే జీవన పాఠాలు

ఫైల్‌ఫొటో

(బంజారాహిల్స్)

యువతకు సామాజిక బాధ్యతను పెంచడంతో పాటు పర్యావరణంపై అవగాహన తీసుకురావడానికి వినాయక చవితి దోహద పడుతుందని మానసిక నిపుణులు చెబుతున్నారు. కొత్త పరిచయాలు, ఆర్థిక సర్దుబాట్లు, అధికారులతో పరిచయాలు.. ఇంతే కాదు సామాజిక విషయాలపై అవగాహన ఏర్పడుతుందంటున్నారు. ముఖ్యంగా లక్ష్యాన్ని చేరుకోవడం ఎలా అనే అంశంపై చవితి వేడుకలు అనేక పాఠాలు నేర్పుతాయని అంటున్నారు. మానసిక నిపుణులు డాక్టర్ సహాయ్.

పరిచయాలు పెంచుతుంది..

మారుతున్న కాలంతో మనిషి పరుగులు తీస్తున్నాడు. విద్యార్థులైతే ఉదయం లేచిన దగ్గర్నుంచి రాత్రి వరకు బిజీ షెడ్యూల్‌తో గడిపేస్తున్నారు. కనీసం పక్కింట్లో ఎవరుంటున్నారో కూడా తెలియని లోకంలో బతికేస్తున్నారు. స్కూల్, కళాశాల ఫ్రెండ్స్ తప్పితే కాలనీ, బస్తీలో తమ వయసు వారు ఉంటున్నారని కూడా మరిచిపోతున్నారు. ఈ నేపథ్యంలో వినాయక నవరాత్రి వేడుకలు వయసుతో నిమిత్తం లేకుండా కొత్త పరిచయాలను పెంచుతాయి. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. వేడుకల్లో ఏర్పడ్డ పరిచయాలు చాలా కాలం అలాగే కొనసాగుతున్నాయని ఇటీవల ఓ సర్వేలో చెబుతుంది.

పర్యావరణ పాఠాలు..

రసాయనాలతో చేసిన విగ్రహాలు పర్యావరణానికి హాని కలిగిస్తాయని కుర్రకారు తెలుసుకుంటున్నారు. చాలా మంది సహజ రంగులతో చేసిన వాటినే కొనుగోలు చేసేందుకు మొగ్గు చూపుతున్నారు. మట్టి వినాయకులను పూజించడంతో పాటు కాలుష్యం కలిగించే వాటికి దూరంగా ఉండేందుకు ప్రయత్నిస్తున్నారు.

టీం స్పిరిట్..

ఏదైనా సాధించాలంటే శ్రమతో పాటు టీం స్పిరిట్ కూడా ముఖ్యమే. ఓ బృందంగా ఉంటూ ఎవరి మనసు నొప్పించకుండా ఎలా వ్యవహరించాలో నవరాత్రి ఉత్సవాలు యువతకు నేర్పుతాయి. ఉత్సవ కమిటీలో కనీసం ఇరవై మందికి పైగా ఉంటారు. వీరంతా వేడుకలకు పదిహేను రోజుల ముందు నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకుంటారు. బృందంలో ఎలా నడుచుకోవాలనే విషయం నవరాత్రి ఉత్సవాలు నేర్పిస్తాయి. దీనివల్ల నైతిక స్థైర్యం పెరుగుతుంది.

ఆర్థిక సంస్కరణలపై అవగాహన..

వేడుకల నిర్వహణ ఖర్చుతో కూడుకున్న పని. స్థాయిని బట్టి వేల రూపాయల నుంచి లక్షల వరకు వెళుతుంది. వచ్చిన చందాలతోనే ఉత్సవాలు పూర్తి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాల్సి ఉంటుంది. దీని వల్ల ఆర్థిక సంస్కరణలపై యువతకు అవగాహన కలుగుతుంది. మార్కెట్‌లో నిత్యావసరాల ధరలు తెలుసుకునే వెసులు బాటు లభిస్తుంది.

ఫైల్‌ఫొటో

సైక్లింగ్.. శరీరానికి చక్కటి వ్యాయామం. మౌలిక సదుపాయాలు పెరగడం.. సుఖం కోరుకోవడం.. మరీ ముఖ్యంగా కాలంతో పోటీ పడుతుండటంతో.. సైకిల్‌కు కాలం చెల్లింది. సుఖం తెచ్చిన అనారోగ్యం కారణంగా ఇప్పుడు సైక్లింగ్ పట్ల ఆదరణ పెరుగుతోంది. అబ్బాయిలతో పాటు సిటీ అమ్మాయిలు కూడా కొంత కాలంగా సైకిల్‌పై మక్కువ చూపుతున్నారు.

- నగరంలో సైక్లింగ్‌పై పెరుగుతున్న క్రేజ్
- 400-500 మంది యాక్టివ్ మహిళా రైడర్లు
- కార్పొరేట్ కంపెనీల ఉద్యోగులే ఎక్కువ
- ప్రత్యేక రైడ్‌లు నిర్వహిస్తున్న క్లబ్‌లు
- నగరంలో రూ. 9 లక్షల విలువైన సైకిళ్లు

మహిళలు.. సైక్లింగ్ మహారాణులు

సైకిల్ తొక్కలేరనుకోవడం భ్రమ..

అమ్మాయిలు సైకిల్ ఎక్కువ దూరం తొక్కలేరనుకోవడం భ్రమ. అట్లాంటా ఫౌండేషన్ చేసే రిపబ్లిక్ రైడ్స్‌లో 53 కిలోమీటర్లు ఆగకుండా సైకిల్ తొక్కిన వారున్నారు. రీసెంట్‌గా జెన్‌క్యు ఫ్రీడం రైడ్‌లో 30 కిలోమీటర్లు తొక్కాను.

- లావణ్య, సాఫ్ట్‌వేర్ టెస్టింగ్ ప్రొఫెషనల్

ఒత్తిడి తట్టుకోవడానికి..

వర్కింగ్ ఉమెన్, అటు ఆఫీసు, ఇటు ఇల్లు, కుటుంబం చూసుకోవాల్సి ఉంటుంది. వీరిమీద ఒత్తిడి చాలా ఎక్కువగా ఉంటుంది. దాన్ని అధిగమించాలంటే అబ్బాయిల కన్నా మరింత ఫిట్‌గా ఉండాల్సి ఉంది. ఒత్తిడిని అధిగమించడానికి మంచి ఫుడ్, కలతలు లేని నిద్ర, వ్యాయామం అవసరం. మా ఉద్యోగులలో 30% మంది మహిళలే. అందరూ సమానమే అన్న భావన కల్పించడానికి కలిసి పనిచేస్తుంటాం. ఒత్తిడి ఎదుర్కోవడానికి సైక్లింగ్ ఓ మంచి మార్గంగా ఉపయోగపడుతోంది.

- మురళి బొల్లు, ఎండీ, జెన్‌క్యు

ఒక సైకిల్.. ప్రయోజనాలెన్నో..

సైక్లింగ్ ప్రయోజనాలను ఇప్పుడు ప్రతి ఒక్కరూ గుర్తిస్తున్నారు. మంచి ఆరోగ్యానికి మాత్రమే కాదు ఫిట్‌నెస్‌కూ ఇది ఓ మార్గంగా భావిస్తున్నారు. తాను ఫిట్‌నెస్ కోసమే సైక్లింగ్ చేస్తున్నానని సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని సింధుజ అన్నారు. అరగంట పాటు రోజూ సైక్లింగ్ చేయడం వల్ల మైండ్ రిలాక్స్ అవుతుందని చెప్పారు. ఈమె ఒక్కరే కాదు ఇలాంటివారు చాలామంది కనిపిస్తున్నారిప్పుడు. బెటర్ ఫిట్‌నెస్, బాడీ కోసం తాను సైక్లింగ్ చేస్తున్నానని మరో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని కావ్య చెప్పారు. మోకాళ్లు, వెన్నుపూసకు తగిన వ్యాయామం లభిస్తోందన్నారు. 'బద్దకంగా ఉన్నప్పుడు సైకిల్ తొక్కండి. దానివల్ల మెదడులో న్యూరోట్రాన్స్‌మీటర్ డోపమైన్ విడుదలవుతుంది. ఇది శక్తితో లింక్ అయి ఉంటుంది. మజిల్ టోనింగ్‌తో పాటుగా కార్డియోవాస్క్యులర్ హెల్త్‌కు, రక్తప్రసరణకు తోడ్పడుతుంది. ఇన్ని ప్రయోజనాలున్నాయి కాబట్టే సైకిలింగ్ పట్ల రోజు రోజుకీ మక్కువ పెరుగుతుంది" అని సైకుల్ ప్రతినిధి అభిషేక్ అన్నారు. అధ్యయనాలు కూడా అవి నిజం అని చెబుతున్నాయి. ఓ గంట సైకిల్‌ను 10 మైళ్ల వేగంతో తొక్కితే 260 కేలరీలు ఖర్చవుతాయని, వెయిట్ లాస్ ప్రోగ్రామ్‌లో దీన్ని ఓ భాగం చేసుకోవచ్చునని ఫిట్‌నెస్ నిపుణులు చెబుతున్నారు.

ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ

హైదరాబాద్ బై సైక్లింగ్ క్లబ్, జెన్ క్యు, ద అట్లాంటిక్ ఫౌండేషన్ లాంటి సంస్థలు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. లీజర్ సైక్లిస్ట్‌లు మాత్రమే కాదు.. తమ చిన్ననాటి మధురస్మృతులను నెమరువేసుకోవడానికి బృందాలుగా సైక్లింగ్ చేస్తున్నారు. సైకిల్ అంటే పేదోడి రవాణ సాధనం అనే భావన ఉండేది. ఇప్పుడు ఆ భావన పూర్తిగా పోతోంది. నగరంలో రూ. 3 వేల నుంచి 9 లక్షల రూపాయల ఖరీదు చేసే సైకిళ్లను విక్రయిస్తుండడమే దీనికి నిదర్శనం.

పెరిగిన ఈవెంట్స్

సైక్లింగ్ పట్ల మహిళల్లో మక్కువ పెరుగుతోంది. వినోదం సంగతి పక్కనపెడితే, ఫిట్‌నెస్‌కు ఇదో మార్గంగా వారు భావిస్తున్నారు. పర్యావరణ ప్రయోజనాలనూ పరిగణనలోకి తీసుకుంటున్నారు. ఇదే విషయమై సైకిల్ షేరింగ్ కార్యక్రమం సైకుల్‌లో పనిచేసే సూర్య మాట్లాడుతూ 'సైక్లింగ్ ఈవెంట్స్‌లో మహిళలు పాలుపంచుకోవడం బాగా పెరిగింది. ఎక్కువ మంది మహిళలు సైక్లింగ్ పట్ల ఆసక్తి కనబరచడానికి ఫిట్‌నెస్ పట్ల ప్రేమే కారణం.' అని అన్నారు. గంటకు రూ. 75 చెల్లించి మరీ సైకిల్‌ను ప్రతి రోజూ కనీసం రెండు గంటలు తొక్కేవాళ్లు ఇప్పుడు ఎక్కువగానే కనపిస్తున్నారు. నెక్లెస్‌రోడ్, మాదాపూర్‌లలోని బైక్ స్టేషన్లలో మగవారితో పాటుగా మహిళలూ సైకిల్స్‌ను అద్దెకు తీసుకుంటున్నారు. వారాంతాలలో జరిగే ఫన్ సైకిల్ రైడ్స్ మొదలు రిపబ్లిక్, ఇండిపెండెన్స్ డే రైడ్స్, పీస్ రైడ్స్.. ఇలా సంవత్సరానికి దాదాపు 100 సైకిల్ రైడ్స్ నగరంలో జరుగుతుంటే వీటిలో పాల్గొనే మహిళల సంఖ్య ప్రతి రైడ్‌కూ పెరుగుతూనే ఉందని సూర్య అంటున్నారు. నగరంలో దాదాపు 400 - 500 మంది సీరియస్ ఉమెన్ సైకిల్ రైడర్లు న్నారు. గత సంవత్సరం అసిస్టెంట్ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ పద్మ హైదరాబాద్ నుంచి అమరావతికి సైకిల్ యాత్ర చేయడం గుర్తుండే ఉంటుంది. ఈమె ఒక్కరే కాదు హైదరాబాద్ నుంచి విజయవాడ తదితర ప్రాంతాలకు ఏదో ఒక కారణంతో మహిళలు సైకిల్ రైడ్స్ చేస్తున్నారు.

వసతులున్నాయా..?

కోపెన్‌హాగన్‌లో 40 వేల మంది మహిళలు ప్రతి రోజూ సైకిల్స్‌పై కార్యాలయాలకు వెళ్తున్నారు. ఆ మేరకు అక్కడ మౌలిక వసతులు ఉన్నాయి. నగరంలో ఉన్నాయా అని అంటే ప్రశ్నార్థకమే! ఇటీవలి కాలంలో తెలంగాణా ప్రభుత్వం సైకిల్ ట్రాక్‌లను నిర్మిస్తుండటం మంచి పరిణామమని సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు పేర్కొంటూ మరింతగా విస్తరించాల్సిన ఆవశ్యకత ఉందంటున్నారు. ఓఆర్ఆర్ చుట్టూ సైక్లింగ్ ట్రాక్‌తో పాటుగా ఐటీ కారిడార్, మరికొన్ని ప్రాంతాలలో ప్రత్యేకంగా సైకిల్ ట్రాక్స్ నిర్మిస్తామనే ప్రభుత్వ ప్రకటన వాస్తవరూపం దాల్చితే మరింత ఉత్సాహంగా నగరంలో మహిళలు సైకిల్స్ మీద ఆఫీసులకు వెళ్తారేమో..!

చిన్నతనంలో సైకిల్ తొక్కాను కానీ..

చిన్నతనంలో సైకిల్ తొకాను కానీ ఇప్పుడు లేదు. కానీ మా ఆఫీసులో సైక్లింగ్ కల్చర్ ఉండడంతో ఆసక్తి పెరిగింది. మూడోసారి 30 కిలో మీటర్ల రైడ్ చేస్తున్నా. చిన్నప్పుడు సైకిల్ తొక్కడం హాబీ అయితే ఇప్పుడు ఫిట్‌నెస్ కోసం అవసరమనిపిస్తుంది.

- సింధూజ, సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని

డెడికేటెడ్ సైకిల్ లేన్స్ ఉంటే బాగుంటుంది..

మాదాపూర్ లాంటి ప్రాంతాల్లో సైకిల్ ట్రాక్స్ అభివృద్ధి చేశారు కానీ సైక్లింగ్ కన్నా ఇతర అవసరాల కోసమే ఎక్కువ వాడుతున్నారు. కోల్‌కాతాలో సైకిల్ లేన్‌లో ఇతర మోటార్ వాహనాలను అనుమతించరు. అదే తరహా ప్రోత్సాహం ఇక్కడ కావాలి.

-నిరుపమ, కవిత, ఐటీ ఉద్యోగులు

భెల్.. జలసంరక్షణలో వెల్..

పరిశ్రమ నుంచి వచ్చే వ్యర్థనీటిని నిలువచేసే భారీ సంప్

- భూగర్భ జలాల సంరక్షణకు కృషి
- ప్రతి చుక్కా వినియోగంలోకి..
- 70 వేల లీటర్ల నీటి సామర్థ్యం గల సంపు
- ఐఎస్‌ఓ 14001 సర్టిఫికెట్ కైవసం

దేశ మహా రత్న సంస్థగా పేరొందిన భారత భారీ విద్యుత్ పరికరాల సంస్థ (భెల్) యాజమాన్యం నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేయడమే కాదు.. పర్యావరణ పరిరక్షణ, భూగర్భజలాల సంరక్షణలోనూ శభాష్ అనిపించుకుంటోంది. భూగర్భ జలాల సంరక్షణ, వినియోగంలో ఇప్పటికే అంతర్జాతీయ స్థాయిలో భెల్ పలు ప్రశంసలు పొందింది.

(భెల్ కాలనీ)

ఉత్పత్తి కోసం ఉపయోగించే ప్రతి నీటి చుక్కా వృథా కాకూడదని భెల్ పరిశ్రమ ఆవరణలో నీటిని శుద్ధి చేసే ఎఫ్లూయంట్ ప్లాంట్‌ను ప్రారంభించారు నిర్వాహకులు. ఐఎస్ఓ 14001 సర్టిఫికెట్‌ను కైవసం చేసుకున్నారు. నిత్యం పరిశ్రమలోని వివిధ విభాగాల్లో, క్యాంటిన్‌లో వాడే నీటిని శుద్ధి చేసేందుకు హెచ్ఆర్‌డీ వసతి గృహాల ప్రాంగణంలో భారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. శుద్ధి చేసిన నీటిని లక్షలాది మొక్కలను అందిస్తున్నారు. పచ్చదనాన్ని పెంపొందిస్తున్నారు. నీటి శుద్ధికి మూడు దశాబ్దాల క్రితమే రామచంద్రాపురం బస్‌డిపో వద్ద ఎఫ్లూయంట్ ప్లాంట్‌ను ప్రారంభించినా సామర్థ్యం ఎక్కువగా లేకపోవడంతో సుదీర్ఘ కాలం పని చేయలేదు. పైపులు శిథిలావస్థకు చేరుకున్నాయి. సమస్యపై దృష్టి సారించిన యాజమాన్యం దాదాపు రూ.40 లక్షల వ్యయంతో మూడేళ్ళ క్రితం పరిశ్రమ ఆవరణలోనే నూతన ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టింది. భూగర్భ జలాల సంరక్షణకు చేపడుతున్న ప్రయత్నాలు ప్రస్తుతం సత్ఫలితాలిస్తున్నాయి.

పనిచేసే విధానం...

వ్యర్థ జలాలను, ముడి పదార్థాలను వేరు చేసి, నీటిలోని బంక, జిగరుతనాన్ని తొలగించి ఆ నీటిని తిరిగి వినియోగించుకునేలా ఎఫ్లూయంట్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. పరిశ్రమలోని క్యాంటిన్‌లు, బ్లాకుల్లో వాడే నీటిని ఈ ప్లాంట్‌కు తరలిస్తారు. 70 వేల లీటర్ల నీటిని నిల్వ చేసే సామర్థ్యం గల సంప్ ఉంది. ఈ సంప్‌లో ఏర్పాటు చేసిన జాలీల ద్వారా వ్యర్థ పదార్థాలు వేరవుతాయి. ఆ నీటిని మరో కనెక్షన్ ద్వారా ట్యాంకులోకి వదులుతారు. ఆ నీటిలో పలు రసాయనాలు కలపడంతో గ్రీస్, నూనె, ఇనుప ముక్కలు, రవ్వలు, బరువైన పదార్థాలు కిందకు జారగా మిగిలిన నీరు మరో బ్లాకులోకి చేరుతుంది. ఇక్కడే అసలైన ప్రక్రియ ప్రారంభమవుతుంది. ముడి పదార్థాలను వేరుచేసి ఆయిల్, గ్రీస్‌లను తొలగించిన నీటిలో మిగిలి ఉన్న బ్యాక్టీరియా, విషపూరిత రసాయనాలను, క్రిములను బ్లాకులో ఏర్పాటు చేసిన ప్రత్యేక యంత్రాలతో బయోమెట్రిక్ విధానంలో శుద్ధి చేస్తారు. ఆ నీటిని మరో సంప్‌లోకి తరలించి ఉపయోగించుకునేందుకు సిద్ధం చేస్తారు. తాగేందుకు మినహా ఇతర అన్ని అవసరాలకూ ఈ నీటిని ఉపయోగించుకోవచ్చు. భెల్ యాజమాన్యం పర్యావరణ పరిరక్షణకు శుద్ధజలాలను వినియోగిస్తోంది. టౌన్‌షిప్, పరిశ్రమలోని లక్షలాది మొక్కలకు అందిస్తోంది.



నిర్వహణ వివరాలు తెలిపే పట్టిక

శుద్ధి చేసిన నీరు

సూక్తి

సేవను మించిన
ఆనందం లేదు
సంతోషాన్ని
మించిన సంపద
లేదు

టంగ్ ట్విస్టర్స్

1. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
2. Chester Cheetah chews a chunk of cheep cheddar cheese.
3. Real rock wall, real rock wall, real rock wall
4. A gazillion gigantic grapes gushed gradually giving gophers gooey guts.

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : ఏ రోజు పని ఆ రోజే చేయడం ఉత్తముల లక్షణం. అర్థమైందా?

బంటు : అర్థమైంది టీచర్. రేపటి హోంవర్క్ రేపే చేయాలి. ఈ రోజు కాదు!

టీచర్ : !!!!!!!!

ఓటమే లేకుండా..

ఏ ఆటలోనైనా గెలుపు-ఓటములు తప్పవు. కానీ కెరీర్ మొదలుపెట్టిన నాటి నుంచి ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా విజయాలు సాధించడం మామూలు విషయం కాదు. పుణేకు చెందిన జూనియర్ గోల్ఫర్ ఆర్యమన్ సింగ్ అదే చేసి చూపించాడు . నాలుగేళ్లుగా విజయాలే సాధిస్తూ దూసుకుపోతున్నాడు. 'ఇండియన్ గోల్ఫ్ యూనియన్- వెస్ట్ జోన్' అందించే 'ఆర్డర్ ఆఫ్ మెరిట్'ను వరుసగా మూడు సార్లు సాధించాడు. జోనల్ లెవల్‌లోనూ, జాతీయ స్థాయిలోనూ ఈ జూనియర్ గోల్ఫర్‌కు తిరుగులేదు. జూనియర్ గోల్ఫ్ చరిత్రలో 1,266 రోజులుగా ఓటమి ఎరుగని అజేయుడిగా నిలిచి సరికొత్త రికార్డు సాధించాడు.

ఆర్యమన్ సింగ్ వయసు పదేళ్లు. ప్రొఫెషనల్ ప్లేయర్‌గా గోల్ఫ్ ఆడటం మొదలెట్టి నాలుగేళ్లు అవుతోంది. జోనల్ లెవల్‌లో ఇంతవరకు ఆర్యమన్‌కు తిరుగులేదు. ఈ ఛోటా గోల్ఫర్ తన కెరీర్‌లో ఒక్క మ్యాచ్‌ను కూడాచేజార్చుకోలేదు. 1,266 రోజులుగా తన విజయ యాత్ర కొనసాగిస్తూ జూనియర్ లెవల్ గోల్ఫ్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు.

'నా నాలుగో ఏట నుంచి గోల్ఫ్ ఆడటం మొదలుపెట్టాను. రెండు సంవత్సరాల పాటు గోల్ఫ్ సాధన చేశాను. ఆట గురించే ఎప్పుడూ ఆలోచించేవాడిని. జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయుల్లో జరిగే ప్రతి గోల్ఫ్ టోర్నమెంట్‌లో పాల్గొనేవాడిని. అహ్మదాబాద్‌లోని 'కెన్స్‌విల్లే గోల్ఫ్ కోర్సు'లో జరిగిన మ్యాచ్‌లో తొలిసారిగా విజయం సాధించాను. ఆనాటి నుంచి ప్రతి మ్యాచ్‌లోనూ విజయం సాధిస్తూ వస్తున్నాను. మూడేళ్లుగా 'జస్టిన్ పార్కన్స్' నాకు కోచింగ్ ఇస్తున్నాడు. గోల్ఫ్ క్రీడలో పేరుగాంచిన మార్క్ రోయ్, డేవిడ్ స్టాక్టన్, విజయ్ దివెచ వంటి దిగ్గజాల దగ్గర ఎన్నో మెలకువలు నేర్చుకున్నాను. నేనింకా గోల్ఫ్ నేర్చుకునే దశలోనే ఉన్నాను. భవిష్యత్తులో ఈ క్రీడలో మరింత రాణించాలని అనుకుంటున్నాను. నాకు గోల్ఫ్‌తో పాటు క్రికెట్, బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, టెన్నిస్ క్రీడలంటే కూడా ఎంతో ఇష్టం. సమయం చిక్కితే అవి కూడా ఆడుతుంటాను. టీవీ చూస్తాను. స్కూల్‌వర్క్ కంప్లీట్ చేసుకున్న తర్వాతే ఆటలు ఆడతాను'

- ఆర్యమన్

ఔనా!

ఉడుము ఊపిరి తీసుకోకుండా నీటిలో అరగంట పాటు ఉండగలదు.

చుక్కలు కలపండి

మీకు తెలుసా?

58 శాతం మంది మహిళలు ప్రతిరోజూ నెయిల్ పాలిష్ వేసుకుంటారని ఓ అధ్యయనంలో తేలింది.

రంగులు వేయండి

బొమ్మ గీయండి



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. KJOE ▸ ....
2. HAET ▸ ....
3. THBA ▸ ....
4. RSHU ▸ ....

చెప్పగలరా?

నాడిలో ఉన్నా కానీ కోడిలో లేను
జూలులో ఉన్నా కానీ జూన్‌లో లేను
గుడిలో ఉన్నా కానీ బడిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

దారి కనుక్కోండి



జవాబులు

చెప్పగలరా? : నాలుగు
జంబ్లింగ్ వర్డ్స్ :
1. JOKE 2. HATE/HEAT 3. BATH 4. RUSH

PRASADS 1.00,3.30,8.15,10.45
PVR 11.35,2.20,7.35,10.20
PVR బంజారాహిల్స్ 1.50,7.45,11.00
PVR - పంజాగుట్ట 4.55,7.40,10.20
PVR 11.10,1.50,5.00,7.35,10.50
INOX 11.00,4.40,7.20,10.00
INOX - కాచిగూడ 10.20,5.25,9.50
Cinemas Ameerpet ఎ/సి - 11.00,1.50,7.40
Cinemas Shameerpet - శామీర్‌పేట్ 1.50,7.40
Cinépolis - కూకట్‌పల్లి 11.40,2.15,7.50
Cinépolis - 11.00,2.20,7.55,10.45
Cinépolis ఎ/సి - 11.10,2.00,7.35
Cine Planet - కొంపల్లి 10.50,4.00,7.40
ఎ/సి - 11.40,2.20,7.40
ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,9.15
ASIAN ఉప్పల్ 11.00,4.50,7.50
ASIAN - కూకట్‌పల్లి 10.50,4.50
ASIAN - అత్తాపూర్ 4.40,10.40
ASIAN రాధిక - కాప్రా 1.50,7.40
MULTIPLEX ఎ/సి - 11.15,4.45,10.15
ASIAN శ్రీదేవి - హన్మకొండ
GEETHA ASIAN ఎ/సి - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మీ - కొత్తపేట్ 11.00,2.00,6.15,9.15
శివపార్వతి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీకళా - మూసాపేట్ 11.15,2.30,9.30
గంగ - గడ్డిఅన్నారం 2.15,9.15
టివోలి - సికింద్రాబాద్ 1.50,4.30,7.10
షెహన్ షా - హెచ్ఎంటి చింతల్ 11.30AM
సినీటౌన్ - మియాపూర్ 11.30,6.30,9.30
స్వప్న - అబిడ్స్ 11.30,2.30,6.00,9.00
గోకుల్ 70 ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
అంబ 70 ఎంఎం ఎ/సి - మెహిదీపట్నం 11.15,2.15,6.15,9.15
సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
సాయిపూజ 70 ఎంఎం ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00

రేపటి నుండి:
SVR శివశక్తి 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00

సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
వెంకటేశ్వర 70 ఎ/సి - మేడ్చల్
దేవి 70 ఎంఎం ఎ/సి - జడ్చర్ల
కృష్ణ సినిమా 70 ఎ/సి - నాగారం
మహేశ్వరి ఎ/సి - నారాయణ్‌పేట్

జెమిని కాంప్లెక్స్ - వరంగల్
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం
సాయికృష్ణ - కరీంనగర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
శ్రీదేవి ఎ/సి - నిజామాబాద్
కృష్ణప్రియ ఎ/సి - కోదాడ
సీతారామా - మణుగూరు
దుర్గా కళామందిర్ - జగిత్యాల
విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం
అలంకార్ - సూర్యాపేట
రేపటి నుండి:
వెంకటేశ్వర - నల్గొండ
రంగా ఎ/సి - వనపర్తి
భవాని 70 ఎ/సి - పరిగి
కెజెఆర్ ఎ/సి భువనగిరి
బాలాజీ ఎ/సి సిద్దిపేట

అంజలి - సికింద్రాబాద్

PVR - కూకట్‌పల్లి | - అమీర్‌పేట్ | - కూకట్‌పల్లి | - కొంపల్లి

అలంకార్ 70 ఎ/సి - సూర్యాపేట
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంకరంపేట్
తిరుమల 70 ఎంఎం ఎ/సి - గజ్వేల్
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఆమన్‌గల్
విశ్వరూప 70 ఎ/సి - కొత్తగూడెం
రాజా డీలక్స్ ఎ/సి - కరీంనగర్
ASIAN శ్రీదేవి ఎ/సి - హన్మకొండ
GEETHA ASIAN గీతా ఎ/సి - నిజామాబాద్

త్వరలో: వెంకటేశ్వర ఎ/సి - మర్రిపెడ, వెంకటేశ్వర - తిరుమలగిరి

రేపే బ్రహ్మాండమైన విడుదల

పద్మవతి ఎ/సి కాంప్లెక్స్ కాచిగూడ 11.30,2.30,6.00,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్ 10.45 PM
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinemas Ameerpet బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
Cinemas Shameerpet లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
ASIAN సినీస్క్వేర్ - ఉప్పల్ 4.50 PM
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ - సికింద్రాబాద్ 5.00 PM
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఇంద్ర స్వప్న మాల్ 70 ఎ/సి - బీదర్
శెట్టి మల్టీప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - గుల్బర్గ
మీరజ్ సినిమాస్ 70 ఎ/సి - గుల్బర్గ
ముక్తా ఎ2 సినిమాస్ ఎ/సి - గుల్బర్గ



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.30,5.00,8.15
PVR - మాదాపూర్ 1.00,7.25
PVR - బంజారాహిల్స్ 4.00PM
PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM
PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30
Cinemas Ameerpet ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM
Cinépolis - మల్కాజ్‌గిరి 4.40PM
Cinépolis - అత్తాపూర్ 7.35PM
TIVOLI 11.00,10.00PM
- కొంపల్లి 1.50,7.40PM
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM
ASIAN - ఉప్పల్ 1.45,7.45
ఇసిఐఎల్ - 2.15,9.15
INOX - బంజారహిల్స్ 2.25,7.25
INOX ఎంపి - కాచిగూడ 4.20PM
ASIAN - కూకట్‌పల్లి 7.30PM
ASIAN - అత్తాపూర్ 1.30PM
ASIAN - కాప్రా 1.40,7.30
ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
MULTIPLEX - ఎల్‌బినగర్ 2.00,7.30
- మియాపూర్ 2.30PM
ASIAN - హన్మకొండ - 4.50PM
GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
ఎస్2 సినిమాస్ - 2.05,7.35

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి- మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ 70 ఎ/సి - కరీంనగర్
SVC రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామా - మణుగూరు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి

రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్

మెదక్
సీతారామ ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి

‘బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017’విజేత?

1. 2017కి గాను ‘మాలతి చందూర్’ సాహిత్య పురస్కారానికి ఎంపికైనది?
ఎ) రంగనాయకమ్మ బి) కనపర్తి వరలక్ష్మి
సి) శివరాజు సుబ్బలక్ష్మి
డి) యద్దనపూడి సులోచనరాణి

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి) : పర్యావరణ హితంగా ఉండే మట్టి వినాయకులనే పూజించి చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేయాలని హైదరాబాద్ మహా నగరాభివృద్ధి సంస్థ కమిషనర్ టి.చిరంజీవులు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతులనే పూజించాలనే లక్ష్యంతో నగర ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమాలను చేపట్టామని ఆయన తెలిపారు. నగరంలో పలుచోట్ల కౌంటర్లను ఏర్పాటు చేసి మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నామన్నారు.

30న కన్యకాపరమేశ్వరి జీవిత చరిత్రపై ప్రవచనం

ఖైరతాబాద్: ఆర్య వైశ్యుల కులదైవమైన వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి జీవిత చరిత్రపై ఈ నెల 30వ తేదీన రవీంద్రభారతిలో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ఆధ్యాత్మిక ప్రవచనం నిర్వహిస్తున్నట్లు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు గంజి రాజమౌళిగుప్తా తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మధ్యాహ్నం 12.30 గంటల నుంచి రవీంద్రభారతిలో ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

ఆయిల్‌సీడ్ కాలనీలో వైద్యకేంద్రం

- వెల్‌నెస్ సెంటర్‌నూ ఏర్పాటు చేసేందుకు కేంద్రం నిర్ణయం
- పార్కు కోసం స్థానికుల ప్రయత్నాలు విఫలం
- అభివృద్ధికే ప్రజాప్రతినిధుల మొగ్గు

కేంద్ర ప్రభుత్వ వైద్య కేంద్రం నిర్మించనున్న ఆయిల్‌సీడ్ కాలనీలోని స్థలం

హిమాయత్‌నగర్: డివిజన్ పరిధిలోని ఆయిల్ సీడ్ కాలనీలో కేంద్ర ప్రభుత్వ ఆదీనంలో ఉన్న స్థలానికి ఎట్టకేలకు మోక్షం లభించింది. ఈ స్థలంలో కేంద్ర ప్రభుత్వ వైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో పాటు వెల్‌నెస్ సెంటర్‌ను కూడా ఏర్పాటుచేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వం నెల రోజుల క్రితం లాంఛనంగా భవనం పనులకు శంకుస్థాపన చేయించింది. కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ పనులు ప్రారంభించారు. కొన్ని దశాబ్దాలుగా ఖాళీగా ఉండటంతో స్థానికులు చెత్త చెదారంతో నింపేస్తున్నారని, దీని వల్ల దోమలు, ఈగలకు ఆవాసంగా మారింది. కాగా, కాలనీ మధ్యలో చుట్టూ ప్రహరితో త్రిభుజాకారంలో ఉన్న ఈ విశాలమైన స్థలంలో పార్కు ఏర్పాటు చేయాలని స్థానికులు ఎన్నో ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నారు.

● గతంలో ఖైతరాబాద్ ఎమ్మెల్యేగా ఉన్న మాజీ మంత్రి దానం నాగేందర్, పూర్వ హిమాయత్‌నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే జి.కిషన్‌రెడ్డిపై కూడా స్థానికులు ఒత్తిడి తీసుకువచ్చారు. ఇప్పటికే ఇక్కడ ఉన్న ఓ పాత భవనంలో కేంద్ర ప్రభుత్వ వైద్య కేంద్రం కొనసాగుతున్నందున, ఈ విశాలమైన స్థలాన్ని వారికి ఇవ్వాల్సిన అవసరం లేదని, కాలనీ మధ్యలో ఐలాండ్ తరహాలో ఉన్న ఈ స్థలంలో పార్కు ఏర్పాటు చేయడమే మంచిదని స్థానికులు వాదిస్తూ వచ్చారు. అంతే కాకుండా ప్రత్యామ్నాయంగా వైద్య కేంద్రం విస్తరణ కోసం మరో చోట స్థలం కేటాయించే అవకాశముందని కూడా గతంలో ఉన్న ఎంపీకి, మంత్రులు, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకువెళ్లారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న స్థలం కావడంతో ఎమ్మెల్యేలు, మంత్రులు నిస్సహాయత వ్యక్తం చేశారు.

పేదల సౌకర్యార్థం

స్థానికుల వాదనను తోసిపుచ్చిన వైద్య కేంద్రం నిర్వాహకులు విశాలమైన ప్రాంగణంలో ఆస్పత్రి ఉంటే మరింత విస్తృతంగా పేదలకు వైద్యసేవలు అందించవచ్చని కొత్తవాదనను తెరపైకి తెచ్చారు. కేంద్రం స్థాయిలో మంత్రులు, ఎంపీల దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో వారి కృషి ఫలించింది. ఈ స్థలాన్ని వైద్య కేంద్రానికి కేటాయిస్తున్నామని, అందరికీ అందుబాటులో ఉండే ప్రాంతం కావడం వల్ల ఇక్కడే మరింత విస్తృత స్థాయిలో సేవలందించే వైద్యకేంద్రాన్ని ఏర్పాటుచేయడం మంచిదని మంత్రి బండారు దత్తాత్రేయ నిర్ణయించడంతో పార్కు నిర్మాణం కోసం అశలు పెట్టుకున్న స్థానికులకు నిరాశే ఎదురైంది.

కొనసాగుతున్న ప్రయత్నాలు

ఆయిల్‌సీడ్ కాలనీలో ఉన్న స్థలంలో కేంద్ర ప్రభుత్వ వైద్య కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని నిర్ణయించినా స్థానిక కాలనీ వాసులు మాత్రం తమ ప్రయత్నాలను మానుకోలేదు. పార్కు కోసం ఈ స్థలాన్ని కేటాయింపచేయడానికి తీవ్ర ప్రయత్నమే చేస్తున్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గం పరిధిలో ఉండటం, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి బీజేపీ పార్టీకి చెందిన వారు కావడంతో ఈ విషయంలో ఆయన ఎటూ తేల్చుకోలేకపోతున్నట్లు సమాచారం. నిజానికి ఎమ్మెల్యే కూడా ఇక్కడ పార్కు ఏర్పాటుచేయడమే మంచిదనే అభిప్రాయంతో ఉన్నట్లు తెలుస్తోంది. కానీ, కేంద్రంలో ఉన్నది తమ పార్టీ ప్రభుత్వం కావడం, కేంద్రమంత్రి నిర్ణయానికి విరుద్ధంగా మాట్లాడే పరిస్థితి లేకపోవడంతో ఆయన పార్కు ఏర్పాటుపై స్థానికులకు ఎలాంటి హామీ ఇవ్వలేకపోతున్నారని తెలుస్తోంది. ఏదైనా ఉంటే నేరుగా దత్తాత్రేయతోనే మాట్లాడుకోవాలని కాలనీ పెద్దలకు సూచిస్తున్నట్లు తెలుస్తోంది. ఆసుపత్రి నిర్మాణం, పార్కు నిర్మాణంపై నెలకొన్న వివాదం చివరికి ఎటు దారితీసినా...మొత్తం మీద చెత్త డంపింగ్‌గా మారిన స్థలం మాత్రం త్వరలో అభివృద్ధి నోచుకోవడం శుభ పరిణామమేనని డివిజన్ వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

అభివృద్ధి జరగడమే ప్రధానం

విశాలమైన ఖాళీ స్థలంలో పార్కు నిర్మించడం సబబే! అయితే వైద్య కేంద్రం కూడా ప్రదానమైనదే! కేంద్రం ఆధీనంలో ఉన్న స్థలం కాబట్టి వారే నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. డివిజన్ కార్పొరేటర్‌గా వృధాగా పడి ఉన్న ఈ స్థలాన్ని ఏదో ఒక ప్రయోజనం కోసం ఉపయోగించడమే మంచిదని భావిస్తున్నా! వైద్య కేంద్రం ఏర్పాటుకు సంబందించి ఇప్పటకే ఓ సమావేశాన్ని ఏర్పాటుచేసి కేంద్ర మంత్రి దత్తాత్రేయ ప్రకటించారు. స్థానికులు మాత్రం పార్కు కోసం పట్టుబడుతున్నారు. ఈ రెండు అంశాలు ప్రదానమైనవే! కానీ అంతిమంగా నిర్ణయం తీసుకోవాల్సి మాత్రం కేంద్రమే! ఏది ఏమైనా దశాబ్దాలుగా వృధాగా పడి ఉన్న స్థలం అభివృద్ధికి నోచుకోవడం హర్షదాయకం!

**-హేమలతయాదవ్,కార్పొరేటర్
హిమాయత్‌నగర్**

ABN ఆంధ్రజ్యోతి

మట్టి గణపతే..మహాగణపతి

నేడు ప్రతిమల పంపిణీ

అఫ్జల్‌గంజ్: ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో జీహెచ్‌ఎంసీ సర్కిల్-8 సౌజన్యంతో మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం అబిడ్స్ జోన్ పరిధిలోని అబిడ్స్ జీపీవో చౌరస్తాలో గురువారం సాయంత్రం 4గంటలకు జరుగనుంది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అబిడ్స్ ఏసీపీ రాఘవేందర్ రెడ్డి, సీఐ గంగారాం, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నందకిశోర్‌వ్యాస్, బీజేపీ నాయకులు, తెలంగాణ సిటీజన్ కౌన్సిల్ గ్రేటర్ అధ్యక్షుడు రాకేష్ జైశ్వాల్, గోషామహల్ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ఆల పురుషోత్తంరావు, బీజేవైఎం నగర నాయకులు సుమిత్‌చరణ్ హాజరై స్థానిక ప్రజలకు మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేయనున్నారు.

మానవ హక్కులపై అవగాహన

● షేక్ ఖలీపాతుల్లా

పంజాగుట్ట: మానవ హక్కులపై ప్రజల్లో అవగాహన కల్పించనున్నట్లు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సౌత్ రీజియన్ ఛైర్మన్ షేక్ ఖలీఫాతుల్లా బాషా అన్నారు. సోమాజిగూడలోని హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో బుధవారంఏర్పాటు చేసినవిలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడారు. ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల్లో పేద వర్గాలకు, మైనార్టీలకు న్యాయం జరగడం లేదన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైన ఫిర్యాదు చేయడానికి టోల్ ఫ్రీ నెంబర్లను ఏర్పాటుచేశామన్నారు. వివిధ ప్రాంతాల్లో మానవ హక్కులపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 10లోపు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహించి నగరంలో రాష్ట్ర సదస్సును నిర్వహిస్తామన్నారు. సీఎం కేసీఆర్‌ను ఆహ్వానిస్తున్నామని చెప్పారు. టోల్ ఫ్రీ నెంబర్ 1800 2000 595, హెల్ప్‌లైన్ నెంబర్ 8080 156 156. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, శ్రీనివాస్‌రావు, విశాఖపట్నం జిల్లా అధ్యక్షురాలు పద్మ, అర్బన్ జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జి రాములు, ఏబీ బీసీ యూత్ విభాగం అధ్యక్షుడు రాజ్ కిరణ్; సాజిత్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

లోకల్ గైడ్

విద్యుత్ సరఫరా నిలిచిపోతే..

ఫిర్యాదు చేయాల్సిన ఫోన్ నెంబర్లు

హైదరాబాద్: గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని టీఎస్ఎస్‌పీడీసీఎల్ బేగంబజార్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేయాలి..

● కోఠి డీహెచ్‌ఎంఎస్, కుత్బిగూడ, బడిచౌడి, కాచిగూడ క్రాస్‌రోడ్స్, ఈడెన్‌బాగ్, తిలక్‌రోడ్, బొగ్గులకుంట, నయాబజార్ తదితర ప్రాంతాలు సుల్తాన్‌బజార్ ఫ్యూజ్ కాల్ ఆఫీసర్ పరిధిలోకి వస్తాయిన ఈ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే ఫ్యూజ్ కాల్ ఆఫీసర్ నెంబర్ 94906 19830 నెంబర్‌లో ఫిర్యాదు చేయాలి. అదేవిధంగా ఏడీఈ 9440812948, ఏఈ 94408 12966, సీబీడీ ఏడీఈ 94408 12948 ఫోన్‌నెంబర్లలో ఫిర్యాదు చేయాలి.

● ఉస్మాన్‌గంజ్, ముక్తియార్‌గంజ్, అఫ్జల్ గంజ్, మహబూబ్‌గంజ్, రిసాలాఅబ్దుల్లా, జాంబాగ్, పూలమార్కెట్, ట్రూప్ బజార్, ప్రాంతాలు ట్రూప్ బజార్ ఫ్యూజ్‌కాల్ ఆఫీస్‌కు వస్తాయి ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతే ఫ్యూజ్ కాల్ ఆఫీస్ నెంబర్ 9490619832, ఏడీ ఈ 9440812948, ఏఈ 9440812967, సీబీడీ ఏడీఈ 9440812948 నెంబర్‌లకు ఫిర్యాదు చేయాలి.

● నింబోలిఅడ్డా తక్కిజాలి, చాదర్‌ఘాట్, ఇసామియా బజార్, ఉస్మా న్‌షాహి, అఫ్జల్‌గంజ్, బసేరా హోటల్ తదితర ప్రాంతాల్లో పుత్లిబౌలి ఫ్యూజ్‌కాల్ ఆఫీస్ పరిధిలోకి వస్తాయి. ఈ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోతే ఫ్యూజ్‌కాల్ ఆఫీస్ 94906 19834, ఏడీఈ 94408 12948, ఏఈ 94408 14321, సీబీడీ ఏడీఈ 94408 12948 నెంబర్లలో ఫిర్యాదు చేయాలి.

● అఫ్జల్‌గంజ్ బస్‌స్టాప్, అఫ్జల్‌గంజ్ అపోజిట్ దర్గా, గోల్‌మసీద్, సీనాహోటల్, చగన్ లాల్ స్వీట్ హౌజ్, బేగంబజార్ లక్ష్మిమాత ఆలయం, కోల్సావాడి, నర్సరీ, ఉస్మానియా ఎస్ఎస్ డెంటల్ కళాశాల ప్రాంతాలు ఫీల్‌ఖానా ఫ్యూజ్‌కాల్ ఆఫీస్ పరిధిలోకి వస్తాయి. ఈ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతే ఫ్యూజ్‌కాల్ ఆఫీస్: 9490619836, ఏడీఈ 9440812930, ఏఈ 94408 12968, సీబీడీ ఏడీఈ 9440812948 నెంబర్లలో ఫిర్యాదు చేయాలి.

● జుమ్మెరాత్‌బజార్, ఊంట్‌వాడీ, కోఫియానాకా, బేదర్‌వాడీ, దాల్‌మండీ, బేగంబజార్, ఛత్రి, చాక్నావాడీ, పాన్ మండీ తదితర ప్రాంతాలు చుడీబజార్ ఫ్యూజ్‌కాల్ ఆఫీస్ పరిధిలోకి వసాత్యఇ. ఆయా ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోతే ఫ్యూజ్‌కాల్ ఆఫీస్ నెంబర్ 94906 19838, ఏడీఈ 9440812930, ఏఈ 94408 12970, సీబీడీ ఏడీఈ 94408 12948 నెంబర్లలో ఫిర్యాదు చేయాలి.

● దారుస్సలాం, గోడెకీఖబర్, ఏక్‌మినార్ మసీదు, మాలకుంట, హిం దీనగర్, అఫ్జల్‌సాగర్, టేకీమసీద్, ఫటాఫట్‌గల్లీ తదితర ప్రాంతాలు సీతారాంపేట్ ఫ్యూజ్ కాల్ ఆఫీస్ పరిధిలోకి వస్తాయి.

ఆయా ప్రాంతాలలో విద్యుత్ సమస్య తలెత్తితే ఫ్యూజ్ కాల్ ఆఫీస్ 94906 19840, ఏడీ ఈ 94408 12930, ఏఈ 94408 12969, సీబీడీ ఏడీఈ 94408 12948 నెంబర్లలో ఫిర్యాదు చేయాలి.

● మల్లేపల్లి జెట్‌కేఫ్, ఆసిఫ్‌నగర్, కవేలి మసీద్, సేవాదళ్, టప్పాచబుత్రా, కోమటిపురా, మగ్రా, బంగ్లాదేశ్, అజీజ్‌బాగ్, హబీబ్‌నగర్ తదితర ప్రాంతాలు మంగళ్ హాట్ ఫ్యూజ్‌కాల్ ఆఫీస్ పరిధిలోకి వస్తాయి. ఆయా ప్రాంతాలవారు విద్యుత్ సమస్యల గురించి ఫ్యూజ్‌కాల్ ఆఫీస్ నెంబర్ 9490619842, ఏడీఈ 9440812930, ఏఈ 9440812964, సీబీడీ ఏడీఈ 94408 12948 ఫోన్‌నెంబర్‌లలో పిర్యాదు చేయాలి.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
గోవిందరావు : 9703618721
అనీల్ : 9985403628

ఎన్టీపీసీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

కవాడిగూడ: క్విట్ ఇండియా ఉద్యమం 75 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా బుధవారం కవాడిగూడలోని ఎన్టీపీసీ భవన్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎన్టీపీసీ, అప్నా స్వచ్ఛంద సంస్థల సంయుక్తాధ్వర్యంలో నిర్వహించిన శిబిరానికి ఎన్టీపీసీ జనరల్ మేనేజర్లు కలత్కర్, హరికుమార్, కెజెరెడ్డి, డీజీఎం ఎ.రాజేందర్, అప్నా స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ఎస్.శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. ఎన్టీపీసీ ఉద్యోగులు శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని రెడ్‌క్రాస్ రక్తనిధికి తరలించినట్లు నిర్వాహకులు అన్నారు.

కాచిగూడ నుంచి రాయలసీమకెళ్లే ఆర్టీసీ బస్సుల వేళలు

లోకల్ గైడ్

కాచిగూడ, బర్కత్‌పుర ఆర్టీసీ డిపోల నుంచి రాయలసీమకు సూపర్‌లగ్జరీ బస్సులను నడుపుతున్నారు. ప్రతిరోజూ ఈ రెండు డిపోల నుంచి బస్సులు బయలుదేరి మొదట కాచిగూడ రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్‌కు వస్తాయి. అక్కడి నుంచి నేరుగా మహాత్మాగాంధీ బస్‌స్టేషన్ గుండా సీమాంధ్రకు వెళతున్నాయి. ప్రయాణికులు ఈ ఆర్టీసీ బస్సులను సద్వినియోగం చేసుకోవచ్చు. ముందుగా అడ్వాన్స్ రిజర్వేషన్ చేయించుకోవచ్చు.

1. **హైదరాబాద్ - నంద్యాల:** (సర్వీస్‌నెం.1227) వయా జడ్చర్ల, కొత్తకోట, పెబ్బేర్,కర్నూల్.
   బయలుదేరు సమయం: 16:45గంటలకు
2. **హైదరాబాద్ - కుప్పం:** సర్వీస్‌నెం.1753, వయా జడ్చర్ల, కర్నూల్, అనంతపురం, మదనపల్లి, పలమనేరు, వి.కోట) బయలుదేరు సమయం : 18:45 గంటలకు
3. **హైదరాబాద్-కడప:**(సర్వీస్‌నెం.1742, వయా జడ్చర్ల, కర్నూల్, నంద్యాల, ఆళ్లగడ్డ, మైదుకూరు) బయలుదేరు సమయం : 11:40 గంటలకు
4. **హైదరాబాద్ - మైదుకూరు:** (సర్వీస్ నెం 1748, వయా జడ్చర్ల, కర్నూల్, కోవెలకుంట్ల, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు) బయలుదేరు సమయం : 07:40 గంటలకు
5. **హైదరాబాద్ - ధర్మవరం:** (సర్వీస్ నెం1746, వయా జడ్చర్ల, కర్నూల్, డోన్, గుత్తి) బయలుదేరు సమయం: 06:15 గంటలకు
6. **హైదరాబాద్ - తాడిపత్రి:** వయా జడ్చర్ల, కర్నూల్. బయలుదేరు సమయం : 07:00గంటలకు

సంతలు

అంబర్‌పేట నియోజకవర్గంలోని ఐదు మున్సిపల్ డివిజన్లలో ప్రజలకు తాజా కూరగాయలు అందించేందుకు వారంతపు సంతలు నిర్వహిస్తున్నారు. ఒక్కోరోజు ఒక్కోప్రాంతంలో సాయంత్రం 4 నుంచి రాత్రి 10 గంటల వరకు జరుగుతున్నాయి.
ఆదివారం: బాగ్‌అంబర్‌పేట, పాములబస్తీ, తిలక్‌నగర్, **సోమవారం:** రహత్‌నగర్, చప్పల్‌బజార్, మోతీమార్కెట్, మేదరబస్తీ, న్యూనల్లకుంట, **మంగళవారం** : సోమసుందర్‌నగర్, ఓవైసీనగర్, బర్కత్‌పుర ఫీవ్ కార్యాలయం ప్రధానగేట్ పక్కన, వ్యవసాయ శాఖ డీసీఎం మొబైల్ వ్యాన్, **బుధవారం:** బర్కత్‌పుర అర్చక భవన్, **గురువారం:**పటేల్‌నగర్‌చౌరస్తా, శ్రీనివాసనగర్, బర్కత్‌పుర లింగంపల్లి చౌరస్తా, బతుకమ్మకుంట. **శనివారం:** అంబర్‌పేట ప్రేమ్‌నగర్ రిషి విద్యానికేతన్ స్కూల్ సమీపంలో.. సంతలు జరుగుతాయి.

రూ.5 భోజన కేంద్రాల సమాచారం

అంబర్‌పేట నియోజకవర్గం పరిధిలోని ఐదు మున్సిపల్ డివిజన్లలో జీహెచ్‌ఎంసీ అన్నపూర్ణ పథకం ద్వారా రూ.5 భోజన కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ భోజన కేంద్రాలు ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు తెరచుకుని ఉంటాయి. గోల్నాక డివిజన్‌లో డీమార్ట్ ఎదురుగా, అంబర్‌పేట డివిజన్‌లో అలీకేఫ్ చౌరస్తా వద్ద సీవరేజీ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ప్రధాన గేట్ పక్కన, కాచిగూడ డివిజన్ చప్పల్‌బజార్ పాత మంజీర హోటల్ పక్కన, బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని సిండికేట్ బ్యాంకు సమీపంలోని బతుకమ్మకుంట వద్ద, నల్లకుంట డివిజన్ ఫీవర్ ఆస్పత్రి సమీపంలోని శివానందనగర్‌లో రూ.5 భోజన కేంద్రాలు ఏర్పాటు చేశారు. సామాన్య ప్రజలు ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవచ్చు.

గెస్ట్ లెక్చరర్ల ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

కూకట్‌పల్లి: కూకట్‌పల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్లుగా పనిచేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.సీహెచ్.ప్రసాద్ తెలిపారు. సంస్కృతం, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఇంగ్లీష్, కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టులో బోధించేందుకు లెక్చరర్లు అవసరమని తెలిపారు. ఎంఏ సంస్కృతం, బీపీఈడీ పీజీ, ఎంఫిల్, ఎంఏ ఇంగ్లీష్, ఎంసీఏ, బీటెక్‌లో 55 శాతం ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన సూచించారు. 28వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో కూకట్‌పల్లి జాతీయ రహదారి పక్కనే ఉన్న కళాశాల ప్రాంగణానికి రావాలని ఆయన కోరారు. డెమో క్లాసుల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తామని తెలిపారు.

అధికారులు సమన్వయంతో వ్యవహరించాలి

గణేశ్ ఉత్సవ సమితి సమావేశంలో ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిషన్ రెడ్డి

నల్లకుంట: గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా ప్రభుత్వ శాఖ అధికారుల సమన్వయంతో వ్యవహరించాలని అంబర్‌పేట ఎమ్మెల్యే జి.కిషన్‌రెడ్డి అన్నారు. ఈ విషయంలో అధికారులు ఏ మాత్రం నిర్లక్ష్యం వహించొద్దని ఆయన సూచించారు. బుధవారం గోల్నాకలోని అశోక ఫంక్షన్ హాల్‌లో భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఉత్సవ సమితి అంబర్‌పేట నియోజకవర్గం కన్వీనర్ జి.ఆనంద్‌గౌడ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గణేశ్ ఉత్సవాల సందర్భంగా జీహెచ్‌ఎంసీ, జలమండలి, ట్రాన్స్‌కో, ఇంజనీరింగ్, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు తగుచర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మండపాల పరిసర ప్రాంతాల్లో పారిశుధ్యంపై దృష్టి సారించాలని అన్నారు. మెయిన్ రోడ్‌లు, అంతర్గత వీధులు, బస్తీలు, కాలనీల్లో వెలగని వీధి దీపాలను గుర్తించి కొత్తవి ఏర్పాటు చేయాలని చెప్పారు.

ప్రధాన రహదారులకు ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడంతోపాటు గోతులమయమైన రోడ్లను గుర్తించి మార్గం సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గణేశ్ నిమజ్జన సందర్భంగా గణనాథుల విగ్రహాల తరలింపు విషయంలో ట్రాఫిక్‌తోపాటు లా అండ్ ఆర్డర్ పోలీసులు ప్రత్యేకచర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మండపం వద్ద ఒక పోలీసు ఉండేలా చూడాలని చెప్పారు. మండపాల నిర్వాహకులు వివిధ శాఖల అధికారులు, పోలీసులు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పులి జగన్, కె.పద్మావతిరెడ్డి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నాయకులు ఎస్.నర్సింగ్‌రావు, భీమనబోయిన నర్సింగ్‌రావుయాదవ్, అచ్చిని రమేష్, కె.రాంచందర్, బి.సురేష్‌యాదవ్ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ ఫ్లోరింగ్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ గరిగంటి శ్రీదేవీ రమేష్

సమస్యల పరిష్కారానికి కృషి : కార్పొరేటర్

నల్లకుంట : నల్లకుంట డివిజన్‌లోని వివిధ బస్తీలు, కాలనీల్లో నెలకొన్న సమస్యలను పాదయాత్రల ద్వారా ఎప్పటికప్పుడు గుర్తించి ఆయా పనులకు జీహెచ్‌ఎంసీ ద్వారా నిధులు మంజూరు చేయించి వాటిని పూర్తి చేయడానికి సత్వర చర్యలు తీసుకుంటున్నట్లు స్థానిక కార్పొరేటర్ గరిగంటి శ్రీదేవీ రమేష్ అన్నారు. బుధవారం నల్లకుంట డివిజన్‌లోని టీఆర్‌టీ కాలనీలోని బాబీ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న శ్రీనల్లపోచమ్మ ఆలయం వద్ద జీహెచ్‌ఎంసీ మంజూరు చేసిన రూ.1.50 లక్షలతో ఎస్ఎస్ ఫ్లోరింగ్ షాబాద్ బండల నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో ప్రజలెదుర్కొంటున్న సమస్యలను వెనువెంటనే గుర్తించి వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యులు కె.శ్యామ్, టీఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్, రాహుల్, రాజు, శ్రీధర్, రాజేష్, రమేష్, ఇందిర పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి : పద్మావతిరెడ్డి

మహిళలు తయారు చేసిన వస్తువులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పద్మావతిరెడ్డి

రాంనగర్: స్వయం ఉపాధి పథకాలతో మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలని బాగ్‌అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ కె.పద్మావతిరెడ్డి అన్నారు. బాగ్‌అంబర్‌పేట డివిజన్ ఇంద్రప్రస్థ కాలనీ కమ్యూనిటీహాల్‌లో పద్మావతి డీసీరెడ్డి మహిళా ఉద్యోగ సెంటర్ ఆధ్వర్యంలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు సంబంధించి ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్‌ను ఆమె బుధవారం ప్రారంభించారు. సెంటర్‌లో శిక్షణపొందిన మహిళలు తయారు చేసిన వస్తువులను ఆమె పరిశీలించి తయారు చేసిన మహిళలను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కనకదుర్గ, సంగీత, అలివేలు, శైలజ, భాగ్య, స్వర్ణ, పుష్ప, రాణి, రంజని, ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

వీరన్న గుట్టపై శ్యామ్‌బాబా మందిరం

లోకల్ గైడ్

కాచిగూడ రైల్వే స్టేషన్ ఎదురుగా వీరన్న గుట్టపై శ్యామ్‌బాబా మందిరం వెలసింది. ఈ మందిరం ప్రాంగణంలోని శ్యామ్‌బాబా వీరభద్రస్వామి, బలరామకృష్ణులు, పార్వతీ పరమేశ్వరులు, సీతారామాంజనేయస్వామి, గణపతి దేవాలయం, నవగ్రహాలు, నల్లపోచమ్మ ఆలయాలు ఉన్నాయి. ఈ దేవాలయం రాష్ట్ర పర్యాటక శాఖ జాబితాలో చేరింది. నిత్యం వందలాది మంది భక్తులు ఈ దేవాలయానికి వస్తుంటారు.

ఆలయ సమయాలు: శ్యామ్‌బాబా మందిర్‌ను ప్రతిరోజూ ఉదయం 5 గంటలకు తెరుస్తారు. మధ్యాహ్నం 12.30 గంటలకు మూసివేస్తారు. తిరిగి సాయంత్రం 4నుంచి రాత్రి 10.30 గంటల వరకు ఈ దేవాలయం తెరిచి ఉంటుంది.

నిత్యాన్నదానం: శ్యామ్‌బాబా మందిర్ ప్రాంగణంలో నిత్య అన్నదానం నిర్వహిస్తున్నారు. శ్యామ్ మందిర్ సేవా సమితి ఆధ్వర్యంలో ఈ అన్నదానం జరుగుతోంది. ప్రతిరోజూ మధ్యాహ్నం 12 నుంచి 1.30గంటల వరకు ఈ అన్నదానం చేస్తారు.

ఉచిత యోగా: శ్యామ్‌బాబామందిర్ ప్రాంగణంలో రోజూ ఉదయం 6నుంచి 7.30గంటల వరకు ఉచిత యోగాశిబిరాన్ని నిర్వహిస్తున్నారు.

ఉచిత ఫిజియోథెరపీ కేంద్రం: శ్యామ్‌బాబా మందిర్ ప్రాంగణంలో ఉచిత ఫిజియోథెరపీ కేంద్రం నిత్యం పనిచేస్తోంది. ప్రతిరోజూ సాయంత్రం 6 నుంచి రాత్రి 8గంటల వరకు ఈ ఉచిత ఫిజియోథెరపీ కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవచ్చు.

మధ్యప్రదేశ్ పర్యాటకులను ఆకర్షిస్తోంది

రోడ్‌షోలో పర్యాటక శాఖ అధికారులు

మాట్లాడుతున్న మధ్యప్రదేశ్ పర్యాటక శాఖ ఈడీ

సోమాజిగూడ: దేశ వ్యాప్తంగా మధ్యప్రదేశ్ లోని ప్రాంతాలు పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తున్నాయని మధ్యప్రదేశ్ పర్యాటక మండలి అడిషనల్ మేనేజింగ్ డైరెక్టర్, ఐఏఎస్ అధికారి డాక్టర్ శ్రీకాంత్ పాండే తెలిపారు. నగరంలో నిర్వహించిన రోడ్‌షోలకు విశేష స్పందన వస్తోందన్నారు. సోమాజిగూడలోని హోటల్ పార్కులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయ్‌చౌదరితో కలిసి మధ్యప్రదేశ్ లో ఉన్న పర్యాటక ప్రాంతాల వివరాలను బుధవారం వెల్లడించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ పాండే మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా మధ్యప్రదేశ్ టూరిజం పర్యటకులను ఆకర్షిస్తోందన్నారు. 9 జాతీయ పార్కులు, గ్వాలియర్, పార్చిలి ప్రాంతాలు పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తున్నాయన్నారు. మధ్యప్రదేశ్ పర్యాటక మండలి ఆధ్వర్యంలో భోపాల్‌లో ట్రావెల్ మార్ట్ నిర్వహించనున్నామన్నారు.

అనారోగ్యంతో హోంగార్డు మృతి

సైదాబాద్: మాదన్నపేట పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డుగా డ్రైవర్ విధులు నిర్వహిస్తున్న నాగరాజు అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన నాగరాజు రెండు రోజుల క్రితం అనారోగ్యానికి గురికావడంతో ఉస్మానియాఆసుపత్రికి తరలించగా, చికిత్సపొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. నాగరాజు మృతి పట్ల పోలీస్ అధికారులు, తోటి సిబ్బంది సంతాపం ప్రకటించారు.

మట్టి గణపతులనే పూజించాలి

- అంబర్‌పేటలో విస్తృత స్థాయిలో ప్రచారం
- వివిధ ప్రాంతాలలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

నల్లకుంట: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి గణపతులనే పూజించాలని కోరుతూ వివిధ స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు అంబర్‌పేట నియోజకవర్గంలో విస్తృత స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. దీంతో కళాకారుల చేతుల్లో రూపుదిద్దుకున్న వినాయక విగ్రహాలతో పాటు మట్టి ప్రతిమలకు అంబర్‌పేటలో మంచి డిమాండ్ ఉంది. ఈ నేపథ్యంలో వినాయక చవితి పండుగ వస్తున్నాయంటే ఈ ప్రాంతం కిటకిటలాడుతోంది. ఏ దుకాణంలో చూసినా వినాకయ విగ్రహాల తో కొత్త శోభ సంతరించుకుంటోంది. దీంతో అంబర్‌పేట నుంచే కాకుండా పరిసర ప్రాంతాల నుంచి కొనుగోలుదారులు వచ్చి వినాయక విగ్రహాలను శంకరమఠం మెయిన్ రోడ్, శివం రోడ్, నింబోలిఅడ్డా, లింగంపల్లి చౌరస్తా, గోల్నాక, తిలక్‌నగర్, చప్పల్‌బజార్, బర్కత్‌పుర, ఫీవర్ ఆసుపత్రి చౌరస్తా, ఛేనెంబర్ చౌరస్తా తదితర ప్రాంతాలకు తీసుకెళుతున్నారు.

జోరుగా విక్రయాలు

అంబర్‌పేట నియోజకవర్గంలోని గోల్నాక, ఛేనెంబర్ చౌరస్తా, శివంరోడ్, నింబోలిఅడ్డా తదితర ప్రాంతాలకు చెందిన వ్యాపారులు వినాయక విగ్రహాలను ఇక్కడికి తీసుకొస్తారు. వినాయక చవితి పండగకు నెల రోజుల క్రితమే ఇక్కడికి తెచ్చి, ఆయా ప్రాంతాల్లో తాత్కాలిక షెడ్‌లను ఏర్పాటుచేసి, వినాయక విగ్రహాలను విక్రయిస్తారు. వినాయక విగ్రహాలు రెండు అడుగల ఎత్తు నుంచి 10 అడుగుల వరకు అందుబాటులో ఉంటాయి. మట్టి వినాయక విగ్రహాలు సరసమైన ధరలకే విగ్రహాలు లభ్యం ఆవుతున్నాయి.

గోల్నాకలో విద్యార్థులకు మట్టి గణపతులను పంపిణీ చేసిన కార్పొరేటర్ కాలేరు పద్మావెంకటేష్

మట్టి గణపతుల పంపిణీ

ప్రతిఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలనే పూజించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని పలువురు కోరుతున్నారు. ఇందులో భాగంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మట్టి గణపతులను పూజించాలని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పలు స్వచ్ఛంద, యువజన, విద్యార్థి సంఘాల వారు పెద్దఎత్తున అంబర్‌పేట నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో వారం రోజులుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. నగరంలో రోజురోజుకూ పెరిపోతున్న కాలుష్యాన్ని అరికట్టేందుకు ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పలువురు పేర్కొంటున్నారు. ఈనెల 25న ప్రారంభం కానున్న గణేష్ నవరాత్రుల సందర్భంగా వారం రోజుల ముందు నుంచే పలు స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో విగ్రహాలను పంపిణీ చేస్తున్నారు.

అందరూ సహకరించాలి

పర్యావరణ పరిరక్షణకు అందరూ మట్టి వినాయక ప్రతిమలు ఏర్పాటు చేసుకోవాలి. వినాయక చవితి పర్వదినం సందర్భంగా మట్టి గణపతులను పూజించాల్సిన అవసరం ఉంది. ఇందులో భాగంగా టీఆర్‌ఎస్ పార్టీశ్రేణులు కూడా మట్టి గణపతులను పూజించాలని కోరుతూ ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నారు. అవగాహన కార్యక్రమాల్లో టీఆర్‌ఎస్ నాయకులు ఆర్.కె.బాబు, దడిగె జగన్‌యాదవ్, బి.లింగం గౌడ్, సాయిప్రసాద్, కాశీ, నరేష్, బి.శ్రీకాంత్, రాజు, వెంకులు, తారకరాజు, ఎ.అనిల్‌కుమార్, గుమ్మడి క్రాంతి, ఎం.సాయిరాం తదితరులు పాల్గొంటున్నారు.

- కాలేరు పద్మావెంకటేష్, కార్పొరేటర్, గోల్నాక డివిజన్

వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన మట్టి గణపతుల విగ్రహాలు

వివిధ రంగుల్లో గణపతుల విగ్రహాలు

దాశరథి స్మారక పురస్కార ప్రదానం నేడు

అంబర్‌పేట: సుప్రసిద్ధ రచయిత డాక్టర్.దాశరథి రంగాచార్య స్మారక పురస్కార కార్యక్రమం గురువారం జరుగుతుందని తెలుగు భాషా చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పి.బడేసాబ్, అధ్యక్షుడు కె.రాజగోపాల్ నాయుడు, ప్రధానకార్యదర్శి ఎడ్ల కల్లేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు భాషా చైతన్య సమితి, ద్వానా సాహితీ కుటీరం సంయుక్త ఆధ్వర్యంలో సాయంత్రం 6గంటలకు త్యాగరాయ గానసభలో నిర్వహించే కార్యక్రమానికి తెలుగు సాహిత్య అకాడమీఅధ్యక్షుడు డాక్టర్.నందినిసిధారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని వారుపేర్కొన్నారు. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ జయప్రకాష్‌కు పురస్కార ప్రదనం చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి, విమర్శకులు ద్వానా శాస్త్రి, నేటి నిజం పత్రిక సంపాదకుడు బైసాదేవదాస్, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ అధ్యక్షుడు ఆచార్య వెల్దండ నిత్యానందరావు, తెలంగాణ రచయితల సంఘం జంటనగరాల అధ్యక్షుడు కందుకూరి శ్రీరాములుపాల్గొంటారని వారు పేర్కొన్నారు.

మ్యాన్‌హోల్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పులిజగన్

లోప్రెషర్ సమస్యను పరిష్కరిస్తా : కార్పొరేటర్

అంబర్‌పేట: అంబర్‌పేట న్యూపటేల్‌నగర్‌లో స్థానికులు ఎదుర్కొంటున్న మంచినీటి లోప్రెషర్ సమస్యను త్వరలో పరిష్కరిస్తామని కార్పొరేటర్ పులిజగన్‌అన్నారు.బుధవారం ఆయన జలమండలి మేనేజర్ కుశల్‌తో కలిసి న్యూపటేల్‌నగర్‌లో పాదయాత్ర నిర్వహించి బస్తీ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పులి జగన్ మాట్లాడుతూ న్యూపటేల్‌నగర్‌లో స్థానికులు ఎన్నో రోజులుగా లోప్రెషర్ సమస్యను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు సయ్యద్ సాదిఖ్, బాబూమియా, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలను ఆవిష్కరిస్తున్న రోశయ్య, పద్మరాజు, జనార్ధనమూర్తి తదితరులు

'స్వాతంత్ర్య ఉద్యమంలో టంగుటూరిది కీలకపాత్ర'

చిక్కడపల్లి: స్వాతంత్ర్య ఉద్యమంలో టంగుటూరి ప్రకాశం పంతులు కీలకపాత్ర పోషించారని వక్తలుకీర్తించారు. ప్రకాశం అభివృద్ధి అధ్యయన సంస్థ-ట్రస్ట్, త్యాగరాయగానసభ సంయుక్తాధ్వర్యంలో బుధవారం గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో ఆంధ్రకేసరిటంగుటూరి ప్రకాశం పంతులు జయంతి జరిగింది. టంగుటూరి శ్రీరాంసంలకనం చేసిన ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం- ఎ ప్రొఫైల్ ఇన్ కరేజ్, రావినూతల శ్రీరాములురచించిన గుంటూరు కేసరిశ్రీ నడింపల్లి నరసింహారావు జీవిత సంగ్రహం పుస్తకాలను తమిళనాడు మాజీగవర్నర్ డా.రోశయ్య ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్సీ రుద్రరాజు పద్మరాజు, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థమాజీ అధ్యక్షులు ఐవైఆర్ కృష్ణారావు, కళాజనార్దనమూర్తి ప్రసంగించారు. ప్రకాశం పంతులు ఆశయసాధన కోసం పాటుపడదామన్నారు. సమావేశంలో నిర్వాహక సంస్థ ప్రతినిధి టంగుటూరి శ్రీరాం పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న విజయకుమార్, సుధామాల, సజని

నవంబర్‌లో శాస్త్రీయ సంగీత, నృత్య పోటీలు

చిక్కడపల్లి: ప్రముఖ సాంస్కృతిక సంస్థ నవ్యనాటక సమితి ఆధ్వర్యంలో 47వ జాతీయ స్థాయి సంగీత, నృత్య పోటీలను నవంబర్‌లో వైభవంగా నిర్వహించనున్నట్లు సమితి అధ్యక్షులు వేమరాజు విజయకుమార్, ప్రధాన కార్యదర్శి ఆర్‌ఎస్.సుధారాణి తెలిపారు. బుధవారం చిక్కడపల్లిలో పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఉత్తర, దక్షిణ భారత శాస్త్రీయ సంగీత, నృత్య రీతులైన కర్ణాటక సంగీతం (గాత్రం, వీణ, వయొలిన్, మృదంగం), హిందూస్తానీ సంగీతం(గాత్రం, సితార్, తబలా), కూచిపూడి, భరతనాట్యం, ఆంధ్రనాట్యం, కథక్‌లలో ఈ పోటీలను నిర్వహిస్తారన్నారు. వయస్సు ఆధారంగా సీనియర్(16-22), జూనియర్(11-15), సబ్‌జూనియర్(6-10)విభాగాల్లో పోటీలను నిర్వహిస్తారన్నారు. సిలబస్, దరఖాస్తు ఫారాలను వైఎంసీఏ నారాయణగూడలోని కార్యాలయం నుంచి పొందాలన్నారు. వివరాలకు ఫోన్ నెం. 9494657652ను సంప్రదించవచ్చన్నారు. కార్యక్రమంలో నర్తకీమణులు, నృత్యగురువులు సుధామాల, డా.సజని, వల్లూరి, డా.వినయ్‌స్వరూప్, డా.కొమరయ్య, బీవీ నారాయణరావు, రవళి, కల్యాణ్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహా, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
గోవిందరావు : 97036 18721
చంద్రమోహన్ : 9985400064

రాష్ట్ర మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా పదవి చేపట్టిన ప్రేమ్‌సింగ్‌రాథోడ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న టీఆర్ఎస్ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ముఠా గోపాల్, నగర నాయకుడు ఆర్.మోజేస్ (రాంనగర్)

నిరుపయోగంగా మంచినీటి ట్యాంకు

- రాంనగర్ రామాలయం వీధిలో దుస్థితి
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

రాంనగర్: రాంనగర్ రామాలయం వీధిలో మంచి నీటి ట్యాంకు నిరుపయోగంగా మారింది. ట్యాంకులో జలమండలి అధికారులు నీరు నింపకపోవడం, ప్రత్యామ్నాయంగా స్థానికంగా ఉన్న పవర్‌బోరు నుంచి నీటి సరఫరా చేపట్టకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. వీధిలోని భక్తుల సౌకర్యార్థంతోపాటు రాంనగర్ రామాలయంలో జరిగే శుభకార్యాలకు నీటిని అందించేందుకు మంచినీటి ట్యాంకును జలమండలి అధికారులు ఏర్పాటు చేశారు. రెండు సంవత్సరాలుగా దీనిని వినియోగించకపోవడంతో ట్యాంకు పూర్తిగా చెడిపోయింది. చుట్టుపక్కల నిర్మించిన దిమ్మెలకు మొక్కలు మెలిచాయి. దుర్భరంగా మారిన ట్యాంకును అధికారులు ప్రజోపయోగంలోకి తీసుకురాకపోతే తమ ఇండ్ల ముందు నుంచి తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై స్థానికులు పలుమార్లు చిలకలగూడ జలమండలి డీజీఎం, డివిజన్ మేనేజర్‌కు, కార్పొరేటర్లకు ఫిర్యాదుచేసినా పట్టించుకోవడం

లేదని పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు నిరుపయోగంగా మారిన ట్యాంకును ప్రజోపయోగంలోకి తీసుకురావాలని, లేనిపక్షంలో తొలగించాలని కోరుతున్నారు.

అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం

రామాలయం వీధిలో ఏర్పాటుచేసిన ట్యాంకులో నీరుపోసి ప్రజోపయోగంలోకి తీసుకురావడం లేదు. దీంతో ట్యాంకు నిర్వహణలోపంతో నిరుపయోగంగా మారింది. ఉపయోగంలోకి రానివిధంగా ట్యాంకు పరిస్థితి నెలకొంది. పిల్లలు అందులో రాళ్లు, మట్టి వేస్తున్నారు. ట్యాంకు పునాది చుట్టూ చెట్లు మెలిచి స్థానికులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. అధికారులు మంచినీటి ట్యాంకును ప్రజోపయోగంలోకి తీసుకురావాలి. లేదంటే ఇక్కడి నుంచి తొలగిస్తే బావుంటుంది. ప్రజలకు ఉపయోగపడుతుందని ఈ వీధికి చెందిన తాము ట్యాంకు పెట్టేందుకు అంగీకరించాం. అధికారులు ఇందుకు విరుద్ధంగా వ్యవహరించడం బాధాకరం.

- రావి వెంకటరెడ్డి, మాజీ కార్పొరేటర్

‘సేవా కార్యక్రమాల్లో స్వచ్ఛంద సంస్థలు ముందుండాలి’

రాంనగర్: స్వచ్ఛంద సేవాసంస్థలు సామాజిక సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని అడిక్‌మెట్ కార్పొరేటర్ బి.హేమలతా జయరాంరెడ్డి సూచించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఆఫ్ నార్త్ కొలను భాగ్యారెడ్డి, స్మారక మెమోరియల్ ట్రస్టుల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం అడిక్‌మెట్‌లోని నల్లకుంట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్పొరేటర్ హేమలతా జయరాంరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు లయన్స్ క్లబ్ వంటి సంస్థలు కృషిచేయాలని సూచించారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్ అధ్యక్షుడు కె.రవీందర్‌గుప్తా, కార్యదర్శి కె.కమలాకర్‌రెడ్డి, జోనల్ ఛైర్మన్ వి.నాగభూషణం, ఉపాధ్యక్షుడు విజితారెడ్డి, కమలాకర్‌రెడ్డి, భాస్కర్, ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు. నోటు పుస్తకాలను పంపిణీ చేయడం పట్ల అధ్యాపకులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

నోటు పుస్తకాలు పంపిణీచేస్తున్న హేమలతారెడ్డి, రవీందర్‌గుప్తా

రఘుపతిరెడ్డిని సన్మానించిన ఎన్.అంజిరెడ్డి

‘రెడ్డి కులస్తులంతా ఐక్యంగా ఉండాలి’

ముషీరాబాద్: రెడ్డి కులస్తులు ఐక్యంగా ఉండి తమ న్యాయమైన హక్కులను సాధించుకోవాలని అఖిల భారత శ్రీశైలం రెడ్డి సమైక్య సభ్యులు నల్లవెల్లి అంజిరెడ్డి అన్నారు. రాజ బహద్దూర్ కొత్వాల్ వెంకట్రామ్‌రెడ్డి జయంతి ఉత్సవాలు విజయవంతంగా పూర్తిచేసినందుకు రెడ్డి హాస్టల్ అధ్యక్షుడు డాక్టర్ రఘుపతిరెడ్డిని బుధవారం ముషీరాబాద్‌కు చెందిన అఖిల భారత శ్రీశైలంరెడ్డి సమైక్యసభ్యులు సన్మానించారు. అంజిరెడ్డి రఘుపతిరెడ్డిని కలిసి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముషీరాబాద్‌లో రెడ్డి కులస్తులంతా సంఘం బలోపేతానికి కృషిచేయాలన్నారు. రామానందరెడ్డి, సంజీవరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, నాగేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

హజ్‌యాత్రకు వెళ్తున్న వారిని సన్మానిస్తున్న వాజీద్ హుస్సేన్

‘హజ్ యాత్రికులకు సౌకర్యాలు కల్పించాలి’

ముషీరాబాద్: హజ్ యాత్రికులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భోలక్‌పూర్ మాజీ కార్పొరేటర్ వాజీద్ హుస్సేన్ అన్నారు. బుధవారం భోలక్‌పూర్ నుంచి హజ్‌యాత్రకు వెళ్తున్న జమీరుద్దీన్, బర్కత్‌ఆలీను ఆయన సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవాజ్‌హుస్సేన్ గుండెపోటుతో మరణించడంతో అతని స్థానంలో ఆయన కుమారుడు జమీరుద్దీన్ హజ్‌కు వెళ్లేందుకు హజ్ కమిటీ స్పెషల్ ఆఫీసర్ ప్రొఫెసర్ షుకుర్‌ను కలిసి వివరించామని తెలిపారు. ఆయన సానుకూలంగా స్పందించి జమీరుద్దీన్ హజ్‌కు వెళ్లేందుకు సహకారం అందించారన్నారు. యాత్రికులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నయిముద్దీన్, అబ్దుల్ రహీం, మహ్మద్ సమీర్, ఫరీద్, తస్కిద్ హుస్సేన్ పాల్గొన్నారు.

ట్యాంక్‌బండ్‌పై ప్రచారం చేస్తున్న మురళీ, అఖిల్‌గుప్తా

‘ప్రతిఒక్కరూ మట్టి గణపతులను పూజించాలి’

రాంనగర్: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలు మాత్రమే పూజించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని భాగ్యనగర్ వైశ్య యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మురళీ, ప్రాజెక్టు ఛైర్మన్ అఖిల్ గుప్తా కోరారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మట్టి గణపతులను పూజించాలని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు బుధవారం ట్యాంక్‌బండ్‌పై బ్యానర్లు, ప్లకార్డులు చేతబూని అవగాహన కల్పించారు. అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రాజెక్టు ఛైర్మన్ మాట్లాడుతూ నగరంలో కాలుష్యాన్ని అరికట్టేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మూడు సంవత్సరాలుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 25న ప్రారంభం కానున్న గణేష్ నవరాత్రి సందర్భంగా వారం ముందునుంచే తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రధాన కూడళ్లలో ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ట్యాంక్‌బండ్‌పై ఈ నెల 21 నుంచి అవగాహన కార్యక్రమాన్ని ప్రతి రోజు ఉదయం 7నుంచి 8గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 24వ తేదీ ఉదయం 7గంటలకు తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో ట్యాంక్‌బండ్‌పై మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రాహుల్, రజినీష్, శ్రీధర్, అఖిల్‌గుప్తా, సందీప్, సుమన్‌కుమార్, సంపత్, శివ, రాజేష్, అఖిల్‌గుప్తా పాల్గొన్నారు.

సాంబశివరావు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న రాపాక ఏకాంబరాచార్యులు, ద్వానాశాస్త్రి

‘పూర్తికాలాన్ని సాహిత్యం కోసం కేటాయించిన డా.పోతుకూచి’

చిక్కడపల్లి: సుప్రసిద్ధ సాహితీవేత్త, సాహితీభీష్మునిగా ప్రసిద్ధిగాంచిన కవి డాక్టర్ పోతుకూచిసాంబశివరావు న్యాయవాదిగా ఉంటూనే పూర్తికాలాన్ని సాహితీ సేవకోసం వినియోగించిన గొప్పవ్యక్తి అని వక్తలు కీర్తించారు. సాధన సాహితీ స్రవంతి, త్యాగరాయగానసభ, సాహితీవేత్తలు, సాహిత్య, సాంస్కృతిక సంస్థ సంయుక్తాధ్వర్యంలో బుధవారం గానసభలోని కళాలలిత కళావేదికలో డా.పోతుకూచి సాంబశివరావు సంస్మరణ సభ జరిగింది. సభలో సాహితీవేత్తలు రాపాక ఏకాంబరాచార్యులు, డా.ద్వానాశాస్త్రి, పీవీ మనోహరరావు, హైమవతీ భీమన్న, సాధన నరసింహాచార్య, ప్రొ.శరత్‌జ్యోత్స్నారాణి, శిష్టా మాధవి, లక్కరాజు నిర్మల, పొత్తూరి సుబ్బారావు, కళా జనార్దనమూర్తి ప్రసంగించారు. సంగీతం, సాహిత్యం, జ్యోతిష్యం, వాస్తు, హస్తసాముద్రికం, నటన, ప్రకృతివైద్యం, నాట్యశాస్త్రం, న్యాయశాస్త్రాల్లో ఆయన సిద్ధహస్తులని, యువనవ రచయితలను ప్రోత్సహించడం, సభలు తరచుగా నిర్వహించడం, ప్రపంచ తెలుగు రచయితల సదస్సును నిర్వహించడం పోతుకూచి సాంబశివరావు ప్రత్యేకత అన్నారు. విశ్వసాహితీ సంస్థను స్థాపించి సాహితీ కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా వివిధ సాహితీసాంస్కృతికసంస్థలు నిర్వహించే సాహితీ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని వాటిని ప్రోత్సహించిన గొప్ప వ్యక్తి అని కీర్తించారు. సాధన సంస్థ అధినేత సాధన నరసింహాచార్య కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

‘ఖేలో భారత్’ ప్రారంభ సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మణ్

‘ఖేలో భారత్’లో తెలంగాణ క్రీడాకారులు పతకాలు సాధించాలి : డాక్టర్ కె.లక్ష్మణ్

రాజేంద్రనగర్: ఖేలో భారత్‌లో పాల్గొన్న క్రీడాకారులు దక్షిణ భారత్‌లో జరిగే పోటీల్లో, ఢిల్లీలో జరిగే ఫైనల్ పోటీల్లో విజయం సాధించి తెలంగాణ సత్తాను చాటాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్, పార్టీ జాతీయ కార్యదర్శి మురళీధర్‌రావు అన్నారు. నగర శివారులోని మైలార్‌దేవుపల్లి మహావీర్ ఇంజనీరింగ్ కళాశాలలో యువమోర్చా తెలంగాణ శాఖ అధ్యక్షుడు భరత్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఖేలో భారత్ పోటీలలో వారు పాల్గొన్నారు. భారత్‌లో ఎక్కువగా ఆడే కబడ్డీ, ఖోఖో, టగ్ ఆఫ్ వార్ పోటీలలో రాష్ట్రం నుంచి 20 జిల్లాలకు చెందిన క్రీడాకారులు పాల్గొనడం సంతోషకరమన్నారు. రాష్ట్రస్థాయి తర్వాత దక్షిణ భారత్ స్థాయిలో విజయం సాధించిన ఢిల్లీలో జాతీయస్థాయిలో జరిగే పోటీలకు అర్హత సాధించాలన్నారు. కార్యక్రమంలో బద్దం మహిపాల్‌రెడ్డి, టి.రవికుమార్, బొక్కా నర్సిహారెడ్డి, ఎస్.సుదర్శన్‌రెడ్డి, డాక్టర్ ప్రేమ్‌రాజ్, వై.శ్రీధర్, కె.ఉమామహేశ్వరిరెడ్డి, అడికె జనార్ధన్, నవారు మురళీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Hello Andhra Jyothi హలో.. ఆంధ్రజ్యోతి
చార్మినార్ జోన్ పరిధిలోని సమస్యలను పై నెంబర్లకు ఫోన్ చేసి తెలపవచ్చు

రాజేంద్రనగర్	9985411065
చార్మినార్/పహాడీషరీఫ్	98484 15181
చాంద్రాయణగుట్ట	80084 95517
మదీన	99486 61189
హసన్‌నగర్	9393363212

ముస్తాబవుతున్న బాలాపూర్ గణనాథుడు

పహాడీషరీఫ్: వినాయకచవితి వచ్చిందంటే గుర్తుకు వచ్చేది బాలాపూర్ వినాయకుడు. బాలాపూర్ వినాయకుడిని ఆది వినాయకుడని, అక్కడి నుంచే ఉత్సవాలు ప్రారంభం కావడంతోపాటు నిమజ్జన ఊరేగింపు కూడా అక్కడి నుంచే మొదలవుతుండడం విశేషం. పదకొండు రోజులపాటు పూజించిన వినాయకుని చేతిలోని లడ్డూను వేలం వేయడం, ఆ లడ్డూ లక్షల్లో పలకడంతో ప్రపంచంలోని హిందూ సోదరులు నిమజ్జనం రోజున బాలాపూర్ లడ్డూ వేలంపాటను వీక్షిస్తారు. బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో 1994లో రూ.450కి ప్రారంభమైన లడ్డూ వేలంపాటు గత సంవత్సరం 2016లో రూ.14.65 లక్షలు పలకడం ఆ లడ్డూ విశిష్టతను తెలియజేస్తుంది. లడ్డూ వేలంపాటలో స్థానికులు కాక స్థానికేతరులు కూడా పాల్గొని లడ్డూను దక్కించుకుంటున్నారు. లడ్డూ వేలం ద్వారా వచ్చిన డబ్బును నిర్వాహకులు పలు అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ఇప్పటివరకు లడ్డూ వేలం ద్వారా రూ.89,21,950 రాగా దీని నుంచి నిర్వాహకులు ఇప్పటివరకు రూ.39,68,000 ఖర్చుచేసి స్థానికంగా ఆలయాల అభివృద్ధి, షెడ్ల నిర్మాణం, బోరు, వరద బాధితులకు సాయం చేశారు.

సిద్ధమవుతున్న బాలాపూర్ గణేశ్ మండపం

అధ్వానమైన రోడ్డు

బాలాపూర్ గణేష్ నిమజ్జనం రోజు వెళ్లే మార్గం గణేష్ చౌక్‌నుంచి చాంద్రాయణగుట్ట పోస్టాఫీసు వరకు రహదారి గుంతలమయంగా ఉంది. గుర్రంచెరువు కట్టపై వ్యర్థాలు పడవేస్తున్నారు. వీధి దీపాలు కూడా వెలగడంలేదు. 11 రోజులపాటు భక్తులు ఈ రహదారి గుండానే వస్తారు కావున బడంగ్‌పేట నగర పంచాయతీ, జీహెచ్‌ఎంసీ అధికారులు ఈ మార్గంలో గుంతలమయమైన రోడ్డు మరమ్మతు చేయాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.

గణేశ్ నిధులతో అభివృద్ధి చేస్తున్నాం

గణేశ్ లడ్డూ వేలం ద్వారా వచ్చిన డబ్బుతో గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేపట్టాం. హనుమాన్‌దేవాలయం నిర్మాణానికి రూ.24,50,000 బాలాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో రూ.1,45,000లతో షెడ్డు నిర్మాణం, వేణుగోపాల స్వామి దేవాలయంలో రూ.1,12,000లతో అభివృద్ధి పనులు, మహబూబ్‌నగర్ వరద బాధితులకు రూ.లక్షతో వివిధ వస్తువులు అందజేశాం. రూ.65 వేలతో గణేష్‌చౌక్ నిర్మించాం. శివాలయం అభివృద్ధికి రూ.1,36,000 ఖర్చు చేశాం. మహంకాళి మందిరం కోసం రూ.8,55,000 ఖర్చుచేశాం. మొత్తం రూ.39,68,000తో అభివృద్ధి పనులు చేపట్టాం.

-కె.నిరంజన్‌రెడ్డి,
బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు

లోకల్ గైడ్ localguide

ఫలక్‌నుమా రైతుబజార్‌లో కూరగాయల ధరలు

చాంద్రాయణగుట: ఫలక్‌నుమా రైతుబజార్‌లో కూరగాయల ధరలు(కిలోకు) ఈ విధంగా ఉన్నాయి. ఈ రోజు ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటాయని రైతుబజార్ ఎస్టేట్ ఆఫీసర్ ముజీబుద్దీన్ ఖాన్ తెలిపారు.

ఉసిరికాయ 33, బీట్‌రూట్ 23, కాకరకాయ 18, సొరకాయ13, వంకాయ 25, క్యాబేజీ 17, క్యాప్సికమ్ 31, క్యారెట్ (బెంగుళూరు) 41, గోబిపువ్వు 18, గోరుచిక్కుడ 23, చామగడ్డ 25, దోసకాయ 15 దొండకాయ 17, మునగకాయలు 33, ఉల్లిగడ్డ 25, చిక్కుడుకాయ 43, బిన్నీస్(లోకల్) 33, పచ్చిమిర్చి 23, మామిడికాయ 23, ఉల్లిపొరక 38, అరటికాయ 9, చింతకాయ 53, కీర 18, బెండకాయ 25 ఆలుగడ్డ 15, బూడిద గుమ్మడికాయ 11, ముల్లంగి 9, బీరకాయ 18 పొట్లకాయ 13, నిమ్మకాయలు 22-24 (డజన్), టమాట 43, కంద గడ్డ 19

ఆధ్యాత్మిక సమాచారం...

చాంద్రాయణగుట: లాల్‌దర్వాజ శ్రీ సింహవాహిని మహంకాళి దేవాలయంలో ప్రతిరోజూ ఉదయం 6 గంటలకు అభిషేకం, 7 గంటలకు కుంకుమార్చన, 7-30 గంటలకు మహా హారతి, మధ్యాహ్నం 1 గంటలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయని, ఆలయ నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం 6-30 గంటలకు కుంకుమార్చన, 7-30 గంటలకు హారతి, 8-30 గంటల వరకు ప్రత్యేక పూజలు ఉంటాయి.

● అక్కన్నమాదన్న శ్రీ మహంకాళి దేవాలయంలో ప్రతిరోజూ ఉదయం 6 గంటలకు అభిషేకం, ప్రత్యేక అలంకరణ, 9 గంటలకు మహా హారతి, 11 గంటలకు అర్చనలు, తీర్థ ప్రసాదాలు తిరిగి సాయంత్రం 6 గంటలకు అర్చన, 7 గంటలకు హారతి, 7-30 గంటలకు పవలింపు సేవ ఉంటాయి.

రాజేంద్రనగర్: బుద్వేల్ శివాంజనేయస్వామి దేవాలయంలో ప్రతి శనివారం రాత్రి 9 గంటల నుంచి 10-30 గంటల వరకు భజన కార్యక్రమాలు నిర్వహిస్తారు. అంతేకాకుండా ప్రతి ఏకాదశి, అమావాస్య, పౌర్ణమి రోజులలో భజనలు ఉంటాయి. ప్రతి శనివారం దేవాలయంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

ఒవైసీ హిల్స్‌లో డ్రైనేజీ పనులకు మరమ్మతులు

ఎక్స్‌కవేటర్‌తో డ్రైనేజీని శుభ్రం చేస్తున్న దృశ్యం

హసన్‌నగర్: డ్రైనేజీలు నిండిపోయి రహదారులపై పొంగిపొర్లడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. శాస్త్రిపురం డివిజన్‌లని ఒవైసీ హిల్స్‌లో డ్రైనేజీ మరమ్మతు పనులను స్థానిక మజ్లిస్ నాయకులు మహ్మద్ గఫార్‌ఖాన్ తన సొంత ఖర్చులతో డ్రైనేజీ పనులు చేపట్టారు. జేసీబీతో డ్రైనేజీలో నిండిపోయిన చెత్తాచెదారాలను తొలగించి డ్రైనేజీని శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా గఫార్‌ఖాన్ మాట్లాడుతూ, ఒవైసీ హిల్స్ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ విషయం రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులకు కూడా విన్నవించడం జరిగిందన్నారు. ఒవైసీ హిల్స్‌లో డ్రైనేజీ, మంచినీటి సమస్యలను తొలగించడానికి టెండర్లు వేయడం జరిగిందని అధికారుల ఆయనకు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు మహ్మద్ మహబూబ్, షేక్ షబ్బీర్, సయ్యద్ సయాద్, తదితరులు పాల్గొన్నారు.

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ

మైత్రి కమిటీ సభ్యుల సమావేశంలో మాట్లాడుతున్న బహదూర్‌పురా ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ

మదీన: రాబోయే వినాయక నవరాత్రి ఉత్సవాలు, బక్రీద్ పండుగలను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని బహదూర్‌పురా ఇన్‌స్పెక్టర్ టి.లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం సాయంత్రం నందిముస్లిగూడలోని మహేశ్ గార్డెన్‌లో గణేష్ మండపాల నిర్వాహకులు, ముస్లిం మత పెద్దలు, మైత్రికమిటీ సభ్యులకు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పాతబస్తీలో ఇరువర్గాల ప్రజలు కలిసి మెలిసి జీవిస్తూ ఒకరి పండుగలను మరొకరు గౌరవిస్తూ సోదరభావంతో మెలగాలన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు మండపాల వద్ద 24 గంటలూ వలంటీర్లను కాపలాగా ఉండేలా చూసుకోవాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే చాలా బాగుంటుందన్నారు. అదేవిధంగా బక్రీద్ పండుగకు ఖుర్బానీ ఇచ్చే ముస్లింలు నిర్దేశించిన ప్రాంతంలోనే మేకలు, గొర్రెల క్రయ విక్రయాలు చేసుకోవాలని సూచించారు. ఖుర్బానీ ఇచ్చిన జంతు వ్యర్థాలను జీహెచ్‌ఎంసీ తరపున ఇచ్చిన ప్లాస్టిక్ కవర్లలో వేసి ఇంటి ముందుకువచ్చే జీహెచ్‌ఎంసీ సిబ్బందికి అందజేయాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు కూడా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సైలు రవికుమార్, మల్లయ్య, శివకృష్ణ, ముజఫర్, వెంకటశివరావు తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ సర్కిల్‌లో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు టి.రఘు ముదిరాజ్ కోరారు. సర్కిల్ పరిధిలోని అన్ని డివిజన్లలో దోమలు విపరీతంగా వృద్ధి చెందటి కాటుకు ప్రజలు, చిన్నారులు అనారోగ్యాల పాలవుతున్నారని వాపోయారు. ఇంత జరుగుతున్నా సర్కిల్ ఎంటమాలజీ విభాగం కానీ, పారిశుధ్య విభాగం అధికారులు కానీ పట్టించుకోవడంలేదన్నారు. ప్రజా ప్రతినిధులు సైతం దోమల నివారణ పట్ల అధికారులకు ఎలాంటి సూచన చేయకపోవడం బాధాకరమన్నారు. దోమల నివారణ కోసం ఫాగింగ్ చేయక నెలలు కావస్తుందన్నారు. దోమల నివారణకు చర్యలు తీసుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రతి రోజు పేపర్లలో అది చేస్తాం ఇది చేస్తాం అని మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సర్కిల్ పరిధిలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.

టి.రఘు ముదిరాజ్

రాజేంద్రనగర్ బీజేపీ నాయకులకు పదవులు

కొమరయ్యకు నియామక పత్రం అందజేస్తున్న డాక్టర్ లక్ష్మణ్

రాజేంద్రనగర్: 2019లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని అధికారం లోకి తీసుకురావడానికి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా ముందుకు సాగాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్‌దేవ్‌పల్లిలోని మహావీర్ ఇంజనీరింగ్ కళాశాలలో యువమోర్చా తెలంగాణ రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖేల్ భారత్ కార్యక్రమాన్ని బుధవారం ఉదయం ఆయన ప్రారంభించారు. భారత్‌లో ఆడే క్రీడలను వివిధ జిల్లాలకు చెందిన క్రీడాకారులు ఆడేటట్టు యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు భరత్ గౌడ్, కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు, యువమోర్చా జాతీయ కార్యదర్శి బద్దం మహిపాల్‌రెడ్డిల నేతృత్వంలో ఖేల్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

పలువురికి పార్టీ పదవులు

బీజేపీ రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్‌గా హైదర్‌గూడకు చెందిన మోండ్ర కొమరయ్యను తిరిగి నియమించారు. పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా బండి ప్రతాప్‌రెడ్డి (ప్రేమావతిపేట), రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధిగా జోగి రవి (గగన్‌పహాడ్), కార్యవర్గ సభ్యులుగా గడ్డం పాండురంగారావు (ఎన్టీఆర్ నగర్)లు నియమితులయ్యారు. నూతనంగా నియమితులైన నాయకులు మాట్లాడుతూ, పార్టీని బలోపేతం చేయడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.

గడ్డం పాండురంగారావుకు నియామకపత్రాన్ని అందజేస్తున్న బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి

పాతనగరంలో వినాయకుల సందడి

బాహుబలి ఆకారంలో వినాయకుడు, చిన్ని కృష్ణుని ఆకారంలో గణేశుడు అమ్మకానికి సిద్ధంగా ఉన్న వినాయకులు

జోన్ బృందం: ఈ నెల 25న జరిగే వినాయక చవితి వేడుకలకు పాత నగరం ముస్తాబైంది. పాతబస్తీలోని పలు చౌరస్తాలలో వినాయక విగ్రహాలను విక్రయిస్తున్నారు. వివిధ ఆకారాలలోఉన్న వినాయక విగ్రహాలను కొనుగోలు చేయడానికి భక్తులు ఆసక్తి కనబరుస్తున్నారు. మట్టిగణపతులను పూజించడానికి ప్రజలు ఇష్టపడుతున్నారు. మట్టి గణపతులు విక్రయించే చోట వాటిని కొనుగోలు చేయడంలో భక్తులు బిజీగా ఉంటున్నారు. వినాయకుని చేతిలో పెట్టి పూజించే లడ్డూల తయారీ కూడా పాతనగరంలోని పలు మిఠాయిల దుకాణాలలో పెద్దఎత్తున చేపడుతున్నారు. కిలో బరువున్న లడ్డూ మొదలుకొని వంద కిలోల బరువున్న లడ్డూ వరకు మిఠాయి దుకాణాల్లో అందుబాటులో ఉన్నాయి.

పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్న పర్యావరణ గణపతులు

ABN ఆంధ్రజ్యోతి

మట్టి గణపతే.. మహా గణపతి

నేడు ఛత్రినాక చౌరస్తాలో మట్టి గణపతుల పంపిణీ

ఏబీఎన్- ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం 3-30 గంటలకు ఛత్రినాక చౌరస్తా, పోలీస్ ఔట్ పోస్ట్ వద్ద పర్యావరణ గణపతులను పంపిణీ చేయనున్నారు. మట్టి గణపతే మహా గణపతి అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పర్యావరణ ఫరిరక్షణ కోసం చేపడుతున్న మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమంలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలి.

పర్యావరణ పరిరక్షణకు
మట్టి గణపతులను పూజించాలి

శ్రీరాం కాలనీలో మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్ మహ్మద్ సాబెర్ అలీ

పహాడిషరీఫ్: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ మట్టి గణపతులను పూజించాలని జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్ మహ్మద్ సాబెర్ అలీ అన్నారు. బుధవారం శ్రీరాం కాలనీలో మున్సిపాలిటీ తరపున మట్టి వినాయకులను పంపిణీ చేశారు. గురు, శుక్రవారాల్లో పహాడిషరీఫ, జల్‌పల్లి, కొత్తపేటలలో కూడా మట్టి వినాయకులను పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ వై. సుదర్శన్, మహిళా సంఘాల నాయకురాళ్లు కర్నాటి పద్మ, భాగ్యలక్ష్మి, కరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఊరేగింపు మార్గాన్ని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

కొత్తపేట, వెంకటాపూర్ గ్రామాలలో ప్రతిష్ఠించే గణపతులను నిమజ్జనం రోజు వెళ్లే మార్గాన్ని జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్ సాబెర్ అలీ, సరూర్‌నగర్ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఉమర్‌బామ్, బాలాపూర్ ఎస్సై సుధాకర్, ఎంపీటీసీలతో కలిసి పరిశీలించారు. గుంతలు ఏర్పడ్డ ప్రాంతంలతో వెంటనే ప్యాచ్‌వర్క్ పనులు చేపడతామన్ని సాబెర్ అలీ తెలిపారు. కొత్తపేట, వెంకటాపూర్‌లోని గణనాధులు షాహీన్‌నగర్, ఎర్రకుంట మీదుగా చాంద్రాయణగుట్ట చౌరస్తాకు చేరుకుంటాయని తెలిపారు.

రేపు నవజ్యోతి యూత్‌క్లబ్ ఆవరణలో
వినాయక చవితి మహోత్సవాలు

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్‌క్లబ్ ఆవరణలో ఈనెల 25న ఉదయం 9-30 గంటలకు వినాయక చవితి మహోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. మొదటి రోజు జరిగే పూజా కార్యక్రమాల్లో శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌తోపాటు కార్పొరేటర్లు, నాయకులు, అధికారులు పాల్గొంటారు. ప్రతిరోజు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, అన్నదానం నిర్వహించడం జరుగుతుందన్నారు.

బుద్వేల్ శివసాయి కాలనీలో...

బుద్వేల్ శివసాయికాలనీలో ఈ నెల 25న సాయంత్రం 6 గంటలకు వినాయక చవితి వేడుకలను కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు వినాయక ఉత్సవ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు.

అభివృద్ధి పనుల ప్రారంభం

కార్వాన్: గుడిమల్కాపూర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో బుధవారం కార్పొరేటర్ బంగారి ప్రకాష్ పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. డివిజన్‌లోని వాంబే కాలనీలో సీసీరోడ్డు మరమ్మతు పనులు, విశ్వేశ్వర్‌నగర్ పైప్‌లైన్ పనులను ఆయన ప్రారంభి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో ఎక్కడ సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పర్యటిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు.

కార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యులు శివ రాత్రి రాములు, జూపల్లి సుధాకర్, ఆనంద్‌యాదవ్, మూర్తి, లక్ష్మీనారాయణ, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌ను స్థానికులు ఘనంగా సన్మానించారు.

గణేశ్‌నవరాత్రులు శాంతియుతంగా జరుపుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ డీసీపీ బాబురావు

చాంద్రాయణగుట్ట: గణేశ్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని దక్షిణ మండలం అడిషనల్ డీసీపీ కె.బాబురావు అన్నారు. మంగళవారం రాత్రి లలితాబాగ్ డివిజన్ గణేష్ భక్త సమ్మేళన్ ఉప్పుగూడ శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీతో పాటు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ భగవంత్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ గణేష్, బక్రీదు పండగలను స్నేహపూర్వకంగా శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. ఎలాంటి అపోహలు, పుకార్లను నమ్మకుండా జరుపుకోవాలన్నారు. మండపాల వద్ద ఎలాంటి సమస్యలున్నా పోలీసులను సంప్రదించాలన్నారు.

ట్యాంక్‌బండ్‌కు వెళ్లని గణేష్ మండపాల నిమజ్జనం కోసం రాజన్నబావి వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నిమజ్జనం రోజున సాయంత్రం 5 గంటలలోపే నయాపూల్ బ్రిడ్జి దాటించడమే లక్ష్యంగా డీసీపీ వి.సత్యానారాయణ పక్కాప్రణాళికతో ముందుకు సాగుతున్నారన్నారు. డాక్టర్ భగవంతరావు మాట్లాడుతూ, గణేష్ నవరాత్రి ఉత్సవాలను హిందువులంతా ఐకమత్యాన్ని చాటి చెప్పాలన్నారు. గణేష్ మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్‌ను అందజేయాలన్నారు. ప్రతిరోజు రాత్రి 9 గంటలకు మండపాల వద్ద సామూహిక హారతి నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఛత్రినాక ఇన్‌స్పెక్టర్ కె.మనోజ్‌కుమార్, ఉత్సవ సమితి కార్యదర్శి కౌడి మహేందర్, దక్షిణ మండలం ఇన్‌చార్జి సీహెచ్ రూప్‌రాజ్, నాయకులు మాదిరి చంద్రశేఖర్, పెండెం లక్ష్మణ్, జి.శంకరయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

28న బీజేపీ కిసాన్ మోర్చా సదస్సు

నార్సింగ్: కూరగాయలు పండించే రైతులకు మద్దతుగా ఈనెల 28న తుక్కుగూడలో భారతీయ కిసాన్ పంచాయతీ సదస్సు నిర్వహంచనున్నారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను రాజేంద్రనగర్ మండలంలోని ఖానాపూర్‌లో ఆవిష్కరించారు.

చాంద్రాయణగుట్ట నల్లవాగు శ్మశానవాటికలో వాటర్‌వర్క్స్ నిధులతో ఏర్పాటు చేసిన సింటెక్స్ వాటర్ ట్యాంకులను ప్రారంభిస్తున్న నగర కాంగ్రెస్ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షుడు కాశమోని శ్యామ్ రావు ముదిరాజ్. - చాంద్రాయణగుట్ట

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
గోవిందరావు : 9703618721
రాజ్‌కుమార్ : 99859 21389

సమావేశంలో పాల్గొన్న టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా నాయకులు

కంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ముజీబ్

నాంపల్లి: ఉద్యోగుల హక్కులను కాలరాసే విధంగా ఉన్న కంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ముజీబ్ హుస్సేనీ కోరారు. ఉద్యోగుల ప్రయోజనాలకు విఘాతం కల్గించేలా ఉన్న ఈ కొత్త పెన్షన్ వ్యవస్థను వెనక్కి తీసుకోవాలంటూ ఈనెల 29న నాంపల్లి గృహకల్ప ఆవరణలో జరిగే ఉద్యోగుల బహిరంగ సభను విజయవంతం చేసేందుకు ఉద్యోగులు అధికసంఖ్యలో హాజరుకావాలని కోరారు. నాంపల్లిలోని హైదరాబాద్ జిల్లా భవన్‌లో టీఎన్జీవో జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ప్రసంగించారు. చట్టసభల్లో ప్రజాప్రతినిధులు కేవలం ఐదేళ్లకు ఎన్నికవుతూ చాలు వారికి జీవితాంతం నెలనెలా పెన్షన్ సదూపాయం ఉంటుంది. అదే ఉద్యోగులు వివిధ హోదాలు, వివిద ప్రాంతాల్లో సుధీర్ఘకాలంపాటు విధులు నిర్వహిస్తున్నారు. వారికి మాత్రం పెన్షన్ సౌకర్యం రద్దుచేయడం అన్యాయమని పేర్కొన్నారు. సమావేశంలో టీఎన్జీవో కేంద్రకమిటీ ప్రతినిధి యాదగిరి రెడ్డి, జిల్లా ప్రతినిధులు చేరాల వెంకటేశ్, జి.ప్రభాకర్, ఉమాదేవి, నవనీత, విక్రంకుమార్, పల్లెలి వరదరాజు, బాలరాజ్, డీఇవో టీఎన్జీవో యూనిట్ అధ్యక్షుడు కె.ఆర్.రాజకుమార్, నాయకులు దేవేందర్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న ముగ్గురి అరెస్టు

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

అఫ్జల్‌గంజ్: గంజాయిని తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను మంగళ్‌హాట్ పోలీసులు అరెస్టు చేశారు. మంగళ్‌హాట్ సబ్జిమండి ప్రాంతానికి చెందిన ఎమన్‌సింగ్(19), అభిషేక్‌సింగ్(19), సాహిత్ సింగ్(18 బుధవారం గంజాయి తరలిస్తుండగా శివమందిర్‌వద్ద పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా 4 కిలోల గంజాయి పట్టుబడింది. ఈ మేరకు పోలీసులు వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వారి వద్ద నుంచి 4 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు

'రక్తదానం వల్ల ఆరోగ్యానికి మేలు'

హిమాయత్‌నగర్: ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రీవెంటివ్ మెడిసిన్ (ఐపీఎం) బ్లడ్‌బ్యాంక్ విభాగం ఆధ్వర్యంలో నారాయణగూడలోని వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా బ్లడ్‌బ్యాంక్ కౌన్సెలర్ షేక్ రహ్మతుల్లా మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండే ప్రతి వ్యక్తి ఏడాదిలో కనీసం మూడుసార్లు రక్తదానం చేయాలని, రక్తదానం వల్ల కొత్త రక్తం వృద్ధి చెందుతుందన్నారు. బ్లడ్‌బ్యాంక్ ఉద్యోగులు విజయశాంతి, మీరారాజు, కవిత, కళాశాల ప్రిన్సిపాల్ పి.సునీత, కార్యదర్శి పి.సుధాకర్‌రెడ్డి, సావిత్రి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న విద్యార్థులు

మట్టి విగ్రహాలను విక్రయిస్తున్న నిర్వాహకుడు

మట్టితో వినాయక విగ్రహాలను తయారు చేసిన విద్యార్థులు

మట్టి వినాయకుడికే జై..

- ఆర్తిగా కొలవాలే తప్ప ఆడంబరం వద్దంటున్న పెద్దలు
- రసాయనాల వాడకంతో అనర్థాలు తప్పవంటున్న నిపుణులు

బాలానగర్: వినాయక చవితి పర్యావరణ హితమైన పండుగ. గణపతి పూజ అంటేనే ప్రకృతిలో లభించే వస్తువులతో చేసేదిగా పేరుగాంచినది. కానీ ప్రస్తుతం వినాయక విగ్రహాల్లో అధికంగా ప్లాస్టరాఫ్ పారిస్‌ను వినియోగిస్తున్నారు. దీంతో తయారు చేసిన విగ్రహాలను చెరువుల్లో నిమజ్జనం చేయడంతో అందులో ఉండే కాపర్ సల్ఫేట్, క్రోమియం అయోడైడ్, అల్యూమినియం, బ్రోమైడ్, లెడ్ ఆక్సైడ్, సీసం కోబాల్ట్, మాంగనీస్ డయాక్సైడ్, వైట్ స్పిరిట్, ఈస్ట్ థిన్నర్, వార్నీష్, తదితర ప్రమాదకర రసాయనాలు చెరువులో కలుస్తున్నాయి. ఆ నీటిని తాగితే శ్వాసకోశ, చర్మ వ్యాధులు వస్తాయి. నీటిలో నివసించే మొక్కలతో పాటు చేపలు, కప్పలు వంటి జీవులు చనిపోతాయి.

మట్టిని అచ్చులో పోసి విగ్రహాలు తయారు చేస్తున్న కళాకారులు

మట్టితో అందంగా తయారు చేసిన ఎకో ఫ్రెండ్లీ గణేశ్ విగ్రహాలు

ఇలా చేయండి..

మట్టి విగ్రహాన్ని ఇంట్లోనే ఓ బకెట్ నీళ్లలో నిమజ్జనం చేసి కరిగిపోయిన తర్వాత చెట్టుకు పోయాలి. రాయి లేదా లోహంతో చేసిన శాశ్వత విగ్రహాన్ని పూజలో ఉంచి నిమజ్జనం రోజున నీటిలో ముంచి తీయాలి.

పర్యావరణం మనందరి బాధ్యత..

దేవుడిని ఆర్తిగా కొలవాలే కాని ఆడంబరంగా కాదని పెద్దలు చెబుతున్నారు. చిత్తశుద్ధితో మనసా వాచా అర్చిస్తే చాలు. పర్యావరణాన్ని కాపాడుకోవడం మన బాధ్యత.

పర్యావరణ హితమైనది..

వినాయకుడి పూజ అంటే పర్యావరణ హితమైనదిగా భావించాలి. అనాడు పార్వతీ దేవి మట్టితో విగ్రహాన్ని తయారు చేసి ప్రాణం పోసిందని శాస్త్రాలు చెబుతున్నాయి. అందుకే గణనాథుడిని పూజించేందుకు మట్టి విగ్రహాన్ని వినియోగిస్తే శ్రేష్ఠం.

కే. పూర్ణచంద్రశర్మ, అర్చకుడు, శ్రీకృష్ణదేవాలయం, బాలానగర్

పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయం ముందు ధర్నా

ఆందోళనకారుల అరెస్టు

నాంపల్లి: తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వం ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలంటూ బీసీ సంఘం, తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సుమారు రెండున్నర లక్షల ఉద్యోగుల నియామకాలకు సంబంధించి ప్రక్రియను వెంటనే ప్రారంభించాలంటూ బుధవారం నాంపల్లిలోని పబ్లిక్‌సర్వీస్‌కమిషన్ కార్యాలయాల ముందు ఆందోళనకు దిగారు. ఆందోళనకారులు రాగానే పోలీసులు వారిని చుట్టిముట్టి అదుపులోకి తీసుకున్నారు. కొందరు ఆందోళనకారులు పోలీసుల చర్యలను ప్రతిఘటించారు. దీంతో పోలీసులకు వారికి మధ్య వాగ్వావాదాలు జరిగాయి. ఒక దశలో తొపులాటలతో పరిస్థితి ఉద్రిక్తతకు దారి తీసింది. పోలీసులు మరింత రెచ్చిపోయి వచ్చిన కనిపించిన వారిని పట్టుకుని వ్యాన్‌లోకి పంపించారు. వారిని బేగంబజార్ పీఎస్‌కు తరలించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ ఖాళీల భర్తీకి నామమాత్రంగా చర్యలు తీసుకుంటుందని, పూర్తి స్థాయిలో ఖాళీల నియమాకాలను చేపట్టడం లేదని పేర్కొన్నారు. ఆందోళనలో జాతీయ బీసీ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ, తెలంగాణ నిరుద్యోగుల జేఏసీ అధ్యక్షుడు నీల వెంకటేశ్ పాల్గొన్నారు.

కార్యాలయం ముందు ఎమ్మెల్యే, ఆర్.కృష్ణయ్య

గెస్ట్ లెక్చరర్ల ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

కూకట్‌పల్లి: కూకట్‌పల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్లుగా పనిచేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ డా.సీహెచ్.ప్రసాద్ తెలిపారు. సంస్కృతం, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఇంగ్లీష్, కంప్యూటర్ సైన్స్ సబ్జెక్ట్‌లో బోధించేందుకు లెక్చరర్లు అవసరమని తెలిపారు. 28వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో కూకట్‌పల్లి జాతీయ రహదారి పక్కనే ఉన్న కళాశాల ప్రాంగణానికి రావాలని ఆయన కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న కె.లక్ష్మణ్

తెలంగాణ క్రీడాకారులు పతకాలు సాధించాలి: లక్ష్మణ్

రాజేంద్రనగర్: ఖేలో భారత్‌లో పాల్గొన్న క్రీడాకారులు దక్షిణ భారత్‌లో జరిగే పోటీల్లో విజయం సాధించి తెలంగాణ క్రీడాకారుల సత్తాను చాటాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్, పార్టీ జాతీయ కార్యదర్శి మురళీధర్‌రావు అశాభావం వ్యక్తం చేశారు. నగర శివారులోని మైలార్‌దేవుపల్లి మహావీర్ ఇంజనీరింగ్ కళాశాలలో యువమోర్చా తెలంగాణ శాఖ అధ్యక్షుడు భరత్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఖేలో భారత్ పోటీలలో వారు పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయి తర్వాత దక్షిణ భారత్ స్థాయిలో కూడా విజయం సాధించిన ఢిల్లీలో జాతీయ స్థాయిలో జరిగే పోటీలకు అర్హత సాధించాలన్నారు. కార్యక్రమంలో యువమోర్చా జాతీయ కార్యదర్శి మహిపాల్‌రెడ్డి, జాతీయ క్రీడల ఇన్‌చార్జి టి.రవికుమార్, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, నాయకులు ఎస్.సుదర్శన్‌రెడ్డి, డాక్టర్ ప్రేమ్‌రాజ్, వై.శ్రీధర్, కె.ఉమామహేశ్వరిరెడ్డి, జనార్ధన్, నవారు మురళీధర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్ నాయుడు, నవకిశోర్‌రెడ్డి, మహేశ్, శివ, ఆనంద్, రమ్యతేజ, విజయ తులసి, శ్రీధర్ యాదవ్, బి.శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి

సరూర్‌నగర్, ఆర్‌కేపురం, లింగోజిగూడ	99854 11064	చంపాపేట, కర్మన్ ఘాట్	9666809700
గడ్డిఅన్నారం, చైతన్యపురి	99854 11565	సంతోష్‌నగర్, రక్షాపురం	8712127489
సైదాబాద్, అక్బర్‌బాగ్, మాదన్నపేట, ఐఎస్‌సదన్	99854 04043	కొత్తపేట	9848632021
బడంగ్‌పేట, మీర్‌పేట, జిల్లెలగూడ	94407 83545	మన్సూరాబాద్, నాగోల్	9490747807
ఆజంపుర, చాదర్‌ఘాట్, మలక్‌పేట, మూసారాంబాగ్	99850 04556	వనస్థలిపురం, బీఎన్‌రెడ్డినగర్, హస్తినాపురం	9985410133/9391912999

శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ సామ రమణారెడ్డి

భవన నిర్మాణ పనులు నాణ్యతగా చేపట్టాలి: కార్పొరేటర్

చంపాపేట: చంపాపేట డివిజన్‌లోని నెహ్రూనగర్‌లో కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణ పనులకు బుధవారం కార్పొరేటర్ సామ రమణారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణం కోసం జీహెచ్ఎంసీ రూ.7లక్షలు మంజూరు చేసినట్టు పేర్కొన్నారు. నిర్మాణ పనులు నాణ్యతగా సకాలంలో పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ ప్రసాద్, వార్డు సభ్యులు సిద్దగోని వరలక్ష్మి, బీసుకుంట్ల సతీష్‌గౌడ్, నాయకులు సుదర్శన్‌గౌడ్, మాతంగి నర్సింహ, రాము, లక్ష్మణ్, కాలనీ వాసులు పురుషోత్తం, జాల నర్సింహ, తిరుమలేష్, జయంతి, అరుంధతి, సూర్యమణి, తదితరులు పాల్గొన్నారు.

● సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

బడంగ్‌పేట నగర పంచాయతీలోని గుర్రంగూడకు చెందిన జి.మహేశ్‌రెడ్డికి ఇటీవల రోడ్డు ప్రమాదం జరిగి, ఆస్పత్రిలో చేరాడు. ఆయన ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి సీఎం సహాయ నిధి నుంచి రూ.36వేలు మంజూరు చేయించారు. బుధవారం దానికి సంబంధించిన చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు జక్కిడి విష్ణువర్ధన్‌రెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, అత్తాపురం శ్రీనివాస్‌రెడ్డి, భిక్షపతి, లక్ష్మీనర్సింహారెడ్డి, పాండు తదితరులు పాల్గొన్నారు. - సరూర్‌నగర్

రోడ్డు పనులు ప్రారంభిస్తున్న చైర్మన్, కౌన్సిలర్ తదితరులు

నాదర్‌గుల్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

సరూర్‌నగర్ : బడంగ్‌పేట నగర పంచాయతీలోని నాదర్‌గుల్ 1వ వార్డులో గల పలు కాలనీల్లో చేపట్టనున్న రూ.31.50లక్షల విలువైన అభివృద్ధి పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. చైర్మన్ సామ నర్సింహగౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి స్థానిక కౌన్సిలర్ యెల్చల మమతానుదర్శన్‌రెడ్డితో కలిసి ఆయా పనులను ప్రారంభించారు. ఇందులో భాగంగా సాయినగర్ ఫేజ్-1లో రూ.10.50లక్షలతో సీసీ రోడ్డు, సాయినగర్ ఫేజ్-2లో రూ.14లక్షలతో మరో సీసీ రోడ్డు, బాలాజీనగర్‌లో రూ.5లక్షలతో సీసీ రోడ్డు, అదే కాలనీలో రూ.2లక్షలతో భూగర్భ డ్రైనేజీ నిర్మించనున్నట్లు ఈ సందర్భంగా చైర్మన్ సామ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల ప్రతినిధులు పి.వీరారెడ్డి, విజయ్‌యాదవ్, కృష్ణ, మల్లేశ్, జనార్దన్‌రెడ్డి, వీరాసింగ్, నర్సింహ, రవీందర్ పాల్గొన్నారు.

పేడకంపు మాయం!

- శ్రీలక్ష్మీ ఎన్‌క్లేవ్‌లో డ్రైనేజీని శుభ్రం చేయించిన అధికారులు
- నోటీసు సిద్ధం చేశాం: కమిషనర్ జ్ఞానేశ్వర్

మొన్న... పేడ నీటితో మడుగుగా మారిన రోడ్డు

నిన్న.. సిబ్బంది శుభ్రం చేయడంతో మురుగు మాయమైన దృశ్యం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

సరూర్‌నగర్ : 'ఇళ్ల ముందు.. పేడ కంపు..!' శీర్షికతో బుధవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి జిల్లెలగూడ మునిసిపల్ అధికారులు స్పందించారు. బుధవారం ఉదయమే కమిషనర్ జ్ఞానేశ్వర్ స్వయంగా కాలనీకి వెళ్లి, అక్కడి పరిస్థితిని పరిశీలించారు. వెంటనే పారిశుధ్య సిబ్బందితో డ్రైనేజీని శుభ్రం చేయించారు. సిబ్బంది శుభ్రం చేసేకొద్దీ అందులో నుంచి పేడ, ఇతర వ్యర్థాలు కుప్పలుగా బయటపడ్డాయి. స్థానికంగా ఉన్న మ్యాన్‌హోళ్లను తెరిచి అన్నింటినీ శుభ్రం చేశారు. కాగా 'ఆంధ్రజ్యోతి' కథనంతో అధికారులు స్పందించి, తమ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. 'ఆంధ్రజ్యోతి'కి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు డెయిరీ ఫామ్‌కు నోటీసు..

మురుగు సమస్యకు ప్రధాన కారణమైన డెయిరీ ఫామ్‌ను సైతం కమిషనర్ జ్ఞానేశ్వర్ పరిశీలించారు. ఆ సమయంలో దానికి తాళం వేసి ఉండడంతో ఆయన దాని పరిసరాలను పరిశీలించి, ఎక్కడి నుంచి డ్రైనేజీని కలుపుతున్నారో స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే నోటీసు సిద్ధం చేశామని, గురువారం దానిని ఫామ్ నిర్వాహకులకు అందజేసి, అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

'రైతు పంచాయితీ' పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీజేపీ నేతలు

కూరగాయల రైతులపై ప్రభుత్వ చిన్నచూపు

28న రైతు పంచాయితీ సదస్సు : బీజేపీ కిసాన్‌మోర్చా నేత రాంరెడ్డి

సరూర్‌నగర్ : తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఎంతో చేస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటున్నదేగానీ, వాస్తవంగా రైతులకు ఒరుగుతున్నది మాత్రం శూన్యమని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏనుగు రాంరెడ్డి ఆరోపించారు. ముఖ్యంగా కూరగాయలను పండించే రైతుల సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆయన ధ్వజమెత్తారు. దీనికి నిరసనగా ఈ నెల 28న కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో మహేశ్వరం మండలంలోని తుక్కుగూడలో నిర్వహించనున్న రైతు పంచాయితీ' సదస్సుకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను బుధవారం నాదర్‌గుల్‌లో ఆవిష్కరించారు. మోర్చా బడంగ్‌పేట నగర పంచాయతీ కమిటీ అధ్యక్షుడు నెమలి లింగంయాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

ప్రధాన విగ్రహాలు సైతం మట్టితోనే..: ఎమ్మెల్యే

మట్టి విగ్రహాలు అందజేస్తున్న ఎమ్మెల్యే తీగల

సరూర్‌నగర్ : గ్రామాలు, కాలనీలు, బస్తీల్లోని గణేశ్ ఉత్సవ నిర్వాహకులు తమ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించే వినాయకుడి విగ్రహాలను సైతం మట్టితోనే తయారు చేయించి, సహజ రంగులు వేయించుకోవాలని మహేశ్వరం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి సూచించారు. హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో సరఫరా చేసిన వినాయకుడి మట్టి ప్రతిమలను బుధవారం ఆయన మీర్‌పేట మునిసిపల్ కార్యాలయంలో పంపిణీ చేశారు. విగ్రహంతో పాటు ఒక్కొక్క మొక్కను సైతం అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎన్.వసంత, ఎంపీటీసీ సభ్యులు చలువాది రాజేశ్‌కుమార్, పాలపర్తి విజయలక్ష్మి, కృష్ణకుమారి, జోగు లలిత, జాగృతి మహిళా సంఘం అధ్యక్షురాలు లావణ్య, మాజీ ఉపసర్పంచ్ కీసర గోవర్ధన్‌రెడ్డి, దాసరి భిక్షపతి, ఏఈ రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మూసారాంబాగ్ డివిజన్‌లోని ప్రతాప్‌నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ వీధి దీపాలను కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి బుధవారం రాత్రి ప్రారంభించారు. తక్కువ విద్యుత్ వినియోగం, ఎక్కువ వెలుతురు, మన్నికతో కూడిన ఎల్‌ఈడీ వీధిదీపాలను డివిజన్‌లోని అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేయిస్తున్నట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్‌నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు అశోక్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మహేష్, రవీందర్‌రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు. - చాదర్‌ఘాట్

రక్తదానం చేస్తున్న విద్యార్థులు

టీకేఆర్ కళాశాలలో విద్యార్థుల రక్తదానం

సరూర్‌నగర్ : మీర్‌పేటలోని టీకేఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో బుధవారం ఆర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఫౌండేషన్ అధ్యక్షురాలు తీగల అనితారెడ్డి ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అత్యవసర సమయంలో రక్తం అవసరం ఉన్న వారికి తమ ఫౌండేషన్ ద్వారా సరఫరా చేస్తామని చెప్పారు. అనంతరం 'టాస్క్' ద్వారా శిక్షణ పొందిన 78 మందికి ఆమె సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి తీగల హరినాథ్‌రెడ్డి, సునీత, జాన్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో హోంగార్డు మృతి

సైదాబాద్: మాదన్నపేట పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డుగా డ్రైవర్ విధులు నిర్వహిస్తున్న నాగరాజు అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన నాగరాజు రెండు రోజుల క్రితం అనారోగ్యానికి గురికావడంతో ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. నాగరాజు మృతి పట్ల పోలీస్ అధికారులు, తోటి సిబ్బంది సంతాపం ప్రకటించారు. మృతదేహన్ని స్వగ్రామానికి తరలించారు.

గంగ మట్టిని తెచ్చి.. గణేశుడిని చేసి..

- బెంగాలీ కళాకారులతో మట్టి వినాయక విగ్రహాల తయారీ
- నాలుగు నెలల ముందే 4 లారీల గంగానది మట్టి దిగుమతి..
- మట్టి విగ్రహాలకు పెరుగుతున్న ఆర్డర్లు
- ఈ సారి 300 విగ్రహాలు.. 300 ఆకృతుల్లో..

25 ఏళ్లుగా మట్టితోనే తయారు చేస్తున్నా : నగేశ్

మట్టివినాయక విగ్రహాలకు తుదిమెరుగులు దిద్దుతున్న శిల్పి కొత్తకొండ నగేశ్

మట్టి వినాయక విగ్రహాలను తయారు చేయడానికి చెరువు నుంచో.. కుంటనుంచో... బంకమట్టిని తీసుక రావడం సర్వ సాధారణం.. అదికూడా సమీప ప్రాంతాల నుంచే.. కానీ ఓ తయారీదారుడు ఏకంగా గంగానది నుంచి నాలుగు నెలల ముందే మట్టిని దిగుమతి చేసుకుని లంబోదరుడికి జీవం పోస్తుండడం ఓ ప్రత్యేకతైతే.. బెంగాలీ కళాకారులతో తయారు చేయిస్తుండడం మరో ప్రత్యేకత... ఈసారి 300 విగ్రహాలు... 300 ఆకృతుల్లో చేయించడం మరో విశేషం.. 25 సంవత్సరాలుగా.. కష్టమొచ్చినా.. నష్టమొచ్చినా.. నిరాశ చెందకుండా మట్టి విగ్రహాలను తయారు చేస్తూ.. మట్టిమనిషిగా, పర్యావరణ ప్రేమికుడిగా గుర్తింపు పొందుతున్నాడు నగేశ్... వివరాల్లోకి వెళితే..

చాదర్‌ఘాట్ : కాచిగూడ నింబోలి అడ్డాలో నివాసముంటున్న కొత్త కొండ నగేష్ 22ఏళ్ల వయస్సులో అంటే 1992లో గోల్నాకాలోని జిందా తిలిస్మాత్ నగర్‌లో మట్టి విగ్రహాలను తయారు చేయడం మొదలుపెట్టారు. బంక మట్టి, వెదరుకర్రలు, గడ్డి, వాటర్‌కలర్స్, ఉపయోగించి వినాయకవిగ్రహాలను తయారు చేసేవాడు. అప్పట్లో మట్టి విగ్రహాలపై అంతగా అవగాహన లేకపోవడం, ప్లాస్టర్ ఆఫ్ పారీస్ విగ్రహాలు రకరకాల రంగుల్లో ఆకర్షణీయంగా ఉండడంతో నగేశ్ తయారు చేసిన మట్టి విగ్రహాలను కొనుగోలు చేసేందుకు పౌరులు ఆసక్తి చూపేవారుకాదు. అయినా నిరుత్సాహానికి గురికాకుండా ప్రతేటా మట్టివిగ్రహాలను తయారు చేస్తూనే ఉన్నాడు. పర్యావరణంపై ప్రజల్లో పెరిగిన అవగాహనతో ప్రస్తుతం మట్టి విగ్రహాలకు ఆదరణ పెరిగింది.

దీంతో మట్టితో వినాయక విగ్రహాల తయారీ కేంద్రాన్ని చాదర్‌ఘాట్‌లోని మూసీపరివాహక ప్రాంతానికి మార్చుకున్నాడు. అప్పట్లో 30 నుంచి మట్టి గణపతిపై ప్రజల్లో పెరిగిన విశ్వాసంతో వీటి తయారీకి ఆర్డర్లు పెరిగా యి. ఇప్పుడు 300 నుంచి 400 వరకు మట్టి విగ్రహాలను తయారుచేసి ప్రకృతి ప్రేమికుడిగా, పర్యావరణ పరిరక్షకుడిగా గుర్తింపు పొందుతున్నాడు. తనకంటూ ఓ ప్రత్యేకత, గుర్తిం పు పొందాలన్న ఉత్సుకతతో బెంగాలీ కళాకారులతో ఆకర్షణీమైన ఆకృతులతో వినాయక విగ్రహాలను తయారు చేయిస్తున్నాడు నగేశ్.

ప్రత్యేక ఆకర్షణగా..

నగేశ్ తయారు చేయించిన మట్టి వినాయక విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సాధారణంగా బంక మట్టితో విగ్రహాలను తయారు చేస్తుంటారు. కానీ ఈసారి ఇక్కడ విగ్రహాల తయారీకి బెంగాల్ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన గంగానది మట్టిని ఉపయోగిస్తున్నారు.

పర్యావరణ హితంగా..

ఇక విగ్రహాల తయారీకి నీటిలో కలిసిపోయే, పర్యావరణానికి ఎలాంటి ముప్పు కలిగించని గడ్డీ, వరిపొట్టు, కర్రలను వాడుతారు. ఎంత పెద్ద విగ్రహమైన రసాయనలు, లోహ పదార్థాలకు అవకాశమే లేకుండా గంగానది మట్టినే వాడుతూ ఈసారి వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నారు. ఈ సారి నవరాత్రి ఉత్సవాలకు 300 విగ్రహాలను 300 ఆకృతుల్లో తయారు చేయడం ఇక్కడ మరో ప్రత్యేకత.

30 మంది కళాకారులతో...

గణేశ నవరాత్రి ఉత్సవాలకు మట్టి గణపతి విగ్రహాలను అందించేందుకు నాలుగు మాసాల ముందే బెంగాళీ నుంచి 30 మంది కళాకారులను నగరానికి రప్పించాడు నగేష్. వారికి స్థానికంగానే ఆశ్రయం కల్పిస్తున్నాడు.

గణేశ నవరాత్రి ఉత్సవాల కోసం ఉత్సవ నిర్వాహకులు ఫొటో చూపించి, విగ్రహం ఎన్ని అడుగులో.. ఆర్డర్ ఇస్తే ఆమేరకు తయారు చేసి సకాలంలో అందిస్తూ వారి ఆదరణ పొందుతున్నారు. నాలుగు అడుగుల నుంచి 18అడుగుల వరకు గంగానది మట్టితోనే విగ్రహాలను తయారుచేస్తున్నారు. ఇందు కోసం 4 నెలల ముందే 3నుంచి 4 లారీల గంగానది మట్టిని దిగుమతి చేసుకున్నాడు నగేశ్.

దుర్గా విగ్రహాలూ తయారీ...

వినాయక చవితి సందర్భంగా 300 నుంచి 400 వరకు మట్టి వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నారు. ఈఉత్సవాలు ముగియగానే దేవీశరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా శ్రీదుర్గామాత విగ్రహాలను తయారు చేయడం మొదలు పెడతారు. 100 దుర్గామాత విగ్రహాలనూ మట్టితోనే తయారు చేస్తారు. బెంగాళీ కాళీమాత తరహాలో అమ్మవారి విగ్రహాలను తయారు చేస్తున్నారు.

60 అడుగుల మట్టి విగ్రహం తయారీ

తెలంగాణ రాష్ట్రంలోనే అతి భారీ విగ్రహంగా శ్రీవిష్ణుమూర్తి అవతారంలో మట్టి వినాయక విగ్రహాన్ని నగరంలోని కవాడిగూడ డీబీఆర్ మిల్స్ గోశాల వద్ద యంగ్ మెన్ యూత్ అసోసియేషన్ నిర్వాహకుడు మురళి ఇచ్చిన ఆర్డర్ మేరకు ఇక్కడ తయారు చేస్తున్నాడు విగ్రహాల తయారీదారుడు కొత్తకొండ నగేష్. దేశవ్యాప్తంగా ఖైరతాబాద్ భారీగణనాథుడికి గుర్తింపు వచ్చినప్పటికీ కవాడిగూడ డీబీఆర్ మిల్స్ గోశాల వద్ద ప్రతిష్టించే 60 అడుగుల భారీ మట్టి విఘ్ననాథడు ఈసారి ప్రత్యేకతను చాటుకోబోతున్నట్లు ఆయన వివరించారు. రెండేళ్ల క్రితం బాహుబలి తరహాలో 30 అడుగుల మట్టి వినాయక విగ్రహాన్ని తయారు చేసినట్లు నగేశ్ తెలిపాడు.



పూజలందుకోడానికి సిద్ధమైన మట్టి వినాయక విగ్రహాలు

బోదివృక్షం కింద గణనాథుడు



మగ్గం నేస్తున్న ఏకదంతుడు

ABN ఆంధ్రజ్యోతి

నేడు చింతలకుంటలో మట్టిగణపతుల పంపిణీ



'మట్టి గణపయ్యను పూజిద్దాం... నీటి కాలుష్యం లేకుండా నిమజ్జనం చేద్దాం... మట్టి గణపతే మహాగణపతి' అనే నినాదంతో 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' చేపట్టిన ప్రచారానికి మహానగర వాసుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. అందులో భాగంగానే ఏబీఎన్-ఆంధ్రజ్యోతి మట్టి గణపతి విగ్రహాల పంపిణీకి శ్రీకారం చుట్టింది. 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' చేపట్టే ఈ కార్యక్రమానికి ఈ.విజయభాస్కర్ రెడ్డి సహకారం అందిస్తున్నారు. వినాయక చవితికి ఒకరోజు ముందు మట్టిగణపతులను భక్తులకు అందజేయాలని 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' సంకల్పించింది. అందులో భాగంగానే 24 (గురువారం) సాయంత్రం 5 గంటలకు చింతలకుంట చౌరస్తాలోని ఎంఆర్ఎఫ్ షోరూం సమీపంలో మట్టి విగ్రహాలను భక్తులకు పంపిణీ చేయడం జరుగుతుంది. - ఎల్‌బీనగర్

నిమజ్జనోత్సవానికి మంత్రాలచెరువు సిద్ధం : తీగల

మంత్రాలచెరువును పరిశీలిస్తున్న కృష్ణారెడ్డి

సరూర్‌నగర్ : మీర్‌పేటలోని మంత్రాలచెరువును గణేశ్ నిమజ్జనోత్సవానికి సిద్ధం చేస్తున్నట్లు ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన చెరువును సందర్శించి అక్కడ జరుగుతున్న విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుడి నిమజ్జనం కోసం అవసరమైన అన్నిచర్యలనూ తీసుకుంటామన్నారు. చెరువు వద్ద తగిన ఏర్పాట్లు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వసంత, ఎంపీటీసీ సభ్యులు రాజేశ్, లలిత, విజయలక్ష్మి పాల్గొన్నారు.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి విద్యార్థుల లేఖలు

విక్టోరియా మెమోరియల్ హోం భూములను రాచకొండ కమిషనరేట్‌కు కేటాయించొద్దని కోరుతూ విద్యార్థులు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖలు రాశారు. వీఎంహోం భూములను రాచకొండ కమిషనరేట్‌కు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. దీనిని నిరసిస్తూ వీఎంహోం లోని 610 మంది విద్యార్థులు రాసిన పోస్టుకార్డులను టీవీవీ నాయకులు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి పంపించారు. ఈ కార్యక్రమంలో టీవీవీ హైదరాబాద్ జిల్లా కన్వీనర్ పేరాల గోపి, కోకన్వీనర్ నవీన్, వెంకటేష్, అందీప్, దేవేందర్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

- ఎల్‌బీనగర్

PUBLIC NOTICE

The General Public is hereby informed that our client M/s. Shriram City Union Finance Limited, Malkajgiri Branch, Hyderabad is dealing with financing business. In the course of business **Smt. Akula Shailaja, W/o. A. Satyanarayana, Dilsukhnagar, Hyd** has approached our client for trade finance and accepted to deposit her title deeds in the respect of the property **SCHEDULE OF PROPERTY:- SCHEDULE OF PROPERTY:-** All that the piece and parcel of land bearing Plot No.53, in Survey No.57/C (New) (Old No.57) admeasuring 252 square yards or equivalent to 211 square meters, Ward No.8 Block No.6, in Venkataramana Colony, situated at Karmanghat village, Saroor Nagar, R.R. Dist. bounded by:- North: 15' Wide Road, South: Plot No.52, East: 25" Wide Road, West: Plot No.54, as security for the loan availed by her. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transactions.

Sd/- M. VANAMA RAJU, Advocate
H.B.Colony, Moulal-ali, Hyd.

ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి

రాజు :9985402786

పండుగలు శాంతియుతంగా జరుపుకునేందుకు చర్యలు : సీఐ

సైదాబాద్: బక్రీద్, గణేశ్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరిగేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని మాదన్నపేట ఇన్‌స్పెక్టర్ కేపీవీ రాజు తెలిపారు. మాదన్నపేట పోలీస్‌స్టేషన్‌లో మైత్రీ కమిటి సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరుస పండుగలు ప్రశాంత వాతవరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపించిన వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సైలు వెంకట్‌రెడ్డి, మధు, మాధవరెడ్డి, మైత్రీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉపకమిషనర్‌తో మాట్లాడుతున్న కార్పొరేటర్ అనితదయాకర్‌రెడ్డి

మంత్రి చెప్పినా పనులు చేయకుంటే ఎలా

ఉప కమిషనర్‌ను ప్రశ్నించిన కార్పొరేటర్

ఎల్‌బీనగర్: మంత్రి చెప్పినా పనులు చేయకుంటే ఎలా అని కార్పొరేటర్ అనితాదయాకర్‌రెడ్డి సరూర్‌నగర్ ఉపకమిషనర్ సరోజను ప్రశ్నించారు. బుధవారం సరూర్‌నగర్ సర్కిల్ కార్యాలయానికి వచ్చిన కార్పొరేటర్ అనితదయాకర్‌రెడ్డి ఉపకమిషనర్‌తో సమావేశమై పలు సమస్యలపై వాగ్వివాదానికి దిగారు. దీంతో ఉప కమిషనర్ సైతం అదేస్థాయిలో బదులిచ్చారు. లక్ష్మీనగర్‌లో రోడ్డు పనులపై మంత్రి కేటీఆర్ చెప్పినా పట్టించుకోకపోతే ఇక సామాన్యులను ఏమి పట్టించుకుంటారని కార్పొరేటర్ ప్రశ్నించారు. సరూర్‌నగర్ వార్డులో తాను కార్పొరేటర్‌గా ఎన్నికైన నాటి నుంచి ప్రతిపాదించిన పనులు నేటి వరకు చేపట్టకపోవడమేమిటన్నారు. వీఎం హోం రోడ్డు పనులు ఆరు నెలల క్రితమే చేపట్టాల్సి ఉండగా నేటి వరకు చేపట్టలేదన్నారు. ఏఈని ప్రశ్నిస్తే కాంట్రాక్టర్ ప్లాంట్ నడిచినప్పుడు రోడ్డు వేస్తారని జవాబిచ్చారన్నారు. కాంట్రాక్టర్ ప్లాంట్ నడిస్తే పనులు చేస్తారు లేకుంటే చేయరా అని కార్పొరేటర్ ప్రశ్నించారు. వార్డు కార్యాలయం పక్కనే చెత్త పేరుకుపోయినా తొలగించే నాథుడే లేడన్నారు. వార్డులో పనులు కాకపోవడంతో ప్రజల చేత తిట్లుతినాల్సి వస్తున్నదన్నారు. టౌన్‌ప్లానింగ్ పనితీరు అధ్వాన్నంగా ఉందన్నారు. ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. సమావేశంలో ఈఈ సుధాకర్‌రావు, ఏసీపీ సుభాష్ పాల్గొన్నారు.

విద్యార్థులు సామాజిక సేవలో చురుగ్గా పాల్గొనాలి

భారత్ కిడ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకురాలు అమోగ్

మాట్లాడుతున్న భారత్ కిడ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకురాలు అమోగ్

కొత్తపేట: పాఠ్యాంశాలలో నేర్చుకునే అంశాలను విద్యార్థులు సమాజిక సేవలోనూ వినియోగిస్తూ చురుగ్గా పాల్గొనాలని భారత్ కిడ్స్ వ్యవస్థాపకురాలు అమోగ్ సూచించారు. కొత్తపేట డివిజన్ పరిధిలోని సత్యానగర్‌లో గల ఓక్‌వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో బుధవారం భారత్ కిడ్స్ ఆర్గనైజేషన్ అధ్వర్యంలో సామాజిక సేవలో విద్యార్థుల పాత్రపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్గనైజేషన్ వ్యవస్థాపకురాలు, 11వ తరగతి విద్యార్థి అయిన అమోగ్ మాట్లాడుతూ సమాజంలో నిత్యం చోటుచేసుకుంటున్న మార్పులను గమనించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ, ఇంధన వనరుల పొదుపు, పచ్చదనం, కాలుష్య నివారణ తదితర అంశాలపై విద్యార్థులు దృష్టి సారించాలని పేర్కొన్నారు. సామాజిక సేవను భావిపౌరులు తమ వంతు బాధ్యతగా గుర్తించాలని స్కూల్ ఛైర్మన్ లక్ష్మారెడ్డి, డైరెక్టర్ గోపాలరెడ్డి అన్నారు.

సెప్టెంబరు 1న 'పెన్షన్ విద్రోహ దినం'

సరూర్‌నగర్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీపీఎస్(కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం) ద్వారా ఉపాధ్యాయుల ఉద్యోగ భద్రతను దూరం చేశాయని , దీన్ని నిరసిస్తూ ప్రభుత్వాల తీరును నిరసిస్తూ సెప్టెంబరు 1న ఉపాధ్యాయ సంఘాలు 'పెన్షన్ విద్రోహ దినం'గా పాటిస్తున్నాయని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రంగారెడ్డి జిల్లా విభాగం అధ్యక్షుడు ఆంజనేయులు ఆరోపించారు. ఆ రోజు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహిస్తామని చెప్పారు. దీనికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను బుధవారం సరూర్‌నగర్ మండల రిసోర్స్ భవనం వద్ద ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకటయ్య, టీఎస్‌యూటీఎఫ్ నాయకులునర్సింహాచారి, అర్జున్ రెడ్డి, గణేశ్, శంకర్‌నాయక్, జంగయ్య, ఎస్‌టీయూటీఎస్ నాయకులు ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్, టీఎస్‌పీటీఏ నాయకులు భిక్షపతి, సురేశ్ కుమార్, ఆంజనేయులు, దస్తగిరి పాల్గొన్నారు.

బీజేఆర్ భవన్ ఆధునీకరణకు

అంచనాలు రూపొందించండి

ఎల్‌బీనగర్: సరూర్‌నగర్‌లోని బాబు జగ్జీవన్ రామ్ భవన్ ఆధునీకరణకు వారం రోజుల్లో అంచనాలు రూపొందించాలని బీజేఆర్ భవన్ ఛైర్మన్, ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి ఇంజనీర్లను ఆదేశించారు. బుధవారం బీజేఆర్ భవన్‌ను పరిశీలించిన ఆయన షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారులతో సమావేశమయ్యారు.

బీజేఆర్ భవన్ సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టబోతున్నామని ఆయన చెప్పారు. భవన్‌లో పాడైన కుర్చీలు, సౌండ్ సిస్టం ఆధునీకరించనున్నామని ఆయన తెలిపారు. భవన్ వెనకవైపు ఉన్న వంటశాల, భోజనశాల ఏర్పాటు చేయడంతో పాటు మంచినీటి సౌకర్య కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నీటిని నిల్వఉంచుకునేందు సంప్ ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. వర్షపునీరు

- ఇంజనీర్లకు ఎమ్మెల్యే తీగల ఆదేశం

బీజేఆర్ భవన్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

నలిచి స్లాబ్ పాడవు తున్నదని మొదటి అంతస్తు నిర్మాణానికి అంచనాలు రూపొందించాలని ఆయన ఈఈ విరూపాక్షకు సూచించారు. కరెంట్ నిలిచిపోతే ఇబ్బంది పడకుండా ఉండేందుకు జనరేటర్ సౌకర్యం ఏర్పాటు చేయాల న్నారు. రైతుబజార్‌లో రైతులకు ఇబ్బందులు కలిగి రోడ్డుపైనే కూరగాయలు అమ్ము కుంటున్నారని అందు కోసం వీఎం హోంకు చెందిన కొంత స్థలాన్ని లీజు ప్రాతిపదికన తీసుకుని రైతుబజార్‌ను విస్తరించే ప్రతిపాదన ఉందని ఆయన చెప్పారు.

కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యూవో శాంతి, బీజేఆర్ భవన్ అభివృద్ధి కమిటీ సభ్యులు, దళితనేత బేర బాలకిషన్, ఖిల్లా మైసమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ మురుకుంట్ల అరవింద్, టీఆర్ఎస్ సరూర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు ఇంటూరి అంకిరెడ్డి, వార్డు కమిటీ సభ్యులు మల్లేష్ ముది రాజ్, సునీతారెడ్డి, నర్సింహ, జాహెద్, టీఆర్ఎస్ నాయకులు లింగస్వామి, సలీం, శ్రీనివాస్, జగన్మోహన్‌రెడ్డి, పబ్బు శ్రీనివాస్, ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల సహకార సంస్థ చైర్మన్, ఎండీ ఆకస్మిక తనిఖీలు

- సిబ్బంది పనితీరుపై ఆరా

చాదర్‌ఘాట్: తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ, వికలాంగుల సహకార సంస్థ పరిధిలో ఉన్న పలు విభాగాల కార్యాలయాల్లో బుధవారం సాయంత్రం సంస్థ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవారెడ్డి, ఎండీ శైలజ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. సంస్థ పరిధిలో ఉన్న ట్రైనింగ్ కమ్ ప్రొడక్షన్ సెంటర్ (టీసీపీసీ)ను, బ్రెయిలీ ప్రెస్, నిర్మాణంలో ఉన్న లూయిస్ బ్రెయిలీ పార్కులో ఆకస్మిక తనిఖీలు జరిపారు. టీసీపీసీలో వికలాంగులకు అవసరమయ్యే ట్రైసైకిల్స్, చంక కర్రల తయారీలో కొంత జాప్యం జరుగుతున్నట్లు గుర్తించారు. సిబ్బంది విధులకు క్రమం తప్పకుండా హాజరై వచ్చిన ఆర్డర్ ప్రకారంగా సకాలంలో వాటిని తయారీపై దృష్టి సారించాలని చైర్మన్ వాసుదేవారెడ్డి సూచించారు. అదేవిధంగా బ్రెయిలీ ప్రెస్‌లో అంధులకు అవసరమైన బుక్స్ ప్రింటింగ్ చేసే తీరును ఎండీ శైలజ చైర్మన్ వాసుదేవారెడ్డికి వివరించారు. ఉద్యోగులందరూ సక్రమంగా విధులు నిర్వహించాలని చైర్మన్ వాసుదేవారెడ్డి విజ్ఞప్తి చేశారు. అప్పుడే సంస్థ అభివృద్ధి చెందుతుందని, తద్వారా ఉద్యోగులు ఆర్థికంగా ఎదగగలుగుతారన్నారు.

టీసీపీసీ సెంటర్ పనితీరును అడిగి తెలుసుకుంటున్న వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ వాసుదేవారెడ్డి

ఆర్టీసీ వజ్ర బస్సులకు ఆన్‌లైన్ బుకింగ్

రంగారెడ్డి రీజినల్ మేనేజర్ యాదగిరి

చాదర్‌ఘాట్: నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వరంగల్, నిజామాబాద్‌లోని వివిధ ప్రాంతాలకు నడుస్తున్న ఆర్టీసీ వజ్ర మినీ ఏసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులు ఆన్‌లైన్ బుకింగ్ ద్వారానే కాకుండా బస్సుల్లో కూడా టికెట్లు కొనుగోలు చేసి ప్రయాణించే వీలు కల్పించినట్లు రంగారెడ్డి రీజినల్ మేనేజర్ ఇ.యాదగిరి తెలిపారు. ఇదివరకు ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా రిజర్వు చేసుకున్న ప్రయాణికులకు మాత్రమే వజ్ర మినీ ఏసీ బస్సుల్లో ప్రయాణించే వీలు కల్పించినట్లు ఆయన వివరించారు.

- వరంగల్ బస్సులు సరూర్‌నగర్ నుంచి శివగంగ థియేటర్, గడ్డిఅన్నారం చౌరస్తా, దిల్‌సుఖ్‌నగర్, కొత్తపేట ఓమ్ని ఆసుపత్రి, కొత్తపేట ఆర్చ్, మారుతినగర్ చౌరస్తా, కమర్షియల్ టాక్స్ కాలనీ, మోహన్‌నగర్, నాగోల్ చౌరస్తా, ఉప్పల్ చౌరస్తా, ఉప్పల్ మీదుగా వరంగల్‌కు నాన్‌స్టాప్‌గా వెళ్లి వివిద కాలనీల మీదుగా వరంగల్ బస్‌స్టేషన్, బీమారం, పోచమ్మ మైదాన్‌లకు చేరుకుంటాయి. టికెట్ ధర ఒక్కరికి రూ.298లు.
- నిజామాబాద్‌కు వెళ్లే బస్సులు దిల్‌సుఖ్‌నగర్ నుంచి ప్రారంభమై టీవీటవర్, చాదర్‌ఘాట్, రంగ్‌మహల్ చౌరస్తా, కోఠి మెడికల్ కళాశాల. ఆబిడ్స్, లిబర్టీ జంక్షన్, అశోక్‌నగర్ చౌరస్తా, కవాడిగూడ, సీజీవో టవర్స్, బైబిల్ హౌజ్, ప్యాట్నీ, జేబీఎస్, కంటోన్మెంట్ పంప్‌హౌజ్, బోయినల్‌పల్లి పీఎస్, సుచిత్రా మీదుగా నిజామాబాద్‌లోని వివిద కాలనీల మీదుగా వర్ని చౌరస్తా, ముబారక్ నగర్‌కు చేరుకుంటాయి. టికెట్ ధర ఒక్కరికి రూ.347లుగా వసూలు చేస్తున్నట్లు ఆర్‌ఎం యాదగిరి వివరించారు.

విద్యార్థులు పాజిటివ్ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

- ప్రొఫెసర్ వెంకటేశ్వర్‌రావు

చాదర్‌ఘాట్: ఉన్నత చదువులు చదివే విద్యార్థులు పాజిటివ్ దృక్పదాన్ని అలవరచుకుని, ఉన్నత స్థాయికి ఎదిగేందుకు పోటీ పడాలని ఉస్మానియా యూనివర్శిటీ బిజినెస్ మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్ ఆర్.వెంకటేశ్వర్‌రావు అన్నారు. బుధవారం దిల్ సుఖ్‌నగర్‌లోని అవాంతి పీజీ కళాశాలలో ఎంబీఏ ఫస్ట్ ఇయ్యర్ విద్యార్థుల అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలంలో పోటీ తత్వంతో ముందుకు సాగాలని, అందుకు ఎదురయ్యే సవాల్‌లను అదిగమించాలన్నారు. అప్పుడే మేనేజ్‌మెంట్ కోర్సు చేసే విద్యార్థులు లక్ష్యసాధన దిశలో పయనించగలుగుతారని ఆయన సూచించారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ఓయూ కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్ ఎస్.రాంబాబు మాట్లాడుతూ పీజీ విద్యార్థులు రెగ్యులర్‌గా తరగతులకు హాజరుకావడంతోపాటు ఎప్పటికప్పుడు ఆత్మపరిశోధన చేసుకుంటూ మార్పు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బ్రహ్మకుమారీస్ హోమియోపతి గైనకాలజిస్ట్ శ్రీలత మాట్లాడుతూ మేనేజ్‌మెంట్ కోర్సు చేసే విద్యార్థులు ఎలాంటి వత్తిడిలకు గురికావద్దన్నారు. అవంతి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూట్స్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ విద్యార్థులకు కావల్సిన సౌకర్యాలను కల్పించి మెరుగైన విద్యను అందిస్తున్నామని, కార్యక్రమంలో కళాశాల హెచ్‌ఆర్ డైరెక్టర్ జయప్రద, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ వెంకటేశ్వర్‌రావు

న్యూసెన్స్ చేస్తున్న ముగ్గురు వ్యక్తులకు జైలుశిక్ష

సంతోష్‌నగర్: ప్రజలకు ఇబ్బందులు కలుగజేస్తున్న ముగ్గురు వ్యక్తులపై సంతోష్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి వారిని మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా నిందితులకు 6రోజుల జైలుశిక్ష విధించారు. రక్షాపురంకు చెందిన ప్రసాద్(24), రాజు(24), రియాసత్‌నగర్‌కు చెందిన ఇబ్రహింపాషా (26) కాలనీల్లో ప్రజలకు ఇబ్బందులు కలుగజేస్తున్న వీరిని సంతోష్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి వీరిని 7వ మెట్రో పాలిటన్ మెజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టగా 6 రోజుల రిమాండ్ విధించారు.

ఫుట్‌పాత్ ఆక్రమణలపై స్పెషల్ డ్రైవ్

సైదాబాద్: మాదన్నపేట ఈద్గా రోడ్డుపై ఫుట్‌పాత్ ఆక్రమణలపై మీర్‌చౌక్ ట్రాఫిక్‌పోలీసులు జీహెచ్‌ఎంసీ సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు, ఫుట్‌పాత్ ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న ఐదుగురిపై కేసు నమోదు చేసి ఒక్కొక్కరికి 3వేల జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె.నరహరి తెలిపారు.

మట్టిగణపతే మహాగణపతి : కార్పొరేటర్

ఎల్‌బీనగర్: మట్టిగణపతే మహాగణపతి అని కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు అన్నారు. లింగోజిగూడ వార్డు కార్యాలయంలో మట్టిణపతి విగ్రహాలను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యులు ఆకుల అమర్‌జీ, వన్నపొల్ల పార్వతి, గుండ్ల రాజ్యలక్ష్మీ, నాయకులు మల్లికార్జున్, ఇంద్రాజీ, శ్రీధర్, చందూగౌడ్, మహిళ అధ్యక్షురాలు యాదలక్ష్మి, గాయత్రి, రాణి, సరళ, దుర్గాలక్ష్మి, సరోజ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

మట్టిగణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్

ఎర్రగడ్డ రైతు బజార్‌లో కూరగాయల ధరలు

ఎర్రగడ్డ: టమాట 43, నల్లవంకాయ 25, పొడుగు వంకాయ 23, బెండకాయ 25, పచ్చి మిర్చి 31, బజ్జి మిర్చి 31, క్యాప్సికం 28, పచ్చకాకరకాయ 18, తెల్లకాకర 13, పందిరి బీర 18, బీర 13, క్యాబేజి 16, క్యారెట్ 38, దొండకాయ 11...26, బీన్స్ 38..33, గింజ చిక్కుడు 48, చిక్కుడు 28, గోకరకాయ 21, కీర 18..13, దోసకాయ 15, బీట్‌రూట్ 21, ఉల్లిగడ్డ 26, ఆలు గడ్డ 14, చామగడ్డ 25, కందగడ్డ 19, కాలీఫ్లవర్ 13, సొరకాయ 13, పొట్లకాయ 18, అల్లం కోహిర్ (పావుకిలో) 15, తెల్లఅల్లం (పావుకిలో) 15, వెల్లుల్లి (పావుకిలో) 20.

హలో.. ఆంధ్రజ్యోతి
Hello Andhra Jyothi

శ్రీనగర్‌కాలనీ 9848320091, వెంగళరావునగర్ 9490618222
ఎర్రగడ్డ 9395523749, యూసుఫ్‌గూడ 9885419998,
బోరబండ 9393010164, షేక్‌పేట 9985411067
రహ్మత్‌నగర్ 7396241100

జనప్రియనగర్ అధ్యక్షుడిగా శ్రీనివాస్‌రెడ్డి

శ్రీనివాస్‌రెడ్డిని అభినందిస్తున్న రాజిరెడ్డి, తదితరులు

ఎర్రగడ్డ: జనప్రియనగర్ సంక్షేమ సంఘం అధ్యక్ష పదవికి బుధవారం జరిగిన ఎన్నికల్లో కొండం శ్రీనివాస్‌రెడ్డి విజయం సాధించారు. బస్తీలో మొత్తం 254 ఓట్లు ఉండగా, 240 ఓట్లు పోలయ్యాయి. అందులో 2 ఓట్లు చెల్లనివిగా నిర్ధారించారు. అధ్యక్ష పదవికి పోటీ చేసిన నలుగురు అభ్యర్థుల్లో పి.నాగమల్లేశ్వర్‌రావు, ఎం.ఉమారాణిలకు ఒక్క ఓటు కూడా పోల్ కాలేదు. పి.రామారావుకు 64 ఓట్లు పోలయ్యాయి. కొండం శ్రీనివాస్‌రెడ్డికి 174 ఓట్లు పోలయ్యాయి. దీంతో పి.రామారావుపై కొండం శ్రీనివాస్‌రెడ్డి 110 ఓట్ల మెజార్టీతో గెలుపొందినట్టు ఎన్నికల అధికారులు ఎం.ప్రవీణ్‌కుమార్, టి.రమేశ్ ప్రకటించారు. ఈ సందర్భంగా కొండం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో బస్తీలో తమ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధికి నిదర్శనమే ఈ గెలుపన్నారు. బస్తీ ఏర్పడ్డప్పటి నుంచీ ఎన్నికలు నిర్వహించకుండా ఏకగ్రీవంగా కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుందని, అందుకు భిన్నంగా ఎన్నికలు నిర్వహించాలని పట్టుబట్టి పోటీ చేసిన మిగతా అభ్యర్థులకు ఈ గెలుపు చెంపపెట్టన్నారు. గతంలో తమ కమిటీ బస్తీని అభివృద్ధి బాటలో నడిపించిన తీరే తమను భారీ మెజార్టీతో గెలిపించిందన్నారు. బస్తీ వ్యవస్థాపక అధ్యక్షుడు నాగిళ్ల రాజిరెడ్డి వెన్నంటి ఉండి తనను గెలిపించారని అన్నారు. తనపై నమ్మకంతో గెలిపించిన బస్తీ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా బస్తీని మరింత అభివృద్ధి పరచడానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో వివిధ పార్టీలు, బస్తీ నాయకులు సీహెచ్.వంశీప్రసాద్, పప్పు రామచంద్రారెడ్డి, రాగుల భూపతిరెడ్డి, శ్రీనివాస్ నేత, గోపాల్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

● ఫ్రెషర్స్ డే

ఎస్సార్‌నగర్ కేఎంఆర్ జూనియర్ కాలేజీ ఫ్రెషర్స్ డే సందర్భంగా బుధవారం యూసుఫ్‌గూడలోని సవేరా ఫంక్షన్‌హాల్‌లో విద్యార్థులు చేసిన డ్యాన్సులు ఆకట్టుకున్నాయి. **- యూసుఫ్‌గూడ**

గంజాయి తరలిస్తున్న ముగ్గురి అరెస్టు

అఫ్జల్‌గంజ్: గంజాయిని తరలిస్తున్న ముగ్గురిని మంగళ్‌హాట్ పోలీసులు అరెస్టు చేశారు. మంగళ్‌హాట్ సబ్జిమండి ప్రాంతానికి చెందిన ఎమన్‌సింగ్(19), అభిషేక్‌సింగ్(19), సాహిత్‌సింగ్(18 బుధవారం గంజాయి తరలిస్తుండగా శివమందిర్‌వద్ద పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా 4 కిలోల గంజాయి పట్టుబడింది. ఈ మేరకు పోలీసులు వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వారి వద్ద నుంచి 4 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు.

జనాభాకు అనుగుణంగా సౌకర్యాలు

అభివృద్ధిలో భారత్‌నగర్ ముందంజ

బోరబండ: నాడు 20 కుటుంబాలు.. నేడు 427 కుటుంబాలు.. నాడు కొన్ని వర్గాల ప్రజలే జీవనం సాగించేవారు.. నేడు సర్వ మతాలు, కులాల వారు జీవిస్తున్న ప్రాంతం బోరబండలోని భారత్‌నగర్. డివిజన్‌లోని వివిధ బస్తీలు 40 సంవత్సరాల క్రితం ఏర్పడ్డాయి. అప్పటి ప్రజల అవసరాలకు అనుగుణంగా డ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్లతో పాటు ప్రజా అవసరాలకు అవసరమైన పనులను చేపట్టారు. రాను రాను ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలతో పాటు వివిధ రాష్ట్రాల ప్రజలు వృత్తిరీత్య నగరంలోని బోరబండకు అధిక సంఖ్యలో వలస వచ్చి స్థిరపడ్డారు. బసీలో నివాసం ఉంటున్న ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేస్తున్నారని భారత్‌నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు, స్థానికులు చెబుతున్నారు.

విశాలమైన రోడ్డు

పెరిగిన జనాబాకు అనుగుణంగా పైప్‌లైన్ నిర్మాణం

జనాబాకు అనుగుణంగా విస్తరణ పనులు

బస్తీ ఏర్పడి 40 సంవత్సరాలు అవుతోంది. ఇక్కడి ప్రజలకు 30 సంవత్సరాల నుంచి కనీస సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. నాడు జనాబాకు అనుగుణంగా డ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్ వ్యవస్థ నిర్మాణం చేపట్టారు. వీటికి తోడు విద్యుత్, స్థానిక ప్రజల అవసరాల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టారు. అచరణలో 15 సంవత్సరాలుగా భారత్‌నగర్ జనాభా ఘణనీయంగా పెరిగింది. దీంతో గతంలో నిర్మించిన పైప్‌లైన్లు పొంగి పొర్లుతూ రహదారులపై మురుగు ప్రవహించేది. ఇలాంటి పైప్‌లైన్ వ్యవస్థతో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడేవారు. దీంతో భారత్‌నగర్ సంక్షేమ సంఘం స్థానిక ప్రజా ప్రతినిధులకు సమస్యలను పరిష్కారించాలని వినతులు అందజేసింది. ఎమ్మెల్యే, డిప్యూటీ మేయర్ స్పందించడంలో బస్తీలో పైప్‌లైన్ల విస్తరణకు నోచుకున్నాయి.

డ్రైనేజీని అనుసందానం చేస్తూ మ్యాన్‌హోల్ నిర్మాణం

చేపట్టిన అభివృద్ధి పనులు

భారత్‌నగర్‌లో ఇప్పటి వరకు సుమారుగా 15 లక్షల రూపాయాలతో పలు అభివృద్ధి పలును చేపట్టారు. ప్రధానంగా బాబాసైలానీ నగర్‌తో పాటు ఎగువ ఉన్న బస్తీల్లోని మురుగుతో నిత్యం ఇబ్బంది పడేవారు. బాబాసైలానీనగర్ నుంచి భారత్‌నగర్ వరకు "12"(ఇంచులు) డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణం చేపట్టారు. మధురానగర్ నుంచి భారత్‌నగర్ వరకు రెండు ఫీట్ల నాలా పైప్‌లైన్ నిర్మాణం చేసి పనులను పూర్తి చేశారు. వీటితో పాటు వాటర్ లైన్, డివిజన్‌కు తలమానికంగా 80 లక్షల రూపాయాలతో బాబాసైలానీ నగర్, భారత్‌నగర్‌ల మధ్యలో మహిళా భవన్ నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నారు.

అభివృద్ధికి సమష్టి కృషే మూలం

బస్తీలో ఉండే 427 కుటుంబాలు అంతా ఒక్కటే అన్న చందంగా ఐక్యమత్యంతో ఉంటాం. బస్తీ అభివృద్ధికి పార్టీలను పక్కకు పెట్టి సమష్టిగా నిర్ణయాలు తీసుకుంటాం. ఎంతో కాలంగా పైప్‌లైన్ విస్తరణ మరుగున పడింది. డిప్యూటీ మేయర్, ఎమ్మెల్యేలకు సమస్యలను విన్నవించగా పనుల ప్రారంభానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. అందుకు అధికారులు నిధులు కేటాయించారు. బస్తీ అభివృద్ధికి సహకరిస్తున్న వారికి కృతజ్ఞతలు.

- మహ్మద్ నసీరుద్దీన్ (ఇమ్రాన్) భారత్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు

గత పాలకులు విస్మరించారు

భారత్‌నగర్‌లో రోడ్లపై పారుతున్న మురుగుతో నిత్యం ఇబ్బంది పడుతుండే వాళ్లం. ప్రజా సమస్యలపై గత పాలకులకు ఎన్నిమార్లు విన్నవించినా పట్టించుకోలేదు. నేడు డ్రేనేజీ, తాగునీరుఉ, వర్షపు నీటి పైప్‌లైన్‌తో పాటు కమ్యూనిటీ భవన్‌కు మరమ్మతులతో పాటు అభివృద్ధి చేశారు.

- మహ్మద్ ఖలీల్, బస్తీనాయకుడు

నేత్రాల సంరక్షణ ఎంతో అవసరం: ఫసీయుద్దీన్

కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటి మేయర్ ఫసీయుద్దీన్, ధనలక్ష్మి

బోరబండ: పకృతి అందాలను ఆస్వాదించడానికి, ప్రపంచ సౌందర్యాన్ని చూసి మురిసిపోవడానికి నేత్రాల సంరక్షణ ఎంతో అవసరమని డిప్యూటి మేయర్ మహ్మద్ ఫసీయుద్దీన్ అన్నారు. బుధవారం సైట్-3 రామాలయంలో సీనియర్ సిటిజన్ ఎన్ఆర్ఆర్‌పురం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని సిటిజన్ అధ్యక్షురాలు ధనలక్ష్మితో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు జ్ఞానేంద్రియాలల్లో నేత్రాలు ముఖ్యమైనవని అన్నారు. నేత్రాలను చాలా సున్నితంగా చూసుకోవాలని సూచించారు. వాతవరణంలో వస్తున్న మార్పులను తన్వితీరా చూడాలంటే నేత్రాల సంరక్షణ అవసరమన్నారు. వృద్ధులు కంటి సమస్యతో బాధపడుతారని, అలాంటి వారికి సిటిజన్ చేయుతనివ్వడం అభినందనియమన్నారు. వయో వృద్ధుల సంక్షేమం, వారికి చేయుతనివ్వాటానికి సిటిజన్ నిరంతరం కృషి చేస్తోందని అధ్యక్షురాలు ధనలక్ష్మి అన్నారు. కార్యక్రమంలో సిటిజన్ ప్రతినిధులు మల్లయ్య, వెంకటేశ్, సత్యానారయణ, విద్యవతి, నీలవేణి, బజీద్, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

'విలువలకు జీవం పోసేది మహిళలే'

మహిళ కూటమిలో పాల్గొన్న హాబీబా సుల్తానా, రాజకుమారి

వెంగళరావునగర్: సమాజంలో మానవ విలువలకు జీవం పోసేది మహిళలేనని డిప్యూటి మేయర్ సతీమణి హాబీబా సుల్తానా అన్నారు. బుధవారం యాదగిరినగర్‌లోని కేఎల్ఎం చర్చిలో మహిళల కూడికల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుల్తానా మాట్లాడుతూ ప్రార్ధనలు, శాంతి సందేశాలు చెడు మార్గాలను దూరంగ ఉంచుతాయన్నారు. ముఖ్య ప్రసంగికురాలు రాజకుమారి మాట్లాడుతూ చెడు నడవడికలను వదిలి సమాజం సన్మార్గంలో పయాణించడానికి మహిళలు ముందుండాలన్నారు. కార్యక్రమంలో షర్మిలాజాదవ్, మేరిడేవిడ్, రత్నమ్మ, సునీతమేరి, ఈస్టర్, స్వరూప, శారద తదితరులు పాల్గొన్నారు.

30న కన్యకాపరమేశ్వరి జీవిత చరిత్రపై ప్రవచనం

ఖైరతాబాద్: ఆర్యవైశ్యుల కులదైవమైన వాసవీ కన్యకాపరమేశ్వరి జీవిత చరిత్రపై 30వ తేదీన రవీంద్రభారతిలో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ఆధ్యాత్మిక ప్రవచనం నిర్వహిస్తున్నట్లు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు గంజి రాజమౌళిగుప్తా బుధవారం తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ మధ్యాహ్నం 12.30 నుంచి రవీంద్ర భారతిలో ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఆర్యవైశ్యులందరూ సద్వినియోగ పరచుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఐవీఎఫ్ తెలంగాణ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో సిద్ధార్థనగర్

- వెలగని వీధి దీపాలు
- అస్తవ్యస్తంగా ఫుట్‌పాత్‌లు
- వర్షాకాలంలోనూ తీరని నీటి కష్టాలు
- అధ్వానంగా రహదారులు

వెంగళరావునగర్: విద్యావంతులు, మధ్యతరగతి నుంచి ఉన్నతవర్గాలు నివసించే సిద్ధార్థనగర్‌లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ఎప్పుడో వేసిన డ్రైనేజీ, మంచినీటి పైపులైన్లు ప్రస్తుత అవసరాలకు ఏమాత్రం సరిపోవడం లేదు. జనాభా పెరగడంతో తరచు డ్రైనేజీలు పొంగుతూనే ఉన్నాయి. వర్షాకాలంలోనూ అవసరాలకు తగినన్ని నీళ్లు రాకపోవడంతో ప్రజలు కష్టాలు పడుతున్నారు. దీపాలు వెలగకపోవడంతో వీధులన్నీ అంధకారం అలుముకున్నాయి. రాత్రి వేళల్లో రోడ్లపై నడవడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అంధకారం కారణంగా కూడళ్లలో ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్ల వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. కుక్కలు అధికం కావడంతో చీకటి సమయంలో స్థానికులను ఉరుకులు, పరుగులు పెట్టిస్తున్నాయి. ఫుట్‌పాత్‌లు అధ్వానంగా ఉండడమే కాకుండా కొన్ని ప్రాంతాల్లో ఆక్రమణలకు గురయ్యాయి. దీంతో పాదచారులు రహదారులపై నడుస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు.

అధ్వానంగా రహదారులు

ఇటీవల కురిసిన వర్షానికి కాలనీలోని ప్రధాన, అంతర్గత రహదారులు ధ్వంసమయ్యాయి. కాలనీ నుంచి జవహర్‌నగర్‌కు వెళ్లే రహదారిలో తరచు నీరు నిలిచిపోవడంతో రహదారి గుంతలమయంగా మారింది. గుంతలను మట్టితో పూడ్చినా ఫలితం లేకుండా పోయింది. మధురానగర్ అభయాంజనేయ స్వామి ఆలయం ఎదురుగా పైపులైన్ పనుల కోసం రహదారిని తవ్వినా తిరిగి రీస్టోర్ చేయలేదు. సిద్ధార్థనగర్ పార్క్ నుంచి అభయాంజనేయస్వామి ఆల యం వరకు, పార్క్ నుంచి వెంగళరావునగర్ ప్రధాన రహదారి వరకు కొద్ది రోజుల క్రితం పైపులైన్‌లను వేశారు. సరిగ్గా రీస్టోర్ చేయక పోవడంతో గుంతల మయం అయింది. దీంతో వాహనాలు అదుపుతప్పి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. కాలనీలో అధ్వాన్నంగా రోడ్లు ఉన్నాయని అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

అధ్వానంగా రహదారి

నడవలేని స్థితిలో ఫుట్‌పాత్

ప్రమాదకరంగా రహదారి

అస్తవ్యస్తంగా ఫుట్‌పాత్‌లు

కాలనీలోని కొన్ని ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌లు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. మరికొన్ని ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌లు కూడా లేవు. కొంతమంది ఫుట్‌పాత్‌లను ఆక్రమించి రెయిలింగ్ ఏర్పాటు చేసి మొక్కలను పెంచుతున్నారు. ఫుట్‌పాత్‌లపై కనీసం ఫ్లోరింగ్ కూడా లేకపోవడంతో గడ్డి, పిచ్చి మొ క్కలు మొలిచాయి. ఫుట్‌పాత్‌లు అస్తవ్యస్తంగా మారడంతో నడవడానికి కూడా వీలులేని పరిస్థితి ఉంది.

ఫుట్‌పాత్‌పై రెయిలింగ్ నిర్మించిన ఇంటి యజమాని

ప్రమాదాల బారిన పాదచారులు

జవహర్‌నగర్, కల్యాణ్‌నగర్, ఏజీకాలనీ, మధురానగర్, వెంగళరావునగర్ తదితర ప్రాంతాలకు వెళ్లాలంటే సిద్ధార్థనగర్ నుంచి వాహనదారులు వెళ్లాల్సి ఉంటుంది. జవహర్‌నగర్, కల్యాణ్‌నగర్ చౌరస్తా మధ్య పేపర్ బ్లాక్ రహదారి పనులు నడుస్తుండడంతో కాలనీలో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. ఫుట్‌పాత్‌లు నడవడానికి వీలు లేకపోవడంతో పాదచారులు రోడ్లపై నడుస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు.

నీటి కటకట

సిద్ధార్థనగర్‌లో వర్షాకాలంలోనూ నీటితిప్పలు తప్పడం లేదు. మంచినీరు సరిగ్గా రాక స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎప్పుడో వేసిన పైపులైన్లు ప్రస్తుతం ప్రజల అవసరాలకు తగ్గట్లుగా నీటిని సరఫరా చేయడం లేదు. దీంత కాలనీవాసులకు ఇబ్బందులు పడుతున్నారు. పైపులైన్ల సామర్థ్యం సరిపోకపోవడంతో డ్రైనేజీలు పొంగి మురుగు నీరు రహదారులపై ప్రవహిస్తుంది. రోడ్లపై చేరిన మురుగునీరు తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. ఫాగింగ్ సరిగా లేకపోవడంతో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలను రోగాల బారిన పడేస్తున్నాయి. కమ్యూనిటీ హాల్ వద్ద రహదారికి అవతలివైపున మద్యం దుకాణం ఉండడంతో రాత్రి వేళల్లో మందుబాబులతో ప్రజలకు త్రీవ అసౌకర్యానికి గురవుతున్నారు.

సమస్యలను పరిష్కరించాలి

కాలనీలో చాలా సమస్యలు తిష్టవేసి ఉన్నాయి. ఇప్పటికే సమస్యలు పరిష్కరించాలని అధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. కొన్ని ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగడం లేదు. రహదారులు గుంతలమయం అయ్యాయి. ఎప్పుడో వేసిన పైపులైన్లు ఇప్పటి అవసరాలకు తగ్గట్లుగా సరిపోవడం లేదు. ఇప్పటికైనా ఆయా విభాగాల అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలి.

- విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి, సిద్ధార్థనగర్ సంక్షేమ సంఘం

మట్టి గణపతులతో ఉత్సవాలు జరుపుకోండి: రాజీవ్ త్రివేది

మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న రాజీవ్‌త్రివేది తదితరులు

యూసుఫ్‌గూడ: భక్తి శ్రద్ధలతో నిర్వహించే గణపతి నవరాత్రి ఉత్సవాలలో అందరూ మట్టి గణపతులు ఉపయోగించి పండుగలను ఆహ్లాదకరంగా నిర్వహించుకోవాలని తెలంగాణ హోమ్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఐపీఎస్ అధికారి రాజీవ్‌త్రివేది అన్నారు. యూసుఫ్‌గూడ డివిజన్ వెంకటగిరిలో వాసవి, స్ఫూర్తి సేవా సంఘం నగర కార్యదర్శి బి.పురుషోత్తం ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టి గణపతులు పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్థానికులు, విద్యార్థులు తదితరులకు మట్టి గణపతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మట్టి గణపతులను ఉచితంగా అందిస్తున్న నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో యూసుఫ్‌గూడ ప్రభుత్వ పాఠశాల ఎన్‌సీసీ ఆఫీసర్ ప్రభాకర్ విద్యార్థులతో పాల్గొన్నారు. నిర్వాహకులు పుట్టా రామకృష్ణ, వెంకటరావు, రమణ, మహేష్, యతిరాజ్, జగన్, వెంకటరమణరెడ్డి పాల్గొన్నారు.

సుల్తాన్‌నగర్‌లో ఉచిత వైద్య శిబిరం

ఎర్రగడ్డ: ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడానికి స్వచ్ఛంద సంస్థలు, సంక్షేమ సంఘాలు ముందుకు రావాలని ఎర్రగడ్డ డివిజన్ కార్పొరేటర్ షాహీన్‌బేగం అన్నారు. డివిజన్‌లోని సుల్తాన్‌నగర్‌లోని ఓవైసీ కమ్యూనిటీహాలులో ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల కోసం ఇలాంటి శిబిరాలను నిర్వహించడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు. ఈఎస్ఐ ఆస్పత్రి సహకారంతో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగడ్డ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహమ్మద్ షరీఫ్, ఎంఐఎం డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ నయీం, వార్డు కమిటీ సభ్యుడు మహమ్మద్ నసీర్, మెహరాజ్‌మలిక్, మహమ్మద్ సిరాజ్, పాషా, ఖయ్యూం, సయ్యద్ రసూల్, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా అభివృద్ధి: ఎమ్మెల్యే

ఎస్‌బీహెచ్ కాలనీలో శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాగంటి

బంజారాహిల్స్: రాజకీయాలకతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. శ్రీనగర్‌కాలనీ ఎస్‌బీహెచ్ కాలనీలో పార్కు వద్ద 3.20 లక్షలతో ఫుట్‌పాత్ ఆధునీకరణ, 15 లక్షలతో సీసీ రోడ్డు పనులు, 2.40 లక్షలతో అంబేద్కర్‌నగర్‌లో మహిళ భవన్ ప్రహరీ నిర్మాణం పనులను శంకుస్థాపన బుధవారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో దశలవారీగా పరిష్కరిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో జహీర్, నరేంద్రయాదవ్, జావేద్, శివయాదవ్, రాఘవేంద్రరావు, పాపయ్య, బీజేపీ నాయకులు శాంతికుమార్, ఎస్‌బిహెచ్ కాలనీ అధ్యక్షుడు మధుసూదన్, సుగుణ, కోకిల, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకర రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే

ఎల్లారెడ్డిగూడ ఆర్‌బీఐక్వార్టర్స్ వద్ద ప్రమాదకరంగా మారిన రోడ్డును పరిశీలించారు. డివైడర్‌ల వద్ద హెచ్చరిక బోర్డులు లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

● నియామకం

బీజేపీ మైనార్టీ సెల్ నగర కార్యదర్శిగా వెంకటగిరికి ప్రాంతానికి చెందిన షేక్ ఫరీద్‌మోహియుద్దీన్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఇన్‌చార్జి బాలప్రకాష్, కుంబాల గంగరాజు, ప్రేమ్, మేడికొండ మల్లిఖార్జున, క్రిష్ణమోహన్, బంగారు ప్రశాంత్, సతీష్, చారి, హిదాయత్ ఆలీ, ఖలీల్, జ్ఞానేశ్వర్, పులిరాం ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. **- యూసుఫ్‌గూడ**

శ్మశానవాటికల అభివృద్ధికి కృషి: డిప్యూటీ మేయర్

బోరబండ: శ్మశానవాటికలు పచ్చని చెట్లతో అహ్లాదకరంగా ఉండాలని, శ్మశానవాటికల అభివృద్ధికి కృషి చేస్తానని డిప్యూటీ మేయర్ బాబా ఫసీయుద్దీన్ అన్నారు. వీకర్‌సెక్షన్ సైట్-3లోని శ్మశానవాటికలో టీఆర్ఎస్ నాయకులతో కలిసి మొక్కలు బుధవారం నాటారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ శ్మశానవాటికలో మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కృష్ణమోహన్, ఏడీ మధు, రవీందర్ నాయుడు, సాగర్, యూసుఫ్, విజయలక్ష్మి, మోహీద్‌బాషా, కుమార్‌నాయక్ పాల్గొన్నారు.

శ్మశానవాటికలో మొక్కలు నాటుతున్న ఫసీయుద్దీన్

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
హరిబాబు : 9985411086
రాజా : 9985408944

పిల్లలందరికీ రుబెల్లా వ్యాక్సిన్ వేయించండి: సంజయ్‌గౌడ్

యూసుఫ్‌గూడ: పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు రుబెల్లా టీకాను వేయించాలని యూసుఫ్‌గూడ కార్పొరేటర్ సంజయ్ గౌడ్ అన్నారు. కృష్ణానగర్‌లోని సాయిక్రిష్ణ స్కూల్‌లో రుబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులకు టీకాలు బుధవారం వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలకు తప్ప కుండా వ్యాక్సిన్ వేయించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కె.అంజనారావు, వార్డు కమిటీ సభ్యులు ఖైస ర్‌జాన్ తదితరులు పాల్గొన్నారు.

ABN ఆంధ్రజ్యోతి

మట్టి గణపతే.. మహా గణపతి

నేడు ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ

పంపిణీకి సిద్ధంగా ఉన్న మట్టి గణనాథులు

సోమాజిగూడ: పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులే మేలని ఏబీఎన్-ఆంధ్రజ్యోతి విస్తృత ప్రచారం చేస్తోంది. "రసాయన గణప తులు వద్దు.. మట్టి గణపతులే ముద్దు" అనే నినాదంతో ఏడేళ్లుగా మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తోంది. గురువారం బల్కం పేట, యూసుఫ్‌గూడ ప్రాంతాల్లో సాయంత్రం 4 గంటల నుంచి మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేయనున్నారు.

యూసుఫ్‌గూడలో..: యూసుఫ్‌గూడలోని హైదరాబాద్ బిర్యానీ పా యింట్ వద్ద పంపిణీ కార్యక్రమం జరుగుతుంది.

బల్కంపేటలో..: బల్కంపేటలోని బీకేగూడ వార్డు కార్యాలయం వద్ద మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమా నికి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, సెంట్రల్ జోన్ కమిషనర్ రఘు ప్రసాద్, సర్కిల్-17,18ల ఉపకమిషనర్లు శ్రీనివాస్, సత్యనారాయణ, కార్పొరేటర్లు లక్ష్మీబాల్‌రెడ్డి, శేషుకుమారి పాల్గొననున్నారు.

మద్యం దుకాణాలతో ఇబ్బందులు

చంద్రవదన్‌కు వినతిపత్రం ఇస్తున్న సంక్షేమ సంఘం ప్రతినిధులు

వెంగళరావునగర్: యూసుఫ్‌గూడ ప్రధాన రహదారి నుంచి మధురానగర్ ఏ, ఎఫ్ బ్లాక్ లకు వెళ్లే మార్గంలో మొదట్లోనే రెండు మద్యం దుకాణాలున్నాయని, వీటి కారణంగా తాము తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నామని మధురానగర్‌వాసులు ఆరోపిస్తున్నారు. ఇటీవల జరిగిన అధికారుల ముఖాముఖిలోనూ కాలనీవాసులు ఫిర్యాదు చేశా రు. కానీ అధికారులు స్పందించకపోవడంతో కాలనీ సంక్షే మసంఘం అధ్యక్షుడు విశ్వప్రకాష్, ఉపాధ్యక్షుడు దామోదర్‌రావు, ఇన్ చార్జి ప్రధాన కార్యదర్శి రామరాజు, కోశాధికారి ఉప్పలయ్య, రాష్ట్ర ఎక్సై జ్‌శాఖ కమిషనర్ చంద్రవదన్‌ను కలిసి బుధవారం వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం దుకాణాలలో కలుగుతున్న ఇబ్బందులపై ఆయనకు వివరించారు. సాయంత్రం అయిందంటే చాలు బహిరంగంగా మద్యం సేవిస్తున్నారని పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని వారు చంద్రవద న్‌కు వివరించారు. రోడ్డుకిరువైపులా వాహనాలను నిలిపి ఉంచడంతో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయన్నారు. వచ్చే ఏడాదైనా కాలనీలో మద్యం షాపులకు అనుమతి ఇవ్వొద్దని వారు విజ్ఞప్తిచేశారు.

జీఎస్టీతో మహిళలకు ఒరిగిందేమీ లేదు

న్యాయం జరిగేలా ఐక్యంగా ఉద్యమించాలి: ప్రొఫెసర్ నాగేశ్వర్

ఖైరతాబాద్: కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపె ట్టిన వస్తు సేవ పన్ను (జీఎస్టీ)లో మహిళలను పరి గణలోకి తీసుకోవడంలో విఫలమైందని మాజీ ఎమ్మె ల్సీ ప్రొఫెసర్ డాక్టర్ కె.నాగేశ్వర్ అన్నారు. పలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో సైఫాబాద్‌లోని ఎల్ ఐసీ సౌత్ సెంట్రల్ జోన్ కార్యాలయంలో 'జీఎస్టీ-మ హిళలపై ప్రభావం' అనే అంశంపై సదస్సు బుధ వారం నిర్వహించారు. ఈ సదస్సుకు ప్రొఫెసర్ నాగే శ్వర్ ముఖ్య వక్తగా హాజరై మాట్లాడుతూ కేవలం కుంకుమ, బొట్టు బిళ్లలు, కాటుక, గాజులు, పసుపు, రుద్రాక్షలు, పూజా సామగ్రి తదితర పవిత్ర వస్తు లకు అవసరమయ్యే వస్తువులపై మాత్రమే జీఎస్టీ భారం లేకుండా చేసిన ప్రభుత్వం దేశ జనాభాలో సగ భాగమైన మహిళలు, బాలికలు రోజువారి జీవి తంలో వినియోగించే శానిటరి నేప్‌కిన్‌లను మాత్రం లగ్జరీ వస్తువుల జాబితాలో చేర్చి 18 శాతం పన్ను విధించడం ఎంత వరకు సబబు అన్నారు. దేశంలో సుమారు 355 మిలియన్ల మంది బాలికలు, మహి ళలు 12 నుంచి 50 సంవత్సరాల వయస్సులో ఉం డగా, వారి అవసరాలను దృష్టిలో పెట్టుకోలేదన్నారు. ప్రస్తుతం శానిటరీ ప్యాడ్స్‌ను వాడే ఆర్థిక స్తోమత

సదస్సులో మాట్లాడుతున్న ప్రొఫెసర్ నాగేశ్వర్

లేని కారణంగా ప్రతి సంవత్సరం సుమారు 20 శాతం మంది బాలికలు స్కూళ్లు మానేస్తున్నారని ప్రభుత్వ లెక్కలే చెబుతున్న నేపథ్యంలో వాటిని లగ్జరీ జాబితాలో చేర్చడంపై కేంద్ర ప్రభుత్వం పున రాలోచించాలన్నారు. వీటితో పాటు ఉత్పత్తి రంగాలు, ఉత్పాదక ముడిసరుకులు, లేబర్ ఖర్చులపై కూడా జీఎస్టీ భారం ఎక్కువగా ఉన్నదన్నారు. దీని ద్వారా కార్మికుల సంఖ్య తగ్గిపోతుందని, మహిళలు చాలా మంది ఉపాధి కోల్పోవాల్సిన పరిస్థితులు ఎదురవు తాయన్నారు. జీఎస్టీ వల్ల ధరలు తగ్గుతాయని ప్రధానమంత్రి నరేం ద్రమోడీ చెబుతుండగా, కేంద్రమం త్రి నిర్మలా సీతారామన్ 86 వస్తువు లపై జీఎస్టీతో రేట్లు పెరుగుతాయని చెబుతున్నట్లు తెలిపారు. మహిళలు సంఘటితంగా ఉద్యమించి జీఎస్టీ ప్రభావం లేకుండా చేయాల్సిన అవ సరంపై పోరాడాలని ఆయన పిలు పునిచ్చారు. సోషల్ మీడియా ద్వారా జీఎస్టీలోని లొసుగులపై ప్రచారం నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో సీఐటీయూ తెలం గాణ వర్కింగ్ ఉమెన్స్ కో-ఆర్డినేషన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎన్.అరుణకుమారి, ఏఐఈఏ ప్రధాన కార్యదర్శి వి.రమేష్, ఎన్ఎస్‌జెడ్ఐఈఈ ప్రతినిధి క్లెమెంట్‌దాస్, సీఐటీయూ నాయకురాలు పద్మశ్రీతో పాటు ఐద్వా, బీఎస్ఎన్ఎల్ ఈయూ, తదితర సంస్థల మహిళా సంఘాల నాయకులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

మట్టి గణపతులను వాడాలంటూ ర్యాలీ నిర్వహించిన కిడ్జీ స్కూల్ విద్యార్థులు

వెంగళరావునగర్: గణపతి నవరాత్రి వేడుకలను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని వెంగళరావునగ ర్ డివిజన్ కార్పొరేటర్ కిలారి మనోహర్ అన్నారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో జవహర నగర్‌లో స్థానికులకు ఎకో ఫ్రెండ్లీ మట్టి వినా యకుడి ప్రతిమలను బుధవారం అందజే శారు. కార్యక్రమంలో శంకర్ ముదిరాజ్, సాయియాదవ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

యూసుఫ్‌గూడ: మట్టి గణపతులను వా డండి పర్యావరణాన్ని పరిరక్షించండి అంటూ చిన్నారులు వీధులలో ఫ్లకా ర్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. బుధవారం వెంకటగిరిలోని కిడ్జీ స్కూల్ విద్యా ర్థులు 'ఎకో ఫ్రెండ్లీ గణేష్' అంటూ వీధులలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో శంకర్, శ్వేత, అధ్యాప కురాలు సంతోషకుమారి, బీజేపీ నాయకులు పులిరాం, జ్ఞానేశ్వర్, సతీష్ వెంక టరావు తదితరులు పాల్గొన్నారు.

అందరూ మట్టి గణపతులను ఉపయో గించి పర్యావరణాన్ని కాపాడాలని రహ్మత్‌న గర్ కార్పొరేటర్ ఎం.ఏ.షఫీ అన్నారు. బుధ వారం శ్రీరాంనగర్‌లోని పార్టీ కార్యాలయంలో మట్టి గణేశ్ విగ్రహాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యులు బషీర్, ధనూజ, మేఘనపద్మ, ముకీమ్, సత్యనారా యణ, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న మనోహర్

మధ్యప్రదేశ్ పర్యాటకులను ఆకర్షిస్తోంది

రోడ్‌షోలో పర్యాటక శాఖ అధికారులు

మాట్లాడుతున్న మధ్యప్రదేశ్ పర్యాటక శాఖ ఈడీ

సోమాజిగూడ: దేశ వ్యాప్తంగా మధ్యప్రదేశ్ లోని ప్రాంతాలు పర్యాటకులను ఎంతగానో ఆకర్షి స్తున్నాయని మధ్యప్రదేశ్ పర్యాటక మండలి అడి షనల్ మేనేజింగ్ డైరెక్టర్, ఐఏఎస్ అధికారి డాక్టర్ శ్రీకాంత్ పాండే తెలిపారు. నగరంలో నిర్వహిం చిన రోడ్‌షోలకు విశేష స్పందన వస్తోందన్నారు. సోమాజిగూడలోని హోటల్ పార్కులో ఏ ర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరె క్టర్ విజయ్‌చౌదరితో కలిసి మధ్యప్రదేశ్ లో ఉన్న పర్యాటక ప్రాంతాల వివరాలను బుధ వారం వెల్ల డించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ పాండే మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా మధ్యప్రదేశ్ టూరిజం పర్యటకులను ఆకర్షిస్తోందన్నారు. 9 జాతీయ పార్కులు, గ్వాలియర్, పార్చిలి ప్రాంతాలు పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తున్నాయన్నారు. మధ్యప్రదేశ్ పర్యాటక మండలి ఆధ్వర్యంలో బోపా ల్‌లో ట్రావెల్ మార్ట్ నిర్వహించనున్నామన్నారు.

భారీ గణపతి వద్ద గణేశ్ దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

గణపతి దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ విజయారెడ్డి

ఖైరతాబాద్: వినాయక నవరాత్రుల్లో 11 రోజుల పాటు ప్రతియేటా పాటించే గణపతి దీక్ష పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. కార్పొరే టర్ విజయారెడ్డి, గణేశ్ దీక్ష చైర్మన్ హనుమంతరావు, విగ్రహ శిల్పి రాజేంద్రన్, ఉత్సవ కమిటీ చైర్మన్ సింగరి సుదర్శన్, ఉపాధ్యక్షుడు మహేశ్‌యాదవ్, తదితరులు ఈ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ విజయారెడ్డి, చైర్మన్ హనుమంతరావు మాట్లా డుతూ వినాయక ఉత్సవాల్లో గణేశ్ దీక్ష పాటించేవారికి అంతా శుభం జరుగుతుందన్నారు. వినాయకచవితి రోజు నుంచి అనంత చతుర్దశి రోజైన నిమజ్జనం వరకు ఈ దీక్షను పాటించాలని సూచించారు. స్త్రీలు, పురుషులు, పిల్లలు, పెద్దలు అందరూ దీక్షను స్వీకరించవచ్చని తెలి పారు. సూర్యోదయం, సూర్యాస్తమయాల్లో గణపతి పూజ చేస్తూ మద్యం, మత్తు పదార్థాలు, మాంసాహారం స్వీకరించకూడదన్నారు. దీక్ష సమయంలో ఉదయం శాఖాహార భోజనం, సాయంత్రం అల్పాహారం తీసుకుంటూ బ్రహ్మచర్యం పాటించాలని సూచించారు. భారీ గణపతి వద్ద వినాయక చవితి రోజున గణపతి దీక్షను తీసుకునేవారు కంకణ ధారణ చేసుకోవచ్చునని తెలిపారు.

మానవ హక్కులపై ప్రజల్లో అవగాహన

సమావేశంలో మాట్లాడుతున్న షేక్ ఖలీఫాతుల్లా బాషా

పంజాగుట్ట: మానవ హక్కులపై ప్రజల్లో అవగాహన కల్పించనున్నట్లు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సౌత్ రీజియన్ చైర్మన్ షేక్ ఖలీఫా తుల్లా బాషా అన్నారు. సోమాజిగూడ లోని హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో బుధ వారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల్లో పేద, బడుగు, బల హీన వర్గాలకు, మైనార్టీలకు న్యాయం జరగడం లేద న్నారు. ఆయా ప్రాంతాల్లో పలువురు తమను వివిధ సమస్యలపైన ఆశ్రయిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైన ఫిర్యాదు చేయడానికి టోల్ ఫ్రీ నెంబర్లను కూడా ఏర్పాటు చేశామన్నారు. డిసెంబర్ 10వ తేదీలోపు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహించి నగరంలో రాష్ట్ర సదస్సును నిర్వహిస్తామన్నారు. సీఎం కేసీఆర్‌ను కూడా పిలవనున్నట్లు ఆయన తెలిపారు. టోల్ ఫ్రీ నెంబర్ 1800 2000 595, హెల్ప్‌లైన్ నెంబర్ 8080 156156. అనంతరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నగ రానికి చెందిన శ్రీనివాస్‌రావును నియమించారు. సమావేశంలో విశాఖపట్నం జిల్లా అధ్యక్షురాలు పద్మ, అర్బన్ జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జి రాములు, ఏబీ బీసీ యూత్ విభాగం అధ్యక్షుడు రాజ్ కిరణ్, సాజిత్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

ఎర్రగడ్డ రైతు బజార్‌లో కూరగాయల ధరలు

టమాట 43, నల్లవంకాయ 25, పొడుగు వంకాయ 23, బెండకాయ 25, పచ్చిమిర్చి 31, బజ్జి మిర్చి 31, క్యాప్సికం 28, పచ్చ కాకరకాయ 18, తెల్ల కాకర 13, పందిరి బీర 18, బీర 13, క్యాబేజి 16, క్యారెట్ 38, దొండకాయ 11...26, బీన్స్ 38.. 33, గింజ చిక్కుడు 48, చిక్కుడు 28, గోకరకాయ 21, కీర 18..13, దోసకాయ 15, బీట్‌రూట్ 21, ఉల్లిగడ్డ 26, ఆలుగడ్డ 14, చామ గడ్డ 25, కందగడ్డ 19, కాలీఫ్లవర్ 13, సొరకాయ 13, పొట్లకాయ 18, అల్లం కోహిర్ (పావు కిలో) 15, తెల్ల అల్లం (పావుకిలో) 15, వెల్లుల్లి (పావుకిలో) 20.

నేడు ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో

మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

సోమాజిగూడ: పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులే మేలు అని ఏబీఎన్-ఆంధ్రజ్యోతి విస్తృత ప్రచారం చేస్తోంది. 'రసాయనాలతో తయారు చేసిన గణపతులు వద్దు... మట్టి గణపతులే ముద్దు' అనే నినాదంతో ఏడేళ్లుగా మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తుంది. గురువారం బల్కంపేట, యూసుఫ్‌గూడ ప్రాంతాల్లో పంపిణీ చేయనున్నారు.

యూసుఫ్‌గూడలో... హైదరాబాద్ బిర్యానీ పాయింట్ వద్ద సాయంత్రం 4గంటలకు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ హాజరై విగ్రహాలను పంపిణీ చేయనున్నారు.

బల్కంపేటలో... బీకేగూడ వార్డు కార్యాలయం వద్ద సాయంత్రం 4గంటలకు. ఈ కార్యక్రమానికి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, సెంట్రల్ జోన్ కమిషనర్ రఘుప్రసాద్, సర్కిల్-17,18 ఉపకమిషనర్లు శ్రీనివాస్, సత్యనారాయణ, కార్పొరేటర్లు లక్ష్మీబాల్‌రెడ్డి, శేషుకుమారితో పాటు పలువురు పాల్గొననున్నారు.

ఖైరతాబాద్ భారీ గణపతి వద్ద మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ విజయారెడ్డి. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ నాయకులు మహేశ్‌యాదవ్, టీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌యాదవ్, రాజు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

రోడ్డు నెంబరు 12 ఎన్‌బీటీనగర్ పోచమ్మ ఆలయం వద్ద మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న బంజారాహిల్స్ కార్పొరేటర్ గద్వాల్ విజయలక్ష్మి

జూబ్లీహిల్స్ రోడ్డు నెంబరు 5లోని ఏవీస్ ఆసుపత్రిలో సిబ్బందికి విగ్రహాలను పంపిణీ చేస్తున్న చైర్మన్ డాక్టర్ రాజు కొప్పుల

ప్రెస్ క్లబ్ హైదరాబాద్‌లో మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజమౌళిచారి, విజయ్‌కుమార్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి. - పంజాగుట్ట

గణపయ్యకు కొండంత అండ

- ఉత్సవాల కోసం భారీ బందోబస్తు
- ప్రతి మండపం వద్ద నిఘానేత్రాలు

బంజారాహిల్స్: జై బోలో గణేష్ మహరాజ్‌కి జై అనే నినాదాలు మిన్నంటాలె.... డప్పు వాయిద్యాల మధ్య చిందేయాలె... కానీ ఇవన్నింటికీ ఓ ప్రణాళిక కావాలి. దానికి అనుగుణంగా భద్రత కూడా కావాలి. వందల సంఖ్యలో విగ్రహాలకు తొమ్మిది రోజుల పాటు పూజల అనంతరం వినాయక సాగరానికి తరలింపు వేడుకలు కనుల పండువగా నిర్వహించుకోవాలంటే పోలీసుల పాత్ర కూడా కీలకమే. మేము సూచించిన విధంగా నడుచుకుంటే పండగ శాంతియుతంగా సాగిపోతుందని పోలీసులు అంటున్నారు. నగరంలో అత్యధిక సంఖ్యలో విగ్రహాలు నెలకొల్పే పోలీసుస్టేషన్ ప్రాంతంగా బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. వినాయక చవితి, బక్రీద్ పండగ నేపథ్యంలో పోలీసులు అన్ని విధాలుగా సమాయత్తమవుతున్నారు. సమస్యాత్మకమైన ప్రాంతాలపై దృష్టి సారించారు. మరోవైపు రౌడీషీటర్ల కార్యకలాపాలపై ఓ కన్నేసి ఉంచారు. విద్వేషాలు రెచ్చగొట్టే వారిని హెచ్చరిస్తూ గణపయ్యకు కొండంత అండ అందించేందుకు సిద్ధమవుతున్నారు. బందోబస్తు నిర్వహిస్తున్న తీరుపై జూబ్లీహిల్స్ సీఐ శ్యామల వెంకట్‌రెడ్డి, బంజారాహిల్స్ సీఐ శ్రీనివాస్ ఆంధ్రజ్యోతికి వివరించారు.

గతేడాది వారందరికీ అనుమతులు....

రెండు పోలీసుస్టేషన్ల పరిధుల్లో వినాయక మండపాల కోసం వేలాది దరఖాస్తులు అందాయి. అయితే, గతేడాది ఇచ్చిన వారందరికీ మాత్రం ఈ సారి కూడా అనుమతిస్తున్నాం. కొత్త వాటిని పరిశీలించి ఇబ్బందికరంగా లేకపోతే పరిగణనలోకి తీసుకుంటాం. గతేడాది జూబ్లీహిల్స్ పోలీసుస్టేషన్ పరిధిలో 450, బంజారాహిల్స్ పరిధిలో 462 మొత్తం 912 విగ్రహాలను ఏర్పాటు చేశారు. దరఖాస్తు గడువు ముగిసినప్పటికీ కొన్నింటికి మినహాయిస్తున్నాం. ఆన్‌లైన్‌లో కొంత మంది నేరుగా, మరికొంత మంది స్టేషన్‌కు వచ్చి దరఖాస్తులు అందజేశారు. వాటిని పరిశీలించే పనిలో ఉన్నాం. కాలనీ, బస్తీ సంక్షేమ సమితి, ఉత్సవ కమిటీ సభ్యుల కూడా పేర్లు జతపర్చారు. వారి వివరాలను కూడా సేకరిస్తున్నాం. అసంపూర్తిగా పూరించిన పత్రాలను మాత్రం పరిగణనలోకి తీసుకోం.

విగ్రహాల ఎత్తు తగ్గించి... సహకరించండి...

వినాయక విగ్రహ ఎత్తు విషయంలో మండప నిర్వాహకులు పోలీసులకు సహకరించాలి. డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసే వినాయక విగ్రహాలు అత్యధికంగా నిమ్మజ్జనానికి ట్యాంక్‌బండ్‌కు వెళ్తాయి. అనేక ప్రాంతాల్లో మెట్రో పనులు జరుగుతున్న నేపథ్యంలో ఎత్తు ఎక్కువ ఉంటే తరలించడం కష్టసాధ్యమవుతుంది కాబట్టి 12 అడుగుల ఎత్తు పెడితే ఎటువంటి ఇబ్బందులు తలెత్తవు.

బందోబస్తు ఇలా....

డివిజన్ సిబ్బందితో పాటు నవరాత్రి వేడుకల కోసం 500 మంది సిబ్బందిని వినియోగిస్తున్నాం. అదనపు ఎస్పీతో పాటు నలుగురు డీఎస్పీలు, పది మంది సీఐలు, 25 మంది ఎస్ఐలు బందోబస్తుకు వచ్చే అవకావం ఉంది. డివిజన్‌ను 12 సెక్టార్‌లుగా విభజించాం. 85 క్లస్టర్లుగా విడదీశాం. ప్రతి క్లస్టర్‌కు ఓ పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేస్తాం. అతని ఆధీనంలో నాలుగు నుంచి పది విగ్రహాలను కేటాయిస్తాం. వీరిపై ఒక టీం ఇన్‌చార్జి ఉంటారు. వీరు నిత్యం మండపాలపై కన్నేసి ఉంచాలి. అంతే కాకుండా మండపాలను రోజూ తనిఖీ చేసి పాయింట్ పుస్తకంలో సంతకం చేస్తారు. మండపం వద్ద క్లస్టర్ పోలీసుల ఫోన్ నెంబర్‌లతో కూడిన స్టికర్‌లను ఉంచుతాం. ఎవరికి ఇబ్బంది కలిగినా ఫోన్ ద్వారా సమాచారం అందించవచ్చు. ఇక సెక్టార్ల బాధ్యత పూర్తిగా ఎస్ఐలకే అప్పగించాం. డివిజన్ పరిధిలో 15 సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించాం. జూబ్లీహిల్స్ పరిధిలో రహ్మత్‌నగర్, మసీద్‌గడ్డ, జవహర్‌నగర్, బోరబండ ప్రాంతాలున్నాయి. బంజారాహిల్స్ పరిధిలో జహీరానగర్, హకీంపేటలతో పాటు ఆయా ప్రాంతాల్లో గస్తీని రెండింతలు చేస్తున్నాం. తనిఖీలు ముమ్మరం చేస్తాం.

రౌడీషీటర్లపై నిఘా...

ఉత్సవాల్లో భాగంగా అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. మండపాల నిర్వాహకులతో సమావేశమైన సూచనలు, సలహాలను అందజేశాం. మండపాల వద్ద నిఘా నేత్రం తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించాం. రౌడీషీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా బృందం మఫ్టీలో ఉన్న పోలీసులు దృష్టిసారించారు. ఏ మాత్రం అనుమానం కలిగినా వెంటనే అదుపులోకి తీసుకుంటారు. కొంత మంది రౌడీషీటర్లను కోర్టు ముందు బైండోవర్ చేయిస్తున్నాం.

డీజేలు. లౌడ్ స్పీకర్లు వద్దు...

ఉత్సవాలు ఇంకొకరికి ఇబ్బంది కాకూడదు. మండపాల వద్ద లౌడ్ స్పీకర్లు, నిమజ్జన వేడుకల్లో డీజేలకు అనుమతి ఇవ్వడం లేదు. నిబంధనలను ఉల్లంఘిస్తే కఠినంగా వ్యవహరిస్తాం. పూజాధికాల సమయంలో ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం పది గంటల వరకు చిన్న సౌండ్ బాక్సులతో ఆధ్యాత్మిక గీతాలు పెట్టేందుకు అవకాశం కల్పిస్తాం. సినిమా పాటలు పెడితే సౌండ్ సిస్టమ్‌ను సీజ్ చేస్తాం.

నిమజ్జన వేళ...

మండప అనుమతుల్లో పేర్కొన్న విధంగానే వినాయక విగ్రహాలు ఐదు, ఏడు, ఎనిమిది, తొమ్మిది, చివరి రోజుల్లో నిమజ్జనానికి తరలుతాయి. తొమ్మిదో రోజు లోపే 70 శాతం విగ్రహాలు నిమ్మజ్జనం అయిపోతాయి. ఊరేగింపునకు ఉపయోగించే లారీకి ప్రత్యేక నెంబరింగ్ స్టికర్ అందజేస్తాం. దీన్ని హుస్సేన్‌సాగర్ వరకు లారీ ముందు పెట్టుకొని వెళ్లాల్సి ఉంటుంది.

భారీ గణపతి వద్ద గణేశ్ దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

ఖైరతాబాద్: వినాయక నవరాత్రుల్లో 11 రోజుల పాటు ప్రతియేటా పాటించే గణపతి దీక్ష పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. కార్పొరేటర్ విజయారెడ్డి, గణేష్ దీక్ష చైర్మన్ హనుమంతరావు, విగ్రహ శిల్పి రాజేంద్రన్, ఉత్సవ కమిటీ చైర్మన్ సింగరి సుదర్శన్, ఉపాధ్యక్షులు మహేశ్‌యాదవ్, తదితరులు ఈ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ విజయారెడ్డి, చైర్మన్ హనుమంతరావు మాట్లాడుతూ వినాయక ఉత్సవాల్లో గణేష్ దీక్ష పాటించేవారికి అంతా మేలు జరుగుతుందని తెలిపారు. వినాయక చవితి రోజు నుంచి అనంత చతుర్దశి రోజైన నిమజ్జనం వరకు ఈ దీక్షను పాటించాలని సూచించారు. స్త్రీలు, పురుషులు, పిల్లలు, పెద్దలు అందరూ దీక్షను స్వీకరించవచ్చునన్నారు. సూర్యోదయం, సూర్యాస్తమయాల్లో గణపతి పూజ చేస్తూ మద్య పానీయాలు, మత్తు పదార్థాలు, మాంసాహారం స్వీకరించకూడదన్నారు. దీక్ష సమయంలో ఉదయం భోజనం, సాయంత్రం అల్పాహారం తీసుకుంటూ బ్రహ్మచర్యం పాటించాలని సూచించారు. భారీ గణపతి వద్ద వినాయక చవితి రోజున గణపతి దీక్షను తీసుకునేవారు కంకణధారణ చేసుకోవచ్చునని తెలిపారు.

గణపతి దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్

'విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి'

సమావేశంలో పాల్గొన్న విద్యార్థులు

పంజాగుట్ట: విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కాటం నరసింహ యాదవ్ అన్నారు. ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హైదరాబాద్ జిల్లా యువశక్తి కన్వీనర్ జి.మహేష్ అధ్యక్షతన బీసీ, ఓబీసీ విద్యార్థుల సమావేశం జరిగింది. పలువురు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఏకరువు పెట్టారు. బీసీ హాస్టల్స్‌లో నాణ్యమైన భోజనం అందడం లేదని, వసతి సౌకర్యాలు, మౌలిక వసతులు కూడా సరిగ్గా లేవని వాపోయారు. సమావేశంలో వివిధ హాస్టల్స్‌కు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న ముగ్గురి అరెస్టు

అఫ్జల్‌గంజ్: గంజాయిని తరలిస్తున్న ముగ్గురిని మంగళ్‌హాట్ పోలీసులు అరెస్టు చేశారు. మంగళ్‌హాట్ సబ్జిమండి ప్రాంతానికి చెందిన ఎమన్‌సింగ్(19), అభిషేక్‌సింగ్(19), సాహిత్‌సింగ్(18 బుధవారం గంజాయి తరలిస్తుండగా శివమంది ర్‌వద్ద పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా 4 కిలోల గంజాయి పట్టుబడింది. ఈ మేరకు పోలీసులు వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వారి వద్ద నుంచి 4 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు.

ఆయిల్‌సీడ్ కాలనీలో వైద్యకేంద్రం

- వెల్‌నెస్ సెంటర్‌నూ ఏర్పాటు చేసేందుకు కేంద్రం నిర్ణయం
- పార్కు కోసం స్థానికుల ప్రయత్నాలు విఫలం
- అభివృద్ధికే ప్రజాప్రతినిధుల మొగ్గు

కేంద్ర ప్రభుత్వ వైద్య కేంద్రం నిర్మించనున్న ఆయిల్‌సీడ్ కాలనీలోని స్థలం

హిమాయత్‌నగర్: డివిజన్ పరిధిలోని ఆయిల్ సీడ్ కాలనీలో కేంద్ర ప్రభుత్వ ఆదీనంలో ఉన్న స్థలానికి ఎట్టకేలకు మోక్షం లభించింది. ఈ స్థలంలో కేంద్ర ప్రభుత్వ వైద్య కేంద్రాన్ని ఏర్టాటు చేయడంతో పాటు వెల్‌నెస్ సెంటర్‌ను కూడా ఏర్పాటుచేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వం నెల రోజుల క్రితం లాంఛనంగా భవనం పనులకు శంకుస్థాపన చేయించింది. కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ పనులు ప్రారంభించారు. కొన్ని దశాబ్దాలుగా ఖాళీగా ఉండటంతో స్థానికులు చెత్త చెదారంతో నిండిపోయి, దీని వల్ల దోమలు, ఈగలకు ఆవాసంగా మారింది. కాగా, కాలనీ మధ్యలో చుట్టూ ప్రహరీతో త్రిభుజాకారంలో ఉన్న ఈ విశాలమైన స్థలంలో పార్కు ఏర్పాటు చేయాలని స్థానికులు ఎన్నో ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నారు.

● గతంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా ఉన్న మాజీ మంత్రి దానం నాగేందర్, పూర్వ హిమాయత్‌నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే జి.కిషన్‌రెడ్డిపై కూడా స్థానికులు ఒత్తిడి తీసుకువచ్చారు. ఇప్పటికే ఇక్కడ ఉన్న ఓ పాత భవనంలో కేంద్ర ప్రభుత్వ వైద్య కేంద్రం కొనసాగుతున్నందున, ఈ విశాలమైన స్థలాన్ని వారికి ఇవ్వాల్సిన అవసరం లేదని, కాలనీ మధ్యలో ఐలాండ్ తరహాలో ఉన్న ఈ స్థలంలో పార్కు ఏర్పాటు చేయడమే మంచిదని స్థానికులు వాదిస్తూ వచ్చారు. అంతే కాకుండా ప్రత్యామ్నాయంగా వైద్య కేంద్రం విస్తరణ కోసం మరో చోట స్థలం కేటాయించే అవకాశముందని కూడా గతంలో ఉన్న ఎంపీకి, మంత్రులు, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకువెళ్లారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న స్థలం కావడంతో ఎమ్మెల్యేలు, మంత్రులు నిస్సహాయత వ్యక్తం చేశారు.

పేదల సౌకర్యార్థం

స్థానికుల వాదనను తోసిపుచ్చిన వైద్య కేంద్ర నిర్వాహకులు విశాలమైన ప్రాంగణంలో ఆస్పత్రి ఉంటే మరింత విస్తృతంగా పేదలకు వైద్యసేవలు అందించవచ్చని కొత్తవాదనను తెరపైకి తెచ్చారు. కేంద్ర స్థాయిలో మంత్రులు, ఎంపీల దృష్టికి తీసుకు వెళ్లారు. దీంతో వారి కృషి ఫలించింది. ఈ స్థలాన్ని వైద్య కేంద్రానికి కేటాయిస్తున్నామని, అందరికీ అందుబాటులో ఉండే ప్రాంతం కావడం వల్ల ఇక్కడే మరింత విస్తృత స్థాయిలో సేవలందించే వైద్యకేంద్రాన్ని ఏర్పాటుచేయడం మంచిదని మంత్రి బండారు దత్తాత్రేయ నిర్ణయించడంతో పార్కు నిర్మాణం కోసం అశలు పెట్టుకున్న స్థానికులకు నిరాశే ఎదురైంది.

కొనసాగుతున్న ప్రయత్నాలు

ఆయిల్‌సీడ్ కాలనీలో ఉన్న స్థలంలో కేంద్ర ప్రభుత్వ వైద్య కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని నిర్ణయించినా స్థానిక కాలనీ వాసులు మాత్రం తమ ప్రయత్నాలను మానుకోలేదు. పార్కు కోసం ఈ స్థలాన్ని కేటాయింపచేయడానికి తీవ్ర ప్రయత్నమే చేస్తున్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గం పరిధిలో ఉండటం, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి బీజేపీ పార్టీకి చెందిన వారు కావడంతో ఈ విషయంలో ఆయన ఎటూ తేల్చుకోలేకపోతున్నట్లు సమాచారం. నిజానికి ఎమ్మెల్యే కూడా ఇక్కడ పార్కు ఏర్పాటుచేయడమే మంచిదనే అభిప్రాయంతో ఉన్నట్లు తెలుస్తోంది. కానీ, కేంద్రంలో ఉన్నది తమ పార్టీ ప్రభుత్వం కావడం, కేంద్రమంత్రి నిర్ణయానికి విరుద్ధంగా మాట్లాడే పరిస్థితి లేకపోవడంతో ఆయన పార్కు ఏర్పాటుపై స్థానికులకు ఎలాంటి హామీ ఇవ్వలేకపోతున్నారని తెలుస్తోంది. ఏదైనా ఉంటే నేరుగా దత్తాత్రేయతోనే మాట్లాడుకోవాలని కాలనీ పెద్దలకు సూచిస్తున్నట్లు తెలుస్తోంది. ఆసుపత్రి నిర్మాణం, పార్కు నిర్మాణంపై నెలకొన్న వివాదం చివరికి ఎటు దారితీసినా...మొత్తం మీద చెత్త డంపింగ్‌గా మారిన స్థలం మాత్రం త్వరలో అభివృద్ధి నోచుకోవడం శుభ పరిణామమేనని డివిజన్ వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

అభివృద్ధి జరగడమే ప్రధానం

విశాలమైన ఖాళీ స్థలంలో పార్కు నిర్మించడం సబబే! అయితే వైద్య కేంద్రం కూడా ప్రధానమైనదే! కేంద్రం ఆధీనంలో ఉన్న స్థలం కాబట్టి వారే నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. డివిజన్ కార్పొరేటర్‌గా వృథాగా పడి ఉన్న ఈ స్థలాన్ని ఏదో ఒక ప్రయోజనం కోసం ఉపయోగించడమే మంచిదని భావిస్తున్నా! వైద్య కేంద్రం ఏర్పాటుకు సంబంధించి ఇప్పటకే ఓ సమావేశాన్ని ఏర్పాటుచేసి కేంద్ర మంత్రి దత్తాత్రేయ ప్రకటించారు. స్థానికులు మాత్రం పార్కు కోసం పట్టుబడుతున్నారు. ఈ రెండు అంశాలు ప్రదానమైనవే! కానీ అంతిమంగా నిర్ణయం తీసుకోవాల్సి మాత్రం కేంద్రమే! ఏది ఏమైనా దశాబ్దాలుగా వృధాగా పడి ఉన్న స్థలం అభివృద్ధికి నోచుకోవడం హర్షదాయకం!

-హేమలతయాదవ్, కార్పొరేటర్, హిమాయత్‌నగర్

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే చింతల

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చింతల, కార్పొరేటర్

బంజారాహిల్స్: అభివృద్ధి విషయం వెనుకడుగు వేసేది లేదని ఖైరతాబాద్ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్‌లోని వినాయకనగర్‌లో 8 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం పనులను ఆయన బుధవారం కార్పొరేటర్ కాజా సూర్యనారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కోసం ప్రత్యేక నిధులు కేటాయించినట్టు చెప్పారు. సుమారు ఆరు కోట్ల నిధులతో పనులు పూర్తయ్యాయని, మరి కొన్ని పనులు ప్రతిపాదన దశలో ఉన్నాయన్నారు. ఫిలింనగర్ మురికివాడల్లో ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా ఉండాలనే ఆలోచనతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు వివరించారు. కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ మాట్లాడుతూ దశలవారీగా బస్తీల్లో సమస్యలు పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పించేందుకు కృషి చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ ఖైరతాబాద్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమాచారం

పంజాగుట్ట: వర్షాకాలంలో విద్యుత్ ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొంటోంది. ఈదురుగాలులు వీచినపుడు, విద్యుత్ మరమ్మతు పనులు ఉన్నపుడు విద్యుత్ కోతలు ఉంటాయి. అలాంటి సందర్భాల్లో ప్రజలు ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని అధికారులు అంటున్నారు. అత్యవసర పరిస్థితుల్లో సమాచారం లేకుండా విద్యుత్ పోతే అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు. ఫ్యూజ్ ఆఫ్ కాల్ కార్యాలయాల్లో 24 గంటలపాటు సిబ్బంది అందుబాటులో ఉంటారు. బంజారాహిల్స్ సీబీడీ పరిధిలోని ఎఫ్‌వోసీ, సిబ్బంది ఫోన్ నెంబర్లు....

విద్యుత్ సబ్‌స్టేషన్ల ఎఫ్‌వోసీ.... ఫోన్ నెంబర్లు....

బంజారాహిల్స్ సీబీడీ	94408 13926
బంజారాహిల్స్ ఎఫ్‌వోసీ	94906 19700
ఫీల్డ్‌వర్కర్	94906 19701
జూబ్లీహిల్స్ ఎఫ్‌వోసీ	94906 19702
ఫీల్డ్‌వర్కర్	94906 19703
ఫిల్మినగర్ ఎఫ్‌వోసీ	94906 19704
ఫీల్డ్‌వర్కర్	94906 19705
మాదాపూర్ ఎఫ్‌వోసీ	94906 19706
ఫీల్డ్‌వర్కర్	94906 19707
యూసుఫ్‌గూడ ఎఫ్‌వోసీ	94906 19708
ఫీల్డ్‌వర్కర్	94906 19709
అమీర్‌పేట ఎఫ్‌వోసీ	83339 23728
ఫీల్డ్‌వర్కర్	83339 23729
కల్యాణ్‌నగర్ ఎఫ్‌వోసీ	94906 19710
ఫీల్డ్‌వర్కర్	94906 19711
మినిస్టర్ క్వార్టర్స్	83339 23731

30న కన్యకాపరమేశ్వరి జీవిత చరిత్రపై ప్రవచనం

ఖైరతాబాద్: ఆర్యవైశ్యుల కులదైవమైన వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి జీవిత చరిత్రపై 30వ తేదీన రవీంద్రభారతిలో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ఆధ్యాత్మిక ప్రవచనం నిర్వహిస్తున్నట్టు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు గంజి రాజమౌళిగుప్త తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ మధ్యాహ్నం 12.30 గంటల నుంచి ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని నగరంలోని ఆర్యవైశ్యులందరూ సద్వినియోగ పర్చుకొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో ఐవీఎఫ్ తెలంగాణ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ పాల్గొన్నారు.

మధ్యప్రదేశ్ పర్యాటకులను ఆకర్షిస్తోంది

రోడ్‌షోలో పర్యాటక శాఖ అధికారులు

సోమాజిగూడ: దేశ వ్యాప్తంగా మధ్యప్రదేశ్ పర్యాటక ప్రాంతాలు పర్యాటకులను ఆకర్షిస్తోందని మధ్యప్రదేశ్ పర్యాటక మండలి అడిషనల్ మేనేజింగ్ డైరెక్టర్, ఐఏఎస్ అధికారి డాక్టర్ శ్రీకాంత్ పాండే అన్నారు. నగరంలో నిర్వహించిన రోడ్‌షోలకు విశేష స్పందన వస్తోందన్నారు. బుధవారం సోమాజిగూడలోని హోటల్ పార్కులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయ్ చౌదరితో కలిసి పర్యాటక ప్రాంతాల వివరాలను వెల్లడించారు. ఎంతో చరిత్ర కలిగిన దార్శనిక ప్రాంతాలు ఎన్నో ఉన్నాయన్నారు. వెదురు పొదలు 77,700 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంలో అత్యధిక అటవీ ప్రాంతం కలిగి ఉందన్నారు. 9 జాతీయ పార్కులు, గ్వాలియర్, పార్సిలి ప్రాంతాలు పర్యాటకులను మంత్రముగ్దులను చేస్తున్నాయన్నారు. మధ్యప్రదేశ్ పర్యాటక మండలి ఆధ్వర్యంలో త్వరలో భోపాల్‌లో ట్రావెల్ మార్ట్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మధ్యప్రదేశ్ పర్యాటక శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహా, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
డి.వి.అశోక్ : 99859 21365

వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

మల్కాజిగిరి: ఆర్‌కేనగర్‌లోని ఓ అపార్టుమెంట్‌లో వ్యభిచారం జరుగుతుందన్న సమాచారంతో పోలీసులు దాడిచేసి నిర్వాహకురాలితో పాటు ఇద్దరిని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. ఫ్లాట్ యజమాని కొంతకాలంగా కొంతమంది అమ్మాయిలను రప్పించి వ్యభిచారం నిర్వహిస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు మంగళవారం రాత్రి దాడిచేసి నిర్వాహకురాలుతో పాటు భిక్షపతి, రమావత్ వెంకటరాం అనే ఇద్దరు విటులను అదుపులోకి తీసుకుని వారిని రిమాండ్‌కు తరలించారు. ఇద్దరు మహిళలను హోంకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

జీఎస్‌టీతో మహిళలకు ఒరిగిందేమీ లేదు

న్యాయం జరిగేలా ఐక్యంగా ఉద్యమించాలి: ప్రొఫెసర్ నాగేశ్వర్

సదస్సులో మాట్లాడుతున్న ప్రొఫెసర్ నాగేశ్వర్

ఖైరతాబాద్: కేంద్ర ప్రభుత్వం ఇటీవలే ప్రవేశపెట్టిన వస్తు సేవ పన్ను (జీఎస్టీ)లో మహిళలను పరిగణలోకి తీసుకోవడంలో విఫలమైందని మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ డాక్టర్ కె.నాగేశ్వర్ అన్నారు. పలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో సైఫాబాద్‌లోని ఎల్ ఐసీ సౌత్ సెంట్రల్ జోన్ కార్యాలయంలో బుధవారం 'జీఎస్టీ-మహిళలపై ప్రభావం' అంశంపై సదస్సు జరిగింది. దీనికి ముఖ్య వక్తగా హాజరైన ప్రొఫెసర్ నాగేశ్వర్ మాట్లాడుతూ కేవలం కుంకుమ, బొట్టు బిళ్లలు, కాటుక, గాజులు, పసుపు, రుద్రాక్షలు, పూజా సామగ్రి వస్తువులపై మాత్రమే జీఎస్టీ భారం లేకుండా చేసిన ప్రభుత్వం దేశ జనాభాలో సగభాగమైన మహిళలు, బాలికలు రోజువారీ జీవితంలో వినియోగించే శానిటరీ నేప్‌కిన్‌లను మాత్రం లగ్జరీ వస్తువుల జాబితాలో చేర్చి 18 శాతం పన్ను విధించడం ఎంత వరకు సబబు అన్నారు. మన దేశంలో సుమారు 355 మిలియన్ల మంది బాలికలు, మహిళలు 12 నుంచి 50 సంవత్సరాల వయస్సులో ఉండగా, వారి అవసరాలను దృష్టిలో పెట్టుకోలేదన్నారు. ప్రస్తుతం శానిటరీ ప్యాడ్స్‌ను వాడే ఆర్థిక స్థోమత లేని కారణంగా ప్రతి సంవత్సరం సుమారు 20 శాతం మంది బాలికలు స్కూళ్లు మానేస్తున్నారని ప్రభుత్వ లెక్కలే చెబుతున్న నేపథ్యంలో వాటిని లగ్జరీ జాబితాలో చేర్చడంపై కేంద్ర ప్రభుత్వం పునరాలోచించాలన్నారు.

వీటితో పాటు ఉత్పత్తి రంగాలు, ఉత్పాదక ముడిసరుకులు, లేబర్ ఖర్చులపై కూడా జీఎస్టీ భారం ఎక్కువగా ఉన్నదని, దీని ద్వారా కార్మికుల సంఖ్య తగ్గిపోతుందని, మహిళలు చాలా మంది ఉపాధి కోల్పోవాల్సిన పరిస్థితులు ఎదురవుతాయన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ జీఎస్టీ వల్ల ధరలు తగ్గుతాయని చెబుతుండగా, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ 86 వస్తువులపై జీఎస్టీతో రేట్లు పెరుగుతాయని చెబుతున్నట్లు తెలిపారు. మహిళలు సంఘటితంగా ఉద్యమించి జీఎస్టీ ప్రభావం లేకుండా చేయాల్సిన అవసరంపై పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. సోషల్ మీడియా ద్వారా జీఎస్టీలోని లొసుగులపై ప్రచారం నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో సీఐటీయూ తెలంగాణ వర్కింగ్ ఉమెన్స్ కోఆర్డినేషన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎన్.అరుణకుమారి, ఏఐఐఈఏ ప్రధాన కార్యదర్శి వి.రమేశ్, ఎస్‌సీజెడ్ఐఈఈ ప్రతినిధి క్లెమెంట్‌దాస్, సీఐటీయూ నాయకురాలు పద్మశ్రీ, ఐద్వా, బీఎస్ఎన్ఎల్ ఈయూ సంస్థల మహిళా సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

మానవ హక్కులపై ప్రజల్లో అవగాహన

సమావేశంలో మాట్లాడుతున్న షేక్ ఖలీఫాతుల్లా బాషా

పంజాగుట్ట: మానవ హక్కులపై ప్రజల్లో అవగాహన కల్పించనున్నట్లు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సౌత్ రీజియన్ ఛైర్మన్ షేక్ ఖలీఫాతుల్లా బాషా అన్నారు. సోమాజిగూడలోని హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల్లో పేద, బలహీన వర్గాలకు, మైనార్టీలకు న్యాయం జరగడం లేదన్నారు. ఆయా ప్రాంతాల్లో పలువురు తమను వివిధ సమస్యలపైన ఆశ్రయిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైన ఫిర్యాదు చేయడానికి టోల్ ఫ్రీ నెంబర్లను కూడా ఏర్పాటుచేశామన్నారు. మానవ హక్కులపైన ప్రజల్లో అవగాహన కల్పించడానికి తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 10లోపు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహించి నగరంలో రాష్ట్ర సదస్సును నిర్వహిస్తామన్నారు. సీఎం కేసీఆర్‌ను కూడా ఆహ్వానించనున్నట్టు చెప్పారు. టోల్ ఫ్రీ నెంబర్ 1800 2000 595, హెల్ప్‌లైన్ నెంబర్ 8080 156 156. అనంతరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నగరానికి చెందిన శ్రీనివాస్‌రావును నియమించారు. సమావేశంలో విశాఖపట్నం జిల్లా అధ్యక్షురాలు పద్మ, అర్బన్ జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, తెలంగాణ ప్రైవేటు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జి.రాములు, ఏబీ బీసీ యూత్ విభాగం అధ్యక్షుడు రాజ్ కిరణ్, సాజిత్ పాల్గొన్నారు.

నిమ్స్ స్పెషాలిటీ బ్లాక్‌లో వైద్య చికిత్స కోసం కార్డులు తీసుకోవడానికి బారులు తీరిన రోగులు - పంజాగుట్ట

ఆకట్టుకుంటున్న కళాసిల్క్ వస్త్ర ప్రదర్శన

కళాసిల్క్‌లో చీరలను కొనుగోలు చేస్తున్న మహిళలు

ముషీరాబాద్: అగ్గిపెట్టెలో పట్టుచీరను మలిచిన అద్భుత కళానైపుణ్యం మన తెలంగాణ నేతన్నకే సొంతం. భారతదేశ సంస్కృతీ సంప్రదాయాల మేళవింపు గల హస్తకళలు, చేనేత వస్త్రాలు, కళాకారుల జీవన సౌందర్యానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయి. చేనేత కళాకారులను ప్రోత్సహించాలనే సంకల్పంతో కళాసిల్క్ సొసైటీ ఆధ్వర్యంలో వినాయక చవితిని పురస్కరించుకుని టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటైన కళాసిల్క్ వస్త్ర ప్రదర్శనకు నగర వాసుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. సంప్రదాయ చేనేత వస్త్రాలు, గృహోపకరణలు, అభరణాలు, తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టే కలంకారి, నిర్మల్, హస్తకళలు, సిల్క్, కాటన్ వస్త్రాలు ప్రత్యేక ఆకర్షణీయంగా నిలుస్తున్నాయి. ఈ ప్రదర్శన ఈ నెల 28 వరకు కొనసాగనుంది.

సమస్యలు పరిష్కరించాలని డీఎంసీకి వినతి

డీఎంసీ శ్రీనివాస్‌కు సమస్యలు వివరిస్తున్న ఆల్ పార్టీ జేఏసీ నేతలు

ఖైరతాబాద్: ఖైరతాబాద్ భారీ గణపతి వద్దకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా శానిటేషన్, ఇంజనీరింగ్ పనులను వేగంగా పూర్తిచేయాలని ఖైరతాబాద్ అఖిలపక్ష నాయకులు సర్కిల్ 17 ఉప కమిషనర్ శ్రీనివాస్‌ను కోరారు. బుధవారం ఖైరతాబాద్‌లో ఆయనను కలిసి స్థానికంగా ఉన్న పనుల వివరాలను తెలియజేశారు. డీఎంసీ సానుకూలంగా స్పందించి అన్ని పనులను వెంటనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

'ఆటో ఫైనాన్షియర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి'

ఖైరతాబాద్: ఆటో డ్రైవర్లపై ఫైనాన్షియర్ల వేధింపులు అధికమయ్యాయని, పెనాల్టీల రూపంలో చక్రవడ్డీని వసూలుచేస్తూ వారిని రోడ్డుపాలు చేస్తున్నారని ఏఐటీయూసీ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ ఖైరతాబాద్ అధ్యక్షుడు భిక్షపతియాదవ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఫైనాన్స్‌లో ఆటోలను తీసుకొని ఒక నెల కిస్తు ఆలస్యమైనా డ్రైవర్లపై వేధింపులకు పాల్పడడంతో పాటు రోజువారీ వడ్డీని వసూలు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ విషయమై పోలీసులు, ఆర్టీఏ అధికారులు చొరవ చూపి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

లోకల్ గైడ్

localguide

జూబ్లీహిల్స్ పీఎస్ పరిధిలో సెక్టార్లు, ప్రాంతాలు

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్ పీఎస్ పరిధిలో దొంగతనాలు, కొట్లాటలు, ప్రమాదాలు, అసాంఘిక కార్యకలాపాలు, మోసాల గురించి పోలీసులకు సమాచారం అందించవచ్చు.

ఎ.వెంకటేశ్వరరావు	డీసీపీ, పశ్చిమ మండలం	9490616552
నోముల మురళి	ఏసీపీ, బంజారాహిల్స్	9490616575
ఎస్.వెంకట్‌రెడ్డి	ఇన్‌స్పెక్టర్, జూబ్లీహిల్స్	9490616585
ముత్తు	డిటెక్టివ్‌ఇన్‌స్పెక్టర్, జూబ్లీహిల్స్	9490616191
డి.శ్రీను	డీఎస్సై, జూబ్లీహిల్స్	7382296582
ఎస్.విజయ్‌కుమార్	ఎస్సై, పరిపాలన విభాగం	9490616145

సెక్టార్ 1: ఎస్.గురుస్వామి, ఎస్సై (73822 96509)

ప్రాంతాలు: జూబ్లీహిల్స్ రోడ్ నెం.69 నుంచి 82 వరకు, నందగిరి హిల్స్, జర్నలిస్టుకాలనీ, ప్రశాసన్‌నగర్, పద్మాలయ అంబేద్కర్‌నగర్, నవనిర్మాణ్‌నగర్, సీవీఆర్‌న్యూస్, ఫిలింనగర్‌రోడ్, అంబేద్కర్‌నగర్ వరకు.

సెక్టార్1ఏ: మహ్మద్‌మక్సూద్‌అలీ, ఎస్సై 94906 16497

ప్రాంతాలు: రోడ్ నెం.36 నుండి 68 వరకు.

సెక్టార్ 2: బి.జగదీశ్వర్, ఎస్సై (94906 16589)

ప్రాంతాలు: జూబ్లీహిల్స్ రోడ్ నెం.12 నుంచి 20 వరకు, 10/36 నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు, బంజారాహిల్స్ రోడ్ నెం.2, జూబ్లీహిల్స్ రోడ్ నెం. 5, 7, 8, 9, జూబ్లీహిల్స్ ఉమెన్ కో-ఆపరేటివ్ సొసైటీ, జూబ్లీహిల్స్ రోడ్ నెం.2, శ్రీకృష్ణనగర్ బీ, సీ బ్లాకులు, శ్రీకృష్ణనగర్ మెయిన్ రోడ్, పోలీస్ లైన్స్, తాహెర్ విల్లా వరకు.

సెక్టార్ 3: ఆర్.రామకృష్ణ, ఎస్సై (75690 08467)

ప్రాంతాలు: జూబ్లీహిల్స్ రోడ్ నెం. 21, 22, 23, 24, 25, 26, 27, 28, 29, 30, 31, 32, 33, 34, 10సి, ఎంసీహెచ్‌ఆర్‌డీ, ఎంపీ, ఎమ్మెల్యేకాలనీ, గుడ్డోల్లబస్తీ, బోరబండ సైట్-3, ఆరోగ్యనగర్, పెద్దమ్మనగర్, శివగంగ నగర్, గాయత్రీహిల్స్, హైలంకాలనీ, వెంకటగిరి, ప్రధాన రహదారి.

సెక్టార్ 4: ఈ.శంకర్, ఎస్సై (90002 22455)

ప్రాంతాలు: యాదగిరినగర్, కృష్ణకాంత్‌పార్కు, జవహర్‌నగర్, కాలనీ, యూసుఫ్‌గూడ చెక్‌పోస్టు.

సెక్టార్ 4ఏ: ఎన్.ఆనంద్, ఎస్సై (94906 16119)

ప్రాంతాలు: కృష్ణకాంత్‌పార్కు ప్రధాన రహదారి, యూసుఫ్‌గూడ చెక్‌పోస్టు నుంచి రహ్మత్‌నగర్ చౌరస్తా తదితర ప్రాంతాలు.

సెక్టార్ 5: కురుమూర్తి, ఏఎస్సై (94943 08496)

ప్రాంతాలు: రహ్మత్‌నగర్ ఎక్స్‌రోడ్ నుంచి జీటీఎస్ కాలనీ వరకు, రహ్మత్‌నగర్, సంతోష్‌గిరి, కార్మికనగర్, బ్రహ్మశంకర్‌నగర్.

సెక్టార్ 5ఏ: కె.సత్తయ్య, ఎస్సై (99596 26280)

ప్రాంతాలు: ఓంనగర్, ఎన్‌ఎస్‌బినగర్, వెంకటేశ్వర్‌కాలనీ, ప్రతిభానగర్, సంజయ్‌నగర్, హబీబ్‌ఫాతిమానగర్, వినాయక్‌నగర్, నవీన్‌నగర్, ఎస్‌పీఆర్ హిల్స్, కమలానగర్, తదితర ప్రాంతాలు.

పెట్రోలింగ్ కార్-1 (83339 92181)

ప్రాంతాలు: జూబ్లీహిల్స్ రోడ్‌నెం. 69 నుంచి 82 వరకు, నందగిరి హిల్స్, జర్నలిస్టుకాలనీ, ప్రశాసన్‌నగర్, పద్మాలయ అంబేద్కర్‌నగర్, నవనిర్మాణ్‌నగర్, సీవీఆర్‌న్యూస్ నుంచి ఫిలింనగర్‌రోడ్ వరకు, అంబేద్కర్‌నగర్, జూబ్లీహిల్స్ రోడ్ నెం.36 నుంచి 68 వరకు.

పెట్రోలింగ్ కార్-2 (83339 92182)

ప్రాంతాలు: యాదగిరినగర్, కృష్ణకాంత్‌పార్కు, జవహర్‌నగర్, జీటీఎస్ కాలనీ, యూసుఫ్‌గూడ చెక్ పోస్టు, రహ్మత్‌నగర్ ఎక్స్‌రోడ్ నుంచి జీటీఎస్ కాలనీ వరకు, రహ్మత్‌నగర్, సంతోష్‌గిరి, కార్మికనగర్, బ్రహ్మశంకర్‌నగర్, ఓంనగర్, ఎన్‌ఎస్‌బీనగర్, వెంకటేశ్వర్‌కాలనీ, ప్రతిభానగర్, సంజయ్‌నగర్, హబీబ్‌ఫాతిమానగర్, వినాయక్‌నగర్, నవీన్‌నగర్, ఎస్‌పీఆర్ హిల్స్, కమలానగర్ ప్రాంతాలు.

పెట్రోలింగ్ కార్-3 (83339 92122)

ప్రాంతాలు: జూబ్లీహిల్స్ రోడ్ నెం. 12 నుంచి 20 వరకు, 10/36 నుండి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు, బంజారాహిల్స్ రోడ్ నెం.2, జూబ్లీహిల్స్ రోడ్ నెం. 5, 7, 8, 9, జూబ్లీహిల్స్ ఉమెన్ కో-ఆపరేటివ్ సొసైటీ, జూబ్లీహిల్స్ రోడ్ నెం.2, శ్రీకృష్ణనగర్ బి,సి బ్లాకులు, శ్రీకృష్ణనగర్ మెయిన్‌రోడ్, పోలీస్‌లైన్స్, తాహెర్ విల్లా వరకు, జూబ్లీహిల్స్ రోడ్ నెం. 21, 22, 23, 24, 25, 26, 27, 28, 29, 30, 31, 32, 33, 34, 10సి, ఎంసీహెచ్‌ఆర్‌డీ, ఎంపీ, ఎమ్మెల్యే కాలనీ, గుడ్డోల్ల బస్తీ, బోరబండ సైట్-3, ఆరోగ్య నగర్, పెద్దమ్మనగర్, శివగంగ నగర్, గాయత్రీహిల్స్, హైలంకాలనీ, వెంకటగిరి, ప్రధాన రహదారి వరకు.

కూకట్‌పల్లి రైతు బజార్ ధరలు

కేపీహెచ్‌బీకాలనీ: టమాట 43, వంకాయ 25, బెండ 23, పచ్చిమిర్చి 23, బజ్జి మిర్చి 28, కాకర 18, బీర 18, క్యాబేజీ 16, బీన్స్ 33, క్యారెట్ 38, క్యాలిఫ్లవర్ 15, దొండ 25, చిక్కుడు 43, గోకరకాయ 21, బీట్‌రూట్ 18, క్యాప్సికమ్ 31, ఆలుగడ్డ 14, కీర 13, దోస 15, సొర 15, పొట్ల 13, కంద 19, ఉల్లిపొరక 36, ఉల్లిగడ్డ 26, మామిడి 10-12, అరటి 8-9, చామగడ్డ 25, ముల్లంగి 3-4, మొరం గడ్డ 30, గుమ్మడి 13, నిమ్మకాయలు డజను 16-20, మునగ 4-5 పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ఓటరు సర్వేకు సహకరించాలి

● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి: సమగ్ర ఓటరు జాబితా-2017 రూపకల్పనలో భాగంగా చేపడుతున్న ఇంటింటి ఓటరు సర్వేకు ఓటర్లందరూ సహకరించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. ఇంటింటి ఓటరు సర్వేలో భాగంగా బుధవారం ఎన్నికల విభాగం సిబ్బంది ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి ఓటరు కార్డు పరిశీలన చేసుకోవడంతో పాటు తన ఓటును నూతన జాబితాలో నమోదు చేసుకొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధునిక విధానంలో చేపడుతున్న ఓటరు సర్వేతో బోగస్ ఓట్లు తొలగిపోతాయని చెప్పారు. ఇంటి చిరునామా మారినా, నియోజకవర్గం మారిన వాళ్లు, కొత్తగా ఓటరు కార్డు పొందాలనుకొనే వాళ్లు ఇంటికి వచ్చిన సర్వే సిబ్బందికి వివరాలు అందించాలని ఆయన సూచించారు.

పేదలకు ఉపయోగపడుతున్న పథకాలు..

మోతీనగర్: పేద ప్రజలకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ఉపయోగపడుతున్నాయని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం అల్లాపూర్ డివిజన్‌లోని పలు బస్తీలలో లబ్దిదారులకు కార్పొరేటర్ సబీహాబేగంతో కలిసి షాదీముబారక్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలను ఆదుకునేందుకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతోందన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు మహమ్మద్ గౌసుద్దీన్, షేక్ ఇస్మాయిల్, మహమ్మద్ రహీం, అహ్మద్, షేక్ ఇస్మాయిల్, కె.సంపత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఓటును నమోదు చేసుకొంటున్న ఎమ్మెల్యే కృష్ణారావు

శ్రీనివాస్‌రెడ్డిని అభినందిస్తున్న నాగిళ్ల రాజిరెడ్డి, తదితరులు

జనప్రియనగర్ అధ్యక్షుడిగా శ్రీనివాస్‌రెడ్డి

మోతీనగర్: జనప్రియనగర్ సంక్షేమ సంఘం అధ్యక్ష పదవికి బుధవారం జరిగిన ఎన్నికలో కొండం శ్రీనివాస్‌రెడ్డి విజయం సాధించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో బస్తీలో తమ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధికి నిదర్శనమే ఈ గెలుపన్నారు. బస్తీ వ్యవస్థాపక అధ్యక్షుడు నాగిళ్ల రాజిరెడ్డి వెన్నంటి ఉండి తనను గెలిపించారని అన్నారు. తనపై నమ్మకంతో గెలిపించిన బస్తీ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా బస్తీని మరింత అభివృద్ధి పరచడానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో వివిధ పార్టీలు, బస్తీ నాయకులు సీహెచ్.వంశీప్రసాద్, పప్పు రామచంద్రారెడ్డి, రాగుల భూపతిరెడ్డి, శ్రీనివాస్ నేత, గోపాల్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి: కావ్యారెడ్డి

బోరు పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్

కూకట్‌పల్లి: ప్రజల అవసరాలను తీర్చేందుకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని కార్పొరేటర్ కావ్యారెడ్డి తెలిపారు. బాలాజీనగర్ డివిజన్ పరిధి మూసాపేటలోని ధోబీఘాట్‌లో నూతనంగా ఏర్పాటు చేయనున్న బోరు పనులను బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ధోబీఘాట్‌లో నెలకొన్న ఇతర సమస్యలను పరిష్కరించేందుకు ప్రణాళికలు రచిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యులు ప్రభాకర్ గౌడ్, శోభ, నాయకులు రమేష్, మల్లేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలనే వినియోగించాలి..

బాలాజీనగర్: మట్టి వినాయక విగ్రహాలను వినియోగించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కార్పొరేటర్ పన్నాల కావ్యారెడ్డి పిలుపునిచ్చారు. బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని జయభారతి గార్డెన్స్, వివేక్‌నగర్ కాలనీ అసోసియేషన్ల ఆధ్వర్యంలో బుధవారం ఆయా కాలనీల్లో ఏర్పాటు చేసిన మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యులు సావిత్రి, శోభ, జయభారతి గార్డెన్స్ అసోసియేషన్ సభ్యులు శ్రవణ్, కృష్ణయ్య, దిలీప్‌కుమార్, రాజారావు, రామారావు, చంద్రకళ, సుజాత, వివేక్‌నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్, స్థానికులు శోభ, లక్ష్మి, సరోజ, రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అట్లాస్ సైకిల్ స్టోర్ ప్రారంభం

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీకాలనీ సమీపంలో మానిక్ సాయి ట్రేడర్స్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన అట్లాస్ సైకిల్ స్టోర్‌ను అట్లాస్ స్టూడియో 51 కంపెనీ వైస్ ప్రెసిడెంట్ అభినవ్ కపూర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అభినవ్ కపూర్ మాట్లాడుతూ ప్రస్తుత మార్కెట్లో సైకిళ్ల వినియోగించే వారి సంఖ్య పెరుగుతుందన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన స్టోర్‌లో అన్ని వయస్సుల వారి వినియోగానికి తగ్గట్టు ఆధునిక మోడల్స్ అందుబాటులో ఉంచామని స్టోర్స్ యజమాని ప్రమోద్‌కుమార్ తెలిపారు.

స్టోర్‌ను ప్రారంభిస్తున్న కంపెనీ ఉపాధ్యక్షుడు అభినవ్ కపూర్

మండపాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు

మూసాపేట సర్కిల్ ఉపకమిషనర్ నరేందర్‌గౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న నరేందర్‌గౌడ్

కూకట్‌పల్లి: వినాయక చవితిని పురస్కరించుకొని కాలనీల్లో ఏర్పాటు చేయనున్న మండపాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మూసాపేట సర్కిల్ ఉపకమిషనర్ నరేందర్‌గౌడ్ తెలిపారు. మూసాపేట సర్కిల్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన గణేశ్ యాక్షన్ టీం సిబ్బందితో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించి వారికి పలు సలహాలు, సూచనలు చేశారు. ముఖ్యంగా మండపాల వద్దే తడి, పొడి చెత్తను వేరు చేసి స్వచ్ఛ ఆటోట్రాలీల్లో తరలించాలని సూచించారు. నవరాత్రుల సందర్భంగా జరిగే పూజల ద్వారా వెలువడే వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. వినాయక నిమజ్జనం పూర్తయ్యే వరకు సర్కిల్‌లోని ప్రతి పారిశుధ్య అధికారి, సిబ్బంది, కార్మికులకు సెలవులను రద్దు చేస్తున్నామన్నామని, పారిశుధ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి సర్కిల్ సహాయ వైద్యాధికారి డా.సూరజ్‌కిరణ్, పారిశుధ్య సూపర్‌వైజర్ సుధాకర్, సర్కిల్ ఎస్ఆర్పీలు, ఎస్ఎఫ్ఏలు పాల్గొన్నారు.

సామరస్యంగా జరుపుకోవాలి..

బాలానగర్: నవరాత్రి ఉత్సవాలను సామరస్యంగా జరుపుకోవాలని బాలానగర్ సీఐ సూచించారు. బుధవారం ఉదయం మండపాల నిర్వాహకులను ఉద్దేశించి పలు సూచనలు చేశారు. మండపాలను ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులు అనుమతి కోసం ఈ సేవలో, కరెంటు కోసం ఏడీఈ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మంటపాల వద్ద మైకులు ఏర్పాటు చేయాలనుకుంటే ప్రత్యేక అనుమతిని పొందాలన్నారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ విజిట్ బుక్‌లను ఏర్పాటు చేస్తున్నామని ఉదయం, మధ్యాహ్నం, రాత్రి పెట్రోలింగ్‌కు వచ్చే పోలీసులు విధిగా బుక్‌లో సంతకాలు చేస్తారన్నారు. మంటపాల వద్దకు ప్రముఖులను ఆహ్వానించిన, సాంస్కృతిక, సామూహిక కార్యక్రమాలేమైన నిర్వహించాలనుకుంటే పోలీసుల దృష్టికి తీసుకు రావాలన్నారు. మంటపాల వద్ద గాని, నిమజ్జన సమయంలో బాణసంచా కాల్చడం నిషిద్ధమన్నారు. అపరిచిత వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 150 సీసీ కెమెరాల నిఘాలో పలు చోట్ల పోలీస్ పికెటింగ్‌లు నిర్వహిస్తున్నామని, నిర్వహకులు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

మట్టి విగ్రహాలనే పూజిద్దాం..

మట్టి విగ్రహాలనే పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడుకుందాం అంటూ మేడ్చల్ జిల్లా డీవైఎఫ్‌వై కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్, ఉపాధ్యక్షుడు పడాల సృజన, నాయకుడు దేవేందర్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి బస్టాపు నుంచి ఇందిరానగర్ వరకు ర్యాలీని నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండప నిర్వాహకులు శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

లోకల్ గైడ్
localguide

అమరావతి ఏసీ సర్వీసులు

తెల్లవారు జామున 4.30, 4.45, ఉదయం 7.30, 9.15, 11.00 (గుంటూరు), మధ్యాహ్నం 1.15, 3.15, 4.15, 4.30 (విశాఖపట్నం), సాయంత్రం 7.45 (కాకినాడ), రాత్రి 8.25 (అమలాపురం), 10.30, 11.00, 11.15, 11.30.

గరుడ ప్లస్ ఏసీ సర్వీసులు..

ఉదయం 5.15, 5.45, 8.15, మధ్యాహ్నం 2.15, రాత్రి 7.15 (విశాఖపట్నం), 10.40 (గుంటూరు).

గరుడ ఏసీ సర్వీసులు..

ఉదయం 6.50, 11.30, మధ్యాహ్నం 12.15, 1.45, సాయంత్రం 5.20 (విశాఖపట్నం), రాత్రి 8.30 (కాకినాడ), 10.00 (ఎస్వీఎన్ కాలనీ, గుంటూరు)

ఇంద్రా ఏసీ..

సాయంత్రం 7.50 (రాజమండ్రి), రాత్రి 8.10 (నర్సాపురం), 9.00 (ఎస్వీఎన్ కాలనీ, గుంటూరు), 9.00 (మచిలీపట్నం), 9.00 (నాగాయలంక), 9.10 (తణుకు), 9.40 (ఏలూరు), 10.00 (గుంటూరు), 10.00 (తెనాలి), 10.30 (ఏలూరు), 11.00 (తెనాలి).

సూపర్ లగ్జరీ బస్సులు..

కేపీహెచ్‌బీ నుంచి విజయవాడకు మధ్యాహ్నం 2.55 గంటల వరకు ప్రతి అరగంటకు ఒక సర్వీసు అందుబాటులో ఉంది. వీటితో పాటు విజయ వాడ మీదుగా వెళ్లే సర్వీసుల సమయ వేళలు ఇవే.. మధ్యాహ్నం 3.30 (విజయవాడ), 4.15 (నర్సీపట్నం), 4.45 (మామిడి కుదురు), 5.10 (మధురవాడ), 5.10 (విజయనగరం), 5.30 (తుని), సాయంత్రం 6.30 (రాజోలు), 7.15 (వయా ద్రాక్షారం, కాకినాడ), 7.20 (నర్సాపురం), 7.30 (ఏలేశ్వరం), 7.35 (రేపల్లె), 7.45 (వయా కైకలూరు, భీమవరం), రాత్రి 8.00 (తణుకు), 8.00 (కాకినాడ), 8.20 (ఏలేశ్వరం), 8.30 (ద్వారకా తిరుమల), 8.40 (మధురవాడ), 8.40 (నర్సాపురం), 8.45 (రేపల్లె), 9.00 (తెనాలి), 9.00 (ఉయ్యూరు), 9.00 (అవనిగడ్డ), 9.10 (తాడేపల్లిగూడెం), 9.20 (తాడేపల్లిగూడెం), 9.20 (భీమవరం), 9.30 (అవనిగడ్డ), 9.30 (తెనాలి), 9.30 (మచిలీపట్నం), 9.30 (గుడివాడ), 9.35 (విజయవాడ), 9.45 (ఆటోనగర్, విజయవాడ), 10.00 (మంగళగిరి), 10.00 (గన్నవరం), 10.00 (అవనిగడ్డ), 10.00 (ఆటోనగర్, విజయవాడ), 10.00 (మచిలీపట్నం), 10.00 (ఏలూరు), 10.10 (తెనాలి), 10.10 (తణుకు), 10.15 (ఆటోనగర్, విజయవాడ), 10.20 (గుడివాడ), 10.30 (మంగళగిరి), 10.30 (ఉయ్యూరు), 10.30 (ఆటోనగర్, విజయవాడ), 10.35 (వయా జగ్గయ్యపేట, విజయవాడ), 10.40 (ఆటోనగర్, విజయవాడ), 10.45 (గుడివాడ), 10.45 (ఆటోనగర్, విజయవాడ), 10.50 (విజయవాడ), 11.00 (ఉయ్యూరు), 11.00 (విజయవాడ), 11.00 (వయా జగ్గయ్యపేట, విజయవాడ), 11.15 (విజయవాడ), 11.20 (ఆటోనగర్, విజయవాడ), 11.45 విజయవాడ).

(**నోట్:** పైన పేర్కొన్న ఏసీ, నాన్ ఏసీ బస్సులు అన్నీ కూడా విజయవాడ మీదుగా వెళ్లే సర్వీసులు)

Hello Andhra Jyothi
హలో.. ఆంధ్రజ్యోతి
కూకట్‌పల్లి నియోజకవర్గంలోని సమస్యలను ఈ వాట్సప్ నెంబర్లకు ఫోన్ చేసి తెలపవచ్చు
బాలానగర్ : 9391361712, ఫతేనగర్ : 9391361712

జేఎన్‌టీయూ	:	9700637537
కూకట్‌పల్లి	:	9390881116
కేపీహెచ్‌బీకాలనీ	:	9700637537
హైదర్‌నగర్	:	90309 14499
వివేకానందనగర్	:	8074804695
ఆల్విన్ కాలనీ	:	8074804695
మూసాపేట్	:	9642840016
మోతీనగర్	:	9959472949

మండపాలకు అనుమతి తీసుకోవాలి

● శాంతిభద్రతల విషయంలో కమిటీ సభ్యులు సహకరించాలి.. ● 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో కూకట్‌పల్లి సీఐ వడ్డే ప్రసన్నకుమార్

వినాయక చవితి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకొనేందుకు అన్ని చర్యలు తీసుకొంటున్నామని, మండపాల నిర్వాహకులు కచ్చితంగా ప్రభుత్వ శాఖల అనుమతి తీసుకోవాలని కూకట్‌పల్లి ఇన్‌స్పెక్టర్ వడ్డే ప్రసన్నకుమార్ తెలిపారు. మండపాలు, నిమజ్జన చెరువుల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేలా ఆదేశాలు జారీ చేశామన్నారు. మండపాల నిర్వాహక కమిటీలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి అప్రమత్తంగా వ్యవహరిస్తూ పోలీసులకు సహకరించాలన్నారు. కాలనీల్లో ఏర్పాటు చేస్తున్న వినాయక మండపాలు, చెరువుల వద్ద చేపడుతున్న బందోబస్తు చర్యలపై గురువారం 'ఆంధ్రజ్యోతి' నిర్వహించిన ఇంటర్వ్యూలో సీఐ వడ్డే ప్రసన్నకుమార్ వివరాలు వెల్లడించారు.

-కూకట్‌పల్లి

వడ్డే ప్రసన్నకుమార్

కూకట్‌పల్లిలోని వినాయక మండపం (ఫైల్ ఫోటో)

ఇంటర్వ్యూ...

ఆంధ్రజ్యోతి: వినాయక పండుగ సందర్భంగా చేపడుతున్న భద్రతా చర్యలు ఏమిటి?

సీఐ: వినాయక మండపాలు, నిమజ్జనం చేసే మండపాల వద్ద ప్రత్యేకంగా సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నాం. నిమజ్జనం నాటికి ప్రత్యేక బలగాలను రంగంలోకి దింపి ప్రశాంత వాతావరణంలో పండుగ వేడుకలు జరుపుకొనేందుకు ప్రణాళికబద్ధంగా ఏర్పాట్లు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ఇప్పటి వరకు ఎన్ని మండపాలకు అనుమతులు జారీ చేశారు?

సీఐ: ప్రస్తుతం 60కి పైగా మండపాలకు అనుమతులు జారీ చేశాం. గతేడాది 305 మండపాలకు అనుమతులు ఇచ్చాం. ఈసారి తక్కువగానే దరఖాస్తులందాయి. చివరి రోజు మరిన్ని మండపాలకు దరఖాస్తులు అందే అవకాశం ఉంది.

ఆంధ్రజ్యోతి: విగ్రహాలను నిమజ్జనం చేసే చెరువుల వద్ద తీసుకొంటున్న ఏర్పాట్లు ఏమిటి?

సీఐ: వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే చెరువుల వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకొంటున్నాం. అదనపు సిబ్బంది చెరవుల వద్ద బందోబస్తు చేస్తూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తాం. భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: మండపాల నిర్వాహకులు పాటించవలసిన నిబంధనలు ఏమిటి?

సీఐ: రాత్రి 10 గంటల తర్వాత మైకులను వినియోగించకూడదు. మండపాల వద్ద రాజకీయాలకు సంబంధించిన ప్రసంగాలు చేయకూడదు. పండుగ పేరుతో చందాలు వసూలు చేయడం నిషేధం. మండపాల వద్ద ప్రతిరోజు రాత్రి ఇద్దరు కమిటీ సభ్యులు నిద్రించేలా చర్యలు తీసుకోవాలి. మండపాల వద్ద మద్యం తాగడం, పేకాట ఆడకూడదు.

ఆంధ్రజ్యోతి: ప్రజల ఇబ్బందులు తలెత్తకుండా ఏవిధంగా చర్యలు తీసుకొంటున్నారు?

సీఐ: వాహనాలు రాకపోకలు సాగించే రోడ్లు, రహదారులపై మండపాలను ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకొంటున్నాం. నిబంధనల ప్రకారం విగ్రహాల ఊరేగింపు పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తాం.

నరేందర్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న ఉద్యోగులు

ఉద్యోగులకు బకాయిల విడుదలపై హర్షం

కూకట్‌పల్లి: మూసాపేట, కూకట్‌పల్లి జంట సర్కిళ్లలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు 2015 నుంచి పెండింగ్‌లో ఉన్న బకాయిలు విడుదలకు జీహెచ్‌ఎంసీ కమిషనర్ మంగవారం ఉత్తర్వులు జారీ చేయడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం జోనల్ కమిషనర్, మూసాపేట సర్కిల్ ఉపకమిషనర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలపడంతో పాటు సంబంధిత ఉత్తర్వుల కాపీలను వారికి అందజేశారు. బకాయిల పెండింగ్‌తో పాటు నూతన ఆర్‌పీఎస్ విడుదలకు కమిషనర్ నిర్ణయం తీసుకోవడం సంతోషకరమని ఉద్యోగులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు మోయినుద్దీన్, బి.సత్యరాజు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ శాశ్వత పరిష్కారానికి ఏర్పాట్లు

● కార్పొరేటర్ సతీష్‌గౌడ్

డ్రైనేజీ పనులను డీఈ రాజుతో కలిసి పర్యవేక్షిస్తున్న సతీష్‌గౌడ్

ఫతేనగర్: ఫతేనగర్ డివిజన్ పరిధిలోని వాల్మీకీనగర్‌లో రూ.9.8 లక్షలతో చేపడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేయించి డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తానని కార్పొరేటర్ సతీష్‌గౌడ్ బస్తీవాసులకు హామీ ఇచ్చారు. బుధవారం ఉదయం సర్కిల్ డీఈ రాజు, ఏఈ ప్రభాకర్‌తో కలిసి బస్తీలో పర్యటించి అక్కడ చేపడుతున్న యూజీడీ పనులను త్వరగా పూర్తి చేయాలని గుత్తేదారును ఆదేశించారు. ఆయన వెంట బస్తీవాసులు శ్రీహరిచారీ, రాముగౌడ్, సుదర్శన్‌రెడ్డి, శివ తదితరులున్నారు.

'పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి'

మోతీనగర్: దోమ కాటు వల్ల మలేరియా వ్యాపించి అది ప్రాణాంతకం కాకముందే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమల బారి నుంచి రక్షణ పొందవచ్చునని అల్లాపూర్ కార్పొరేటర్ సబీహాబేగం సూచించారు. బుధవారం డివిజన్‌లోని రామారావునగర్‌లో గల ఐజాక్ హైస్కూల్‌లో గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో దోమల నివారణపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వండిన వంటకాలను ఎక్కువ రోజులు నిల్వ ఉంచకూడదన్నారు. దోమలు ఎక్కువగా ఉండే బస్తీలు, వీధుల్లో తరచూ ఫాగింగ్ చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బాలవేణి, స్కూల్ కరస్పాండెంట్ ఐజాక్ లాజరస్, టీఆర్‌ఎస్ నాయకులు షేక్ ఇస్మాయిల్, లక్ష్మి, వీరారెడ్డి, సంపత్‌రెడ్డి, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ సబీహాబేగం

సమావేశంలో మాట్లాడుతున్న కాంతారావు

దళిత పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు

బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు

కూకట్‌పల్లి: అన్నీ వర్గాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గ ఎస్సీ మోర్చా కార్యవర్గ సమావేశం బుధవారం కూకట్‌పల్లిలోని పార్టీ కార్యాలయంలో జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న కాంతారావు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎస్సీ పారిశ్రామికవేత్తల అభివృద్ధికి మరిన్ని ప్రోత్సాహకాలు అందిస్తుందని తెలిపారు. నియోజకవర్గంలోని డివిజన్ స్థాయిలో ఎస్సీ మోర్చా కమిటీలు, బూత్‌స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా ఇన్‌చార్జి నాగేశ్వరరావు, నాయకులు రామ్మోహన్, రామకృష్ణ, జె.రమేష్, నాగరాజు, రవికుమార్‌గౌడ్, మంజాల మల్లేష్, పవన్‌కుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌కేకేలో ముగిసిన వాలీబాల్ సెలక్షన్స్

నేడు కబడ్డీ పోటీలు

బాలానగర్: బాలానగర్ ఫిరోజ్‌గూడ ఎన్‌ఎస్‌కేకే స్కూల్లో బుధవారం జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ సెలక్షన్స్ జరిగాయి. మేడ్చల్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సెలక్షన్స్‌లో కూకట్‌పల్లి, బాలానగర్ మండలాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారని జోనల్ సెక్రెటరీ, పీడీ ఎస్. నరేశ్ తెలిపారు. అండర్ 14, అండర్ 17 వయో పరిమితిలో ఎంపిక జరిగిందన్నారు. ప్రతి జట్టు నుంచి 16 మందిని జిల్లాస్థాయిలో ఆడేందుకు ఎంపిక చేశామని ఆయన తెలిపారు.

గురువారం నుంచి కబడ్డి పోటీలు ఉంటాయని ఆసక్తి ఉన్న విద్యార్థులు తమ పాఠశాలలకు చెందిన ప్రిన్సిపాల్, హెచ్ఎంల వద్ద నుంచి అనుమతి తీసుకున్నట్టు లెటర్స్, ఆధార్ కార్డు, పాస్‌పోర్టు సైజు ఫోటోలను వెంట తీసుకుని రావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9391119805, 994950207 నంబర్‌కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చు అని వారు తెలిపారు.

ఎన్‌ఎస్‌కేకేలో వాలీబాల్ సెలక్షన్స్‌లో పాల్గొన్న విద్యార్థులు

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించాలి: బీజేపీ

ఐడీఏబొల్లారం: విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని బీజేపీ రాష్ట్ర మజ్దూర్‌సెల్ జాయింట్ కన్వీనర్ కొత్వాల్ కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం ఐడీఏబొల్లారం బీజేపీ కార్యాలయంలో ఆయన కార్యకర్తలతో సమావేశమయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమం సమయంలో విమోచన దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించాలన్న కేసీఆర్ టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత విమోచనదినంగా ప్రకటించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు.

నేడు మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

ABN ఆంధ్రజ్యోతి

కేపీహెచ్‌బీకాలనీ: మట్టి గణపతే.. మహా గణపతి అనే నినాదంతో 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' ప్రతి ఏడాది నిర్వహించే మట్టి గణనాథుల పంపిణీని గురువారం సాయంత్రం 4 గంటలకు చేపట్టింది. కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లోని రమ్యాగ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, వివేకానంద్, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, మూసాపేట్ సర్కిల్ డీసీ నరేందర్‌గౌడ్, కేపీహెచ్‌బీ సీఐ సీహెచ్ కుషాల్కర్ హాజరుకానున్నారు. కార్యక్రమానికి అధికసంఖ్యలో భక్తులు హాజరై మట్టి వినాయక విగ్రహాలను తీసుకెళ్లి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలి.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కూకట్‌పల్లి: ఏఎస్‌రాజునగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ తీగల మరమ్మతుల కారణంగా గురువారం పలు ప్రాంతాల్లో కరెంటు సరఫరా ఉండదని ఏఈ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. వెంకటేశ్వర స్వామి ఆలయం, ఏఎస్‌రాజునగర్‌లోని రోడ్డు నెంబర్లు 1, 2, 3ల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

వివేకానందనగర్‌కాలనీ ఫీడర్‌లో..

వివేకానందనగర్‌కాలనీ ఫీడర్ పరిధిలోని వివేకానందనగర్‌కాలనీ ప్రధాన రహదారి, డీఏవీ స్కూల్, రిలయన్స్ ఫ్రెష్ ఎదురుగా, సీనియర్ సిటిజన్స్ పార్కు సమీపంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

గెస్ట్ లెక్చరర్ల ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

కూకట్‌పల్లి: కూకట్‌పల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్లుగా పనిచేసేందుకు ఆర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డా.సీహెచ్.ప్రసాద్ తెలిపారు. సంస్కృతం, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఇంగ్లీష్, కంప్యూటర్ సైన్స్ సబ్జెక్ట్‌లో బోధించేందుకు లెక్చరర్లు అవసరమని తెలిపారు. ఎంఏ సంస్కృతం, బీపీఈడీ పీజీ, ఎంఫిల్, ఎంఏ ఇంగ్లీష్, ఎంసీఏ, బీటెక్‌లో 55 శాతం ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన సూచించారు. 28వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో కూకట్‌పల్లి జాతీయ రహదారి పక్కనే ఉన్న కళాశాల ప్రాంగణానికి రావాలని ఆయన కోరారు. డెమో క్లాసుల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తామని తెలిపారు.

దళిత ఐక్య వేదిక నూతన కమిటీ ఎన్నిక

మూసాపేట్: మూసాపేట్ డివిజన్‌లోని దళిత ఐక్య వేదిక నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఎన్నికల అధికారి బెల్లరాము హాజరయ్యారు. దళిత ఐక్య వేదిక అధ్యక్షుడు నపారి చంద్రశేఖర్ అధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు సంఘటితంగా ఉన్నప్పుడే అభివృద్ధికి సహాయ పడుతుందన్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా కంచెర్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా ఏ.భిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏనుగంటిరాజు, కార్యదర్శిగా ఎం.నందును ఎన్నుకున్నారు.

నూతన కార్యవర్గం

మట్టి విగ్రహాలను విక్రయిస్తున్న నిర్వాహకుడు

మట్టితో వినాయక విగ్రహాలను తయారు చేసిన విద్యార్థులు

మట్టి వినాయకుడికే జై..

- ఆర్తిగా కొలవాలే తప్ప ఆడంబరం వద్దంటున్న పెద్దలు
- రసాయనాల వాడకంతో అనర్థాలు తప్పవంటున్న నిపుణులు

బాలానగర్: వినాయక చవితి పర్యావరణ హితమైన పండుగ. గణపతి పూజ అంటేనే ప్రకృతిలో లభించే వస్తువులతో చేసేదిగా పేరుగాంచినది. కానీ ప్రస్తుతం వినాయక విగ్రహాల్లో అధికంగా ప్లాస్టరాఫ్ పారిస్‌ను వినియోగిస్తున్నారు. దీంతో తయారు చేసిన విగ్రహాలను చెరువుల్లో నిమజ్జనం చేయడంతో అందులో ఉండే కాపర్ సల్ఫేట్, క్రోమియం అయోడైడ్, అల్యూమినియం, బ్రోమైడ్, లెడ్ ఆక్సైడ్, సీసం కోబాల్ట్, మాంగనీస్ డయాక్సైడ్, వైట్ స్పిరిట్, ఈస్ట్ థిన్నర్, వార్నిష్, తదితర ప్రమాదకర రసాయనాలు చెరువులో కలుస్తున్నాయి. ఆ నీటిని తాగితే శ్వాసకోశ, చర్మ వ్యాధులు వస్తాయి. నీటిలో నివసించే మొక్కలతో పాటు చేపలు, కప్పలు వంటి జీవులు చనిపోతాయి.

మట్టిని అచ్చులో పోసి విగ్రహాలు తయారు చేస్తున్న కళాకారులు

మట్టితో అందంగా తయారు చేసిన ఎకో ఫ్రెండ్లీ గణేశ్ విగ్రహాలు

ఇలా చేయండి..

మట్టి విగ్రహాన్ని ఇంట్లోనే ఓ బకెట్ నీళ్లలో నిమజ్జనం చేసి కరిగిపోయిన తర్వాత చెట్టుకు పోయాలి. రాయి లేదా లోహంతో చేసిన శాశ్వత విగ్రహాన్ని పూజలో ఉంచి నిమజ్జనం రోజున నీటిలో ముంచి తీయాలి.

పర్యావరణం మనందరి బాధ్యత..

దేవుడిని ఆర్తిగా కొలవాలే కాని ఆడంబరంగా కాదని పెద్దలు చెబుతున్నారు. చిత్తశుద్ధితో మనసా వాచా అర్చిస్తే చాలు. పర్యావరణాన్ని కాపాడుకోవడం మన బాధ్యత.

పర్యావరణ హితమైనది..

వినాయకుడి పూజ అంటే పర్యావరణ హితమైనదిగా భావించాలి. అనాడు పార్వతీ దేవి మట్టితో విగ్రహాన్ని తయారు చేసి ప్రాణం పోసిందని శాస్త్రాలు చెబుతున్నాయి. అందుకే గణనాథుడిని పూజించేందుకు మట్టి విగ్రహాన్ని వినియోగిస్తే శ్రేష్టం.

కే. పూర్ణచంద్రశర్మ, అర్చకుడు,
శ్రీకృష్ణదేవాలయం, బాలానగర్

సీఎంఆర్‌ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి: వెంకటేశ్వరరావు

కూకట్‌పల్లి: అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్‌ఎఫ్) పథకం వరం లాంటిదని కూకట్‌పల్లి టీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు అన్నారు. కూకట్‌పల్లి డివిజన్‌కు చెందిన ఎస్.వెంకట్రావ్ భార్య వసంత ఇటీవల జరిగిన ప్రమాదంలో కాలుకు తీవ్రగాయమై ఆస్పత్రిలో చేరి సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకొన్నారు. వసంత వైద్యఖర్చుల నిమిత్తం విడుదలైన రూ.30 వేల చెక్కును బుధవారం వెంకటేశ్వరరావు చేతుల మీదుగా వెంకట్రావ్‌కు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వడ్డేపల్లి రంగారావు, సింగాయపల్లి రాము, మాదవరం శ్రీనివాసరావు, జి.భుజంగరావు, చింతపట్ల శ్రీను, గడీలా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న వెంకటేశ్వరరావు

శివశక్తి కల్చరల్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

కేపీహెచ్‌బీకాలనీ: గణేశ్ ఉత్సవాలను పురస్కరించుకోని కేపీహెచ్‌బీ మూడోఫేజ్ రమ్యాగ్రౌండ్ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కట్టా నర్సింగరావు, ఉపాధ్యక్షుడు ఉప్పల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి మండవ సుబ్రమణ్యం, కార్యనిర్వాహక కార్యదర్శి టి.సీహెచ్.గాలిరెడ్డి, కోశాధికారి చిలుకూరి గోవిందరాజు, కార్యవర్గ సభ్యులుగా చింతా రామారావు, వి.సుబ్రమణ్యేశ్వరరావు, పి.హరినాథబాబు, గౌరవ అధ్యక్షుడిగా జనగాం రమేష్‌రెడ్డి, సలహాదారుడిగా కాముని నరసింహారెడ్డి, డీవీబీఎన్ భద్రం, చావా హనుమంతరావు తదితరులు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
హరిబాబు : 9985411086
పవన్‌కుమార్ : 9985400015

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కొత్తపేట: కారు ఢీకొట్టడంతో బైకుపై నుంచి కింద పడిపోయిన వ్యక్తికి గాయాలయ్యాయి. హయత్‌నగర్ నాగార్జున కాలనీలో ఉండే షేక్ అమ్జద్ అలీ, ఎస్.దిలీప్(22)స్నేహితులు. ఒకే చోట పనిచేస్తున్నారు. ఈనెల 22 రాత్రి 9 గంటలకు విధులు ముగించుకుని షేక్ అహ్మద్‌అలీ, దిలీప్‌లు బైక్‌పై హస్తినాపురం నుంచి వెళుతున్నారు. సంతోషిమాతకాలనీ వద్ద వెనుక నుంచి వచ్చిన కారు ఎడమవైపు ఢీ కొట్టింది. ఇద్దరూ బైకుపై నుంచి కింద పడిపోయారు. దిలీప్ కుడి చేతికి, ఎడమ కాలుకు గాయాలయ్యాయి. ఆస్పత్రిలో చేర్పించారు. బుధవారం అమ్జద్ అలీ ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలతోపాటు మీరుఎదుర్కొంటున్న సమస్యలను ఇతరత్రా సమాచారం ఆంధ్రజ్యోతికి ఇవ్వాలనుకుంటే ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి

ఎల్బీనగర్, ఆర్కేపురం	:9985411064
హయత్‌నగర్	:9440058480
అబ్దుల్లాపూర్‌మెట్, పెద్దఅంబర్‌పేట	:9030090760
కొత్తపేట	:9848632021
మన్సూరాబాద్, నాగోల్	:9490747807
వనస్థలిపురం, బీఎన్‌రెడ్డినగర్, హస్తినాపురం	:9985410133
	9391912999

సావిత్రీబాయి పూలే గొప్ప సామాజిక ఉద్యమకారిణి

● ఎంబీసీ తాడూరి శ్రీనివాస్

సావిత్రీబాయి పూలే విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్, రామ్మోహన్‌గౌడ్

మన్సూరాబాద్: కఠిన నిర్బంధాలను సైతం లెక్క చేయకుండా మహిళలకు విద్యనందించిన గొప్ప సామాజిక ఉద్యమకారణి సావిత్రీబాయి పూలే అని, ఆమె మన దేశంలో పుట్టడం గర్వకారణమని ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే విగ్రహాన్ని సహారా రోడ్డులోని చిత్రసీమ కాలనీలో ఏర్పాటు చేశారు. ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్, టీఆర్ఎస్ ఎల్బీనగర్ ఇంఛార్జి ముద్దగోని రామ్మోహన్ గౌడ్‌తో కలిసి బుధవారం సాయంత్రం విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యానికి పూర్వం మహిళలు బయటికి వెళ్లలేని రోజుల్లో.. అణగారిన కులాల మహిళలకు విద్యనందించిన సావిత్రీబాయి పూలేను దేశప్రజలందరూ స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అణగారిన కులాలైన బీసీలు సమాజాభివృద్ధికి ఎంతో సేవ చేశారని పేర్కొన్నారు. కార్పొరేట్ సంస్థల రాకతో వృత్తులు ఛిద్రమవుతున్నాయని, వాటిని ఆధునీకరించి పేద వర్గాలకు ఉపాధిని పెంచాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. సమాజాభివృద్ధికి కారణజన్ముల్లాగ పూలే, పెరియార్ రామస్వామి, అంబేద్కర్ ఎలా వచ్చారో.. ఇప్పుడు సీఎం కేసీఆర్ కూడా పేద వర్గాల అభివృద్ధికి ఎంతో తపిస్తూ ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేశారన్నారు. రూ.వెయ్యికోట్లు విడుదల చేసి కులాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని వివరించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు 580 గురుకులాలు ఏర్పాటు చేసిన ఘతన కేసీఆర్‌దేనన్నారు. బీసీ సం క్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో కార్పొరేటర్లు కొప్పుల విఠల్‌రెడ్డి, ముద్దగోని లక్ష్మీప్రసన్న, చెర్కు సంగీతప్రశాంత్ గౌడ్, పద్మానాయక్, సావిత్రీబాయి పూలే సంఘం మహిళా అధ్యక్షురాలు బెల్లం మాధవి, విగ్రహ స్థాపన నిర్వాహకులు శనిగరపు స్వామి, మేడిగ శ్రీధర్, ప్రజా సంఘాల ప్రతినిధులు ఎం.సతీష్‌గౌడ్, టి.రామానుజం, సాదం వెంకట్‌యాదవ్, ఎం.బిక్షపతి, రంజిత్, రాంనర్సింహగౌడ్, మార్కెట్ డైరెక్టర్లు టంగుటూరి నాగరాజు, కత్తుల రాంబాబు పాల్గొన్నారు.

మట్టి గణపతే... మహా గణపతి

● నగర చైర్‌పర్సన్ ధనలక్ష్మి

మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్ ధనలక్ష్మి

అబ్దుల్లాపూర్‌మెట్ : పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని ప్రతిష్ఠించాలని పెద్దఅంబర్‌పేట్ నగర పంచాయతీ చైర్‌పర్సన్ ధనలక్ష్మి అన్నారు. గణేష్ నవరాత్రులను పురస్కరించుకుని హెచ్‌ఎండీఏ సరఫరా చేసిన మట్టి గణపతి విగ్రహాలను బుధవారం కార్యాలయంలో నగర ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగర మేనేజర్ కిరణ్‌కుమార్, ఏఈ సాజిద్, ఆర్ఐ జగన్‌మోహన్, నాయకులు బాలమల్లేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్‌లో ప్రైవేటు విద్యాసంస్థల అధ్యాపకులకు శిక్షణ

● రంగారెడ్డి జిల్లా విద్యాధికారి సత్యనారాయణరెడ్డి

కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారి సత్యనారాయణరెడ్డి

వనస్థలిపురం: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు సెప్టెంబర్ మాసంలో ప్రైవేటు విద్యాసంస్థల్లో పని చేసే అధ్యాపకులకు శిక్షణ కార్యక్రమాల్ని నిర్వహించనున్నట్లు రంగారెడ్డి జిల్లా విద్యాధికారి సత్యనారాయణరెడ్డి తెలిపారు. హస్తినాపురం డివిజన్ శ్రీనగర్ కాలనీలోని చంద్రా గార్డెన్‌లో బుధ వారం రంగారెడ్డి జిల్లా ప్రైవేటు విద్యాసంస్థల కరస్పాండెంట్స్, ప్రధానోపాధ్యయులతో ఏర్పాటు చేసిన సదస్సుల్లో ప్రొఫెసర్ ఉపేందర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి బాలాజీ పవర్, సూపరిండెంట్ రజాక్, సరూర్‌నగర్ మండల విద్యాధికారి వెంకటయ్య, నోడల్ అధికారి రాంచందర్‌రెడ్డి, జిల్లా అధికారి శ్రీనివాస్‌గౌడ్‌లు హాజరై ప్రసంగించారు. జిల్లాని 500 ప్రైవేటు విద్యాసంస్థలు కరస్పాండెంట్స్, ప్రదానోపాధ్యాయులు హాజరయ్యారు. రంగారెడ్డి జిల్లాలో 1177 ప్రైవేటు విద్యాసంస్థల్ని గుర్తించినట్లు జిల్లా విద్యాధికారి సత్యనారాయణరెడ్డి తెలిపారు. పని గంటలు, నాణ్యమైన విద్య, జీవో ఎమ్మెస్ నంబర్-1 అమలు, బట్టి విధానికి స్వస్తి చెప్పి, నిరంతర మూల్యాంకణ విధాన్ని అమలు చేయాలని సూచించారు. విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని స్పష్టం చేశారు.

ప్రైవేటు విద్యాసంస్థల సమస్యల పరిష్కారానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల ఆరోగ్య సమస్యలు, వాక్సిన్ తదితర అంశాలపై జిల్లా విద్యాధికారి బాలాజీ పవర్ ప్రసంగించారు. డ్రగ్స్ తదితర అంశాలపై సూపరింటెండెంట్ రజాక్ చర్చించారు. ప్రైవేటు విద్యాసంస్థల అధ్యక్షుడు నారంరెడ్డి, కార్యదర్శి భరత్, కోశాధికారి మీనేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

'టీచర్స్ కాలనీలో మౌలిక వసతులు'

డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న

వనస్థలిపురం: బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని టీచర్స్ కాలనీ ఫేజ్-1లో మౌలిక సవసతుల్ని కల్పిస్తామని కార్పొరేటర్ ముద్ధగౌని లక్ష్మీప్రసన్న కాలనీవాసులకు హామీ ఇచ్చారు. బుధవారం కాలనీలో సాగుతున్న డ్రైనేజీ పనుల్ని ఏఈ సాయినాథ్‌తో కలిసి పరిశీలించారు. కాలనీ అధ్యక్షుడు నూకల శేఖర్‌రెడ్డిని సమస్యలు అడిగి తెలుసుకొని పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని అధికారులకు సూచించారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

- కార్పొరేటర్ పద్మానాయక్

సీసీ రోడ్డు నిర్మాణ పనుల్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ పద్మానాయక్

వనస్థలిపురం: హస్తినాపురం డివిజన్ చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని అధికారులు, కాంట్రాక్టర్లకు కార్పొరేటర్ పద్మానాయక్ సూచించారు. బుధవారం షిర్డీసాయినగర్ కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనుల్ని ఆమె పరిశీలించారు. కాలనీ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. డివిజన్ అధ్యక్షుడు రఘుమారెడ్డి, నగేష్ గౌడ్, భిక్షపతి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం గృహాలను త్వరితగతిన పూర్తి చేస్తాం: డీఈఈ

వనస్థలిపురం: హస్తినాపురం డివిజన్‌లోని నందనవనం కాలనీలో కొన్నేళ్లుగా అసంపూర్తిగా మిగిలిన జేఎన్‌ఎస్ యూఆర్‌ఎం ఇళ్లని త్వరితగతిన పూర్తి చేస్తామని హౌజింగ్ డీఈఈ సి నాయక్ తెలిపారు. బుధవారం నందనవనం కాలనీలో అసంపూర్తిగా మిగిలిన ఇళ్లను స్థానిక కార్పొరేటర్ పద్మా నాయక్‌తో కలిసి పరిశీలించారు. శనివారం నుంచి పనుల్ని వేగవంతం చేస్తామని ఆయన తెలిపారు. డివిజన్ అధ్యక్షుఢు రఘుమారెడ్డి, రెడ్డిమాల పెద్ద కృష్ణ, విష్ణుగౌడ్, సయ్యద్ పాష తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా ఉన్న జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం గృహాలను పరిశీలిస్తున్న డీఈఈ సి.నాయక్, కార్పొరేటర్ పద్మానాయక్, ఇతర అధికారులు

బైరాన్‌ఖాన్ చెరువు వద్ద గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను

పరిశీలించిన రాచకొండ జాయింట్ సీపీ

నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీపీ తరుణ్‌జోసీ

అబ్దుల్లాపూర్‌మెట్: గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపధ్యంలో నగర శివారు అబ్దుల్లాపూర్‌మెట్ మండలం ఇనాంగూడ గ్రామ పరిధిలోని బైరాన్‌ఖాన్ చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను రాచకొండ జాయింట్ సీపీ తరుణ్‌జోసీ ఎల్బీనగర్ డీసీపీ వెంకటేశ్వరరావుతో కలిసి పరిశీలించారు. గత మూడు సంవత్సరాలుగా ఇక్కడ పెద్ద ఎత్తున్న వినాయక నిమజ్జన ఏర్పాట్లను చేస్తున్న సంగతి తెలిసిందే. నగర శివారు వనస్థలిపురంతో పాటు పలు కాలనీలు, హయత్‌నగర్ కాలనీలు, శివారు గ్రామాలలో ఏర్పాటు చేసిన విగ్రహాలను ఇక్కడే నిమజ్జనం చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. నాలుగు రోజులుగా ఇక్కడ జరుగుతున్న పనులను జాయింట్ సీపీ బుధవారం సాయంత్రం పరిశీలించారు. గత ఏడాది ఎన్ని విగ్రహాలు నిమజ్జనం అయ్యాయని ఈ ఏడాది ఎన్ని విగ్రహాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని స్థానిక పోలీసులను అడిగి తెలుసుకున్నారు. నిమజ్జనకు తరలివచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం ఏసీపీ రవీందర్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ వెంకటేశ్వర్లు, హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ నరేందర్‌గౌడ్, అబ్దుల్లాపూర్‌మెట్ ఎస్‌హెచ్‌వో బాలు నాయక్‌తో పాటు ఎస్ఐలు పాల్గొన్నారు.

● పైపులైన్ పనుల పరిశీలన...

ఆర్కేపురం డివిజన్‌లోని ఈస్ట్ యాదవనగర్ మెయిన్ రోడ్‌లో 15 లక్షలతో చేపట్టిన స్ట్రామ్‌వాటర్ పైప్‌లైన్ పనులను కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. పనుల్లో నాణ్యత లోపించకుండా చేపట్టాలని ఈఈ సుధాకర్‌రావుకు సూచించారు. సకాలంలో పనులు పూర్తి జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్య క్రమంలో ఏఈ నాగబాబు, బీజేపీ ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు సంతోష్, రాములుయాదవ్ పాల్గొన్నారు. -ఎల్బీనగర్

పండుగలు శాంతియుతంగా జరుపుకునేందుకు చర్యలు : సీఐ

సైదాబాద్: బక్రీద్, గణేశ్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరిగేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని మాదన్నపేట ఇన్‌స్పెక్టర్ కేపీవీ రాజు తెలిపారు. మాదన్నపేట పోలీస్‌స్టేషన్‌లో మైత్రీ కమిటి సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరుస పండుగలు ప్రశాంత వాతవరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపించిన వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సైలు వెంకట్‌రెడ్డి, మధు, మాధవరెడ్డి, మైత్రీ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

బీజేఆర్ భవన్ ఆధునీకరణకు

అంచనాలు రూపొందించండి

- ఇంజనీర్లకు ఎమ్మెల్యే తీగల ఆదేశం

ఎల్‌బీనగర్: సరూర్‌నగర్‌లోని బాబు జగ్జీవన్ రామ్ భవన్ ఆధునీకరణకు వారం రోజుల్లో అంచనాలు రూపొందించాలని బీజేఆర్‌భవన్ చైర్మన్, ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి ఇంజనీర్లను ఆదేశించారు. బుధవారం బీజేఆర్‌భవన్‌ను పరిశీలించిన ఆయన షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారులతో సమావేశమయ్యారు. బీజేఆర్‌భవన్ సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టబోతున్నామని ఆయన చెప్పారు. భవన్‌లో పాడైన కుర్చీలు, సౌండ్ సిస్టం ఆధునీకరించనున్నామని ఆయన తెలిపారు. భవన్ వెనకవెపుఉ వంటశాల, భోజనశాల ఏర్పాటు చేయడంతో పాటు మంచినీటి సౌకర్య కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నీటిని నిల్వఉంచుకునేందు సంప్ ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. వర్షపునీరు నలిచి స్లాబ్ పాడవుతున్నదని మొదటి అంతస్తు నిర్మాణానికి అంచనాలు రూపొందించాలని ఆయన ఈఈ విరూపాక్షకు సూచించారు. కరెంట్ నిలిచిపోతే ఇబ్బంది పడకుండా ఉండేందుకు జనరేటర్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. రైతుబజార్‌లో రైతులకు ఇబ్బం దులు కలిగి రోడ్డుపైనే కూరగాయలు అమ్ము కుంటున్నారని అందు కోసం వీఎంహోంకు చెందిన కొంత స్థలాన్ని లీజు ప్రాతిపదికన తీసు కుని రైతు బజార్‌ను విస్తరించే ప్రతిపాదన ఉన్నదని ఆయన చెప్పారు.

కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యూవో శాంతి, బీజేఆర్‌భవన్ అభివృద్ధి కమిటీ సభ్యులు, దళితనేత బేర బాలకిషన్, ఖిల్లా మైసమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ మురుకుంట్ల అరవింద్, టీఆర్ఎస్ సరూర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు ఇంటూరి అంకిరెడ్డి, వార్డు కమిటీ సభ్యులు మల్లేష్‌ముదిరాజ్, సునితారెడ్డి, నర్సింహా, జాహెద్, టీఆర్ఎస్ నాయకులు లింగస్వామి, సలీం, శ్రీనివాస్, జగన్మోహన్‌రెడ్డి, పబ్బు శ్రీనివాస్, ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.

బీజేఆర్‌భవన్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

ABN ఆంధ్రజ్యోతి

ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో

నేడు చింతలకుంటలో మట్టిగణపతుల పంపిణీ

'మట్టి గణపయ్యను పూజిద్దాం... నీటి కాలుష్యం లేకుండా నిమజ్జనం చేద్దాం... మట్టి గణపతే మహాగణపతి' అనే నినాదంతో 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' చేపట్టిన ప్రచారానికి మహానగర వాసుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. అందులో భాగంగానే ఏబీఎన్-ఆంధ్రజ్యోతి మట్టి గణపతి విగ్రహాల పంపిణీకి శ్రీకారం చుట్టింది. 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' చేపట్టే ఈ కార్యక్రమానికి ఈ.విజయభాస్కర్ రెడ్డి సహకారం అందిస్తున్నారు. వినాయక చవితికి ఒకరోజు ముందు మట్టిగణపతులను భక్తులకు అందజేయాలని 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' సంకల్పించింది. అందులో భాగంగానే 24(గురువారం) సాయంత్రం 5 గంటలకు చింతలకుంట చౌరస్తాలోని ఎంఆర్‌ఎఫ్ షోరూం సమీపంలో మట్టి విగ్రహాలను భక్తులకు పంపిణీ చేయడం జరుగుతుంది.

\- ఎల్‌బీనగర్

కోర్టు పార్కింగ్ స్థలంలో

గంజాయి సేవిస్తున్న ముగ్గురి అరెస్టు

కొత్తపేట: రంగారెడ్డి జిల్లా కోర్టు వాహనాల పార్కింగ్ స్థలంలో గంజాయి సేవిస్తున్న ముగ్గురిని ఎల్‌బీనగర్ పోలీసులు అరెస్టు చేసి, 20 గ్రాముల గంజాయి సాచెట్‌ను స్వాధీనం చేసుకున్నారు. డీఐ ప్రవీందర్‌రావు కథనం ప్రకారం కూకట్‌పల్లి ప్రాంతంలోని గురుగోవింద్‌సింగ్ కాలనీలో ఉండే హర్జిత్‌సింగ్(23), బురాని గుర్బాసింగ్(33), బురాని గోపాల్‌సింగ్(21) వెల్డింగ్ పనులు చేస్తుంటారు. మంగళవారం ఓ కేసు విషయమై ఎల్‌బీనగర్‌లో గల రంగారెడ్డి జిల్లా కోర్టుకు వచ్చారు. కోర్టు వద్ద బయట వాహనాల పార్కింగ్ స్థలంలో సాయంత్రం 4 గంటలకు గంజాయిని సిగరెట్లలో నింపుకుని తాగుతున్నారు. విషయం తెలిసిన ఎల్‌బీనగర్ పోలీసులు ఆ స్థలానికి చేరుకుని ముగ్గురిని అరెస్టు చేసి, గంజాయి సాచెట్‌ను స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించారు.

పారా లీగల్ వలంటీర్లు చట్టాలపై అవగాహన కల్పించాలి

రంగారెడ్డి జిల్లా కోర్టులు: రంగారెడ్డి జిల్లా కోర్టు ఆవరణలో బుధవారం పారా లీగల్ వలంటీర్లు, జువైనల్ బోర్డు సభ్యులతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి షేక్ మదార్ సాహెబ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామస్థాయిలో అందరికీ చట్టాలపై అవగాహన కల్పించేందుకు పారా లీగల్ వలంటీర్లు కృషి చేయాలని సూచించారు. కుటుంబ తగదాలు, చిన్న చిన్న కేసులు లోక్ అదాలత్‌లలో పరిష్కారమయ్యేవిధంగా పాటుపడాలని తెలిపారు. న్యాయవాదులను పెట్టుకోలేని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సీనియర్ సిటిజన్లు, మహిళలకు న్యాయసేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు నలబోలు సత్యనారాయణరెడ్డి, శర్మ, హైమవతి, ఝాన్సీ, జయశ్రీతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

వలంటీర్లకు సూచనలిస్తున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి షెక్ మదార్ సాహెబ్

లోకల్ గైడ్

localguide

సరూర్‌నగర్ రైతుబజార్‌లో

కూరగాయల ధరలు

టమాట (లోకల్) 43-00, టమాట (618) 43-00, వంకాయ 25-00, బెండకాయ 25-00, పచ్చిమిర్చి 23-00, కాకరకాయ 18-00, బీరకాయ 18-00, క్యాలీఫ్లవర్ 13-00, క్యాబేజీ 16-00, క్యారెట్ 38-00, దొండకాయ 26-00, ఆలుగడ్డ 14-00, ఉల్లిగడ్డ 28-00, గోకరకాయ 21-00, దోసకాయ 15-00, సొరకాయ(1) 13-00, పొట్లకాయ(1)18-00, అరటికాయ(1) 10-00, చిక్కుడుకాయ 48-00, చామగడ్డ 25-00, ములగకాడ 33(కేజీ), కందగడ్డ 19-00, బీట్‌రూట్ 21-00, కీర 18-00, ఫ్రెంచ్ బీన్స్ 38-00, క్యాప్సికమ్ 28-00.

టీడీపీ విజన్-2020యే మిషన్ భగీరథ

- రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగారెడ్డి

వనస్థలిపురం: టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు విజన్-2020 కార్యక్రమంలో భాగంగా నగరానికి మెరుగైన వసతుల్ని కల్పించి తాగునీటిని అందించేందుకు చంద్రబాబు చేపట్టిన కార్యక్రమమే ఇప్పుడు టీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగిస్తున్న మిషన్ భగీరథ అని రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి గుర్తుచేశారు. చంద్రబాబు కృషితో నిధులు విడుదలైనట్లు తెలిపారు. బీఎన్‌రెడ్డినగర్‌లో సీనియన్ నాయకుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొప్పులు నర్సింహారెడ్డితో కలిసి హాజరై ప్రసంగించారు. నగరానికి తాగు నీటిని అందించేందుక చంద్రబాబు నాయుడు రూ.1700 వందల కోట్ల రుణం కోసం హడ్‌హక్‌ను ఆశ్రయించినట్లు స్పష్టం చేశారు. టీఆర్ఎస్ ప్రజల్ని మభ్యపెట్టి మిషన్ భగీరథగా పేరు మార్చి నగరానికి తాగు నీటిని అందిస్తున్నట్లు ప్రగల్భాలుపలుతున్నా రని ఎద్దేవ చేశారు. హడ్‌హక్ నుంచి నిధుల విడుదలకు సంబంధించిన పత్రాలను విడుదల చేశారు. నల్లా కనెక్షన్ కోసం ఆశ్రయిస్తే పేద, మధ్యతరగతి వారికి నుంచి రూ.20 వేల రూపాయల్ని వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రూ. 1కి నల్లా కనెక్షన్ల కింద ఇప్పటికీ ఎల్‌బీనగర్‌లో రెండు వేల నల్లా కనెక్షన్లను ఇవ్వలేక పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బం గారు తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చారని విమర్శించారు. ఇళ్లు లేని వెంచర్లకు తాగునీటి పైపులైన్లు వేసి కార్పొరేటర్లు డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఎల్‌బీనగర్ లో అందర్కీ రూ.1కి నల్లా కనెక్షన్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజలను భాగస్వాములను చేసి ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. సీనియర్ నాయకుడు తడకమళ్ల విజయ్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు రవిశంకర్, గాంధీ, శం కయ్య, కృష్ణంరాజు, తెలుగు యువత నాయకులు నరేష్ యాదవ్, కరుణ్ దీప్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న సామ రంగారెడ్డి, చిత్రంలో నర్సింహారెడ్డి, అరవింద్‌రెడ్డి తదితరులు

పంచమ వర్ధంతి
మీ మరణం మాకు తీరని లోటు.. సదా మీ జ్ఞాపకాలను స్మరించుకుంటూ.. దివి నుండి మీ దీవెనలు మా పై ఎల్లపుడూ ఉండాలని కోరుకుంటూ.. అశ్రునయనాలతో...
భార్య : గజ్జి శారదాంబ యాదవ్
కుమార్తె : గజ్జి నిమిష యాదవ్
అన్న-వదిన
గజ్జి వెంకటయ్య యాదవ్-వెంకటమ్మ
తమ్ముళ్ళు-మరదళ్ళు
గజ్జి లక్ష్మయ్య యాదవ్-లక్ష్మమ్మ
కీ॥శే॥ గజ్జి యాదయ్య యాదవ్-యాదమ్మ
కుమారులు - కోడళ్ళు
గజ్జి శ్రీశైలం యాదవ్-గాయత్రి
గజ్జి సుధాకర్ యాదవ్ -కవిత
గజ్జి భాస్కర్ యాదవ్ -వైష్ణవి
గజ్జి రాజు యాదవ్ - అనూష
మనుమలు : గజ్జి వినీత్ యాదవ్, గజ్జి రోహిత్ యాదవ్ (పెద్ద), గజ్జి రోహిత్ యాదవ్, గజ్జి హితేశ్వర్ యాదవ్, గజ్జి సాయి అభినవ్ యాదవ్
మనుమరాండ్రు : గజ్జి సౌమ్య యాదవ్, గజ్జి అక్షిత యాదవ్, గజ్జి దియాశ్రీ యాదవ్, గజ్జి హిమబిందు యాదవ్
కీ॥శే॥ గజ్జి కొమరయ్య యాదవ్
మరణం : 24-08-12, హయత్‌నగర్
భార్య : కీ॥శే॥ గజ్జి జగదాంబ యాదవ్
కుమారుడు : కీ॥శే॥ గజ్జి మహేందర్ యాదవ్
తల్లిదండ్రులు: కీ॥శే॥ గజ్జి స్వామి యాదవ్, కీ॥శే॥ గజ్జి నర్సమ్మ యాదవ్ గార్ల కుటుంబ సభ్యులు , హయత్‌నగర్.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
జగన్ : 9985435777

మతిస్థిమితం లేని వృద్ధుడి అదృశ్యం

బాల్‌రాజ్(ఫైల్)

కొత్తపేట: మతిస్థిమితం లేని వృద్ధుడు ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటికి వెళ్లి తిరిగి రాలేదు. రింగ్‌రోడ్డు సమీపంలోని గుంటిజంగయ్యనగర్ కాలనీలో ఉండే పంగ బాల్‌రాజ్(74)కు మతిస్థిమితం లేదు. బుధవారం ఉదయం 8.30 గంటలకు ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అతడి కుమారుడు రవికుమార్ ఫిర్యాదు మేరకు ఎల్‌బీనగర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చట్ట సభలను మోదీ అవమానపరుస్తున్నారు

● సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు రాములు

సమావేశంలో మాట్లాడుతున్న చుక్కా రాములు

హయత్‌నగర్: ఆర్డినెన్స్‌తో చట్ట సవరణలు చేసి, చట్ట సభలను ప్రధాని నరేంద్ర మోదీ అవమానపరుస్తున్నారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు చుక్కా రాములు విమర్శించారు. బుధవారం అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని తుర్కయంజాల్‌లోని సామ శ్రీనివాస్‌రెడ్డి గార్డెన్‌లో సీపీఎం రంగారెడ్డి జిల్లా శాఖ కార్యదర్శుల సమావేశం జిల్లా కోర్ కమిటీ సభ్యుడు పి.యాదయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశానికి హాజరైన రాములు మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 3 సంవత్సరాలు అయినా ధరలు తగ్గలేదని అన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న కేంద్ర ప్రభుత్వం హామీ హామీగానే మిలిగి పోయిందన్నారు.

దేశవ్యాప్తంగా కార్మికులకు కనీస వేతనాలు అందడం లేదన్నారు. చట్ట సభలను కాదని ఆర్డినెన్స్ ద్వారా కార్మికులకు వ్యతిరేకంగా చట్టాలు సవరించారని విమర్శించారు. ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసి ప్రైవేటు రంగాన్ని కేంద్ర ప్రభుత్వం పోత్సహిస్తోందని ఆరోపించారు. గోరక్షణ పేరుతో దళితులు, మైనారిటీలపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తెలిపారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందన్నారు. ధర్నాలు చేయకుండా ధర్నాచౌక్‌ను ఎత్తివేశారని ఇది కేసీఆర్ నిరంకుశ వైఖరికి నిదర్శనం అన్నారు. రంగారెడ్డి జిల్లా సీపీఎం కార్యదర్శి భూపాల్ మాట్లాడుతూ కార్మికులకు సంబంధించిన 54 రంగాలలో జీవోలను తెలంగాణ ప్రభుత్వం సవరించలేదని అన్నారు. జిల్లా అధికార పార్టీ నాయకుల భూ కుంభకోణాలు పెరిగిపోతున్నాయన్నారు. మియాపూర్, అబ్దుల్లాపూర్‌మెట్, ఇబ్రహీంపట్నం, శంషాబాద్ మండలాలలో వేలాధి ఎకరాలు కబ్జాల పాలైనాయన్నారు. సెప్టెంబర్ 10న కందుకూర్‌లో భూసదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అబ్దుల్లాపూర్‌మెలో మండల సీపీఎం కార్యదర్శి ఈ.నర్సింహ, తుర్కయంజాల్ జోన్ పార్టీ బాధ్యుడు కిషన్, అరుణ్‌కుమార్, శ్యాముల్, మధుసూదన్‌రెడ్డి, రాంచందర్, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

అవంతిలో ఘనంగా ఓరియంటేషన్ డే

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ప్రొఫెసర్ సంతోష్‌కుమారి

అబ్దుల్లాపూర్‌మెట్: అబ్దుల్లాపూర్‌మెట్ మండలం గుంతపల్లి గ్రామంలోని అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఓరియంటేషన్ డే కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ ఏ.సంతోష్‌కుమారి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేనేజ్‌మెంట్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉందని పేర్కొన్నారు. క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాకు చేరుకోవాలని సూచించారు. కష్టపడి చదివిన వారు తాము అనుకున్న లక్ష్యాన్ని చేధిస్తారని అన్నారు. ఉన్నత స్థాయి ఉద్యోగాలలో స్థిరపడి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో అవంతి విద్యాసంస్థల ప్రధాన కార్య దర్శి డాక్టర్ ఎం.ప్రియాంక, డైరెక్టర్ డాక్టర్ జయప్రద, ప్రిన్సిపల్ డాక్టర్ మహమ్మద్ యూసఫ్‌అలీ, డాక్టర్ విజయ్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

రామరాజ్యాన్ని తలపిస్తున్న కేసీఆర్ పాలన

● టీఆర్ఎస్ నేత గజ్జెల మధుసూదన్‌రెడ్డి

కేసీఆర్ చిత్రపటానికి జలాభిషేకం చేస్తున్న మధుసూదన్‌రెడ్డి

చంపాపేట: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలన రామరాజ్యాన్ని తలపిస్తోందని టీఆర్ఎస్ నాయకుడు గజ్జెల మధు సూదన్‌రెడ్డి అన్నారు. చంపాపేట డివిజన్ బైరామల్‌గూడలోని పార్టీ కార్యాలయంలో బుధవారం రెడ్ల సంక్షేమం కోసం చేస్తున్న కృషికి గాను సీఎం చిత్రపటానికి గోదావరి జలాలతో జలాభిషేకం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ఈబీసీ సంక్షేమ సంగం రాష్ట్ర అద్యక్షుడు శేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు జిల్లెల జంగారెడ్డి, నాయకులు సతీష్, టిల్లు, మహేందర్‌రెడ్డి, సాయి, సురేష్, ఆనంద్, రాఘవ పాల్గొన్నారు.

'దోభీఘాట్ ఆధునీకరణకు కృషి'

దోభీఘాట్‌లో వాషింగ్ మిషన్‌ను పరిశీలిస్తున్న శ్రీనివాస్

మన్సూరాబాద్: నాగోలులోని దోభీఘాట్‌ను ఆధునీకరించేందుకు కృషి చేస్తానని ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. బాబా రజక సంఘం ఆధ్వర్యంలో నాగోలు చెరువు వద్ద కొనసాగుతున్న దోభీఘాట్‌ను కార్పొరేటర్ చెర్కు సంగీతప్రశాంత్‌గౌడ్, డిప్యూటీ కమిషనర్ ముకుంద్‌రెడ్డి, టీఆర్ఎస్ ఎల్‌బీనగర్ ఇన్‌చార్జి ముద్దగోని రామ్మోహన్‌గౌడ్‌లతో కలిసి బుధవారం తాడూరి శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా దోభీఘాట్‌లో లాండ్రీ మిషన్లు, డ్రయర్లు, వాషింగ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా రజకులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన తెలుసుకున్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ రజకుల అభివృద్ధికి ప్రభుత్వం వాషింగ్ మిషన్లు, ఇతర ఆధునిక పరికరాలను సమకూర్చుతోందన్నారు. కార్యక్రమంలో రజక సంఘం ప్రతినిధులు కృష్ణ, రమేశ్, సహదేవ్, భరత్‌కుమార్, శ్రీనివాస్, మధు, సంజయ్‌కుమార్, నాయకులు కట్ట ఈశ్వరయ్య, గోల్కొండ మైసయ్య, శ్రీనివాస్‌రెడ్డి, సతీష్‌యాదవ్, జగన్‌రెడ్డి, రాంబాబు పాల్గొన్నారు.

కార్పొరేట్ భవన్ కార్మికుల తొలగింపు అన్యాయం

● బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి

కార్మికులకు సంఘీభావం తెలుపుతున్న బీజేపీ నాయకులు

హయత్‌నగర్: కార్పొరేట్ భవన్ నుంచి అక్రమంగా తొలగించిన కాంట్రాక్టు కార్మికులను వెంటనే పనుల్లోకి తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. 23 రోజులుగా తట్టిఅన్నారంలోని మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ ఎఫైర్స్ భవనం ముందు కాంట్రాక్టు కార్మికులు చేస్తున్న నిరసన కార్యక్రమానికి ఆయన బీజేపీ నాయకులతో కలిసి సంఘీ భావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ భవనం పునాదులు వేసినప్పటి నుంచి కార్మికులు ఇక్కడే పనిచేస్తున్నారని తెలిపారు. కాంట్రాక్టు మీద పని చేస్తున్న కార్మికులను ఎలాంటి నోటీసు ఇవ్వకుండా తొలగించడం సరికాదని అన్నారు. కార్మికులందరినీ విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఎంఎస్ తెలంగాణ సంఘటన కార్యదర్శి రాధాకృష్ణ మాట్లాడుతూ పెండింగులో ఉన్న 25 లక్షల వేతనాలను విడుదల చేయాలని కోరారు. కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళతామని అన్నారు. కార్యక్రమంలో ఎల్బీనగర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ఆకుల రమేష్‌గౌడ్, బీఎంఎస్ సౌత్ జోన్ కార్యదర్శి సామ బాల్‌రెడ్డి, బీజేపీ ఎల్‌బీనగర్ అసెంబ్లీ కన్వీనర్ వంగ మధుసూదన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి లచ్చిరెడ్డి, ఎం.రాజుగౌడ్, మద్ది శ్రీధర్‌రెడ్డి, శంకర్, సుధాకర్‌రావు, శ్రీధర్, వెంకటేశం, కార్మికులు పాల్గొన్నారు.

హ్యూమన్‌రైట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా రామకృష్ణ

రామకృష్ణకు నియామక పత్రం అందజేస్తున్న ఆనంద్

మన్సూరాబాద్: సిటిజన్ ఫస్ట్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా చెర్కు రామకృష్ణగౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు కలిశెనేటి ఆనంద్ ఉత్వర్వులను రామకృష్ణకు అందజేశారు. రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రైవేటు విద్యాసంస్థలు నిబంధనలు పాటించకపోవటం, అధిక ఫీజల వసూలు నియంత్రించే విషయాలపై పని చేస్తానన్నారు. విద్యాహక్కు చట్టం అమలు చేసేలా పని చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు సుమన్, నాయకులు సుధాకర్‌గౌడ్, డాక్టర్ వసంతరాయులు పాల్గొన్నారు.

మల్లికార్జుననగర్‌లో ఇళ్లలోకి చేరిన డ్రైనేజీ నీరు

మన్సూరాబాద్: నాగోలు డివిజన్ మల్లికార్జుననగర్‌లోని కొన్ని ఇళ్లలోకి డ్రైనేజీ నీరు చేరుతూ తీవ్ర సమస్యగా మారింది. గత కొన్ని రోజులుగా మురుగునీరంతా ఇళ్లలోకి చేరుతున్నా పట్టించుకోవటం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అస్తవ్యస్తంగా వేసిన డ్రైనేజీ పైపుల కారణంగానే తమకు ఈ సమస్య వచ్చిందని స్థానికులు పేర్కొంటున్నారు. దిగువ నుంచి ఎగువ భాగం వైపు డ్రైనేజీ లైన్ నిర్మించారని, ఫలితంగా నీరంతా వెనక్కి వస్తూ ఇళ్లలోకి చేరుతోందన్నారు. అంతేకాకుండా డ్రైనేజీ పైపులైన్ పగిలిపోవటంతో.. అందులో మట్టిచేరి మురుగు నీరు వెనక్కు వస్తోందని పేర్కొన్నారు. సమస్య పరిష్కరించమని ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని పేర్కొంటున్నారు.

వికలాంగుల సహకార సంస్థ చైర్మన్, ఎండీ ఆకస్మిక తనిఖీలు

● సిబ్బంది పనితీరుపై ఆరా

టీసీపీసీ సెంటర్ పనితీరును అడిగి తెలుసుకుంటున్న వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ వాసుదేవారెడ్డి

చాదర్‌ఘాట్: తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ, వికలాంగుల సహకార సంస్థ పరిధిలో ఉన్న పలు విభాగాల కార్యాలయాల్లో బుధవారం సాయంత్రం సంస్థ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, ఎండీ శైలజ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. సంస్థ పరిధిలో ఉన్న ట్రైనింగ్ కమ్ ప్రొడక్షన్ సెంటర్ (టీసీపీసీ)ను, బ్రెయిలీ ప్రెస్, నిర్మాణంలో ఉన్న లూయీస్ బ్రెయిలీ పార్కులో ఆకస్మిక తనిఖీలు జరిపారు. టీసీపీసీలో వికలాంగులకు అవసరమయ్యే ట్రైసైకిల్స్, చంక కర్రల తయారీలో కొంత జాప్యం జరుగుతున్నట్లు గుర్తించారు. సిబ్బంది విధులకు సక్రమంగా హాజరై వచ్చిన ఆర్డర్ ప్రకారంగా సకాలంలో వాటి తయారీపై దృష్టి సారించాలని చైర్మన్ వాసుదేవరెడ్డి సూచించారు. అదే విధంగా బ్రెయిలీ ప్రెస్‌లో అంధులకు అవసరమైన బుక్స్ ప్రింటింగ్ చేసే తీరును ఎండీ శైలజ చైర్మన్ వాసుదేవరెడ్డికి వివరించారు.

ఉద్యోగులందరూ సక్రమంగా విధులు నిర్వహించాలని చైర్మన్ వాసుదేవరెడ్డి విజ్ఞప్తి చేశారు. అప్పుడే సంస్థ అభివృద్ధి చెందుతుందని, తద్వారా ఉద్యోగులు ఆర్థికంగా ఎదగగలుగుతారన్నారు.

న్యూసెన్స్ చేస్తున్న ముగ్గురికి జైలుశిక్ష

సంతోష్‌నగర్: ప్రజలకు ఇబ్బందులు కలుగజేస్తున్న ముగ్గురు వ్యక్తులపై సంతోష్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి వారిని మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా నిందితులకు 6రోజుల జైలుశిక్ష విధించారు. రక్షాపురంకు చెందిన ప్రసాద్(24), రాజు(24), రియాసత్‌నగర్‌కు చెందిన ఇబ్రహింపాషా (26) కాలనీల్లో ప్రజలకు ఇబ్బందులు కలుగజేస్తున్న వీరిని సంతోష్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి వీరిని 7వ మెట్రో పాలిటన్ మెజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టగా 6 రోజుల రిమాండ్ విధించారు.

● సీసీ రోడ్డు పనుల పరిశీలన...

చంద్రపురి కాలనీలో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు విఠల్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. పనులు వేగంగా పూర్తి చేయాలని నిర్మాణదారులకు ఆయన సూచించారు. -మన్సూరాబాద్

హలో.. ఆంధ్రజ్యోతి
Hello Andhra Jyothi
మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ కింది నెంబర్లలో సంప్రదించండి.
రాజేంద్రనగర్, షేక్‌పేట్ డివిజన్- 9985411067,
మెహిదీపట్నం, లంగర్‌హౌజ్, టోలిచౌకి, నానల్‌నగర్, మురాద్‌నగర్- 9848310521, 9989889979,
కార్వాన్, గుడి మల్కాపూర్, విజయనగర్ కాలనీ, ఆహ్మద్‌నగర్, ఆసిఫ్‌నగర్ - 9985404743,
88011 41414

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

మెహిదీపట్నం: విద్యుత్ మరమ్మతుల కారణంగా 11 కేవీ అంబ ఆస్పత్రి ఫీడర్, 11 కేవీ జీవన్ కల్యాన్‌నగర్ ఫీడర్ పరిధిల్లో గురువారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కరెంటు ఉండదని సీబీడీ అధికారులు తెలిపారు.

11 కేవీ అంబ ఆస్పత్రి ఫీడర్ పరిధిలో...

గోకుల్‌నగర్, కైలాస్‌నగర్, సాన్‌నగర్, ఫిరోజ్‌గాంధీనగర్ నాలా, ఇందిర నగర్, మోజమ్‌పురా, గ్లోరీ థియేటర్, ఆసమ్‌నగర్, విజయ్‌బాగ్ అపార్ట్‌మెంట్, అంబ ఆస్పత్రి, ఎ.వి.కాలేజ్ వెనుక భాగం, మల్లేపల్లి.

11 కేవీ జీవన్ కల్యాణ్‌నగర్ ఫీడర్ పరిధిలో...

మురాద్‌నగర్, చోటా మసీద్, సయ్యద్ అలీగూడ, ఆలపాటి నగర్, కల్విన్‌హోటల్ ప్రాంతాల్లో కరెంటు ఉండదని సీబీడీ అధికారులు తెలిపారు.

కార్వాన్ పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ

కార్వాన్ దర్బార్ మైసమ్మ చౌరస్తాల్లో మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న పద్మశాలి యువజన సంఘం

కార్వాన్: కార్వాన్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బుధవారం దర్బార్ మైసమ్మ చౌరస్తాలో మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంఘసేవకులు, పద్మశాలి సంఘం సభ్యులు కడిగె పాండయ్య, చెన్నా జయదేవ్, చెన్నా నరేందర్‌దేవ్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతీ ఒక్కరు మట్టి విగ్రహాలను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ప్రతి సంవత్సరం పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పలువురికి మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం సభ్యులు దొర్నాల ప్రసాద్, జితేందర్, రాపోలు హరీష్, శ్రీరామ్, నానీ, అంబటి సంతోష్, నామని సంతోష్, వనం హరి, దొర్నాల సంపత్, శ్రీనివాస్, ముదిగొండ యాదిగిరి, సిద్ధుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల ప్రారంభం

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ప్రకాష్

కార్వాన్: గుడిమల్కాపూర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో బుధవారం కార్పొరేటర్ బంగారి ప్రకాష్ పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. డివిజన్‌లోని వాంబే కాలనీలో సీసీరోడ్డు మరమ్మతు పనులు, విశ్వేశ్వర్‌నగర్ పైపులైన్ పనులను ఆయన ప్రారంభి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో ఎక్కడ సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పర్యటిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యులు శివరాత్రి రాములు, జూపల్లి సుధాకర్, ఆనంద్‌యాదవ్, మూర్తి, లక్ష్మీనారాయణ, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌ను స్థానికులు ఘనంగా సన్మానించారు.

నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

పశ్చిమ మండలం డీసీపీ వెంకటేశ్వరరావు

ఆసిఫ్‌నగర్ మజీద్ కమిటీ, గణేష్ మండప నిర్వాహకుల సమావేశంలో మాట్లాడుతున్న పశ్చిమ మండలం డీసీపీ వెంకటేశ్వరరావు

కార్వాన్: బక్రీద్, వినాయక నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని పశ్చిమ మండలం డీసీపీ వెంకటేశ్వరరావు సూచించారు. బుధవారం సాయంత్రం ఆసిఫ్‌నగర్ డివిజన్ ఆధ్వర్యంలో గుడిమల్కాపూర్ కింగ్ ప్యాలెస్ ఫంక్షన్‌హాల్లో, మైత్రీ కమిటీ, మజీద్ కమిటీ, వినాయక మండపాల నిర్వాహకులతో, పలు ప్రభుత్వ శాఖల అధికారులతో పోలీసులు కో-ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పశ్చిమ మండలం డీసీపీ వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ ప్రజల జీవన ప్రమాణాలు బాగుపడాలంటే హైదరాబాద్ నగరానికి పెట్టుబడులురావాలి. హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుంది. హైదరాబాద్ నగరాన్ని గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. హైదరాబాద్ నగరంలో మతకల్లోలాలు జరగకుండా హిందూ, ముస్లిం సోదరులంతా ఐకమత్యంగా, కలసికట్టుగా ఉండాలని ఆయన తెలిపారు. వినాయక చవితి, బక్రీద్ పండగలు ఒకేసారి వస్తున్నందున ఇరువర్గాల వారు శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలన్నారు. బక్రీద్ పండగ సందర్భంగా వ్యర్థ పదార్థాలను ఎక్కడ పడితే అక్కడ రోడ్లపై వేయకూడదని, జీహెచ్‌ఎంసీ అధికారులు అందించినటువంటి పాలీన్ కవర్లలో వేసి చెత్తకుండీల్లోనే వేయాలని ఆయన సూచించారు. ఎక్కడ పడితే అక్కడ వ్యర్థపదార్థాలు వేయడం వల్ల ఇతరులకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని ఆయన తెలియజేశారు. మజీద్ కమిటీ సభ్యులందరూ మసీద్‌లలో ఈ సూచనలు అందరికి సూచించాలని ఆయన తెలిపారు. వినాయకమండపాల నిర్వాహకులు, ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని ఆయన సూచించారు. అనుమతి తీసుకున్నటువంటి ప్రతీ మండపానికి కోడ్‌ను కేటాయిస్తామని ఆయన తెలిపారు. ఈ కోడ్ ద్వారా నిమజ్జనానికి వెళ్లేటప్పుడు ఇబ్బందులు తలెత్తకుండా జీవో ట్యాకింగ్ ద్వారా ఎప్పుడూ పర్యవేక్షిస్తుంటామని ఆయన తెలియజేశారు. నిమజ్జనం సందర్భంగా సమస్యలు ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే అక్కడ ఉన్న పోలీసులకు తెలియజేయాలని ఆయన తెలిపారు.

నిమజ్జన ప్రాంతాల్లో రోడ్లపై సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సీసీ కెమెరాలను ఎప్పటికప్పుడు పోలీసులు గమనిస్తుంటారని ఆయన అన్నారు. అంతే కాకుండా మండపాల నిర్వాహకులు కూడా మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. మండపాల వద్ద తప్పనిసరిగా రాత్రి వేళల్లో మండపాల నిర్వాహకులు ఉండాలని ఆయన తెలియజేశారు. బక్రీద్, వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని ఒకరి మతాలను మరొక మతస్తులు గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. హైదరాబాద్ నగరంలో విభిన్న మతాల వారు నివసిస్తుంటారని ఆయన గుర్తు చేశారు. మనమంతా మనుషులమే నన్న భావ న ప్రతీ ఒక్కరిలో ఉండాలన్నారు.

హైదరాబాద్ నగరాన్ని సుందరనగరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందని ఈ ఆశయ సాధనలో ప్రతీ ఒక్కరు పాలుపంచుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఆసిఫ్‌నగర్ ఏసీపీ గౌస్ మొయినుద్దీన్, గోషామహల్ ఏసీపీ రామ్‌భూపాల్‌రావ్, జీహెచ్‌ఎంసీ సర్కిల్ 7ఏ, 7బీ డీఎంసీలు సురేష్, ప్రదీప్‌కుమార్, ఎమ్‌హెచ్‌వో ఖాసీం, పలువురు ఇన్‌స్పెక్టర్లు, అడిషనల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లు, మైత్రీ కమిటీ, పీస్ కమిటీ, మజీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మండపాలకు తరలుతున్న గణనాథులు



లంగర్‌హౌజ్‌లో మండపానికి తరలిస్తున్న వినాయకుడు

మెహిదీపట్నం: గణేష్ ఉత్సవాలు సమయం దగ్గర పడుతుండడంతో ఆయా మండపాలకు నిర్వాహకులు గణనాథులను తరలిస్తున్నారు. రోడ్లన్నీ గుంతలమయం కావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ధూల్‌పేట్ నుంచి నగరంలోని వివిధ ప్రాంతాలకు మెహిదీపట్నం, గుడిమల్కాపూర్, లంగర్‌హౌజ్ మీదుగా తరలిస్తున్నారు. ఈ నెల 25వ తేదీన వినాయకచవితి ఉండడంతో ఇప్పటికే ఆయా నిర్వాహకులు తమ తమ మండపాల వద్ద అన్ని ఏర్పాట్లు చేపట్టారు. డీసీఎంలు, లారీల్లో, ఆటోల్లో, భారీ వాహనాల్లో గణనాథులను తీసుకెళుతున్నారు. వినాయక చవితి రోజున పూజలు నిర్వహించేందుకు గాను అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. మండపం అలంకరణలను జరిపేందుకు అవసరమైన పనులు చేపట్టారు. పోలీసులు ముందుజాగ్రత్తగా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులచే సమావేశాలు ఏర్పాటు చేశారు.

కనకదుర్గ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్న గోల్కొండ ఆలయ చైర్మన్ శేఖర్‌యాదవ్

విజయవాడకు బల్దేరుతున్న గోల్కొండ ట్రస్టుబోర్డు చైర్మన్ బాతుక శేఖర్‌యాదవ్

మెహిదీపట్నం: విజయవాడ కనకదుర్గ అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించేందుకు బుధవారం గోల్కొండ జగదాంబిక మహంకాళి అమ్మవారి ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ బాతుక శేఖర్‌యాదవ్ బల్దేరి వెళ్లారు. జరిగిన ఆషాఢమాసం బోనాల ఉత్సవాల సందర్భంగా పలు అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. అందులో భాగంగానే విజయవాడ జగదాంబిక అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తానని మొక్కిన మొక్కులు చెల్లించుకొనేందుకు చైర్మన్ శేఖర్‌యాదవ్ బల్దేరి వెళ్లారు. కార్వాన్ నియోజకవర్గం టీఆర్ఎస్ హడ్‌హక్ కమిటీ సభ్యులు చంద్రశేఖర్‌రెడ్డి, చిరు, గరిసె లక్ష్మణరావులు వారి వెంట బల్దేరి వెళ్లారు.

మూసీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు చైర్మన్

ప్రేమ్‌సింగ్ రాథోడ్‌కు అభినందనలు

ప్రేమ్‌సింగ్ రాథోడ్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలుపుతున్న గుడిమల్కాపూర్ కార్పొరేటర్ ప్రకాష్ తదితరులు

కార్వాన్: మూసీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు చైర్మన్‌గా బుధవారం లక్డికాపూల్‌లోని మెట్రోభవన్‌లో ప్రేమ్‌సింగ్ రాథోడ్ చైర్మన్ ప్రమాణ స్వీకారం చేశారు. గుడిమల్కాపూర్ కార్పొరేటర్ ప్రకాష్ ఆయనకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రకాష్ మాట్లాడుతూ మూసీ అభివృద్ధికి ప్రేమ్‌సింగ్ రాథోడ్ ఎనలేని కృషి చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ సీనియర్ నాయకులు తూముకుంట అరుణ్‌కుమార్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ సర్కిల్‌లో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు టి.రఘు ముదిరాజ్ కోరారు. సర్కిల్ పరిధిలోని అన్ని డివిజన్లలో దోమలు విపరీతంగా వృద్ధి చెంది వాటి కాటుకు ప్రజలు, చిన్నారులు అనారోగ్యాల పాలవుతున్నారని వాపోయారు. ఇంత జరుగుతున్నా సర్కిల్ ఎంటమాలజీ విభాగం కానీ, పారిశుధ్య విభాగం అధికారులు కానీ పట్టించుకోవడంలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరారు.

మెహిదీపట్నం రైతు బజారులో కూరగాయల వివరాలు

టమాటా 43, వంకాయ 25, బెండకాయ 25, పచ్చిమిర్చి 23, కాకరకాయ 18, బీరకాయ 18, ఫ్రెంచ్‌బీన్స్ 33, క్యారెట్ 41, క్యాబేజీ 15, క్యాలీఫ్లవర్ 17, దొండకాయ 18, బీట్‌రూట్ 18, గోరు చిక్కుడు 43, బంగాళాదుంప 14, క్యాప్సికమ్ 15, ఉల్లిగడ్డ 26, కీర 11, సొరకాయ 15, పొట్ల కాయ 13, ముల్లంగి -1 8, నిమ్మకాయ (డజన్) 15-20, మునక్కాయ 5

పారిశుధ్య కార్మికులకు సక్రమంగానే జీతాలు

లిఖిత పూర్వకముగా పారిశుధ్య కార్మికుల లేఖ

విచారించిన ఏఎమ్‌హెచ్‌వో ఎజాజ్ ఖాసీం

లంగర్‌హౌజ్: గ్రేటర్ హైదరాబాద్ నగర పాలక సంస్థలో ప్రధాన విభాగాలుగా శానిటేషన్ అండ్ హెల్త్‌లో పనిచేస్తున్న కార్మికుల పనితీరును తెలుసుకొనేందుకు యూనిట్‌ల వారీగా సూపర్‌వైజర్లు పనిచేస్తారు. పారిశుధ్య విభాగంలో ఒక యూనిట్‌కు ఏడు మంది చొప్పున మహిళలు స్వీపింగ్ పనులు నిర్వహిస్తుంటారు. అయితే జీహెచ్‌ఎంసీ సెంట్రల్‌జోన్ సర్కిల్ 7ఏ, 7బీ పరిధిలో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న వారు కార్వాన్ నియోజకవర్గంలోని పలు డివిజన్‌లలో యూనిట్ వారీగా పనులు చేస్తున్నారు. అయితే వీరిపై అజమాయిసీ చేసే సూపర్‌వైజర్లు కార్మికులు నుంచి డబ్బులు వసూళ్లు చేస్తున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. ప్రతీ రోజు బయోమెట్రిక్ సిస్టమ్‌ద్వారా హాజరును సూపర్‌వైజర్లు తీసుకోవాలి. అయితే కార్మికుల బయోమెట్రిక్ హాజరు సిస్టమ్ ద్వారా కార్మికులకు అనుకూలంగా ఉండేందుకు ఈ పద్ధతిని ఏర్పాటు చేశారు. ఎక్కడ ఎలాంటి అవకతవకలు జరగకుండా ఇటు జీహెచ్‌ఎంసీ కార్మికులు నష్టపోకుండా ఉండేందుకు ఆధునిక సిస్టమ్ ద్వారా హాజరును వేసే పద్ధతిని అమలు చేశారు. దీనికి ముందు కేవలం వ్రాతపూర్వంగానే హాజరు శాతం ఉండడంతో పెద్దఎత్తున అవకతవకలు చోటు చేసుకున్నాయి. సూపర్‌వైజర్లు కార్మికులు నుంచి ప్రతీ నెల డబ్బులు తీసుకొనేవారు. అయితే కార్మికుల జీతాలు నేరుగా బ్యాంకుల్లోకి వస్తుండడంతో సూపర్‌వైజర్లు అందుకు అనుకూలంగా పారిశుధ్య కార్మికులు నుంచి డబ్బులు వసూళ్లు చేయడం పనిగా పెట్టుకున్నారు. ఈ మధ్యకాలంలో లంగర్‌హౌజ్, జీయాగూడ డివిజన్‌లలో సూపర్‌వైజర్లుగా పనిచేస్తున్న కిరణ్, సురేష్‌లు కార్మికులు నుంచి డబ్బులు వసూళ్లు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. 89 మంది నుంచి రూ. 800లు చొప్పున కార్మికులు ఏటీఎమ్‌ల ద్వారా వసూళ్లు చేస్తున్నట్లు నగర మేయర్ బొంతు రామ్మోహన్ దృష్టికి వెళ్లింది. అంతేకాక సంబంధిత అధికారుల దృష్టికి వెళ్లింది. దీంతో విచారణ చేపట్టమని శానిటేషన్ అండ్ హెల్త్ అదనపు కమిషనర్ రవికిరణ్, ఏఎమ్‌హెచ్‌వో ఎజాజ్ ఖాసీంను ఆదేశించారు.

పుట్‌పాత్ ఊడుస్తున్న పారిశుధ్య కార్మికురాలు



పారిశుధ్య కార్మికులు వ్రాసి ఇచ్చిన లేఖ

డబ్బులు ఇవ్వలేదని తేల్చిన కార్మికులు

పారిశుధ్య కార్మికులు నుంచి సూపర్‌వైజర్లు ప్రతి నెల డబ్బులు వసూళ్లు చేస్తున్నారని వచ్చిన ఫిర్యాదులతో ఉన్నతాధికారుల ఆదేశాలతో ఏఎమ్‌హెచ్‌వో ఎజాజ్ ఖాసీం కార్మికులను విచారించారు. అయితే లంగర్‌హౌజ్, జీయాగూడ డివిజన్‌లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను ఒకొక్కరిగా పిలిచి డబ్బులు ఎవరికి ఇస్తున్నారు, ఎందుకు ఇస్తున్నారని వారిని ప్రశ్నించారు. దీంతో కార్మికులు ఎవరికి ఎలాంటి డబ్బులు ఇవ్వడం లేదని, పనులు సక్రమంగా చేపడుతున్న మాకు డబ్బులు ఇవ్వాల్సిన అవసరం ఏమిటని అధికారులకు తెలిపారు. వచ్చిన ఆరోపణలను దృష్టిలో ఉంచుకొని కార్మికులను ప్రశ్నించగా, తాము ఎవరికీ డబ్బులు ఇవ్వలేదని ఏఎమ్‌హెచ్‌వో ఖాసీంకు కార్మికులంతా ఏకమై లిఖిత పూర్వకంగా వ్రాసి సంతకాలు చేసి ఆ లేఖను ఏఎమ్‌హెచ్‌వోకు అందజేశారు.

ఈ విషయంపై ఏఎమ్‌హెచ్‌వో ఎజాజ్ ఖాసీం మాట్లాడుతూ కార్మికులు నుంచి డబ్బులు వసూళ్లు చేసే ప్రసక్తే లేదని, వారి జీతాలు నేరుగా వారి వారి బ్యాంకుల్లోకి వస్తాయని ఆయన తెలిపారు.

ABN ఆంధ్రజ్యోతి

మట్టి గణపతే.. మహా గణపతి

నేడు ఉచిత విగ్రహాల పంపిణీ



నార్సింగ్: మట్టిగణపతే మహాగణపతి అనే నినాదంతో ఏబీఎన్-ఆంధ్రజ్యోతి మట్టి వినాయకుల ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేయనుంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఏడేళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న ఆంధ్రజ్యోతి ఈ సారి కూడా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ నెల 24న గురువారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఉచితంగా మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం ఉంటుంది. వివరాలకోసం 9985411067, 9985404743, 9848310521 నెంబర్లలో సంప్రదించగలరు

తేదీ: ఆగస్టు 24 గురువారం

సమయం: సాయంత్రం నాలుగు గంటలకు

స్థలం: మణికొండ ఆర్కె రెసిడెన్సీ చౌరస్తా,

జడ్పీ స్కూల్ సమీపంలో, మణికొండ

28న బీజేపీ కిసాన్ మోర్చా సదస్సు

బ్రోచర్ విడుదల చేస్తున్న దృశ్యం

నార్సింగ్: కూరగాయలు పండించే రైతులకు మద్దతుగా బీజేపీ ఈ నెల 28న తుక్కుగూడలో భారతీయ కిసాన్ పంచాయతీ సదస్సు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను రాజేంద్రనగర్ మండలం ఖానాపూర్ బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర పాపయ్య, భోజిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు అంజన్‌కుమార్ గౌడ్, రాజేంద్రనగర్ నియోజకవర్గం కన్వీనర్ కొమురయ్య, మండల అధ్యక్షుడు పి.ఎస్. మల్లారెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్

మెహిదీపట్నం: ప్రజా సమస్యలే ప్రధాన ధ్యేయంగా ముందుకెళుతున్నామని కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్ మొయినుద్దీన్ అన్నారు. బుధవారం నానాల్‌నగర్ డివిజన్‌లోని ఖాదర్‌బాగ్ బస్తీలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. రూ.20 లక్షలతో సీసీ రోడ్డు పనులు, సివరేజ్‌లైన్, వరదనీటి పైప్‌లైన్ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు ఎక్కడ ఉన్నా వాటిని సత్వరమే పరిష్కరించే దిశగా చర్య లు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.

ఖాదర్‌బాగ్‌లో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కౌసర్

కార్యక్రమంలో నానాల్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ మహ్మద్ నసీరొద్దీన్, ఖాదర్‌బాగ్ మజ్లీస్‌పార్టీ అధ్యక్షులు షబ్బీర్‌ఖాన్, జాంగీర్, బస్తీవాలు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి ద్వారా అర్హులకు లబ్ధి

లంగర్‌హౌజ్: తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం ద్వారా ఎంతో మంది అర్హులకు లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ అన్నారు.

కార్వాన్ నియోజకవర్గానికి చెందిన పలువురు అర్హులకు ఆయన చేతులు మీదుగా కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఆసిఫ్‌నగర్ తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

ఒవైసీ హిల్స్‌లో డ్రైనేజీ పనులకు మరమ్మతులు

హసన్‌నగర్: డ్రైనేజీలు నిండిపోయి రహదారులపై పొంగిపొర్లడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. శాస్త్రిపురం డివిజన్‌లని ఒవైసీ హిల్స్‌లో డ్రైనేజీ మరమ్మతు పనులను స్థానిక మజ్లిస్ నాయకులు మహ్మద్ గఫార్‌ఖాన్ తన సొంత ఖర్చులతో డ్రైనేజీ పనులు చేపట్టారు. జేసీబీతో డ్రైనేజీలో నిండిపోయిన చెత్తాచెదారాలను తొలగించి డ్రైనేజీని శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా గఫార్‌ఖాన్ మాట్లాడుతూ ఒవైసీ హిల్స్‌లో డ్రైనేజీ, మంచినీటి సమస్యలను తొలగించడానికి టెండర్లు వేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు మహ్మద్ మహబూబ్, షేక్ షబ్బీర్, సయ్యద్ సయీద్ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General Public are hereby informed that my clients 1) B.Purna Chandra Reddy & 3 Others intend to purchase the Plot No.57 in Survey No.96/6, admeasuring 716.66 square yards situated at Bandlaguda Jagir Village and Grampanchayat, Rajendra Nagar Mandal Ranga Reddy District, Telangana state from 1) Syed Qayemuddin S/o. late Syed Mubashiruddin and 2) Syed Moizuddin S/o. Late Syed Mubashiruddin and have entered into an Agreement of Sale dated 13-08-2017 and have paid substantial amount towards part payment of sale consideration. If any person or persons or any institution, financier, bank or banks have any right, interest, title, objection or claim with respect to the above mentioned property, they should approach the undersigned with all the original and relevant documents in support of their claim within Ten (10) days from the date of this publication, failing which my client shall proceed and conclude the sale transaction. Thereafter no claims whatsoever shall be entertained.

SCHEDULE OF PROPERTY

All that land bearing Plot No.57 in survey No.96/6, admeasuring 716.66Sq yards equivalent to 599.19 Square meters situated at Bandlaguda Jagir Village and Grampanchayat, Rajendra Nagar Mandal Ranga Reddy District and bounded on as follows:- North: Plot No.63, South: 40'-"0" Wide Road, East: Plot No.56, West: Plot No.58, 59 & 60

Sd/- K. CHAITANYA, Advocate
H.No.9-4-84/22, Kakatiya Nagar,
Hyderabad-8. Cell: 9246346657

ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి

గోవిందరావు : 97036 18721
శ్రీనివాస రావు : 9985921368

అల్వాల్ సీఐని సన్మానించిన సుభాష్‌నగర్ గౌడసంఘ పెద్దలు

వెంకటాపురం: వెంకటాపురం డివిజన్‌కు చెందిన సుభాష్‌నగర్‌కు చెందిన గౌడ సంఘ పెద్దలు అల్వాల్ సీఐ శ్రీకాంత్ గౌడ్‌ను కలిసి అభినందనలు తెలిపారు. మర్యాదపూర్వకంగా కలిసిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సోదరులు ఓం ప్రకాశ్‌గౌడ్, శ్యాం గౌడ్, కిష్టాగౌడ్, ముత్యాలుగౌడ్, అశోక్, మధు, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి
Hello Andhra Jyothi
మల్కాజిగిరి 7801004123 అల్వాల్ 9391147510
నేరేడ్‌మెట్ 9989548837 మౌలాలి 9177377393
గౌతంనగర్ 8885550588 యాప్రాల్ 9391175116

మౌలాలి డివిజన్‌లోని గాయత్రినగర్ రోడ్డు నెం. 6లో గత వారంరో జులక్రితం రోడ్డుపై నీరునిల్వఉండకుండా చేపట్టిన పనులలో భాగంగా తీసిన గోతులు అలాగే వదిలేశారు. దీంతో ఇళ్లలోకి వెళ్లడానికి, ఆ దారి గుండా రాకపోకలు సాగించే చిన్నారులు, వృద్ధులు ప్రమాదాల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. **- మౌలాలి**

'కాంగ్రెస్ పార్టీ పటిష్ఠతకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి'

జవహర్‌నగర్ ఫేస్-1 కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బండకింది ప్రసాద్‌గౌడ్ తదితరులు

యాప్రాల్: జవహర్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జవహర్‌నగర్ గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్ అన్నారు. బుధవారం బాలాజీనగర్‌లో నవరస గార్డెన్‌లో జరిగిన ఫేస్-1 గ్రామ కాంగ్రెస్ పార్టీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజల సమస్యలపై నిత్యం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని ఆయన అన్నారు. అనంతరం ఫేస్-1 కాంగ్రెస్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బండకింది ప్రసాద్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఎండి.రఫిక్, కోశాధికారిగా నర్సింహారెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్‌గుప్త, సత్యనారాయణలు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన సీఐ

యాప్రాల్: జవహర్‌నగర్‌లోని చెన్నాపురం చెరువులో వినాయక నిమజ్జన ఏర్పాట్లను జవహర్‌నగర్ సీఐ ఉమామహేశ్వర్‌రావు, సర్పంచ్ మల్లేష్, ఉప సర్పంచ్ రెడ్డిశెట్టి శ్రీనివాస్‌గుప్తలు బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అన్ని కాలనీలకు చెందిన వినాయక నిమజ్జనాలకు చెన్నాపురం చెరువులో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు.

సంఘం పటిష్ఠతకు
అవగాహన సదస్సు ఎంతో ముఖ్యం

అల్వాల్: అల్వాల్ సిండికేట్ రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో బుధవారం సంఘ నిర్వహణ అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోఆపరేటివ్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ బూక్య వెంకన్న ముఖ్య అతిథిగా హాజరై సభ్యులకు రుణ పరిమితి, ఇతర అవసరాలు, సత్వర సేవలు, భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికలపై ఆయన వివరించారు.

సభ్యులు తమ అవసరాలను గుర్తించి చట్టపరంగా నిబంధనల ప్రకారం సక్రమంగా లెక్కలు చూసుకుంటూ సంఘాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ఆదర్శంగా నిలవాలని కోరారు. సంఘ మేనేజింగ్ డైరెక్టర్ సిద్దయ్య మాట్లాడుతూ సభ్యులకు కావాల్సిన రుణాలు, లాకర్స్, ఎరువులు, అమ్మకాలు వంటి సేవలను చేస్తున్నామని పేర్కొన్నారు. సంఘంలో బ్యాంకు నిబంధనల ద్వారా సేవలను నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. నెఫ్ట్, ఆర్‌టీజీఎస్, ఆపరేషన్స్, ఇన్‌వర్డ్, ఔట్‌వర్డ్, సిండికేట్ బ్యాంకు ద్వారా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ రైతు సేవా సహకార సంఘం అధ్యక్షుడు తోట జశ్వంత్‌రెడ్డి, డిప్యూటీ రిజిస్ట్రార్ నాగమణి, వైస్ ప్రెసిడెంట్ రాజ్‌పుత్ పుల్‌చంద్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబవుతున్న వినాయక మండపాలు

అల్వాల్: తొలి పూజలు అందుకునే బొజ్జ గణపయ్య గణేష్ మండపాలు సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుంటున్నాయి. నవరాత్రి ఉత్సవాలకు గణేష్ మండపాలను వారి వారి అభిరుచులు, స్తోమత మేరకు నిర్మిస్తున్నారు. ప్రతి కాలనీల్లో, బస్తీలలో, ప్రధాన చౌరస్తాలలో వినాయక నవరాత్రులను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. అల్వాల్, టెంపుల్ అల్వాల్, రాజీవ్ రహదారి ప్రాంతంలోని గణపతి ఆలయం, టీచర్స్ కాలనీ, మచ్చబొల్లారం, వెంకటాపురం, ఎంఈఎస్ కాలనీ, భూదేవినగర్, రెడ్డి ఎన్‌క్లేవ్, గోల్నాక చౌరస్తా, హెచ్‌ఎంటీ కాలనీ, హైటెన్షన్ రోడ్డు, జొన్నబండ, సూర్యనగర్ తదితర ప్రాంతాల్లో వినాయక మండపాల నిర్మాణానికి రూ.50 వేల నుంచి దాదాపు 3 లక్షల వరకు నిర్వాహకులు ఖర్చు చేస్తున్నారు. వీధుల్లో ఏర్పాటుచేసే చిన్న వినాయక మండపాల నిర్మాణానికి తక్కువగా రూ.10 వేల నుంచి 20 వేల వరకు ఖర్చు చేస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొంటున్నారు. వీటితో పాటు అన్న సమారాధన, నిత్య పూజలు, పూలకోసం కూడా లక్షలాది రూపాయలను వెచ్చించడానికి మండప నిర్వాహకులు సిద్దమవుతున్నారు.

అల్వాల్‌లో ముస్తాబవుతున్న మండపం

మండపాల నిర్మాణమే జీవనోపాధి

వినాయక నవరాత్రి ఉత్సవాలకు నగరంతో పాటు నగర శివారు ప్రాంతాల్లో నిర్మిస్తున్న వినాయక మండపాల నిర్మాణం కార్మికులకు జీవనోపాధిగా మారింది. వినాయక నవరాత్రుల్లో భాగంగా మండపాల నిర్వాహకుల అభిరుచుల మేరకు వివిధ రకాల ఆకృతులతో కూడిన తరహాల్లో ఏర్పాటు చేసేందుకు లక్షలాది రూపాయలను ఖర్చు చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో భారీ సెట్టింగ్‌లతో మండపాలను నిర్మించడంతో డెకరేషన్ చేసేవారికి భలే గిరాకీ ఉంటుంది. ఒక్క మండప నిర్మాణం చేపడితే రూ.20 నుంచి 50 వేల వరకు ఆదాయం వస్తుంది. దీంతో గణపతి నవరాత్రుల సమయంలో సెట్టింగ్‌లు వేసే వారికి భలే గిరాకీ ఉంటుంది. ఈ మండపాల నిర్మాణం, సెట్టింగ్ పనుల్లో ఎక్కువగా ఒరిస్సా, మధ్యప్రదేశ్, కలకత్తా ప్రాంతాల వారు చేస్తున్నారు.

కావలసిన ఆకారంలో..

వినాయక మండపాలను 15 సంవత్సరాలుగా చేపడుతున్నాం. మిగతా రోజుల్లో పెళ్లిమండపాలు, వివాహవేడుకలు, పుట్టి నరోజు ఉత్సవాలకు డెకరేషన్ చేస్తాం. మిగతా రోజుల కంటే ఈ వారంలో ఎక్కువగా తమకు పని దొరుకుతుంది. ఉత్సవ నిర్వాహకుల అభిరుచుల మేరకు నచ్చిన విధంగా మండపాలను శాస్త్రోక్తంగా, అందంగా నిర్మిస్తాం. వ్యాపార ధోరణిలో కాకుండా సేవా దృక్పథంతో ఎక్కువగా మండపాలను ఏర్పాటు చేయడానికి తమవంతు ప్రయత్నం చేస్తాం.

- గౌరీశంకర్, మండప నిర్వాహకుడు, అల్వాల్

భక్తి శ్రద్ధలతో పూజించాలి

తొలిపూజలు అందుకునే గణేశుడికి వినాయక నవ రాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించాలి. మండపాల్లో నిర్వహించే పూజలను శాస్త్రం ప్రకారం చేయాలి. మండపాల వద్ద భక్తి పాటలనే పెట్టుకుని స్వామివారిని ఆరాధించాలి. మద్యం సేవించి డ్యాన్స్‌లు చేయడం వంటివి చేయకూడదు. వినాయకుడిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే అన్నీ శుభాలే కలుగుతాయి.

- పెద్ది కృష్ణమూర్తి పంతులు, శ్రీ ఉమా చంద్రమౌళీశ్వర ఆలయం, అల్వాల్

భక్తి శ్రద్ధలతో నవరాత్రులను నిర్వహించుకోవాలి

[illegible]

- [illegible]

ఘనంగా టీఆర్‌ఎస్ నేత మురుగేష్ జన్మదిన వేడుకలు

మల్కాజిగిరి: టీఆర్‌ఎస్ సీనియర్‌నాయకులు ఏకే మురుగేష్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున మురుగేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మల్కాజిగిరి చౌరస్తాలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఆయన పుట్టినరోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. కేక్‌కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మహిళా నాయకురాలు నాగకుమారి, కృష్ణమాదిగ, జెర్రిపోతుల విజయ్‌కుమార్, మైత్రినాథ్, షేక్ ఫరీద్, శ్రీనివాస్‌రెడ్డి, మేకల సులోచన, అణుపురం లత, అణుపురం చంద్రకాంత్, టీఆర్‌ఎస్‌కేవీవీ ఆటో యూనియన్ నాయకులు పలువురు మురుగేష్‌కు జన్మదిన శుభాంకాంక్షలు తెలియజేశారు.

టీఆర్‌ఎస్ నేత మురుగేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తున్న మహిళలు

ఉర్సు ఉత్సవాలను పురస్కరించుకుని మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సమీపంలో ఉన్న హజ్రత్ ఖాజా ఫీరుల్లా షా ఖాద్రీ దర్గాలో బుధవారం జరిగిన ఉర్సు ఉత్సవాలలో ఎంఐఎం మల్కాజిగిరి నియోజకవర్గ వాజీద్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు మహ్మద్ ఇలియాజ్, నాయకులు మహ్మద్ ఇమ్రాన్, ముబీన్, అఫ్జల్, ముజీబ్, అమీర్ ఇమ్రాన్, రియాజ్, సమీర్, శంషాద్ తదితరులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. **- మౌలాలి**

మట్టి గణపతులనే పూజించండి: సబితాకిషోర్

వెంకటాపురం: వినాయక నవరాత్రుల సందర్భంగా ప్రతిఒక్కరూ మట్టి గణపతులనే పూజించాలని, ఇది చాలా శ్రేయస్కరమని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితాకిషోర్ తెలిపారు. బుధవారం వెంకటాపురం డివిజన్‌లోని భూదేవినగర్‌లో కార్పొరేటర్ చేతుల మీదుగా కాలనీ వాసులకు సూమారు ఐదు వందల మట్టి గణపతి ప్రతిమలను పంచిపెట్టారు.

ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ బాధ్యత అందరిపై ఉందని అందుకే కాలుష్య రహితంగా ఉండే మట్టి గణపతులను పూజించాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు మెంబర్‌లు మల్లేశంగౌడ్, రఘునాథ్, శివ, ప్రభాకర్ భగవాన్ పద్మవతి, లక్ష్మి, అర్చన సన్ని తదితరులు పాల్గొన్నారు.

● వినాయక ప్రతిమల పంపిణీ

గౌతంనగర్ శానిటేషన్ కమిటీ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం బుధవారం శానిటేషన్ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా శానిటేషన్ కమిటీ అధ్యక్షురాలు అనితా చావలి మాట్లాడుతూ... మట్టి గణపతులే పరమ పవిత్రమని పేర్కొన్నారు. **- గౌతంనగర్**

రామకృష్ణాపురం రైతు బజార్‌లో కూరగాయల ధరలు

నేరేడ్‌మెట్: టమాట-43, వంకాయ-25, బెండకాయ-25, పచ్చిమిర్చి-23, కాకరకాయ- 18, బీరకాయ-18, క్యాబేజి-16, బీన్స్-38, క్యారెట్-38, కాలీఫ్లవర్-18, దొండకాయ-26, చిక్కుడు-48, గోకరకాయ-21, బీట్‌రూట్-21, కాప్సికం-28, ఆలుగడ్డ-14, కీర-13, దోసకాయ-15, సొరకాయ-13, పొట్లకాయ-13, కందగడ్డ-21, అరటి-10, చామగడ్డ-25, ముల్లంగి-9.

డంపింగ్ యార్డ్‌గా పార్కు

- రెండేళ్లు గడుస్తున్నా.. పూర్తికాని పనులు
- నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు
- అందుబాటులోకి తేవాలి: కాలనీవాసులు
- కార్పొరేటర్ కార్యాలయంగా కమ్యూనిటీహాల్

శిథిలావస్థకు చేరిన పిల్లల ఆట పరికరాలు, అసంపూర్తిగా వదిలేసిన వాకింగ్ ట్రాక్

మౌలాలి: మల్కాజిగిరి సర్కిల్ మౌలాలి డివిజన్‌లోని ప్రశాంత్‌నగర్‌కాలనీలో సుమారు ఎకరం స్థలం చాలా ఏళ్లుగా నిరుపయోగంగా ఉంది. ఆంధ్రప్రదేశ్ హౌజింగ్ బోర్డు 1980 ఏర్పాటు చేసిన లేఅవుట్‌లో సుమారు వెయ్యి ఇళ్ల నిర్మాణం చేపట్టారు. లే అవుట్‌లో ఎకరం స్థలం (ప్లే గ్రౌండ్) ఆటస్థలానికి కేటాయించారు. ఈ లేఅవుట్‌లో 145 ఇళ్లతో పాటు ప్లే గ్రౌండ్ స్థలం కూడా మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోకి వచ్చింది. ఈ స్థలంలో అప్పటి ఎమ్మెల్యే సాయన్న నిధులు కేటాయించి కమ్యూనిటీహాలు నిర్మించడంతో కాలనీవాసులు ఉపయోగించుకొనేవారు. 2004లో కమ్యూనిటీహాలును వార్డు కార్యాలయంగా మార్చేశారు. దీంతో అప్పటి నుంచి కమ్యూనిటీహాలును కాలనీవాసులు ఉపయోగించుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఈ ఖాళీ స్థలం చుట్టూ ప్రహరీ నిర్మాణం, గ్రిల్స్ ఏర్పాటుకు నాలుగేళ్ల క్రితం సుమారు 12 లక్షల నిధులు కేటాయించారు. పనులు మొదలుపెట్టిన కాంట్రాక్టర్ పనులను మధ్యలోనే వదిలివేశారు. నాటి నుంచి పనులు ముందుకు సాగక, ఖాళీ స్థలాన్ని పార్కుగా వినియోగించుకోలేక కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు.

వాకింగ్ ట్రాక్ పూర్తయ్యేదెన్నడో?

నిత్యం ఉద్యోగం, పనుల ఒత్తిడిలో ఆరోగ్యంపై ప్రజలు శ్రద్ధ చూపడం లేదు. కనీసం కాలనీలో ఉన్న ఖాళీ స్థలంలో వాకింగ్ చేయడానికి, చిన్నారులు ఆటలు ఆడుకోవడానికి పార్కుగా అభివృద్ధి చేయాలని కాలనీవాసులు ఎదురు చూస్తున్నారు. కానీ వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేపట్టి సంవత్సరాలు గడుస్తున్నా ఎలాంటి పురోగతి లేదు. నిధులు మంజూరైనా పనులు పూర్తికాకపోవడంతో ప్రజలు నిరాశ చెందుతున్నారు. విశాలమైన స్థలంలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పి పనులు ప్రారంభించి మధ్యలోనే నిలిపివేయడంతో పార్క్ స్థలం నిరుపయోగంగా మారింది. పార్కు విషయం అధికారులను ప్రశిస్తే ఆ స్థలం కోర్టు కేసులో ఉన్నందున పనులు నిలిపివేశామని పేర్కొంటున్నారు. పార్కుకు కేటాయించిన నిధులను కమ్యూనిటీహాలులో ఫ్లోరింగ్ కోసం మళ్లించినట్లు మరో అధికారి చెబుతున్నారు. నిర్మాణం మధ్యలోనే నిలిచిపోవడంతో లక్షల నిధులు నిరుపయోగంగా మారాయని కాలనీవాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందిచి తగు చర్యలు తీసుకొని వాకింగ్ ట్రాక్‌ను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు.

డంపింగ్ యార్డుగా మార్చారు

కాలనీలో ఉన్న ఖాళీ స్థల ంలోని కమ్యూనిటీ హాలును డంపింగ్ యార్డుగా తయారు చేశారు. చిన్నారులు ఆడుకోవడానికి ఏర్పాటు చేసిన వస్తువులు శిథిలావస్థకు చేరుకున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. కమ్యూనిటీహాలులో సిమెంట్ బస్తాలు, ఇతర వస్తువులు డంపింగ్ చేయడంతో పాటు ఆవరణలో చెట్ల కొమ్మలు వేసి డంపింగ్ స్థలంగా మార్చారు. కనీసం సాయంత్రం వేళల్లో వృద్ధులు సేదతీరడానికి స్థలం లేకుండా చేశారు. వాకింగ్ ట్రాక్‌ను పూర్తి చేయడంతో పాటు గ్రీనరిని పెంచి పార్కుగా తీర్చిదిద్దేలా ప్రజా ప్రతినిధులు, అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

తగిన చర్యలు తీసుకుంటాం

కాలనీలోని కమ్యూనిటీహాలును వార్డు కార్యాలయంగా మార్చారు. దీంతో కాలనీవాసులకు ఉపయోగం లేకుండా పోయింది. కమ్యూనిటీ హాలును కాలనీవాసులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తా. పార్కు స్థలంలో పెండింగ్‌లో ఉన్న వాకింగ్ ట్రాక్, గ్రిల్స్ ఏర్పాటు చేసి, చిన్నారులకు ఆట వస్తువులను ఏర్పాటు చేయిస్తా. మౌలిక వసతులు ఇతర పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటా.

- కార్పొరేటర్ ముంతాజ్‌ఫాతిమా

కాంగ్రెస్ మల్కాజిగిరి ప్రధాన కార్యదర్శి నియామకం

నియామక పత్రాలను అందుకుంటున్న కృష్ణ, విశ్వనాథ్

మౌలాలి: మల్కాజిగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి, కార్యదర్శిగా మౌలాలికి చెందిన ఎస్.కృష్ణ, విశ్వనాథ్‌లను బుధవారం నియమించారు. ఈ సందర్భంగా వారికి నియోజకవర్గ ఇన్‌చార్జి నందికంటి శ్రీధర్ నియామక పత్రాలను అందజేశారు. అనంతరం శ్రీధర్ మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలుపుకోలేదని వాటిని ప్రజలలోకి తీసుకువెళ్లి ఎండగట్టాలని పేర్కొన్నారు. అనంతరం ప్రధాన కార్యదర్శి, కార్యదర్శిగా నియమితులైన కృష్ణ, విశ్వనాథ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జీడీ శ్రీనివాస్‌గౌడ్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు వంశీ ముదిరాజ్, నాయకులు కిరణ్, ప్రవీణ్‌గౌడ్, జీవన్‌రెడ్డి, గౌస్, శ్రీనివాస్‌గౌడ్, అశోక్, రాములు, గుత్తి రాంచందర్, ఎండి ఆలీ, శంకర్, రోజారాణి, అరుణ, ఆశా, శాలిని తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన పోలీసులు

ఏర్పాట్లను పరిశీలిస్తున్న సందీప్‌శాండిల్య, అధికారులు

మల్కాజిగిరి: గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను రాచకొండ ఇన్‌చార్జి సీపీ సందీప్‌శాండిల్య, జాయింట్ సీపీ తరుణ్‌సింగ్‌లతో పాటు ఉత్సవ సమితి నిర్వాహకులు, వివిధ శాఖల అధికారులు బుధవారం పరిశీలించారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని సఫిల్‌గూడ మినీట్యాంక్‌బండ్ పై నిమజ్జనం ఏర్పాట్లు, క్రేన్‌ల వసతి, విద్యుత్ స్టాండ్‌బై ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు. ట్రాఫిక్ సమస్యలు, భక్తుల రద్దీ తదితర విశయాలను స్థానిక పోలీసులు, ఉత్సవసమితి నిర్వాహకులు, జీహెచ్‌ఎంసీ అధికారులతో చర్చించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో రాచకొండ కమిషనరేట్ జాయింట్ సీపీ తరుణ్‌జోషి, మల్కాజిగిరి డీసీపీ ఉమామహేశ్వరశర్మ, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, ప్రభాకర్‌రెడ్డి, నేరేడ్‌మెట్ ఇన్‌స్పెక్టర్ జగదీష్‌చందర్, కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, మల్కాజిగిరి జిహెచ్‌ఎంసీ సర్కిల్ డీసీ వేణుగోపాల్, ఈఈ అనిల్‌రాజ్, ఉత్సవ సమితి కన్వీనర్ పిట్ల మోహన్‌రాజ్, శ్రావణ్‌కుమార్, బుజ్జి, ఉడుతనవీన్, శివానంద్, ప్రియతం రామకృష్ణ, ఆనంద్, బక్కనాగరాజు, వాసంశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

'మురికినీటి శుద్ధి స్థాయిని పెంచాలి'

సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను పరిశీలిస్తున్న అధికారులు, జగదీష్‌గౌడ్

మల్కాజిగిరి: సఫిల్‌గూడ పరిధిలోని ఎస్‌టీపీ సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో మురికినీటి శుద్ధి స్థాయిని పెంచి అధికారులను కార్పొరేటర్ జగదీష్‌గౌడ్ కోరారు. సఫిల్‌గూడలోని ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న స్థాయిని 6 ఎమ్ఎల్‌డీకి పెంచాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ డీఈ నరహరి, కార్తీక్, జీహెచ్‌ఎంసీ డీఈ నాగేంద్రకుమార్, ఏఈ దివ్యజ్యోతి, వెంకట్‌రెడ్డి, గోపాల్‌సింగ్, సురేష్‌సింగ్, రాజేశ్ పాల్గొన్నారు.

ఇంటింటికీ తాగునీరు అందించడమే ధ్యేయం

అల్వాల్: మిషన్ భగీరథ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తాగునీటిని అందివ్వాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మల్కాజిగిరి ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి అన్నారు. అల్వాల్ డివిజన్‌లోని గ్రీన్‌ఉడ్ కౌంటి కాలనీలో మంచినీటి సరఫరాను కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా తమ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. హడ్కో నిధుల కింద నిర్మాణమవుతున్న రిజర్వాయర్లు పూర్తయితే ప్రతిరోజు అల్వాల్ ప్రజలకు తాగునీటిని అందించే అవకాశం ఉందన్నారు. ప్రతి కాలనీకి బస్తీలలో తాగునీటి సరఫరా అయ్యేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కో ఆప్షన్‌మెంబర్ జ్యోతి, వాటర్ వర్క్స్ డీజీఎం రజిని, కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, శశికాంత్, అమర్‌నాథ్, హన్మంత్‌రావు, టి.శ్రీనివాస్, వేణుగోపాల్, గోపి, సంగీత, సుకన్య పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కనకారెడ్డి

వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

మల్కాజిగిరి: మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆర్‌కేనగర్‌లో ఓ అపార్టుమెంట్‌లో వ్యబిచారం జరుగుతుందన్న సమాచారంతో పోలీసులు దాడిచేసి నిర్వాహకురాలితో పాటు ఇద్దరిని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. ప్లాట్ యజమాని కడియాల వసుందర(45) కొంత కాలంగా కొంతమంది అమ్మాయిలను రప్పించి వ్యభిచారం నిర్వహిస్తుంది. సమాచారం అందుకున్న పోలీసులు మంగళవారం రాత్రి దాడి చేసి నిర్వాహకురాలుతో పాటు భిక్షపతి, రమావత్ వెంకటరాం అనే ఇద్దరు విటులను అదుపులోకి తీసుకుని వారిని రిమాండ్‌కు తరలించారు. ఇద్దరు మహిళలను హోంకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

మట్టి గణపతుల పంపిణీ

మల్కాజిగిరి జీహెచ్‌ఎమ్‌సీ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల ప్రతిమలు గౌతంనగర్‌లో పంపిణీ బుధవారం చేశారు. కార్పొరేటర్ శిరీషాజితేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

- గౌతంనగర్

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
నరేష్ : 9985908909

వినాయక విగ్రహం ఏర్పాటులో వివాదం.. రోడ్డు మీద బైఠాయింపు

రామంతపూర్: కాలనీలో వినాయక విగ్రహం ఏర్పాటు విషయంలో వివాదం తలెత్తింది. రామంతపూర్ ఎస్ఎంఆర్ వినయ్ గేటెడ్ కమ్యూనిటీలో ప్రతీయేటా వినాయక ఉత్సవాలు జరుగుతాయి. ఈసారి స్థానిక కమిటీ ఏర్పాట్లు చేసింది. ఈ లోగా మరో బృందం కూడా విగ్రహం పెట్టేందుకు సన్నాహాలు చేస్తుండటంతో కమిటీ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో రెండు వర్గాలు రోడ్డు మీదకు వచ్చి బైఠాయించారు. ఒకే కాలనీలో రెండు విగ్రహాలు పెట్టొద్దంటూ ధర్నా చేశారు. ఉప్పల్ సీఐ కల్పించుకొని ప్రతీసారి మాదిరిగానే ఈసారీ ఉత్సవాలు చేసుకోవాలని చెప్పడంతో గొడవ సద్దుమణిగింది.

రంగురంగుల గణేశులు.. అమ్మకానికి సిద్ధం

మల్కాజిగిరి చౌరస్తాలో కలర్‌ఫుల్ వినాయకులు

మల్కాజిగిరి: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో వినాయక విగ్రహాల అమ్మకాలు జోరందుకున్నాయి. ఏ కూడళ్లలో చూసినా తోపుడు బండ్లు, చౌరస్తాలలో వినాయకులు చూడముచ్చటగా కొలువుతీరాయి. రంగు రంగుల వినాయక ప్రతిమలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి.

రూ 250 నుంచి 1000 వరకు..

చిన్నిచిన్న ప్రతిమలను రూ.250 మొదలుకొని వెయ్యి రూపాయల వరకు ధర పలుకుతున్నాయి. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది వినాయక ప్రతిమల ధరలు ఎక్కువగానే ఉన్నాయని కొనుగోలుదారులు వాపోతున్నారు.

మట్టి వినాయకులకు పెరిగిన క్రేజ్

భక్తికి.. పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలే శ్రేష్టమంటూ ప్రభుత్వం ఇటు స్వచ్ఛంద సంస్థలు, పర్యావరణ నిపుణలు ప్రచారంతో ఈ సారి మట్టివినాయక విగ్రహాలకు భక్తులు ఎక్కువగా ఇష్టపడుతున్నారు. అయితే రంగుల వినాయకులను పోలిస్తే మట్టి విగ్రహాల రేట్లు కాస్త ఎక్కువగా అనిపించినప్పటికి మట్టి విగ్రహాలే శ్రేష్టమని భావిస్తున్న కొనుగోలు చేస్తున్నారు.

వైభవంగా గణేశ్ ఉత్సవ వేడుకలు

కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న గణేశ్ ఉత్సవ సమితి సభ్యులు

గౌతంనగర్: ఈ సంవత్సరం గణేష్ ఉత్సవాలు వైభవంగా నిర్వహించాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ బగవంతరావు పేర్కొన్నారు. తెలంగాణ సర్కారు వేడుకల నిర్వహానకు ఎటువంటి ఆటంకాలు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి గణేష్ ఉత్సవ సమితి నాయకులు పిట్ల మోహాన్‌రాజ్, నాగరాజు, శ్రావన్, నవీన్, రిత్విక్, దన్‌రాజ్, రాజ్యలక్ష్మీ, పద్మావతి, స్వర్ణలత, రవిశంకర్ తదితరులు ఉన్నారు.

‘బదిర విద్యార్థులు దేనికీ తీసిపోరు’

బదిరి విద్యార్థుల స్వాగతోత్సవంలో మాట్లాడుతున్న ఉమ్మర్‌ఖాన్

నేరేడ్‌మెట్: బదిర విద్యార్థులు సాధారణ విద్యార్థులకు ఏ మాత్రం తీసిపోరని హెలెన్ కెల్లర్ విద్యా సంస్థల చైర్మన్ పి ఉమ్మర్‌ఖాన్ అన్నారు. నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని శ్రీకాలనీలోని బదిరుల ఇంటర్మీడియట్ కళాశాలలో జరిగిన నూతన విద్యార్థుల స్వాగతోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని బుధవారం ప్రసంగించారు. బదిర విద్యార్థులను సమాజంలో గౌరంగా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మధుకుమార్, డిగ్రి ప్రిన్సిపాల్ అంజయ్య ఉపాధ్యాయులు ఆర్ముగం, పద్మావతి తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

శంకర్‌నగర్‌లో మున్సిపల్ కమిషనర్ పర్యటన

బోడుప్పల్: ఫీర్జాదిగూడ మున్సిపాలిటీ పరిధిలోని శంకర్‌నగర్‌లో కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక కమ్యూనిటీ హాల్ ఆవరణలో కొనసాగుతున్న వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు.

అనంతరం స్థానికుల విన్నపం మేరకు కాలనీ వాసులకు ఇబ్బందికరంగా పరిణమించిన గేదెల కొట్టాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గేదెల కొట్టాలను జనావాసాలకు దూరంగా ఏర్పాటు చేసుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా యజమానులు తగు జాగ్రత్తలు వహించాలని ఆయన సూచించారు. లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించి ఆయన గేదెల కొట్టం యజమానులకు నోటీసులను జారీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ వెంట ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ సుకృతారెడ్డి, టీఆర్ఎస్ నాయకులు బండి సతీష్‌గౌడ్, నర్సింహ ఉన్నారు.

గేదెల కొట్టాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి

26న గాయత్రీ పీఠంలో రుషీ పంచమి వేడుకలు

ఘట్‌కేసర్: మండల పరిదిలోని అన్నోజిగూడ గ్రామంలో గల శ్రీ మాతా సేవాశ్రమం(గాయత్రీ పీఠం)లో రుషీ పంచమీ వేడుకలు ఈ నెల 26న నిర్వహిస్తున్నట్లు గాయత్రీ పీఠం నిర్వహకులు తెలిపారు. బద్రపద శుద్ద పంచమీ (రుషీపంచమీ) సందర్భంగా శనివారం ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు విశేష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. హిందు ధర్మానికి పట్టుకొమ్మలైన రుషుల రుణాన్ని తీర్చుకోవడానికి ఇది ఒక మహాత్తర కార్యక్రమమని అన్నారు. శ్రీ మాత సేవాశ్రమంలో లక్ష్మీగణపతి-గాయత్రీ దేవి, పార్వతీ దుబ్బరాజేశ్వర స్వామి ప్రతిష్టించడంతో పాటు రుషులను స్మరించే ఉద్దేశంతో సప్తరుషులతో పాటు వ్యాస వాల్మీకి రుషులను ప్రతిష్టించడం జరిగిందన్నారు. రుషి పంచమీనాడు జరిగే ఈ కార్యక్రమంలో రుషులు లోకకల్యాణం కోసం మహ్మాత్తర కార్యక్రమాలు స్మరించాలని గుర్తుచేశారు.

ఘట్‌కేసర్ మండల పరిధిలోని పోచారం సంస్కృతిటౌన్‌షిప్‌లో బుధవారం కధంభం పూలు విరబూశాయి. యేడాదిలో ఒక్కసారి మాత్రమే పూసే ఈ పూలు దేవతలకు ఎంతో ప్రీతిపాత్రమైన ప్లాట్స్ ఓనర్స్ అసోషియెషన్ అధ్యక్షుడు హరిప్రసాద్ రావు వివరించారు. ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాలలో ఈ పూలకు ఎంతో ప్రాముఖ్యత ఉంటుందన్నారు. -ఘట్‌కేసర్

‘మత్తుకు దూరంగా ఉండాలి’

కీసర: యువత మత్తు పదార్థలకు దూరంగా ఉండాలని మాల్కాజ్‌గిరి డీసీపీ ఉమామహేశ్వర్ శర్మ అన్నారు. బుధవారం మండల పరిధి చీర్యాల్ గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా జరిగిన అవగహన సదస్సుకు ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో యువత డ్రగ్స్‌కు బానిసై వారి బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ వల్ల జీవితాలు వ్యర్థమౌతాయని, డ్రగ్స్‌కు బానిసైనవారి కుటుంబ సభ్యులు ఎన్నో ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని ఆయన అన్నారు. మత్తు పెను ప్రమాదం అని, దాని వల్ల ప్రాణాలు కూడా కోల్పోవల్సి వస్తుందని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రగ్స్ వ్యతిరేకంగా వ్యాస రచన పోటీలు నిర్వహించగా, గెలుపొందిన విద్యార్థికి బహుమతులు అందజేశారు.

బహుమతి ప్రదానం చేస్తున్న డీసీపీ

కుషాయిగూడలో బాలుడి అదృశ్యం

ఏఎస్‌రావునగర్: ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ బాలుడు అదృశ్యమైన సంఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. హెచ్‌బి కాలనీ వెంకటేశ్వరనగర్‌కు చెందిన ఎండీ ఇబ్రహీం కుమారుడు ఎండీ అదిల్(13) స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. కాగా ఉదయం 8గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన అదిల్ తిరిగి రాలేదు. దీంతో కుటుంబసభ్యులు పాఠశాలతో పాటు, బంధు మిత్రుల ఇళ్లలో వాకబు చేసినా ఫలితం లేకపోవడంతో కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. బాలుడి ఆచూకీ తెలిసిన వారు కుషాయిగూడ పోలీసులను సమాచారం ఇవ్వాలని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

అదృశ్యమైన బాలుడు అదిల్(ఫైల్ ఫొటో)

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

నేరేడ్‌మెట్: పాత నేరేడ్‌మెట్ చౌరస్తాలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి చెందాడు. కాకతీయనగర్‌లో నివాసముండే ఆరోగ్యనాథన్(45) విద్యార్థుల స్కూల్ వ్యాను నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ప్రతి రోజు ఉదయం పాత నేరేడ్‌మెట్ చౌరస్తాకు వెళ్లి టీ తాగేవాడు. బుధవారం ఉదయం 6 గంటల సమయంలో టీ తాగడానికి చౌరస్తా వద్ద రోడ్డు దాటుతుండగా వ్యాను అతడి చేయికి తాకింది. దీంతో వాహనాన్ని ఆపి జాగ్రత్త నడపాలని చెబుతూ ఆ వాహనం డోరు పట్టుకొని మాట్లాడుతున్నాడు. ఆపై డ్రైవర్ ఆ వాహనాన్ని వేగంగా ముందుకు నడపడంతో డోర్‌తో పాటు కొంతదూరం లాగుకొని పోయి అదే వాహనం వెనుక చక్రాల కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని 108 ద్వారా గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స జరిగిన కొందిసేపటికే మృతి చెందనట్లు డాక్టర్లు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ జగదీశ్‌చందర్ తెలిపారు.

మృతి చెందిన ఆరోగ్యనాథన్

వ్యక్తిని అడ్డగించి నగదు, వాహనాన్ని చోరీ చేసిన వ్యక్తి అరెస్టు

మల్కాజిగిరి: దారికాచి ద్విచక్రవాహనంపై వెళ్తున్న వ్యక్తిని అడ్డగించి 12 వేల నగదుతో పాటు వాహనాన్ని దొంగిలించిన వ్యక్తిని మల్కాజిగిరి పోలీసులు బుధవారం అరెస్టుచేశారు. ఇదే సంఘటనలో ఇద్దరు మైనర్లను జువైనల్ హోంకు తరలించారు. మల్కాజిగిరి నర్సింహారెడ్డినగర్‌కు చెందిన సమెన్(21) ఎలక్ట్రీషియన్. ఆయన వద్ద మరో ఇద్దరు మైనర్లను ఉద్యోగంలో పెట్టుకున్నాడు. ఇదిలా ఉండగా ఈ నెల 17న వీరు ముగ్గురు కలిసి మౌలాలి ఫ్లైఓవర్ బ్రిడ్జీ నుంచి వెళ్తున్న నాగారానికి చెందిన పృద్వీరాజ్‌ను అడ్డగించి ఆతడి వద్ద ఉన్న రూ 12 వేలు, వాహనాన్ని లాక్కుని పరారయ్యారు. ఈ సంఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. విచారణ చేపట్టిన పోలీసులు మిర్జాలగూడ వద్ద దొంగిలించిన వాహనంపై ముగ్గురు కలిసి వెలుతుండగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. 12 వేల నగదుతో పాటు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. సమెన్‌ను రిమాండ్‌కు, ఇద్దరు మైనర్లను జువైనల్ హోంకు తరలించారు.

ఎన్‌టీపీసీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

కవాడిగూడ: క్విట్ ఇండియా ఉద్యమం 75 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా బుధవారం కవాడిగూడలోని ఎన్‌టీపీసీ భవన్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎన్‌టీపీసీ, అప్పా స్వచ్ఛంద సంస్థల సంయుక్తాధ్వర్యంలో నిర్వహించిన శిబిరానికి ఎన్‌టీపీసీ జనరల్ మేనేజర్లు కలత్కర్, హరికుమార్, కెజెరెడ్డి, డీజీఎం ఎ.రాజేందర్, అప్పా స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ఎస్.శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. ఎన్‌టీపీసీ ఉద్యోగులు శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని రెడ్‌క్రాస్ రక్తనిధికి తరలించినట్లు నిర్వాహకులు అన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా,
ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని
ఈ కింది నెంబర్లలో సంప్రదించండి.

రాంనగర్, అడిక్‌మెట్ డివిజన్లు	: 99854 11018
ముషీరాబాద్, భోలక్‌పూర్ డివిజన్లు	: 9393004039
కవాడిగూడ డివిజన్	: 93933 80080
గాంధీనగర్ డివిజన్	: 93911 01017

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న విజయకుమార్, సుధామాల, సజని

నవంబర్‌లో శాస్త్రీయ సంగీత, నృత్యపోటీలు

చిక్కడపల్లి: ప్రముఖ సాంస్కృతిక సంస్థ నవ్యనాటక సమితి ఆధ్వర్యంలో 47వ జాతీయ స్థాయి సంగీత, నృత్య పోటీలను నవంబర్‌లో వైభవంగా నిర్వహించనున్నట్లు సమితి అధ్యక్షులు వేమరాజు విజయకుమార్, ప్రధాన కార్యదర్శి ఆర్‌ఎస్.సుధారాణి తెలిపారు. బుధవారం చిక్కడపల్లిలో పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఉత్తర, దక్షిణ భారత శాస్త్రీయ సంగీత, నృత్య రీతులైన కర్ణాటక సంగీతం (గాత్రం, వీణ, వయొలిన్, మృదంగం), హిందుస్థానీ సంగీతం(గాత్రం, సితార్, తబలా), కూచిపూడి, భరతనాట్యం, ఆంధ్రనాట్యం, కథక్‌లలో ఈ పోటీలను నిర్వహిస్తారన్నారు. వయస్సు ఆధారంగా సీనియర్(16-22), జూనియర్(11-15), సబ్‌జూనియర్(6-10)విభాగాల్లో పోటీలను నిర్వహిస్తారన్నారు. సిలబస్, దరఖాస్తు ఫారాలను వైఎంసీఏ నారాయణగూడలోని కార్యాలయం నుంచి పొందాలన్నారు. వివరాలకు ఫోన్ నెం. 9494657652ను సంప్రదించవచ్చన్నారు. కార్యక్రమంలో నర్తకీమణులు, నృత్యగురువులు సుధామాల, డా.సజని, వల్లూరి, డా.వినయ్‌స్వరూప్, డా.కొమరయ్య, బీవీ నారాయణరావు, రవళి, కల్యాణ్ పాల్గొన్నారు.

ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, దేవనాథం

'నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి'

చిక్కడపల్లి: వినాయక నవరాత్రి ఉత్సవాలను ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని లక్ష్మీగణపతి దేవాలయంలో వైభవోపేతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆలయ చైర్మన్ బీఎన్.శ్రీనివాస్‌రావుయాదవ్, ఈవో దేవనాథం తెలిపారు. బుధవారం ఆలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉత్సవ రోజుల్లో ప్రతిరోజు స్వామివారిని అలంకరిస్తామని, పుష్ప అలంకరణ ప్రత్యేకంగా ఉంటుందని అన్నారు. ఆలయాన్ని రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరిస్తున్నామని, పండుగరోజు భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, భక్తబృందం సభ్యులు పాల్గొన్నారు.

గణనాథుల మండపాల ముస్తాబు

ముషీరాబాద్: వినాయక చవితిని పురస్కరించుకుని ముషీరాబాద్ నియోజకవర్గంలోని మండపాలను ముస్తాబుచేశారు. రంగురంగుల విద్యుత్ దీపాలు, కోల్‌కత్త అలంకరణలో ఫైబర్‌తో మండపాల ముస్తాబు తదితర వాటితో మండపాలను సర్వాంగసుందరంగా ముస్తాబుచేశారు. పండగకు ఒకరోజు మాత్రమే ఉండడంతో కార్మికులు పెద్దఎత్తున మండపాలను ముస్తాబు చేస్తున్నారు. బుధవారం రాంనగర్, ముషీరాబాద్, భోలక్‌పూర్‌లలో మండపాలలో క్రేన్ల సహాయంతో విగ్రహాలను ఏర్పాటుచేశారు. అందుకోసం రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను కొట్టివేశారు. విద్యుత్ తీగలను సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి తొలగించారు. బ్యాండుమేళాలతో విగ్రహాలను తీసుకువచ్చి ఏర్పాటుచేశారు.

డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణం.. శంకుస్థాపనకే పరిమితం

- ఆదర్శకాలనీలో స్థానికులకు ఇబ్బందులు
- పనులు ప్రారంభించని కాంట్రాక్టర్
- పట్టించుకోని సంబంధిత అధికారులు

ముషీరాబాద్: ముషీరాబాద్ డివిజన్ ఆదర్శకాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి రూ.26లక్షలతో నూతన పైప్‌లైన్ నిర్మాణానికి మే 2న శంకుస్థాపన చేశారు. కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ, హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, ముషీరాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ కె.లక్ష్మణ్, కార్పొరేటర్ ఎడ్ల భాగ్యలక్ష్మీహరిబాబుయాదవ్ హాజరై ప్రారంభించారు. కానీ నేటికీ నిర్మాణ పనులు ముందుకుసాగలేదు. దీంతో ఆదర్శ కాలనీలో డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ నిండి మురుగు ఇండ్లముందు ఏరులైపారుతోంది. దీంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. పనులు ప్రారంభించాలని పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తిచేసిన పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాలనీలోగల డ్రైనేజీ పైప్‌లైన్ నుంచి గాంధీ ఆసుపత్రి నుంచి వచ్చే మురుగునీరు ఒత్తిడివల్ల నిత్యం సమస్య ఉత్పన్నమవుతుంది. సమస్య పరిష్కారానికి కొత్తగా పైప్‌లైన్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. పనులు ప్రారంభం కాకపోవడంతో నిర్మాణానికి తీసుకువచ్చిన డ్రైనేజీ పైప్‌లు ఆదర్శకాలనీ ప్రధాన రోడ్డులోని చర్చి ముందు అలంకారప్రాయంగా మారాయి.

పైప్‌లైన్ నిర్మాణానికి రోడ్డును తవ్వి అలాగే వదిలేశారు

వర్షాకాలం వల్లే

వర్షాకాలంలో రోడ్ల తవ్వకాలు చేపట్టొద్దని జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు ఆదేశించడంతో నిర్మాణ పనులను కాంట్రాక్టర్ చేపట్టడం లేదని అధికారులు అంటున్నారు. కానీ మే నెలలో ప్రారంభించిన పనులను వెంటనే చేపడితే వర్షాకాలంలోపు పూర్తయ్యేవని కాలనీవాసులు అంటున్నారు. కాంట్రాక్టర్ వెంటనే పనులు ప్రారంభిస్తే జీహెచ్ఎంసీ ఉన్నతాధికారుల ఆదేశాలకు ముందే పైప్‌లైన్ నిర్మాణ పనులు పూర్తయ్యేవని పేర్కొంటున్నారు.

వర్షాకాలం పూర్తి కాగానే పనులు

వర్షాకాలం పూర్తయిన వెంటనే పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తాం. జీహెచ్ఎంసీ అధికారుల ఆదేశాలతో పనులు నిలిచిపోయాయి. సెప్టెంబర్‌లో పనులు ప్రారంభించి పైప్‌లైన్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేస్తాం. ఆదర్శకాలనీలో డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

- శ్రీధర్‌రెడ్డి, డీజీఎం, జలమండలి

కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే జాప్యం

కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే పైప్‌లైన్ నిర్మాణ పనులలో జాప్యం జరిగింది. పలుమార్లు జలమండలి అధికారులకు సూచించాం. త్వరగతిన పూర్తిచేయాలని విజ్ఞప్తిచేశాం. అయినా కాంట్రాక్టర్ పనులు ప్రారంభించకపోవడంతో వర్షాకాలం వచ్చింది. దీంతో పనులు నిలిచిపోయాయి. కాలనీవాసుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నాం.

భాగ్యలక్ష్మీహరిబాబుయాదవ్, కార్పొరేటర్

అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం

పైప్‌లైన్ నిర్మాణ పనుల శంకుస్థాపనలో చూపే శ్రద్ధ పనులు పూర్తిచేయడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకోవడంలేదు. దీంతో కాంట్రాక్టర్ నిర్లక్ష్యధోరణితో వ్యవహరిస్తున్నారు. కాలనీవాసులు డ్రైనేజీ సమస్యతో నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల వర్షానికి డ్రైనేజీ మ్యాన్‌హోల్ నిండి ఇండ్లలోకి మురుగునీరు చేరడంవల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వెంటనే పైప్‌లైన్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి.

- పి.శ్రీధర్‌చారి, ముషీరాబాద్

కళాసిల్క్‌లో చీరలను కొనుగోలు చేస్తున్న మహిళలు

ఆకట్టుకుంటున్న కళాసిల్క్ వస్త్ర ప్రదర్శన

ముషీరాబాద్: అగ్గిపెట్టెలో పట్టుచీరను మలిచిన అద్భుత కళానైపుణ్యం మన తెలంగాణ నేతన్నకే సొంతం. భారతదేశ సంస్కృతీసంప్రదాయాల మేళవింపు గల హస్తకళలు, చేనేత వస్త్రాలు, కళాకారుల జీవన సౌందర్యానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయి. చేనేత కళాకారులను ప్రోత్సహించాలనే సంకల్పంతో కళాసిల్క్ సొసైటీ ఆధ్వర్యంలో వినాయక చవితిని పురస్కరించుకుని టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటైన కళాసిల్క్ వస్త్ర ప్రదర్శనకు నగరవాసుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. సంప్రదాయ చేనేత వస్త్రాలు, గృహోపకరణాలు, ఆభరణాలు, రంగురంగుల చీరలు, తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టే కలంకారి, నిర్మల్, హస్తకళలు, సిల్క్, కాటన్ వస్త్రాలు ప్రత్యేక ఆకర్షణీయంగా నిలుస్తున్నాయి. తీరొక్క కళారూపాలతో ఏర్పాటుచేసిన 65 వస్తువుల స్టాల్స్ కనువిందు చేస్తున్నాయి. వివిధ మోడళ్లలో ఆధునిక వస్త్రాలు, గృహోపకరణాలు హస్తకళాకారులు తయారుచేసిన వివిధ ఆకారాల బొమ్మలు విరివిగా అమ్మకాలు సాగుతున్నాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు కళానైపుణ్యాన్ని చాటుతూ చేసిన తీరొక్క చేనేత వస్త్రాలు, చేతివృత్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ ప్రదర్శన ఈనెల 28 వరకు కొనసాగుతుంది.

పుస్తకాలను ఆవిష్కరిస్తున్న రోశయ్య, పద్మరాజు, జనార్దనమూర్తి

'స్వాతంత్ర్య ఉద్యమంలో టంగుటూరిది కీలకపాత్ర'

చిక్కడపల్లి: స్వాతంత్ర్య ఉద్యమంలో టంగుటూరి ప్రకాశం పంతులు కీలకపాత్ర పోషించారని వక్తలు కీర్తించారు. ప్రకాశం అభివృద్ధి అధ్యయన సంస్థ-ట్రస్ట్, త్యాగరాయగానసభ సంయుక్తాధ్వర్యంలో బుధవారం గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 146వ జయంతి జరిగింది. టంగుటూరి శ్రీరాం సంకలనం చేసిన ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం- ఎ ప్రొఫైల్ ఇన్ కరేజ్, రావినూతల శ్రీరాములు రచించిన గుంటూరు కేసరి శ్రీ నడింపల్లి నరసింహారావు జీవిత సంగ్రహం పుస్తకాలను తమిళనాడు మాజీ గవర్నర్ డా.కొణిజేటి రోశయ్య ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్సీ రుద్రరాజు పద్మరాజు, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ మాజీ అధ్యక్షులు ఐవైఆర్ కృష్ణారావు, కళా జనార్దనమూర్తి ప్రసంగించారు. త్యాగనిరతితో టంగుటూరి ప్రకాశం పంతులు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రకాశం పంతులు ఆశయసాధన కోసం పాటుపడదామని పిలుపునిచ్చారు. సమావేశంలో నిర్వాహక సంస్థ ప్రతినిధి టంగుటూరి శ్రీరాం పాల్గొన్నారు.

గంటలో 507 మనుషుల బొమ్మలు గీసి ఇండియన్ వరల్డ్ రికార్డ్స్, లిమ్కా, గిన్నిస్ రికార్డుల్లో చోటు సంపాదించిన కళాకారుడు హర్షను కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి బుధవారం తన కార్యాలయంలో అభినందించారు. భవిష్యత్తులో మరింత పేరు ప్రఖ్యాతలు సాధించాలని కోరారు. బాలుయాదవ్, కాల్వ గోపి, గిరి పాల్గొన్నారు. (రాంనగర్)

దోమల నివారణపై అవగాహన కల్పించాలి

- జీహెచ్‌ఎంసీ సర్కిల్-15 అర్బన్ మలేరియా ఏఈ అరుణ్‌కుమార్

కాకతీయ హైస్కూల్‌లో దోమల నివారణపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్న జీహెచ్‌ఎంసీ, ఎంటమాలజీ విభాగం ఏఈ నరేష్

రాంనగర్: దోమల నివారణ పట్ల విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు పాఠశాలల్లో ఉపాధ్యాయులు, ఇంట్లో తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని జీహెచ్‌ఎంసీ సర్కిల్-15 అర్బన్ మలేరియా స్కీమ్(యుఎంఎస్) ఏఈ అరుణ్‌కుమార్ సూచించారు. దోమల నివారణపై పిల్లల్లో అవగాహన కల్పించేందుకు బుధవారం రాంనగర్‌లోని కాకతీయ హైస్కూల్‌లో జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అరుణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమలు వృద్ధి చెందకుండా ఉండాలంటే ఇంటి పరిసరాలలో చెత్తాచెదారం, నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పాత టైర్లు, కొబ్బరిబోండాలు, పాత్రలు వంటివి ఉంటే వాటిలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దోమల నివారణకు జీహెచ్‌ఎంసీ కమీషనర్ ఆదేశాల మేరకు ప్రతీ శుక్రవారం డ్రైడే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా బస్తీలలో ప్రజలకు ఇంటింటికి వెళ్లి దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిస్తున్నట్లు తెలిపారు. కాకతీయ హైస్కూల్ ప్రిన్సిపాల్ ఎన్.విజయ్‌కుమార్ మాట్లాడుతూ దోమల వల్ల అంటువ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటి వద్ద తల్లిదండ్రులకు ఈ అంశంపై తెలియజేయాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఏఓ జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని లక్ష్మీగణపతి దేవాలయంలో జరిగే నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనాలని కోరుతూ ఎమ్మెల్యే డా.కె.లక్ష్మణ్‌ను ఆహ్వానిస్తున్న ఆలయ ఛైర్మన్ బీఎన్.శ్రీనివాస్‌రావు యాదవ్, ఈవో దేవనాథం, బీజేపీ నాయకుడు రత్నసాయిచంద్, ఆలయ ధర్మకర్తలు (చిక్కడపల్లి)

సుందరయ్య విజ్ఞానకేంద్రంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన సంఘం రాష్ట్ర, జంటనగరాల కమిటీ సమావేశంలో బ్యాండ్, వాయిద్య కళాకారులను ఉద్దేశించి మాట్లాడుతున్న అఖిల భారత వాయిద్య కళాకారుల సంఘం జాతీయ నాయకుడు ఎల్‌వీ.చెన్నారావు (చిక్కడపల్లి)

స్టేషన్ కోసం మార్కింగ్ చేస్తున్న అధికారులు

మెట్రోస్టేషన్ కోసం చిక్కడపల్లిలో మార్కింగ్

రాంనగర్: చిక్కడపల్లి మున్సిపల్ మార్కెట్ సమీపంలోని మెట్రో పిల్లర్ నెం.08 వద్ద మెయిన్ రోడ్‌కు ఇరువైపుల మెట్రో స్టేషన్ కోసం బుధవారం ఉదయం జీహెచ్‌ఎంసీ, మెట్రో అధికారులు రోడ్డు వెడల్పు కోసం మార్కింగ్ చేశారు. దీంతో వ్యాపారులు మార్కింగ్‌ను అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ టౌన్‌ప్లానింగ్ అధికారులు గతంలో ఇచ్చిన మార్కింగ్ ప్రకారం రోడ్డుకు ఇరువైపుల అక్రమించుకుని నిర్మించుకున్న ఫుట్‌పాత్‌లను జీహెచ్‌ఎంసీ సిబ్బంది తొలగించారు. దీంతో అధికారులు, వ్యాపారులకు మధ్య వాగ్వాదం జరిగి ఉద్రిక్తతకు దారితీసింది. మున్సిపల్ అధికారులు చిక్కడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు సంఘటన స్థలానికి చేరుకుని అధికారుల పనుల మార్కింగ్‌ను అడ్డుకున్న వ్యాపారులను నివారించారు. టౌన్‌ప్లానింగ్ టీపీవో మంజుభార్గవి, హెచ్‌ఎంఆర్ అధికారి చక్రవర్తి మాట్లాడుతూ మెట్రో పిల్లర్ మధ్య నుంచి ఎటు 15 మీటర్ల వెడల్పు ఉండాలని చెప్పారు. భవన యజమానులకు నష్టపరిహారం చెల్లించామని అన్నారు. కొంతమంది వ్యాపారులు రోడ్డును అక్రమించి ఫుట్‌పాత్‌లు కట్టడంతో మెట్రోస్టేషన్ కట్టేందుకు అడ్డంకి ఏర్పడిందన్నారు. దీంతో ఇటీవల తిరిగి పోర్టికో నిర్మించారని, అవి స్టేషన్‌కు అడ్డువస్తున్న నేపథ్యంలో వాటిని తొలగిస్తున్నామని తెలిపారు.

టంగుటూరి ప్రకాశం పురస్కారాల ప్రదానం

చిక్కడపల్లి: రసాంజలి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం త్యాగరాయ గానసభలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా టంగుటూరి ప్రకాశం పురస్కారాల ప్రదాన కార్యక్రమం జరిగింది. వివిధ రంగాల ప్రముఖులు వైకె.నాగేశ్వరరావు, గోవాడ వెంకట్, జెఎస్‌టి.సాయి, బాదంషీర్ సాయి, పి.శ్రీనివాస్‌కు పురస్కారాలను ప్రదానంచేశారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రామలింగేశ్వర రావు పురస్కారాలను ప్రదానం చేయగా సారిపల్లి కొండలరావు, డా. పాలకుర్తి మధుసూదనరావు, డా.కేవీ కృష్ణకుమారి, డా. కాచం సత్యనారాయణగుప్తా ప్రసంగించారు.

వేతనాలు ఇప్పించాలని స్వీపర్ల వినతి

రాంనగర్: బూర్గుల రామకృష్ణరావు బిల్డింగ్‌లోని ఆర్‌అండ్‌బీ శాఖలో తొమ్మిది సంవత్సరాలుగా శ్రీకృష్ణ కన్సల్టెన్సీ ద్వారా పనిచేస్తున్న స్వీపర్లకు రావాల్సిన వేతనాలు ఇప్పించాలని కోరుతూ ఆర్‌అండ్‌బీలో పనిచేస్తున్న స్వీపర్లు కె.విజేత, మంగ, మనోహర, సునీత, సరోజ, కె.విజయ, బాల నర్సమ్మ, మంగమ్మ, రాధ, జగదీష్, ప్రవీణ్‌కుమార్, ధీరజ్ బుధవారం ఆర్‌అండ్‌బీ శాఖలోని ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ బీఆర్‌కె భవన్‌లోని 9వ అంతస్తు వరకు గల బాత్రూమ్ క్లీనింగ్, స్వీపింగ్ వంటి కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఐదు సంవత్సరాలుగా జీతాలు బాగానే ఇచ్చారని తెలిపారు. 2016 ఫిబ్రవరి 2 నుంచి పెరిగిన కొత్త వేతనాలు తమకు ఇవ్వడంలేదని ఈడీకి తెలియజేసినట్లు తెలిపారు. క్లాస్ ఫోర్త్ వారికి నెలకు 12వేలు ఇస్తున్నారని, అవి తమకు ఇవ్వకుండా పాత వేఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తమకు వేతనాలు సక్రమంగా చెల్లించేలా శ్రీకృష్ణ కన్సల్టెన్సీతో మాట్లాడి తమకు న్యాయం చేయాలని ఈడీని కోరగా జీతాలు ఇప్పిస్తామని హామీఇచ్చినట్లు వారు తెలిపారు.

యువతకు క్రికెట్ కిట్‌ను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ లాస్యనందిత

యువత క్రీడల్లోనూ రాణించాలి: లాస్యనందిత

కవాడిగూడ: యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించి దేశానికి, రాష్ట్రానికి పేరుప్రతిష్టలు తీసుకురావాలని కార్పొరేటర్ జి.లాస్యనందిత సూచించారు. బుధవారం బండమైసమ్మనగర్‌లోని కవాడిగూడ కార్పొరేటర్ కార్యాలయంలో మోతీలాల్‌నెహ్రూనగర్, తాళ్లబస్తీలకు చెందిన యువకులకు క్రికెట్ కిట్‌లను అందజేశారు. ఆమె మాట్లాడుతూ క్రీడల్లో రాణించే వారిని తెలంగాణ ప్రభుత్వం అన్నివిధాలుగా సహకరిస్తుందన్నారు. విద్యార్థులు తమకు ఇష్టం వచ్చిన క్రీడల్లో రాణించేలా కృషిచేయాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారిని తగినవిధంగా ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో వార్డుకమిటీ సభ్యులు రఫియాబాను, టీఆర్‌ఎస్ నాయకులు రాజేష్, ప్రకాష్, రాజుయాదవ్, హరి పాల్గొన్నారు.

నేడు ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ

రాంనగర్: ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో జీహెచ్‌ఎంసీ సర్కిల్-15 సౌజన్యంతో మట్టి గణపతుల పంపిణీ చిక్కడపల్లి జోన్ పరిధిలోని రాంనగర్ చౌరస్తాలో గురువారం సాయంత్రం 4గంటలకు జరుగనుంది. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్. కె.లక్ష్మణ్, కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, సర్కిల్-15 డీఎంసీ బి.కృష్ణశేఖర్, ఎఎంహెచ్‌ఓ డాక్టర్. భార్గవ నారాయణ, టీడీపీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎంఎన్.శ్రీనివాస్‌రావు, టీఆర్‌ఎస్ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు ముఠా గోపాల్, అడిక్‌మెట్ కార్పొరేటర్ బి.హేమలత జయరాంరెడ్డి, ముషీరాబాద్ కార్పొరేటర్ ఎడ్ల భాగ్యలక్ష్మీ హరిబాబుయాదవ్, గాంధీనగర్ కార్పొరేటర్ ముఠా పద్మానరేష్, కవాడిగూడ కార్పొరేటర్ లాస్యనందిత, భోలక్‌పూర్ కార్పొరేటర్ అఖిల్ అహ్మద్, కాంగ్రెస్ నేత నగేష్ ముదిరాజ్ హాజరుకానున్నారు.

PUBLIC NOTICE

The General Public are hereby informed that our client M/s. Shriram City Union Finance Limited, Malkajgiri Branch, Hyd. is dealing with financing business in the course of business **Sri. Siripally Shankar S/o Late S. Narsaiah, Kavadiguda, Hyd.,** has approached our client for trade finance and accepted to deposit his title deeds in the respect of his property.

SCHEDULE OF PROPERTY

All that the House bearing Municipal No.1-3-445/95/1, Consisting of Ground, First and Second Floors, on land admeasuring 50 Sq. Yards of 41.8 Sq. Mts Situated at Kavadiguda, Hyd., and bounded as under:- ON NORTH BY: Road, ON SOUTH BY: Neighbours House, ON EAST BY: H.No.1-3-445/94, ON WEST BY: 1-3-447/1/1.

Towards security for the loan availed by him if any person or persons having any claim or interest within seven days from the date of this publication

Sd/- M. UDAY KUMAR, Advocate
Cell: 9848629511

ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి

గోవిందరావు : 97036 18721
అంజిరెడ్డి : 99859 21362

రాష్ట్ర మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా పదవి చేపట్టిన ప్రేమ్‌సింగ్‌రాథోడ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న టీఆర్‌ఎస్ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ముఠా గోపాల్, నగర నాయకుడు ఆర్.మోజేస్ (రాంనగర్)

నిరుపయోగంగా మంచినీటి ట్యాంకు

- రాంనగర్ రామాలయం వీధిలో దుస్థితి
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

రాంనగర్: రాంనగర్ రామాలయం వీధిలో మంచి నీటి ట్యాంకు నిరుపయోగంగా మారింది. ట్యాంకులో జలమండలి అధికారులు నీరు నింపకపోవడం, ప్రత్యామ్నాయంగా స్థానికంగా ఉన్న పవర్‌బోరు నుంచి నీటి సరఫరా చేపట్టకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. వీధి లోని భక్తుల సౌకర్యార్థంతోపాటు రాంనగర్ రామాల యంలో జరిగే శుభకార్యాలకు నీటిని అందించేందుకు మంచినీటి ట్యాంకును జలమండలి అధికారులు ఏర్పాటు చేశారు. రెండు సంవత్సరాలుగా దీనిని విని యోగించకపోవడంతో ట్యాంకు పూర్తిగా చెడిపో యింది. చుట్టుపక్కల నిర్మించిన దిమ్మెలకు మొక్కలు మెలిచాయి. దుర్భరంగా మారిన ట్యాంకును అధికా రులు ప్రజోపయోగంలోకి తీసుకురాకపోతే తమ ఇండ్ల ముందు నుంచి తొలగించాలని స్థానికులు కోరు తున్నారు. ఈ విషయంపై స్థానికులు పలుమార్లు చిలకలగూడ జలమండలి డీజీఎం, డివిజన్ మేనేజ రేకు, కార్పొరేటర్లకు ఫిర్యాదుచేసినా పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు నిరుపయోగంగా మారిన ట్యాంకును ప్రజోపయోగం లోకి తీసుకురావాలని, లేనిపక్షంలో తొలగించాలని కోరుతున్నారు.

అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం

రామాలయం వీధిలో ఏర్పాటుచేసిన ట్యాంకులో నీరుపోసి ప్రజోపయోగంలోకి తీసుకురావడం లేదు. దీంతో ట్యాంకు నిర్వహణలోపంతో నిరుపయోగంగా మారింది. ఉపయోగంలోకి రానివి ధంగా ట్యాంకు పరిస్థితి నెలకొంది. పిల్లలు అందులో రాళ్లు, మట్టి వేస్తు న్నారు. ట్యాంకు పునాది చుట్టూ చెట్లు మెలిచి స్థానికులకు ఇబ్బందులు కలిగి స్తున్నాయి. అధికారులు మంచినీటి ట్యాంకును ప్రజో పయోగంలోకి తీసుకురావాలి. లేదంటే ఇక్కడి నుంచి తొలగిస్తే బావుంటుంది. ప్రజలకు ఉపయోగపడు తుందని ఈ వీధికి చెందిన తాము ట్యాంకు పెట్టేం దుకు అంగీకరించాం. అధికారులు ఇందుకు విరు ద్ధంగా వ్యవహరించడం బాధాకరం.

- రావి వెంకటరెడ్డి, మాజీ కార్పొరేటర్

రఘుపతిరెడ్డిని సన్మానించిన ఎన్.అంజిరెడ్డి

'రెడ్డి కులస్తులంతా ఐక్యంగా ఉండాలి'

ముషీరాబాద్: రెడ్డి కులస్తులు ఐక్యంగా ఉండి తమ న్యాయమైన హక్కులను సాధించుకోవాలని అఖిల భారత శ్రీశైలం రెడ్డి సమైక్య సభ్యులు నల్లవెల్లి అంజిరెడ్డి అన్నారు. రాజ బహద్దూర్ కొత్వాల్ వెంక ట్రామ్‌రెడ్డి జయంతి ఉత్సవాలు విజయవంతంగా పూర్తిచేసినందుకు రెడ్డి హాస్టల్ అధ్యక్షుడు డాక్టర్ రఘుపతిరెడ్డిని బుధవారం ముషీరాబా ద్‌కు చెందిన అఖిల భారత శ్రీశైలంరెడ్డి సమైక్యసభ్యులు సన్మానించారు. అంజిరెడ్డి రఘుపతిరెడ్డిని కలిసి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముషీరాబాద్‌లో రెడ్డి కులస్తులంతా సంఘం బలోపేతా నికి కృషిచేయాలన్నారు. రామానందరెడ్డి, సంజీవరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, నాగేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

హజ్‌యాత్రకు వెళ్తున్న వారిని సన్మానిస్తున్న వాజీద్ హుస్సేన్

'హజ్ యాత్రికులకు సౌకర్యాలు కల్పించాలి'

ముషీరాబాద్: హజ్ యాత్రికులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భోలక్‌పూర్ మాజీ కార్పొరేటర్ వాజీద్ హుస్సేన్ అన్నారు. బుధవారం భోలక్‌పూర్ నుంచి హజ్‌యాత్రకు వెళ్తున్న జమీరుద్దీన్, బర్కత్‌ఆలీను ఆయన సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవాజ్‌హుస్సేన్ గుండెపోటుతో మరణించడంతో అతని స్థానంలో ఆయన కుమారుడు జమీరుద్దీన్ హజ్‌కు వెళ్లేందుకు హజ్ కమిటీ స్పెషల్ ఆఫీసర్ ప్రొఫెసర్ షుకుర్‌ను కలిసి వివరించా మని తెలిపారు. ఆయన సానుకూలంగా స్పందించి జమీరుద్దీన్ హజ్‌కు వెళ్లేందుకు సహకారం అందించారన్నారు. యాత్రికులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నయిముద్దీన్, అబ్దుల్ రహీం, మహ్మద్ సమీర్, ఫరీద్, తస్కిద్ హుస్సేన్ పాల్గొన్నారు.

ట్యాంక్‌బండ్‌పై ప్రచారం చేస్తున్న మురళీ, అఖిల్‌గుప్తా

'ప్రతిఒక్కరూ మట్టి గణపతులను పూజించాలి'

రాంనగర్: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలు మాత్రమే పూజించి పర్యావరణ పరిరక్షణకు సహకరించా లని భాగ్యనగర్ వైశ్య యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మురళీ, ప్రాజెక్టు చైర్మన్ అఖిల్ గుప్తా కోరారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సంద ర్భంగా మట్టి గణపతులను పూజించాలని ప్రజల్లో అవగాహన కల్పిం చేందుకు బుధవారం ట్యాంక్‌బండ్‌పై బ్యానర్లు, ప్లకార్డులు చేతబూని అవగాహన కల్పించారు. అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రాజెక్టు చైర్మన్ మాట్లాడుతూ నగరంలో కాలుష్యాన్ని అరికట్టేందుకు ప్రజల్లో అవగా హన కల్పించేందుకు మూడు సంవత్సరాలుగా కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈనెల 25న ప్రారంభం కానున్న గణేష్ నవరాత్రి సందర్భంగా వారం ముందునుంచే తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రధాన కూడళ్లలో ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ట్యాంక్‌బండ్‌పై ఈ నెల 21 నుంచి అవగాహన కార్యక్రమాన్ని ప్రతి రోజు ఉదయం 7నుంచి 8గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 24వ తేదీ ఉదయం 7గంటలకు తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో ట్యాంక్‌బండ్‌పై మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అసోసియే షన్ ఉపాధ్యక్షుడు రాహుల్, రజినీష్, శ్రీధర్, అఖిల్‌గుప్తా, సందీప్, సుమన్‌కుమార్, సంపత్, శివ, రాజేష్, అఖిల్‌గుప్తా పాల్గొన్నారు.

'సేవా కార్యక్రమాల్లో స్వచ్ఛంద సంస్థలు ముందుండాలి'

రాంనగర్: స్వచ్ఛంద సేవాసంస్థలు సామాజిక సేవా కార్యక్ర మాలు మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని అడిక్‌మెట్ కార్పొరేటర్ బి.హేమలతా జయరాంరెడ్డి సూచించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఆఫ్ నార్త్ కొలను భాగ్యారెడ్డి, స్మారక మెమోరియల్ ట్రస్టుల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం అడిక్‌మెట్‌లోని నల్లకుంట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్పొరేటర్ హేమ లతా జయరాంరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు లయన్స్ క్లబ్ వంటి సంస్థలు కృషిచేయాలని సూచించారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో లయ న్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్ అధ్యక్షుడు కె.రవీందర్‌గుప్తా, కార్య దర్శి కె.కమలాకర్‌రెడ్డి, జోనల్ చైర్మన్ వి.నాగభూషణం, ఉపాధ్య క్షుడు విజితారెడ్డి, కమలాకర్‌రెడ్డి, భాస్కర్, ప్రకాష్‌రెడ్డి పాల్గొ న్నారు. నోటు పుస్తకాలను పంపిణీ చేయడం పట్ల అధ్యాపకులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

నోటు పుస్తకాలు పంపిణీచేస్తున్న హేమలతారెడ్డి, రవీందర్‌గుప్తా

సాంబశివరావు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న రాపాక ఏకాంబరాచార్యులు, ద్వానాశాస్త్రి

'పూర్తికాలాన్ని సాహిత్యం కోసం కేటాయించిన డా.పోతుకూచి'

చిక్కడపల్లి: సుప్రసిద్ధ సాహితీవేత్త, సాహితీభీష్మునిగా ప్రసిద్దిగాంచిన కవి డాక్టర్ పోతుకూచిసాం బశివరావు న్యాయవాదిగా ఉంటూనే పూర్తికాలాన్ని సాహితీ సేవకోసం వినియోగించిన గొప్పవ్యక్తి అని వక్తలు కీర్తించారు. సాధన సాహితీ స్రవంతి, త్యాగరాయగానసభ, సాహితీవేత్తలు, సాహిత్య, సాంస్కృ తిక సంస్థ సంయుక్తాధ్వర్యంలో బుధవారం గానసభలోని కళాలలిత కళావేదికలో డా.పోతుకూచి సాంబ శివరావు సంస్మరణ సభ జరిగింది. సభలో సాహితీవేత్తలు రాపాక ఏకాంబరాచార్యులు, డా.ద్వానాశాస్త్రి, పీవీ మనోహరరావు, హైమవతీ భీమన్న, సాధన నరసింహాచార్య, ప్రొ.శరత్‌జ్యోత్స్నారాణి, శిష్టా మాధవి, లక్కరాజు నిర్మల, పొత్తూరి సుబ్బారావు, కళా జనార్దనమూర్తి ప్రసంగించారు. సంగీతం, సాహిత్యం, జ్యో తిష్యం, వాస్తు, హస్తసాముద్రికం, నటన, ప్రకృతివైద్యం, నాట్యశాస్త్రం, న్యాయశాస్త్రాల్లో ఆయన సిద్ధహ స్తులని, యువనవ రచయితలను ప్రోత్సహించడం, సభలు తరచుగా నిర్వహించడం, ప్రపంచ తెలు గు రచయితల సదస్సును నిర్వహించడం పోతుకూచి సాంబశివరావు ప్రత్యేకత అన్నారు. విశ్వసాహితీ సంస్థను స్థాపించి సాహితీ కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా వివిధ సాహితీసాంస్కృతికసంస్థ లు నిర్వహించే సాహితీ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని వాటిని ప్రోత్సహించిన గొప్ప వ్యక్తి అని కీర్తించారు. సాధన సంస్థ అధినేత సాధన నరసింహాచార్య కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

'ఖేలో భారత్' ప్రారంభ సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మణ్

'ఖేలో భారత్'లో తెలంగాణ క్రీడాకారులు పతకాలు సాధించాలి : డాక్టర్ కె.లక్ష్మణ్

రాజేంద్రనగర్: ఖేలో భారత్‌లో పాల్గొన్న క్రీడాకారులు దక్షిణ భారత్‌లో జరిగే పోటీల్లో, ఢిల్లీలో జరిగే ఫైనల్ పోటీల్లో విజయం సాధించి తెలంగాణ సత్తాను చాటాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్, పార్టీ జాతీయ కార్యదర్శి మురళీధర్‌రావు అన్నారు. నగర శివారులోని మైలార్‌దేవుపల్లి మహావీర్ ఇంజనీ రింగ్ కళాశాలలో యువమోర్చా తెలంగాణ శాఖ అధ్యక్షుడు భర త్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఖేలో భారత్ పోటీలలో వారు పాల్గొ న్నారు. భారత్‌లో ఎక్కువగా ఆడే కబడ్డీ, ఖోఖో, టగ్ ఆఫ్ వార్ పోటీలలో రాష్ట్రం నుంచి 20 జిల్లాలకు చెందిన క్రీడాకారులు పాల్గొనడం సంతోషకరమన్నారు. రాష్ట్రస్థాయి తర్వాత దక్షిణ భార త్ స్థాయిలో విజయం సాధించిన ఢిల్లీలో జాతీయస్థాయిలో జరిగే పోటీలకు అర్హత సాధించాలన్నారు. కార్యక్రమంలో బద్దం మహి పాల్‌రెడ్డి, టి.రవికుమార్, బొక్కా నర్సింహారెడ్డి, ఎస్.సుదర్శన్‌రెడ్డి, డాక్టర్ ప్రేమ్‌రాజ్, వై.శ్రీధర్, కె.ఉమామహేశ్వరిరెడ్డి, అడికె జనా ర్ధన్, నవారు మురళీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుండిగల్:	9392480853
నిజాంపేట్:	8500820093
కుత్బుల్లాపూర్:	9440053793
జీడిమెట్ల:	9440053793
జగద్గిరిగుట్ట:	9652702514
షాపూర్‌నగర్:	9396508482
పేట్‌బషీరాబాద్:	9652702514
గాజుల రామారం:	9392480853

హలో.. ఆంధ్రజ్యోతి
Hello Andhra Jyothi
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సమస్యలను నెంబర్లకు ఫోన్ చేసి తెలప వచ్చు, ఫొటోలను ఈ వాట్సప్‌కు పంపొచ్చు

గణేశ్ ఉత్సవాలకు ముస్తాబు

పేట్‌బషీరాబాద్: గణపతి ఉత్సవాలకు కుత్బుల్లాపూర్‌లోని ప్రాంతాలు ముస్తాబవుతున్నాయి. ఉత్సవాల నిర్వహణలో ఆయా బస్తీల ఉత్సవ కమిటీ నిర్వాహకులు నిమగ్నమయ్యారు. ఇప్పటికే తమకు నచ్చిన విగ్రహాలను ఎంచుకొని సిద్ధం చేసుకుంటున్నారు. దీంతో కొన్ని డివిజన్లు వినాయకచవితి పండుగ వాతావరణం సంతరించుకుంది. కాలుష్యరహిత పండుగగా జరుపుకునేందుకు విద్యావంతులు, సామాజికవేత్తలు, స్వచ్ఛంద సంస్థలు సిద్ధమవుతున్నాయి. దాతలు కోరిన మేరకు కొంత మంది మట్టితో రూపొందించిన విగ్రహాలు ఏర్పాటు చేయాలని భావిస్తుండగా మరి కొంత మంది అవేమీ పట్టించుకోకుండా రసాయనాలు అద్దిన అందమైన ఆకృతులతో కూడిన, కళ్లకు కనువిందు చేసే గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు పోటీపడుతున్నారు. రసాయన రంగులతో తయారు చేసే విగ్రహాల కారణంగా పర్యావరణానికి ముప్పువాటిల్లే ప్రమాదం పొంచిఉందనే అవగాహన ఉన్నప్పటికీ ఈ తరహా విగ్రహాలపైనే ఎక్కువ మంది నిర్వాహకులు దృష్టి సారిస్తున్నారు. సర్కిల్‌లో పలు విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు కొన్ని సంవత్సరాలుగా మట్టి వినాయకుల ప్రతిమలను తయారు చేయించి పంపిణీ చేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను నెలకొల్పి పూజించాలని అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. కొన్ని సంవత్సరాలుగా మట్టి విగ్రహాలను నెలకొల్పాలని కరపత్రాలను, విగ్రహాలను పంపిణీ చేస్తున్నారు. భారతీయ పురాణాల్లో మట్టి విగ్రహాలే శ్రేష్ఠమైనవని వీటి ద్వారా నేర్పిన విశేషాల్లో భాగంగానే ప్రతి ఒక్క రూ మట్టి విగ్రహాల తయారీకి ముందుకు వస్తున్నారు. గతంలో ఎక్కువగా మట్టితోనే విగ్రహాలను తయారు చేసి కూడలిలో ఎక్కడో ఒక చోట విగ్రహాన్ని ఏర్పా టు చేసి పూజలు చేసేవారు. రేపు నిర్వహించే వినాయక విగ్రహాల ఏర్పాటుకు కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని జగద్గిరిగుట్ట, రంగారెడ్డినగర్, చింతల్, కుత్బుల్లాపూర్ డివిజన్, పేట్‌బషీరాబాద్ తదితర ప్రాంతాలలో ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ వెల్ఫేర్ అసోసియషన్ సభ్యులు, మండపాల నిర్వహనల్లో నిమగ్నమై ఉన్నారు. మార్కెట్‌లో వినాయక పూజకు సంబంధించిన పూలు, పండ్లు, పత్రి, మార్కెట్‌లో సిద్ధంగా ఉంచారు.

ముస్తాబవుతున్న మండపాలు

గణేశ్ విగ్రహాలు, మార్కెట్‌లో వినాయక పూజలకు సిద్ధంగా ఉన్న పూజా సామగ్రి

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

జగద్గిరిగుట్ట: తెలంగాణ ప్రభుత్వం పేదల గుండెల్లో వెలుగు నింపుతుందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్‌లోని మారుతినగర్, గాంధీనగర్, వెంకట్రామిరెడ్డినగర్, నెహ్రూనగర్, చెన్నారెడ్డినగర్, గిరినగర్‌లలో ఎమ్మెల్యే, కార్పొరేటర్ విజయ్‌శేఖర్ గౌడ్ ఇంటింటికీ తిరిగి లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నీ డివిజన్లలో కంటే రంగారెడ్డినగర్ డివిజన్‌లోనే చెక్కుల పంపిణీ ఎక్కువగా జరిగిందని, మొత్తం 32 చెక్కులను ఈ డివిజన్‌లోని పంపిణీ చేశామన్నారు. మార్చిలోపల దరఖాస్తు చేసుకున్న వారికి ప్రభుత్వం రూ.51,116లను అందజేసిందని ఏప్రిల్ తర్వాత రూ.75,116లను దరఖాస్తు చేసుకున్న వారికి ప్రభుత్వం అందజేస్తుందన్నారు. రూ.15,88320లక్షలను లబ్ధిదారలకు చెక్కుల రూపంలో అందజేశామన్నారు. ప్రభుత్వం ద్వారా ఎంతో మంది పేదలకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ఐ సుధాకర్, వార్డు కమిటీ సభ్యులు భాస్కర్‌రెడ్డి, అబ్దుల్ ఖాదర్, రహీం, లావణ్య, హమ్మిరెడ్డి, మహబూబీ, స్థానిక నాయకులు లక్ష్మీనాథ్, దేవం, తిరుపతయ్య, గణేష్, పాషా, రషీద్, వెంకట్ పాల్గొన్నారు.

విద్యార్థులకు యునిఫాంల పంపిణీ

విద్యార్థులకు యూనిఫాంలు అందజేస్తున్న కార్పొరేటర్ జగన్

జగద్గిరిగుట్ట: ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని కార్పొరేటర్ కె.జగన్ అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్‌లోని అంజయ్యనగర్, సీసలబస్తీ, మగ్దూంనగర్, సోమయ్యనగర్, శివానగర్, రింగుబస్తీలలోని మండల పరిషత్, ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో ప్రభుత్వం అందజేసిన యూనిఫాంలను అయన విద్యార్థులకు బుధవారం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగద్గిరిగుట్ట డివిజన్‌లో పేదలు నివసించే ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయని, ఈ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు చేయూత నందించేందుకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యులు ఇందిరాగౌడ్, సువర్ణ, మహేందర్, పాపుల్‌గౌడ్, గణేష్, సుధాకర్‌రావు, రాజలింగంగౌడ్, సాంబయ్య, మహంకాళి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్లపై విజిలెన్స్ అధికారుల ఆరా

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల పరిధిలో కొనసాగుతు న్న వాటర్ ప్లాంట్లపై బుధవారం విజిలెన్స్ అధికారులు ఆరాతీశారు. అనుమతి లేకుండా వాటర్ ప్లాంట్లను నిర్వహిస్తూ ప్రజల జీవితాలతో చెలగాట మాడుతున్న నీటి వ్యాపారులపై చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయడానికి అధికారులు సిద్ధమవుతున్నారు. బుధవారం గాజులరామారం డీసీ విజయ్‌కుమార్‌ను కలిసిన విజిలెన్స్ అధికారులు శ్రీనివాస్‌రెడ్డి, విజయ్‌కుమార్, నరేందర్‌రెడ్డి రెండు సర్కిళ్ల పరిధిలో ఎన్ని ప్లాంట్లకు అనుమతులు ఉన్నాయి. అక్రమంగా కొనసాగుతున్నవి ఎన్ని ఉన్నాయని లెక్కలు తీయడానికి రంగంలోకి దిగారు. వైద్యాధికారి డాక్టర్ శివప్రసాద్‌ను విజిలెన్స్ అధికారులు ప్రశ్నల వర్షం కురిపించారు. రికార్డును కూడా పరిశీలించి చర్యలు తీసుకోవడానికి సిద్ధమవుతున్నారు.

గాజులరామారం సర్కిల్‌లోకి వెళ్తున్న విజిలెన్స్ అధికారులు

● ఎమ్మెల్సీని కలిసిన యాదగిరి

మేడ్చల్ జిల్లా ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షుడు శివరాత్రి యాదగిరి మర్యాద పూర్వకంగా రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు ఆయనను శాలువాతో సన్మానించారు. ఈయన వెంట కార్పొరేటర్ జగన్ ఉన్నారు.

\- జగద్గిరిగుట్ట

నాలాలో పేరుకుపోయిన చెత్త

- పట్టించుకోని అధికారులు
- ఇబ్బంది పడుతున్న ప్రజలు

షాపూర్‌నగర్: గాజులరామారం చిత్తారమ్మ ఆలయం సమీపంలో ఉన్న పెద్దనాలా పక్కన ఉన్న అనుబంధ నాలా చెత్తతో నిండిపోయింది. స్వచ్ఛ హైదరాబాద్ సాధనకు ప్రభుత్వం పనిచేస్తుంటే అధికారుల నిర్లక్ష్యం, కార్మికులు పట్టీపట్టనట్టు వ్యవహరించడంతో ఇళ్ల మధ్య ఖాళీస్తలాల్లో, నాలాల్లో చెత్త పేరుకుపోయి అస్తవ్యస్తంగా మారింది. అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడంతో స్వచ్ఛ హైదరాబాద్ లక్ష్యం నెరవేరడంలో ఆమడ దూరంలో ఆగిపోతుందని పలువురు విమర్శిస్తున్నారు. అధికారులు, సిబ్బంది సక్రమంగా పనిచేసి స్వచ్ఛ హైదరాబాద్ లక్ష్యమే ధ్యేయంగా పనిచేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఎన్ఎస్‌కేకేలో ముగిసిన వాలీబాల్ సెలక్షన్స్

నేడు కబడ్డీ పోటీలు

బాలానగర్: బాలానగర్ ఫిరోజ్‌గూడ ఎన్ఎస్‌కేకే స్కూల్లో బుధవారం జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ సెలక్షన్స్ జరిగాయి. మేడ్చల్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సెలక్షన్స్‌లో కూకట్‌పల్లి, బాలానగర్ మండలాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారని జోనల్ సెక్రెటరీ, పీడీ ఎస్. నరేశ్ తెలిపారు. అండర్ 14, అండర్ 17 వయో పరిమితిలో ఎంపిక జరిగిందన్నారు. ప్రతి జట్టు నుంచి 16 మందిని జిల్లాస్థాయిలో ఆడేందుకు ఎంపిక చేశామని ఆయన తెలిపారు. గురువారం నుంచి కబడ్డి పోటీలు ఉంటాయని ఆసక్తి ఉన్న విద్యార్థులు తమ పాఠశాలలకు చెందిన ప్రిన్సిపాల్, హెచ్ఎంల వద్ద నుంచి అనుమతి తీసుకున్నట్టు లెటర్స్, ఆధార్ కార్డు, పాస్‌పోర్టు సైజు ఫోటోలను వెంట తీసుకురావాలని సూచించారు. వివరాలకు 9391119805, 994950207 నంబర్‌కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని వారు తెలిపారు.

దళిత ఐక్య వేదిక నూతన కమిటీ ఎన్నిక

మూసాపేట్: మూసాపేట్ డివిజన్‌లోని దళిత ఐక్య వేదిక నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఎన్నికల అధికారి బెల్లరాము హాజరయ్యారు. దళిత ఐక్య వేదిక అధ్యక్షుడు నపారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా కంచెర్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా ఏ.భిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏనుగంటిరాజు, కార్యదర్శిగా ఎం.నందును ఎన్నుకున్నారు.

వినాయక నిమజ్జనానికి భారీ ఏర్పాట్లు

- రూ.10 లక్షలతో మౌలిక వసతుల కల్పనకు చర్యలు
- ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు

కుత్బుల్లాపూర్: వినాయక నిమజ్జనానికి అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా చూడాలని జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేయడంతో కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల ఉపకమిషనర్ల ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ సిబ్బంది భారీ కసరత్తు చేస్తున్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే జీడిమెట్ల ఎన్నాచెరువు, సూరారం లింగంచెరువు, గాజులరామారం పరికి చెరువులలో వినాయక ప్రతిమలను నిమ్జనం చేయడానికి భారీ క్రేన్లను ఏర్పాటు చేయనున్నారు. నిమజ్జన జరిగే ప్రాంతాల్లో గజ ఈతగాళ్లను ఏర్పాటు చేసి ఎలాంటి ప్రమాధాలు చోటు చేసుకోకుండా చూస్తున్నారు. ప్రతి సంవత్సరం వినాయక నిమజ్జనం పేరుతో లక్షల రూపాయాలను కేటాయించడం అనావాయితీగా వస్తోంది. అప్పటికప్పుడే సిమెంట్ రోడ్లు, తార్, మట్టిపోసి చెతులు దులుపుకోవడానికి కాంట్రాక్టర్‌లు, అధికారులు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే దాదాపు 10లక్షల రూపాయాలు నిమజ్జన ఏర్పాట్లుకు కేటాయించినట్టు తెలుస్తోంది. పం డుగకు ముందే పక్కా ప్రణాళికతో శాశ్వత నిమ్జన ఏర్పాట్లు చేయాల్సిన అధికారులు పండుగ రెండు రోజులు ఉందనగా పనులు చేపట్టి చేతులు దులుపుకోవడం పరిపాటిగా మారింది. విధ్యుత్ దీపాలు ఏర్పాటు కూడా అరకొరగా సాగుతోంది. నిమజ్జనం చేసి విగ్రహాలను క్రేన్లతో తొలగించాల్సిన కాంట్రాక్టర్లు నామమాత్రంగానే తొలగిస్తున్నారు. నిమ్జన కొలనుల వద్ద పారిశుధ్య నిర్వహణ కాంట్రాక్టర్లు సర్కిల్ పారిశుధ్య సిబ్బందిని వినియోగించుకుని తమ సిబ్బందితో పనులు చేయించినట్టు బిల్లులు తీసుకుంటున్నారు. ఈ సంవత్సరం చెరువుల వద్ద విద్యుత్ దీపాల అలంకరణకు రూ. 2.5 లక్షల కేటాయించారు.

నామమాత్రంగా ఎన్నాచెరువు కొలను

అధునాతన పద్ధతిలో నిమజ్జన ఏర్పాట్లు ఉండాలని వాటి కోసం ప్రత్యేక కొలనుల నిర్మాణానికి గత సంవత్సరం జీహెచ్ఎంసీ కోట్ల రూపాయాలను కేటాయించి నిమ్జన కొలనులను నిర్మించింది. జీడిమెట్ల ఎన్నాచెరువు వద్ద దాదాపు 65 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కొలను గత సంవత్సరం అందుబాటులోకి రాలేదు. ఈ సంవత్సరం అందుబాటులోకి వచ్చినా పూర్తిస్థాయిలో నీటి మట్టం లేకపోవడంతో భక్తులు పెదవి విరుస్తున్నారు. గాజులరామారం లింగంచెరువు వద్ద కోటి రూపాయాలతో నిర్మించనున్న కొలను ఎప్పటికి పూర్తవుతుందోనని స్థానికులు చూస్తున్నారు. ఇప్పటికీ ఇది శంకుస్థాపన దశలోనే ఉండడంతో వచ్చే సంవత్సరానికైనా అందుబాటులోకి తీసుకు రావడానికి అధికారులు కృషిచేస్తారో లేదోనని స్థానికులు ఎదురు చూస్తున్నారు.

ఎన్నాచెరువు వద్ద నిర్మించిన నిమజ్జన కొలను

పరికిచెరువులో నిమజ్జనం ఉన్నట్టా.. లేనట్టా?

గాజులరామారం సర్కిల్ పరిధిలోని పరికి చెరువులో ప్రతి సంవత్సరం గణేష్‌నిమ్జనాలు భారీగా జరిగేవి. కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి ప్రజలకు అందుబాటులో ఉన్న ఈచెరువును కొందరు వ్యక్తులు కబ్జాలు చేసి పెన్సింగ్‌లు ఏర్పాటు చేశారు. దీంతో ప్రతిసంవత్సరం నిమజ్జనాలు చేసే ప్రాంతం మూతపడటంతో భక్తులు ఎక్కడ నిమజ్జనం చేయాలనేది సందిగ్ధంగా మారింది. అధికారులు మాత్రం ఇప్పటికే ఈప్రాంతంలో నిమజ్జనం చేయడానికి నిధులు కూడా కేటాయించినట్టు తెలుస్తుంది.

చెరువుల వద్ద భారీ బందోబస్తు

కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల పరిధిలోని వినాయక నిమజ్జన కొలనుల వద్ద బాలానగర్ డీసీపీ సాయిశేఖర్ ఆధ్వర్యంలో భారీ పోలీస్‌బందోబస్తును ఏర్పాటు చేయడానికి కసరత్తు చేస్తున్నారు. ఇంటిలిజెన్సీ నివేదికల ఆధారంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడడానికి పోలీసులు ముందస్తుగా డేగకన్నుతో పహారా నిర్వహించనున్నట్టు అధికారులు పేర్కొంటున్నారు. అనుమానితులపై గట్టి నిఘా ఏర్పాటు చేస్తున్నారు. బాంబ్‌స్క్వాడ్‌లు రంగంలోకి దిగి ప్రతి వినాయక మండపాన్ని చెక్ చేయనున్నారు.

చెరువుల వద్ద చర్యలు చేపట్టాలి

జీహెచ్ఎంసీ అధికారులు ప్రతి సంవత్సరం నామమాత్రంగా నిమజ్జన ఏర్పాట్లు చేసి చేతులు దులుపుకుంటున్నారు. ఈ సంవత్సరం నిమజ్జన కొలనుల వద్ద పక్కా చర్యలు తీసుకోవాలి. పండుగకు ముందురోజే మట్టిపోసి మాయచేసి కాంట్రాక్టర్‌లు, అధికారులు బిల్లులు తీసుకుంటున్నారు. ఈ విధానానికి స్వస్తిచెప్పాలి.

– సంపత్, స్థానికుడు

గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలి

నిమజ్జన చెరువుల వద్ద గజ ఈతగాళ్లను పెట్టాలి. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా శాంతియుతంగా పండుగ జరిగే చూడాలి.

– మురళీ, జీడిమెట్ల

నిమజ్జనానికి భారీ ఏర్పాట్లు

వినాయక నిమజ్జనానికి పక్కా చర్యలు తీసుకుంటున్నాం. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాల అధికారులతో కమిటీలను ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేస్తున్నాం. ఈసారి పరికి చెరువులోకూడా నిమజ్జన ఏర్పాట్లు చేస్తున్నాం. అక్రమ నిర్మాణాలను తొలగిస్తాం.

– విజయ్‌కుమార్, డీసీ, గాజులరామారం సర్కిల్

నిమజ్జనానికి సిద్ధమవుతున్న సూరారం చెరువు, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తున్న అధికారులు

నేడు మట్టి విగ్రహాల పంపిణీ

ABN ఆంధ్రజ్యోతి

కేపీహెచ్‌బీకాలనీ: మట్టి గణపతే మహాగణపతి అనే నినాదంతో ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ప్రతి ఏడాది నిర్వహించే మట్టి గణనాధుల విగ్రహాల పంపిణీని గురువారం సాయంత్రం 4 గంటలకు చేపట్టింది. కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని కేపీహెచ్‌బీ మూడోఫేజ్ లోని రమ్యాగ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, వివేకానంద్, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, మూసాపేట్ సర్కిల్ డీసీ నరేందర్‌గౌడ్, కేపీహెచ్‌బీ సీఐ సీహెచ్ కుషాల్కర్ హాజరుకానున్నారు. భక్తులు ఈ కార్యక్రమానికి హాజరై మట్టి వినాయక విగ్రహాలను తీసుకెళ్లి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలి.

'విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి'

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

షాపూర్‌నగర్: తెలంగాణ విమోచన దినాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్. మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పోరాట ఫలితంగా నిజాం దాశ్యశృంకనాలను పడగొట్టి, రజాకార్ల అరాచకాలను ఎద్కుర్కొని ఎందరో యోధుల ప్రాణాల త్యాగాలతో ఈ రాష్ట్రానికి 1948 సెప్టంబర్ 17న విమోచనం లభించిందన్నారు. పక్కరాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా విమోచన దినోత్సవాన్ని జరుపుతున్నాయని, కానీ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రం రాకముందు విమోచన దినాన్ని నిర్వహించి రాష్ట్ర అవతరణ తర్వాత మరిచిందన్నారు. విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు లక్ష్మీపతిరాజు, జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి నటరాజ్‌గౌడ్, ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి కె. రాజాగౌడ్, అశంబ్లీ కన్వీనర్ శంకర్‌రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి చంది శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

'హమాలీలకు స్మార్ట్‌కార్డులివ్వాలి'

సమావేశంలో మాట్లాడుతున్న రిటైర్డ్ కమిషనర్ ప్రసాద్‌శాస్త్రి

షాపూర్‌నగర్: హమాలీలకు జీఎస్టీ వద్దని, స్మార్ట్‌కార్డులను అందజేయాలని ఇన్‌కం టాక్స్ రిటైర్డ్ డిప్యూటీ కమిషనర్ వీఎస్. ప్రసాద్‌శాస్త్రి అన్నారు. షాపూర్‌నగర్, జీడిమెట్ల హమాలీ కార్మికుల అడ్డామీద ఏరియా అధ్యక్షుడు కె.స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రసాద్ శాస్త్రి మాట్లాడుతూ పారిశ్రామికవాడల్లో పనిచేస్తున్న కార్మికులకు జీఎస్టీ విధించడం చట్టవిరుద్ధమన్నారు. అసంఘటిత కార్మికులకు జీఎస్టీ ఎలా వసూలు చేస్తారని మండిపడ్డారు. హమాలీలకు కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ కార్డులు పది సంక్షేమ పథకాలతో కూడిన స్మార్ట్‌కార్డులు పంపిణీచేసి ఆదుకోవాలన్నారు. మేడ్చల్ జిల్లా కార్యదర్శి జి. ఐలయ్య మాట్లాడుతూ జీఎస్టీ వచ్చిన తర్వాత హమాలీలకు పనిలేకుండా పోయిందన్నారు. కార్యక్రమంలో సత్తిరెడ్డి, సుంకిరెడ్డి, సీఐటీయూ కార్యదర్శి బీరప్ప, దేవయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం

షాపూర్‌నగర్: పరిశ్రమల్లో, భవననిర్మాణంలో పనిచేస్తున్న కార్మికులకు విధినిర్వహణలో ప్రమాదాలు జరిగితే వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. బుధవారం షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసంలో జరిగిన కార్యక్రమంలో సెంట్రింగ్ కాంట్రాక్టర్ వెంకట్రావు అనారోగ్యం వలన చనిపోగా అసోషియేషన్ వారు 25 వేల నగదును మృతుడి భార్యకు శ్రీశైలంగౌడ్ చేతులమీదుగా అందజేశారు. మృతుడి కుటుంబానికి అసోషియేషన్ సభ్యులు పెద్ద మనసుతో సాయం చేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రింగ్ అసోషియేషన్ అధ్యక్షుడు చాంద్‌బాషా, సెక్రెటర్ ఎండి.మగ్బుల్, చైర్మన్ డి.పద్మారావు, సాగర్, కుమ్మరి నర్సింహులు పాల్గొన్నారు.

మృతిచెందిన కార్మికుడి భార్యకు ఆర్థికసాయం అందజేస్తున్న శ్రీశైలంగౌడ్

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
హరిబాబు : 9985411086
పున్నారావు : 9985921366

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించాలి: బీజేపీ

ఐడీఏబొల్లారం: విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని బీజేపీ రాష్ట్ర మజ్దూర్‌సెల్ జాయింట్ కన్వీనర్ కొత్వాల్ కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం ఐడీఏబొల్లారం బీజేపీ కార్యాలయంలో ఆయన కార్యకర్తలతో సమావేశమైయ్యారు. ఆయన మాట్లాడుతూ ఉద్యమం సమయంలో విమోచన దినాన్ని అధికారికంగా ప్రకటించాలన్న కేసీఆర్ టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత విమోచనదినంగా ప్రకటించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు.

లోకల్ గైడ్
localguide

కుత్బుల్లాపూర్ సర్కిల్ సమాచారం

కుత్బుల్లాపూర్ సర్కిల్-25 రంగారెడ్డినగర్ (127), సుభాష్‌నగర్ (130), కుత్బుల్లాపూర్ (131), జీడిమెట్ల (132) డివిజన్‌ల పరిధిలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది.ఫోన్‌నెంబర్‌లు, వివరాలు

ఎన్.సుధాంష్,	డిప్యూటీ కమిషనర్ అడ్మిన్	9963854999
రాజ్‌కుమార్	ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్	8008068822
రమేష్	డిప్యూటీ ఈఈ	9908732030
ఏ.వీ.లక్ష్మీ	ఏఈ.హెచ్‌డీ	7331189497
సురేందర్‌నాయక్	ఏఈ (130)	7331186859
మల్లారెడ్డి	ఏఈ (131)(127)	7995020431
భానుప్రకాశ్‌నాయుడు	ఏఈ(132)	9701365523
శ్రీనివాస్	ఏఈ (ఎలక్ట్రికల్)	9959226643
శ్రీనివాస్‌యాదవ్	ఏసీపీ	9949994016
సాయిబాబా	టీపీఎస్	9030086036
వాణి	టీపీబీవో	7995020443
రామకృష్ణ	జూనియర్ అసిస్టెంట్	9866484843
ఆర్.పద్మావతి	సీనియర్ అసిస్టెంట్	9000994013
సిహెచ్‌కృష్ణ	ఏఎంసీ	8978901241
ఎం.శ్రీనివాస్‌రెడ్డి	సీనియర్ అసిస్టెంట్	9000994024
ఏ.హరిబాబు	సీనియర్ అసిస్టెంట్	9000994012
కె.సత్యనారాయణ	సీనియర్ అసిస్టెంట్	9849907685
ఎస్ఏ.మంజూర్ అహ్మద్	ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్	9704990970
సయ్యద్ అజీమొద్దీన్	ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్	9989930445
పిఎస్.నారాయణ	ట్యాక్స్‌ఇన్‌స్పెక్టర్	9000115347

అంగన్‌వాడీ కేంద్రాల్లో సమస్యల పరిష్కారానికి ఈ నెంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చు.

ఉదయశ్రీ	ప్రాజెక్ట్ అధికారిణి	9032104600
చింతల్, జీడిమెట్ల, జగద్గిరిగుట్ట సెక్టార్లు		
శబరి	సూపర్‌వైజర్	7095557532
గాజులరామారం, సుభాష్‌నగర్, సూరారం సెక్టార్లు		
సునంద	సూపర్‌వైజర్	7095557534
కుత్బుల్లాపూర్, రంగారెడ్డినగర్ సెక్టార్లు		
సరోజనిదేవి	సూపర్‌వైజర్	7095557533

పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ సమాచారం

సాయిశేఖర్	బాలానగర్ జోన్ డీసీపీ	9491060901
శ్రీనివాస్‌రావు	ఏసీపీ	9490617467
రవిచంద్ర	సీఐ	9490617229
వెంకటేశం	ఎస్ఐ	9491030068
శ్రీనాథ్	ఎస్ఐ	9490617268
ప్రేమ్‌కుమార్	ఎస్ఐ	9493549406
శ్రీనివాస్	ఎస్ఐ	9491039068
సత్యనారాయణ	ఎస్ఐ	9849801505
గౌతమ్	ఎస్ఐ	990578260
పరుశురాం	క్రైం ఎస్ఐ	8333993510

జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ సమాచారం :

పోలీస్‌స్టేషన్ పరిధిలో జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు ఆయా సెక్టార్లలోని ఎస్సైలకు సమాచారం అందించగలరు .

జగద్గిరిగుట్ట సెక్టార్ - 1

అంజయ్యనగర్, జగద్గిరినగర్, సంజయ్‌పురి కాలనీ, దేవమ్మబస్తీ, బీరప్ప నగర్, మగ్దుమ్‌నగర్, సీసలబస్తీ, రింగ్‌బస్తీ, దావుద్‌బస్తీ, రాజీవ్ గృహకల్ప, కూనమహాలక్షీనగర్, షిర్డీహిల్స్. ప్రాంతాలలోని వారు...

ఎస్సై గణేష్‌పటేల్ 9491399770

సెక్టార్-2

వేంకటేశ్వరనగర్, పాపిరెడ్డినగర్, ఆర్‌పీకాలనీ, దీనబంధుకాలనీ, కమల ప్రసన్ననగర్, కాలనీల వారు...

ఎస్సై పాండు 8333993533

సెక్టార్ -3

ఎల్లమ్మబండ, ఆల్విన్‌కాలనీ, ఫేజ్1, ఫేజ్ 2, శుభోదయకాలనీ, సాయినగర్, సిక్కులబస్తీ, ధరిణీనగర్ ప్రాంతాల వారు...

ఎస్సై భీంనాయక్ 9491030061

సెక్టార్- 4

రోడామేస్త్రీనగర్, శ్రీనివాస్‌నగర్, ఇందిరానగర్, జహంగీర్‌బస్తీ, సుభాష్ చంద్రబోస్‌నగర్, గాజులరామారం, ఉషోదయకాలనీ, మహదేవపురం..

ఎస్సై మురళీ 9491399771

జగద్గిరిగుట్ట స్టేషన్ 9441399772 నెంబర్‌కు సమాచారం ఇవ్వొచ్చు.

అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష

సమావేశంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే, అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎంవీరెడ్డి

దుండిగల్: తెలంగాణ రాష్ట్రంలోనే ఓడిఎఫ్ విధానాన్ని పూర్తి స్థాయిలో అమలు పరుస్తున్న మేడ్చల్ జిల్లాను కేంద్ర ప్రభుత్వం ఉత్తమ జిల్లాగా ఎంపిక చేసిందని, దీనికి అనుగుణంగా గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచే దిశగా సర్పంచ్‌లు, పంచాయతీల కార్యదర్శులు, పాలక వర్గ సభ్యులు ప్రజలతో మమేకమై పారదర్శంగా యూనిట్‌గా పని చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఎంవీరెడ్డి అన్నారు. ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే వివేకానంద్‌లతో కలిసి బుధవారం కుత్బుల్లాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో గండిమైసమ్మ- దుండిగల్, బాచుపల్లి మండలాల పరిధిలోని 11 గ్రామ పంచాయతీలలో జరుగుతున్న అభివృద్ధి పనులు, చెత్త సేకరణ, డ్రైనేజీ నిర్వాహణ, మరుగుదొడ్ల నిర్మాణం, బహిరంగ మల మూత్ర విసర్జన నిషేదం వంటి అంశాలపై సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, మండల అధికారులతో దాదాపు 5గంటల పాటు సుదీర్ఘ సమావేశం నిర్వహించి, సమస్యలపై చర్చించి గ్రామాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు చేయాల్సిన ప్రణాళికలపై కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగరానికి చేరువలో ఉన్న 11 గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీలను తలపిస్తున్నాయని, ఇక్కడ పనిచేసే సర్పంచ్‌లు చైర్మన్ల హోదా కంటే ఎక్కువేనన్నారు. గ్రామాలలో పార్కుల నిర్వాహణ, వైకుంఠదామాలను నిర్మించాలన్నారు. గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు తయారు చేసుకునేం దుకు ప్రతి నెలా సమావేశం కావాలన్నారు. గ్రామాలలో అభివృద్ధి పనులు, నిధులు వెచ్చించడం, రాబట్టడం వంటి విషయాలలో పంచాయతీ కార్యదర్శులు పని తీరును మార్చుకోవాలన్నారు. హరితహారం పూర్తి స్థాయిలో నిర్వహించని అధికారులపై కఠిన చర్యలు తీసకుకోవాలన్నారు. ఈ సమావేశంలో డీపీఓ సురేష్‌మోహన్, ఆర్డీఓ మదుసుధన్, డీఆర్‌డీఓ కౌటిల్య, తహసీల్దార్ మల్లయ్య, ఎంపీడీఓ అరుణ, ప్రత్యేక అధికారి రవీందర్, జెడ్‌పీ వైస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ సన్నకవిత, వైస్ ఎంపీపీ కొలాన్ కృష్ణారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ రవీందర్‌యాదవ్, అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

గ్రామ పంచాయతీలకు గత సంవత్సర కాలంగా రావాల్సిన నిధులు రావడం లేదని, ఈ విషయాన్ని ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీతోపాటు నేనుకూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కలెక్టర్ అన్నారు. గ్రామాలలో చెత్తను సేకరించి ఎరువుగా మార్చే విధానాన్ని అమలు చేయాలన్నారు. డ్రైనేజీ నిర్వాహణ బాధ్యతగా చేపట్టాలి. మరుగుదొడ్ల నిర్మాణం ఏర్పాటు చేసుకునేలా చూడాల్సిన బాధ్యత సర్పంచ్‌లు, ఈఓలపై ఉందని ఆయన అన్నారు.

స్థలాలు కేటాయించాం

10 గ్రామాలలో చెత్త డంపింగ్ కోసం రూ. 200 కోట్ల విలువ చేసే 23.2ఎకరాల భూములను కేటాయించామని కలెక్టర్ తెలిపారు. ఈ స్థలాల్లో పార్కులు, డంపింగ్ యార్డులు నిర్మించుకోవాలన్నారు. స్థలాలను ఉపయోగించడానికి పంచాయతీ నిధులు వెచ్చిండంతో పాటు దాతల సాయం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. లేదంటే స్థలాలను వేరే గ్రామాలకు కేటాయిస్తామన్నారు. కొంపల్లి గ్రామంలో డంపింగ్ యార్డుకు స్థలం లేదని, గుండ్లపోచంపల్లిలో కేటాయించాలని సర్పంచ్ నాగమణి కలెక్టర్‌ను కోరింది. దీంతో కలెక్టర్ స్థలం కేటాయిస్తూ ఆదేశాలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

అవార్డులందుకున్న ఉద్యోగులకు అభినందన

హరితహారం నిర్వహణలో ప్రభుత్వం మండల ఎంపీడీవో అరుణకు రూ.2లక్షల అవార్డు ప్రకటించగా, దూలపల్లిలో చేపడుతున్న అభివృద్ధి పనులకు సర్పంచ్, ఈఓకు అవార్డు వచ్చింది. ఉత్తమ సేవలు అందించినందుకు డీపీపల్లి ఈవో గోవిందరావుకు, దూలపల్లి బిల్‌కలెక్టర్ నందకుమార్, రెవెన్యూ సర్వేయర్ సదానందంకు, ఆర్ఐ రేణుకకు ఉత్తమ అవార్డులు వచ్చాయి. నిజాంపేట్‌లో కమాఠి పనిచేస్తున్న వెంకన్న డ్రైనేజీ వర్కర్‌కు అవార్డు వచ్చింది. వీరంతా అగస్టు 15న అవార్డులు అందుకున్నారు. బుధవారం కలెక్టర్ వీరిని అభినందించారు.

సమావేశానికి రాని సర్పంచ్‌లకు షోకాజు నోటీసులు ఇవ్వండి

ప్రజా సమస్యలు, అభివృద్ధి నిర్వహణ తీరుపై కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే, అధికారులు వచ్చినప్పుడు సర్పంచ్‌లు హాజరుకావాలి. కానీ సమావేశానికి హాజరు కానీ నలుగురు సర్పంచ్‌లకు షోకాజు నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలని కలెక్టర్ డీపీఓను ఆదేశించారు. ఇలాంటి సమావేశాలకు ఎంపీటీసీలు రాకపోయినా సర్పంచ్‌లు హాజరుకావాలన్నారు.

బాచుపల్లి రోడ్లు అస్తవ్యస్తం

బాచుపల్లి గ్రామంలోని రహదారి మొత్తం చెత్తమయంగా మారింది ఎందుకు అలా ఉందని సర్పంచ్‌ను, పంచాయతీ ఈఓను కలెక్టర్ ప్రశ్నించారు. ఈ రోడ్లలో వీఐపీలు తిరుగుతుంటారు. ఇలా ఉంటే గ్రామం అభివృద్ధి ఎలా చెందుతుందని, బాధ్యతాయుతంగా పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఆదాయం పెంచుకొని ఖర్చు తగ్గించుకోవాలి

గ్రామ పంచాయతీలలో డ్రైనేజీ, విద్యుత్, చెత్త సమస్యలున్నాయి. వాటిని తొలగించి అభివృద్ధి చేసుకోవాలంటే అసెస్‌మెంట్ చేయాలి. పన్ను వసూళు నిత్యం కొనసాగించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆదాయ వనరులు పెంచుకొని ఖర్చులు తగ్గించుకోవాలని హితవు పలికారు.

దూలపల్లి గ్రామాభివృద్ధిపై వివరణ ఇవ్వండి

మండలంలోని ప్రగతినగర్ గ్రామ పంచాయతీలో అభివృద్ధి కనిపిస్తోంది. దూలపల్లి గ్రామాన్ని ఎలా అభివృద్ధి చేస్తున్నారని ఈఓను కలెక్టర్ ప్రశ్నించారు.

పనులు చేయించి పేరు తెచ్చుకోవాలి: ఎంపీ మల్లారెడ్డి

కలెక్టర్ ఎంవీరెడ్డి చెప్పిన విధంగా సర్పంచ్‌లు, అధికారులు, గ్రామాల్లో పనులు చేయించి, ప్రజల్లో పేరు తెచ్చుకోవాలని ఎంపీ మల్లారెడ్డి సూచించారు. మనం పదవుల్లో ఉన్నంతకాలం మంచి పనులు చేస్తేనే ప్రజలు గుర్తిస్తారు. గ్రామాల్లో ప్రజలకు కావాల్సిన పార్కులు, వైకుంఠదామాలు, చెత్త, డ్రైనేజీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి. రాజకీయాలకు అతీతంగా వర్గ విభేదాలు లేకుండా అందరినీ కలుపుకొని ముందుకు సాగాలని ఎంపీ సూచించారు.

పనిచేస్తూ.. చేయించే కలెక్టర్: ఎమ్మెల్యే వివేకానంద్

నిత్యం పని చేస్తూ అధికారులతో పనిచేయించే కలెక్టర్ మేడ్చల్ జిల్లాకు రావడం ప్రజల అదృష్టమని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్పంచ్‌లు బాధ్యతాయుతంగా పని చేయాలని, ఏ సమస్య ఉన్నా కలెక్టర్ దృష్ఠికి తీసుకెళ్తే పరిష్కారం లభిస్తుందన్నారు. ఇలాంటి సమావేశాలు సర్పంచ్ బాధ్యతలను గుర్తు చేస్తుందన్నారు. ఇప్పటికే నా వంతుగా కలెక్టర్ దృష్టికి 18 సమస్యలను తీసుకెళ్లానని, అవి త్వరలో పరిష్కారమవుతాయన్నారు. గ్రామాలలో రోజూ ఒక గంట హరితహారం కొనసాగించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్నీ రకాలుగా అభివృద్ధి చేయాడానికి ముందుంటుందని ఎమ్మెల్యే అన్నారు.

గ్రామంలో ప్రస్తుతం తడిచెత్త పోడి చెత్త వేరుచేయిస్తున్నాం. మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేయించాం. చెత్త నిర్వాహణ ఒక వార్డు సభ్యుడికి రెండు సంవత్సరాలు కాంట్రాక్ట్ ఇచ్చాం. పన్నులు కూడా సకాలంలో వసూళు చేసి అభివృద్ధి చేస్తున్నామని ఈఓ మధుసూదన్‌రెడ్డి వివరించారు.

వేతనాలు పెంచండి

పారిశుధ్య కార్మికులకు జీహెచ్‌ఎంసీలో ఇస్తున్న కార్మికుల వేతనాల కంటే అదనంగా పెంచాలని కలెక్టర్ సూచించారు. సిబ్బంది ఎక్కువగా ఉంటే తొలగించి ఉన్న సిబ్బందికి మాత్రమే వేతనాలు పెంచండి.

గెస్ట్ లెక్చరర్ల ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

కూకట్‌పల్లి: కూకట్‌పల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్లుగా పనిచేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డా.సీహెచ్.ప్రసాద్ తెలిపారు. సంస్కృతం, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఇంగ్లిష్, కంప్యూటర్ సైన్స్ సబ్జెక్ట్‌లో బోధించేందుకు లెక్చరర్లు అవసరమని తెలిపారు. ఎంఏ సంస్కృతం, బీపీఈడీ పీజీ, ఎంఫిల్, ఎంఏ ఇంగ్లిష్, ఎంసీ ఏ, బీటెక్‌లో 55 శాతం ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన సూచించారు. 28న 2గంటలకు ధ్రువీకరణ పత్రాలతో కూకట్‌పల్లి జాతీయ రహదారి పక్కనే ఉన్న కళాశాలకి రావాలని ఆయన కోరారు. డెమో క్లాసుల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తామని తెలిపారు.

శివశక్తి కల్చరల్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

కేపీహెచ్‌బీకాలనీ: గణేశ్ ఉత్సవాలను పురస్కరించుకొని కేపీహెచ్‌బీ మూడోఫేజ్ రమ్యాగ్రౌండ్ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కట్టా నర్సింగరావు, ఉపాధ్యక్షుడు ఉప్పల నరసింహరావు, ప్రధాన కార్యదర్శి మండవ సుబ్రహ్మణ్యం, కార్యనిర్వాహక కార్యదర్శి టి.సీహెచ్.గాలిరెడ్డి, కోశాధికారి చిలుకూరి గోవిందరాజు, కార్యవర్గ సభ్యులుగా చింతా రామారావు, వి.సుబ్రమణ్యేశ్వరరావు, పి.హరినాథబాబు, గౌరవ అధ్యక్షుడిగా జనగాం రమేష్‌రెడ్డి, సలహాదారుడిగా కాముని నరసింహారెడ్డి, డీవీబీఎన్ భద్రం, చావా హనుమంతరావు తదితరులు ఉన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి
Hello Andhra Jyothi
మీ ప్రాంతంలోని సమస్యలను
ఈ నెంబర్‌లకు ఫోన్ చేసి తెలపొచ్చు

బేగంపేట -	9985411082
అమీర్‌పేట -	9393482469
పద్మారావునగర్-	9291347147
సనత్‌నగర్-	9866305718
రాంగోపాల్‌పేట-	9000532942

ABN ఆంధ్రజ్యోతి

మట్టి గణపతే..మహాగణపతి

నేడు ప్రతిమల పంపిణీ

బేగంపేట: పర్యావవరణ పరిరక్షణకు మట్టి గణపతులే మేలు అని ఎబీఎన్-ఆంధ్రజ్యోతి విసృత ప్రచారం చేస్తోంది. 'రసాయనలతో తయారు చేసిన గణపతులు వద్దు... మట్టి గణపతులే ముద్దు' అనే నినాదంతో ఏడెళ్లుగా మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తోంది. ఈ క్రమంలోనే గురువారం బల్కంపేటలో మట్టి ప్రతిమలను పంపిణీ చేయనున్నారు.

బల్కంపేటలోని బీకేగూడ వార్డు కార్యాలయం వద్ద సాయంత్రం 4గంటలకు ఎబీఎన్-ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, సెంట్రల్ జోన్ కమిషనర్ రఘుప్రసాద్, సర్కిల్-17,18 ఉపకమిషనర్లు శ్రీనివాస్, సత్యనారాయణ, కార్పొరేటర్లు లక్ష్మీ బాల్‌రెడ్డి, శేషుకుమారి పాల్గొననున్నారు.

విద్యావ్యవస్థ అభివృద్ధికి కృషి చేస్తా: కన్నూరి

ఎమ్మెల్సీ రామచంద్రారావు నుంచి నియామక పత్రాన్ని అందుకుంటున్న కన్నూరి క్రాంతికుమార్

సనత్‌నగర్: 10 సంవత్సరాలుగా బీజేపీ బలోపేతానికి చేసిన కృషికిగాను బీజేపీ గ్రేటర్ హైదరాబాద్ ఎడ్యుకేషన్ సెల్ కన్వీనర్‌గా ఎస్ఆర్‌టీకి చెందిన కన్నూరి క్రాంతికుమార్ నియమితులయ్యారు. బీజేపీ నగర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ రామచంద్రరావుకు కన్నూరి కృతజ్ఞతలు తెలిపారు. గత కార్యవర్గంలో పార్టీ నగర జాయింట్ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూ, విద్యావ్యవస్థ బలోపేతానికి కృషిచేసినందుకు గాను ఈ బాధ్యతను అప్పగించారని తెలిపారు. ఇందుకు సహకరించిన నగర బీజేపీ నగర జనరల్ సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి, అట్లూరి రామకృష్ణ, సనత్‌నగర్ అసెంబ్లీ బాధ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

మానవ హక్కులపై ప్రజల్లో అవగాహన

పంజాగుట్ట: మానవ హక్కులపై ప్రజల్లో అవగాహన కల్పించనున్నట్లు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సౌత్ రీజియన్ చైర్మన్ షేక్ ఖలీఫాతుల్లా బాషా అన్నారు. సోమాజిగూడలోని హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో బుధవారంఏర్పాటు చేసినవిలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడారు. ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల్లో పేద వర్గాలకు, మైనార్టీలకు న్యాయం జరగడం లేదన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైన ఫిర్యాదు చేయడానికి టోల్ ఫ్రీ నెంబర్లను ఏర్పాటుచేశామన్నారు. వివిధ ప్రాంతాల్లో మానవ హక్కులపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 10లోపు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహించి నగరంలో రాష్ట్ర సదస్సును నిర్వహిస్తామన్నారు. సీఎం కేసీఆర్‌ను ఆహ్వానిస్తున్నామని చెప్పారు. టోల్ ఫ్రీ నెంబర్ 1800 2000 595, హెల్ప్‌లైన్ నెంబర్ 8080 156 156. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, శ్రీనివాస్‌రావు, విశాఖపట్నం జిల్లా అధ్యక్షురాలు పద్మ, అర్బన్ జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జి రాములు, ఏబీ బీసీ యూత్ విభాగం అధ్యక్షుడు రాజ్ కిరణ్; సాజిత్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

గణేశ్ ఉత్సవాలకు పటిష్ఠ బందోబస్తు

- 300 మంది అదనపు బలగాల మోహరింపు
- ప్రతీ మండపం జియో ట్యాబ్‌కు అనుసంధానం
- ఆన్‌లైన్‌లో 533 మండపాలకు దరఖాస్తుల స్వీకరణ
- నిర్వాహకులు నిబంధనలు పాటించాలి
- 'ఆంధ్రజ్యోతి'తో ఎస్సార్‌నగర్ సీఐ వహీదుద్దీన్

వహీదుద్దీన్, ఇన్‌స్పెక్టర్, ఎస్సార్‌నగర్

ఇంటర్వ్యూ...

అమీర్‌పేట: రేపటి నుంచి ప్రారంభమై 9 రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే గణేష్ నవ రాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకునేందుకు 300 మంది అదనపు బలగాలను వినియోగిస్తున్నట్లు ఎస్సార్‌నగర్ సీఐ వహీదుద్దీన్ వెల్లడించారు. ఉత్సవాల నిర్వహణపై బుధవారం ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు వివరాలను వెల్లడించారు. ఇప్పటి వరకు ఆన్‌లైన్‌లో 533 దరఖాస్తులు స్వీకరించి అనుమతులు కూడా ఇచ్చాం. శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా ప్రతీ మండపాన్ని జియో ట్యాబ్‌కు అనుసంధానం చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామన్నారు. గతంలో కంటే అదనంగా మండపాలు ఏర్పాటు కావడంతో 5 లేక 6 మండపాలను ఒక క్లస్టర్‌గా చేసి ఇద్దరేసి కానిస్టేబుళ్లను నియమిస్తామన్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు ఆయా మండపాల వద్ద విధులు నిర్వహిస్తారని పేర్కొన్నారు. రాత్రి 12 దాటాక విధులు ముగించుకొని మండపాల వద్ద ఉండే వాలంటీర్లకు తగు సలహాలు, సూచనలు ఇచ్చి తిరిగి మరుసటి రోజు యథావిధిగా విధులు నిర్వహిస్తారన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలన్నారు. ఈ ఉత్సవాలకు ఎలాంటి డీజేలు, లౌడ్ స్పీకర్లు అనుమతి లేదన్నారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే పూజా కార్యక్రమాలు భక్తిగీతాలకు అనుమతులు ఉంటాయన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసేవారు మండపానికి 130 రూపాయల చలాన, నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్, ఎలక్ట్రిసిటీ అనుమతి తప్పనిసరి అన్నారు. వినాయక విగ్రహాలతో నిమజ్జనానికి వెళ్లేవారు కండిషన్‌లో ఉన్న వాహనాలను ఎంచుకోవాలన్నారు. మద్యం తాగి వాహనాలను నడిపేవారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

- బోరబండ, రాజీవ్‌నగర్, ఎర్రగడ్డ, సనత్‌నగర్ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు రూట్ మ్యాప్‌ను తయారు చేశామన్నారు. ఎర్రగడ్డ మీదుగా వచ్చే వాహనాలు ఉమేశ్‌చంద్ర విగ్రహం పోలీస్‌స్టేషన్, కనకదుర్గ టెంపుల్ నుంచి కుడి, ఎడమ వైపులుగా వెళ్లే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఫతేనగర్, సనత్‌నగర్, బల్కంపేట నుంచి వచ్చే నిమజ్జన వాహనాల కోసం ఎస్సార్‌నగర్ రోడ్లు భవనాల శాఖ కార్యాలయం ముందు పెట్టిన రోడ్డు డైవర్షన్ ఇనుప గేట్లను తొలగిస్తామన్నారు. అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే వినాయక ఉత్సవాలల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 12 మంది సెక్టార్ ఎస్ఐలు తమ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తూ అందుబాటులో ఉంటారన్నారు. పోలీసులకు మండపాల నిర్వాహకులు పూర్తిగా సహకరించాలన్నారు.

30న కన్యకాపరమేశ్వరీ జీవిత చరిత్రపై ప్రవచనం

ఖైరతాబాద్: ఆర్యవైశ్యుల కులదైవమైన వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి జీవిత చరిత్రపై ఈ నెల 30వ తేదీన రవీంద్రభారతిలో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ఆధ్యాత్మిక ప్రవచనం నిర్వహిస్తున్నట్లు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు గంజి రాజమౌళిగుప్తా తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మధ్యాహ్నం 12.30 గంటల నుంచి రవీంద్రభారతిలో ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఆర్యవైశ్యుల కులదైవం, విశ్వమాత, కన్యకాపరమేశ్వరి జన్మవృత్తాంతం, ఆర్యవైశ్యుల కులాభివృద్ధికి ఆమె చేసిన త్యాగం, వైశ్యుల ఇంట్లో జన్మించడానికి గల కారణాలు తదితర విషయాలపై చాగంటి ఆధ్యాత్మిక ప్రవచనం ఉంటుందని తెలిపారు. ఆర్యవైశ్యులు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఐవీఎఫ్ తెలంగాణ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ పాల్గొన్నారు.

● ఎస్ఆర్‌టీ రోడ్లపై మట్టి తొలగింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మట్టి, రాళ్లను, పైపులను తొలగించే కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న అధికారి వంశీ

సనత్‌నగర్: సనత్‌నగర్ డివిజన్‌లోని ఎస్ఆర్‌టీ 981,1373 ప్రాంతాల్లో మూడు నెలల కిందట డ్రైనేజీ పనుల నిమిత్తం రోడ్లను తవ్వి మట్టిని రోడ్డుపై వదిలివెళ్లారు. ఇటీవల కురిసిన వర్షానికి బురదమయమైంది. 'రోడ్డు తవ్వారు... వదిలేశారు...'అనే శీర్షికన ఆంధ్రజ్యోతి దినపత్రిక బుధవారం ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. వాటర్‌వర్క్స్ మేనేజర్ వంశీ ఆధ్వర్యంలో హిందూ పబ్లిక్ స్కూల్, హనుమాన్ దేవాలయ రహదారిపై మట్టి, రాళ్లను తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ కాంట్రాక్టర్ డ్రైనేజీ పైపులైన్లను వేసిన తరువాత అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉండడంతో మట్టిని, రాళ్లను తొలగించలేదని తెలిపారు. డివిజన్‌లోని అన్నిప్రాంతాల్లోనూ మట్టి, రాళ్లు, చెట్లను తొలగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అనూప్,తదితరులు పాల్గొన్నారు.

గణేశ్ దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ విజయారెడ్డి

ఖైరతాబాద్: వినాయక నవరాత్రుల్లో 11 రోజుల పాటు ప్రతీ యేటా పాటించే గణపతి దీక్ష పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. కార్పొరేటర్ విజయారెడ్డి, గణేశ్ దీక్ష చైర్మన్ హనుమంతరావు, విగ్రహ శిల్పి రాజేంద్రన్, ఉత్సవ కమిటీ చైర్మన్ సింగరి సుదర్శన్, ఉపాధ్యక్షుడు మహేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

'మధ్యప్రదేశ్ పర్యాటకులను ఆకర్షిస్తోంది'

మాట్లాడుతున్న శ్రీకాంత్ పాండే

సోమాజిగూడ: దేశ వ్యాప్తంగా మధ్యప్రదేశ్ పర్యాటక ప్రాంతాలు పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తున్నాయని మధ్యప్రదేశ్ పర్యాటక మండలి అడిషనల్ మేనేజింగ్ డైరెక్టర్, ఐఎఎస్ అధికారి డాక్టర్ శ్రీకాంత్ పాండే అన్నారు. నగరంలో నిర్వహించిన రోడ్‌షోలకు విశేష స్పందన వస్తోందన్నారు. బుధవారం సోమాజిగూడలోని హోటల్ పార్కులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయ్ చౌదరితో కలిసి ఆయన మధ్యప్రదేశ్‌లో ఉన్న పర్యాటక ప్రాంతాల వివరాలను వెల్లడించారు. దేశ వ్యాప్తంగా మధ్యప్రదేశ్ టూరిజం పర్యటకులను ఆకర్షిస్తోందన్నారు. ప్రతీ ఏటా సందర్శకుల సంఖ్య పెరుగుతుందన్నారు.

ఎర్రగడ్డ రైతు బజార్‌లో కూరగాయల ధరలు(కి. రూపాయలలో)

ఎర్రగడ్డ: టమాట 43, నల్లవంకాయ 23, పొడుగు వంకాయ 23, బెండకాయ 25, పచ్చిమిర్చి 23, బజ్జి మిర్చి 30, క్యాప్సికం 37, పచ్చ కాకరకాయ 18, తెల్ల కాకర 13, పందిరి బీర 21, బీర 15, క్యాబేజి 15, క్యారెట్ 40, దొండకాయ 13...26, బీన్స్ 33, గింజ చిక్కుడు 43, చిక్కుడు 23, గోకరకాయ 21, కీర 13, దోసకాయ 18, బీట్‌రూట్ 23, ఉల్లిగడ్డ 26, ఆలుగడ్డ 14, చామగడ్డ 25, కందగడ్డ 18, కాలీఫ్లవర్ 13, సొరకాయ 13, పొట్లకాయ 13, అల్లం కోహిర్ (పావు కిలో)15, తెల్ల అల్లం (పావుకిలో) 15, వెల్లుల్లి (పావుకిలో) 20.

మట్టి గణపతే మహాదైవం

●ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో పూజా ఫలితం శూన్యం ●పండుగ పరమార్థం పర్యావరణ హితమే

సనత్‌నగర్: ఓ బొజ్జ గణపయ్య... నీ బంటు నేనయ్య... అంటూ కోరి కొలిచే భక్తులకు ఆ లంబోదరుడు సుఖ సంతోషాలను అందిస్తాడు. ఉండ్రాళ్లు, పాయసం, గరికలను అమితంగా ఇష్ట పడే గణపతి పర్యావరణానికి నిలువెత్తు నిదర్శనం. ప్రతిమ తయారీ నుంచి పూజకు వాడే అన్నీ ప్రకృతిలో సహజసిద్ధంగా లభించేవే. కానీ ఆయనకు నియమనిష్టలతో చేసే పూజలు సహజత్వం ఎంతో మనకు తెలిసిన విషయమే..

●సాంకేతికత పెరిగిన కొద్దీ వ్యక్తి కృత్రిమానికి బానిసగా మారుతున్నాడు. ఇలా పూజలో కూడా రసాయనాలతో రూపొందించిన ప్రతిమలు, పూజా సామగ్రిని వినియోగిస్తున్నారు. చివరికి పూజా అలంకరణ, ఇంటి అలంకరణకు కూడా కృత్రిమ సాధనాలను, విద్యుత్ పరికరాలను వినియోగిస్తున్నారు. ఇంటిలోని పరిస్థితి ఇలా ఉంటే బయట ఏర్పాటు చేసే మండపాలలో విధివిధానాలను పూర్తిగా పక్కనబెడుతున్నారు. పూజా విధానాన్ని కాదని... హంగులు, ఆర్భాటాలకు తావిస్తున్నారు. దీని వల్ల తాత్కాలిక ఆనందం లభించినప్పటికీ అసలైన పూజ ఫలించదని పురోహితులు చెబుతున్నారు. అంతేకాకుండా మట్టి వినాయకులతో కాలుష్యాన్ని కొంత మేరకైనా నివారించవచ్చునని కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ప్రచారాలు చేస్తున్నారు.

● మట్టి ప్రకృతిలో భాగం... పంచ భూతాలలో ఒకటైన మట్టితో గణనాథుని ప్రతిమలు తయారుచేస్తే ప్రతిఫలం నేరుగా లభిస్తుందని పురోహితులు చెబుతున్నారు.

మట్టి పరమార్థం

మట్టి సహజమైనది కావడం, అందులోని మిగిలిన వస్తు సామగ్రి తయారవడం దాని శక్తిని తెలియజేస్తోంది. గృహ నిర్మాణాలకు గానీ ఇతర నిర్మాణాలకు గానీ పునాదులు భూమి నుంచే వెలుస్తాయి. తనలో శక్తిని నిలుపుకున్న మట్టి ప్రతిమ ద్వారా పూజిస్తే ఆ పూజలు నేరుగా గణపతికి చేరుతాయని పండితులు చెబుతున్నారు. మట్టి ద్వారా చెరువులలో పూడిక తీసినట్లు ఉంటుంది. చెరువుల్లో నీరు చేరుతుంది. తద్వారా గణనాథుని నిమజ్జనం చేస్తే ఆ మట్టిలోని మూలాలు పరుచుకుంటుటంది. ఔషధ గుణాలను సహజంగా మట్టితో ఉంటాయి. సృజనాత్మకత పెరుగుతోంది.

వినాయక చవితి పూజా విధి, వినాయకుని ప్రతిమను రూపొందించడానికి పుట్ట మట్టినే ఎంచుకోవాలి.దానికి 21 పత్రాలతో పూజ చేయాలి. 21 రకాల పత్రులు అనేవి సాధారణమైన ఆకులు కావు. ఇవన్నీ మహోత్కృష్టమైన, మహా శక్తి వంతమైన ఔషదాలు. వాటితో పూజలు చేయడం వలన కొత్త మట్టితో చేసిన ప్రతిమతో కలిసి వీచే గాలి మనలోని అనారోగ్యాన్ని హరించి వేస్తుంది. నవరాత్రుల పూజ తర్వాత ఆ పత్రితో పాటు మట్టి విగ్రహాన్ని కూడా నదులు, చెరువులు, భావుల్లో నిమజ్జనం చేయడం, అలా నీటిలో కలిపిన మట్టి 21 రకాల పత్రి కలిసి 23 గంటలయ్యాక తమలో ఉన్న ఔషద గుణాలను ఆ జలంలోకి వదిలేస్తాయి. అవి నీటిలోని బ్యాక్టీరియాను నిర్మూలించి జలంలో ఆక్సీజన్ శాతాన్ని పెంచుతాయి. ఇది గణనాథుని నిమజ్జనం రహస్యం.

పత్రిలోని ఔషధ గుణాలు

గణనాథునికి చేసే పత్ర(21 ఆకుల)పూజ చాలా విశిష్టమైంది. ఈ ఔషధ మొక్కలను ఆయుర్వేదంలోనూ వాడతాం. అవి మాచీపత్రం, బృహతీపత్రం, మారేడుపత్రం, గరికపత్రం, ఉమ్మెత్త పత్రం, రేగిపత్రం, గందకీపత్రం, ఉత్తరేణిపత్రం, తులసీపత్రం, మామిడిపత్రం, గన్నేరుపత్రం, విష్ణుకాంత పత్రం,

దానిమ్మపత్రం, దేవదారుపత్రం, మరుదం పత్రం, సిందూపత్రం(వావిలాకు), సన్నజాజి పత్రం, గందకీపత్రం, జమ్మిపత్రం, రావిపత్రం, తెల్లమద్దిపత్రం, తెల్లజిల్లేడుపత్రం వీటిని నవరాత్రుల పూజల్లో ఉపయోగిస్తుంటారు.

పర్యావరణాన్ని రక్షించాలి

మట్టిగణపతిలను ప్రతిష్ఠించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చు. గణపతి పూజలకు రసాయనాలతో రూపొందించే సామగ్రిని వినియోగించరాదు. హంగూ, ఆర్భాటాలకు పోకుండా గణపతిని నవరాత్రి ఉత్సవాల్లో మట్టి గణపతులను పూజించవచ్చు. తద్వారా మట్టి ప్రతిమల వాడకం ద్వారా అంతా మేలు జరుగుతుంది.

\- ఎచెన్ సురేష్, సనత్‌నగర్

21 రకాల పత్రాలతో పూజించాలి

గణపతి పూజలో వినియోగించే 21 పత్రాలలో ఔషధ గుణాలు ఉంటాయి. ఈ పత్రాలను ఆయుర్వేదంలో కూడా వాడతారు. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పర్యావరణానికి ఎటువంటి నష్టం వాటిల్లదు. ప్రకృతి సహజంగా దొరికే మొక్కలను పూజించడం ద్వారా ఫలితంగా ఆరోగ్యంగా ఉండవచ్చు.

\- వరప్రసాద్. తులసీనగర్

రంగు విగ్రహాలతో నీరు కలుషితం

మట్టి గణపతిని ప్రతిష్ఠించటం ద్వారా నిమజ్జన సమయంలో నీటిలో వెంటనే కరిగిపోతుంది. తద్వారా చెరువులు, నదులలో కాలుష్యం ఏర్పడదు. రంగు ప్రతిమలతో చేసిన విగ్రహాలలో ఇనుము, కొబ్బరిపీచు, కృత్రిమ రసాయనాల వల్ల నీరు కలుషితమవుతుంది. అది పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి ముప్పు.

\- జ్యోతి స్వరూప, బీకేగూడ

ముగ్గురు రౌడీ షీటర్ల బైండోవర్

నాంపల్లి: హబీబ్‌నగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు మహమ్మద్ సాధిఖ్ (27) ఎండీ హనీఫ్ (49) ఎం. హనీఫ్ (45)ను బుధవారం మేజిస్ట్రేట్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఇన్‌స్పెక్టర్ పి.మధుకర్ స్వామి తెలిపారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
హరిబాబు : 9985411086
అశోక్ : 9985401223

ఇద్దరు పిల్లలతో డాక్టర్ అదృశ్యం

రాయదుర్గం: ఓ డాక్టర్ తన ఇద్దరు పిల్లలతో కలిసి ఇంటి నుంచి వెళ్లి అదృశ్యమైన సంఘటన రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ గంగాధర్ తెలిపిన వివరాల ప్రకారం... గచ్చిబౌలి టెలికాంనగర్‌లోని ఎల్ అండ్ టీ టవర్స్‌లో నివసించే డాక్టర్ శ్వేతాచౌదరి తన ఇద్దరు పిల్లలు చేతన్, వేదలతో కలిసి మంగళ వారం సాయంత్రం ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఎంత వెతికినా ఫలితం లేకపోవడంతో ఆమె భర్త అహాషేక్ చౌదరి రాయదుర్గం పోలీసులకు బుధ వారం ఫిర్యాదు చేశాడు.

ఓల్డ్ నల్లగుట్ట ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల విద్యార్థులకు మట్టి గణపతులను అందజేస్తున్న మంత్రి తలసాని, కార్పొరేటర్ అత్తెల్లి -రాంగోపాల్‌పేట్

పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలే శ్రేష్ఠం

మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్

అమీర్‌పేట: పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాల ఏర్పాటుకు దృష్టి సారించాలని అమీర్‌పేట కార్పొరేటర్ శేషుకుమారి పిలుపునిచ్చారు. ఎస్సార్‌నగర్‌లోని వెంకటేశ్వర ఆలయం ముందు బుధవారం పార్టీ శ్రేణులతో కలిసి జీహెచ్‌ఎంసీ అందజేసిన 50 విగ్రహాలతో పాటు ఒక మొక్కను స్థానికులకు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. మట్టి విగ్రహాలతో కలిగే ప్రయోజనాలను నగర ప్రజలకు జీహెచ్‌ఎంసీ, పీసీబీ అవగాహన కలిగించడం అభినందనీయమన్నారు. మట్టి విగ్రహాలతో ఎలాంటి అనర్థాలు జరిగే ప్రమాదం లేదన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్ యాదవ్, వనం శ్రీనివాస్, సాయి, లలిత, నారాయణరాజు, కూతురు నర్సింహ, లలిత గోపీచౌహాన్, ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.

జీఎస్టీతో మహిళలకు ఒరిగిందేమీ లేదు

న్యాయంకోసం ఐక్యంగా ఉద్యమించాలి: ప్రొఫెసర్ నాగేశ్వర్

ఖైరతాబాద్: కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశ పెట్టిన వస్తు సేవా పన్ను (జీఎస్టీ)లో మహిళలను పరిగణలోకి తీసుకోవడంలో విఫలమైందని మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ డాక్టర్ కె.నాగేశ్వర్ అన్నారు. పలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో సైఫాబాద్‌లోని ఎల్ ఐసీ సౌత్ సెంట్రల్ జోన్ కార్యాలయంలో 'జీఎస్టీ-మహిళలపై ప్రభావం' అంశంపై సదస్సు బుధవారం నిర్వహించారు.

ఈ సదస్సుకు ప్రొఫెసర్ నాగేశ్వర్ ముఖ్య వక్తగా హాజరై మాట్లాడుతూ కేవలం కుంకుమ, బొట్టు బిల్లలు, కాటుక, గాజులు, పసుపు, రుద్రాక్షలు, పూజా సామగ్రి తదితర పవిత్ర పనులకు అవసరమయ్యే వస్తువులపై మాత్రమే జీఎస్టీ భారం లేకుండా చేసిన ప్రభుత్వం దేశ జనాభాలో సగ భాగమైన మహిళలు, బాలికలు రోజువారి జీవితంలో వినియోగించే శానిటరీ నేప్‌కిన్‌లను మాత్రం లగ్జరీ వస్తువుల జాబితాలో చేర్చి 18 శాతం పన్ను విధించడం ఎంత వరకు సబబు అన్నారు. దేశంలో సుమారు 355 మిలియన్ల మంది బాలికలు, మహిళలు 12 నుంచి 50 సంవత్సరాల వయస్సులో ఉం డగా, వారి అవసరాలను దృష్టిలో పెట్టుకోలేదన్నారు. ప్రస్తుతం శానిటరీ ప్యాడ్స్‌ను వాడే ఆర్థిక స్థోమత లేని కారణంగా ప్రతి సంవత్సరం సుమారు 20 శాతం మంది బాలికలు స్కూళ్లు మానేస్తున్నారని ప్రభుత్వ లెక్కలే చెబుతున్న నేపథ్యంలో వాటిని లగ్జరీ జాబితాలో చేర్చడంపై కేంద్ర ప్రభుత్వం పునరాలోచించాలన్నారు. వీటితో పాటు ఉత్పత్తి రంగాలు, ఉత్పాదక ముడిసరుకులు, లేబర్ ఖర్చులపై కూడా జీఎస్టీ భారం ఎక్కువగా ఉన్నదన్నారు. దీంతోకార్మికుల సంఖ్య తగ్గిపోతుందని, ఉపాధి కోల్పోవాల్సిన పరిస్థితులు ఎదురవుతాయన్నారు. జీఎస్టీ వల్ల ధరలు తగ్గుతాయని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చెబుతుండగా, కేంద్రమంత్రి నిర్మలా సీతరామన్ 86 వస్తువులపై జీఎస్టీతో రేట్లు పెరుగుతాయని చెబుతున్నట్లు తెలిపారు. మహిళలు సంఘటితంగా ఉద్యమించి జీఎస్టీ ప్రభావం లేకుండా చేయాల్సిన అవసరంపై పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. సోషల్ మీడియా ద్వారా జీఎస్టీలోని లొసుగులపై ప్రచారం నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో సీఐటీయూ తెలంగాణ వర్కింగ్ ఉమెన్స్ కో-ఆర్డినేషన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎన్.అరుణకుమారి, ఏఐఐఈఏ ప్రధాన కార్యదర్శి వి.రమేశ్, ఎస్‌సీజెడ్‌ఐఈఈ ప్రతినిధి క్లెమెంట్‌దాస్, సీఐటీయూ నాయకురాలు పద్మశ్రీతో పాటు ఐద్వా, బీఎస్‌ఎన్‌ఎల్ ఈయూ, తదితర సంస్థల మహిళా సంఘాల నాయకులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న ప్రొఫెసర్ నాగేశ్వర్

లోకల్ గైడ్
localguide

ఉజ్జయిని మహంకాళి ఆలయంలో పూజలు

ప్రతినిత్యం (సోమ, బుధ, గురు, శని వారాల్లో)
ఉదయం 5 గంటల నుంచి 6 గంటల వరకు అభిషేకం,6 గంటల నుంచి 11.30 వరకు అర్చనలు, మధ్యాహ్నం 12 గంటల వరకు షోడషోపచార పూజ, హారతి, మహానివేదన, ద్వారబంధనం.
సాయంత్రం 4 నుంచి 5.30 గవ. వరకు అర్చనలు. సా. 5.30 నుంచి 6.30వరకు సంధ్యాహారతులు. సా. 6.30 నుండి రాత్రి 8.30 నిమిషాల వరకు అర్చనలు.
రాత్రి 8గం. అమ్మవారి పవళింపు సేవ (అద్దాల మండపంలో)

శుక్రవారం
ఉదయం 5 గంటల నుంచి 6 గంటల వరకు నిజ అభిషేకం.
ఉదయం 6 గంటల నుంచి మ. 12.30 వరకు అర్చనలు.

మధ్యాహ్నం
12.30 నుంచి 1.30 వరకు షోడషోపచార పూజ, ద్వారబంధనం.
సాయంత్రం 5.30 నుంచి 6.30 వరకు సంధ్యాహారతులు.
సాయంత్రం 6.30 నుంచి రాత్రి 9.30 వరకు అర్చనలు.

రాత్రి
8 గంటలకు అమ్మవారి పవళింపు సేవ(అద్దాల మండపంలో)
రాత్రి 9.30 నుంచి రాత్రి 10 గంటలవరకు షోడషోపచార పూజ, హారతి,మంత్రపుష్పం,అవదారాయలు,పవళింపుసేవ,ద్వారబందనం.

మంగళ వారం, ఆదివారం
ఉదయం 5 గంటల నుంచి 6 గంటల వరకు అభిషేకం.
ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు అర్చనలు.
మ.1నుంచి 1.30 వరకు షోడషోపచార పూజ, ద్వార బందనం.
సాయంత్రం 4 గంటల నుంచి 5.30 నిమిషాల వరకు అర్చనలు.
సాయత్రం 5.30 నిమిషాల నుంచి 6.30 వరకు సంధ్యాహారతులు.
సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8.30వరకు అర్చనలు
రాత్రి 8 గంటలకుఅమ్మవారి పవళింపుసేవ (అద్దాల మండపంలో)
రాత్రి 8 నుంచి 9 గంటల వరకు షోడషోపచారపూజలు, హారతి, మంత్రపుష్పం అవదారాయాలు, పవళింపు సేవ, ద్వారభందనం.

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

జాబ్ కనెక్టివిటీ మేళాలో మహాకాళి ఇన్‌స్పెక్టర్ రమేష్

రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న యువత.. నియామక పత్రాన్ని అందజేస్తున్న అడ్మిన్ ఇన్‌స్పెక్టర్ నాయక్

రాంగోపాల్‌పేట్: అనవసరమైన తిరుగుళ్లు తిరుగుతతూ కాలయాపన చేస్తూ జీవితాన్ని నాశనం చేసుకోకుండా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ జీవితంలో ముందుకు పోవాలని మహాకాళి ఇన్‌స్పెక్టర్ రమేష్ అన్నారు. బుధవారం సికింద్రాబాద్ సోమ సుందరం వీధిలోని విశ్వకర్మ భవనంలో మహాకాళి పోలీస్‌స్టేషన్, మార్కెట్ పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో జాబ్ కనెక్టివిటీ జాబ్ మేళా-2017ను నిర్వహించారు. మేళాలో మహాకాళి ఇన్‌స్పెక్టర్ రమేష్ నిరుద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువు పూర్తికాగానే సరైన ఉద్యోగం లభిస్తే యువత పెడదోవ పట్టదనే ఉద్దేశంతో యువత భవితకు చేయూత పేరుతో జాబ్ మేళాలను నిర్వహిస్తున్నామని, యువత కూడా చదువు పూర్తికాగానే ఉద్యోగం సంపాదించి కుటుంబానికి అండగా నిలవాలని అన్నారు. ఈ మేళాలో ఇరు పోలీస్‌స్టేషన్ల పరిధిలో నుంచి దాదాపు 250 మంది నిరుద్యోగులు ఉద్యోగార్థం తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోగా వారు తమకు అనుకూలమైన ఉద్యోగం కోసం రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఇన్‌స్పెక్టర్ మట్టయ్య, మహాకాళి అడ్మిన్ ఎస్‌ఐ నాయక్, ఇరు పోలీస్‌స్టేషన్ల సిబ్బంది, సంఘ సేవకుడు జలంధర్‌గౌడ్‌లు పాల్గొని నిరుద్యోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకున్నారు.

మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి: ఇన్‌స్పెక్టర్ మురళీకృష్ణ

రాంగోపాల్‌పేట్: వినాయక చవితిని పురస్కరించుకుని వినాయక విగ్రహాలను ప్రతిష్టించే మండపాల నిర్వాహకులు నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని రాంగోపాల్‌పేట్ ఇన్‌స్పెక్టర్ మురళీకృష్ణ అన్నారు. బుధవాంరం మండప నిర్వాహకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సమయపాలనను మండప నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాలని, నిమజ్జనమప్పుడు డీజేలకు అనుమతి లేదని అన్నారు. అనంతరం అడ్మిన్ ఎస్‌ఐ శ్రీనివాసులు మాట్లాడుతూ.... ప్రతి మండపం నిర్వామకులు స్థల యజమాని ఎన్‌ఓసీ, కరెంట్ చలాన్ కట్టి విద్యుత్ శాఖ అనుమతి, స్టేజ్ కింద చుట్టూర బట్ట కట్టాలని, ఎల్లప్పుడు నిర్వాహకులలో కనీసం ఇద్దరన్నా ఉండాలని అన్నారు.

కుంగిన రోడ్డు..

సుభాష్‌రోడ్డులో డ్రైనేజీ మ్యాన్‌హోల్ కూలిపోయి రోడ్డు కుంగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ అత్తెల్లి అరుణ -రాంగోపాల్‌పేట్

మద్యం దుకాణాలతో ఇబ్బందులు

చంద్రవదన్‌కు వినతిపత్రం ఇస్తున్న సంక్షేమ సంఘం ప్రతినిధులు

వెంగళరావునగర్: యూసుఫ్‌గూడ ప్రధాన రహదారి నుంచి మధురానగర్ ఏ, ఎఫ్ బ్లాక్‌లకు వెళ్లే మార్గంలో మొదట్లోనే రెండు మద్యం దుకాణాలున్నాయని, వీటి కారణంగా తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మధురానగర్‌వాసులు ఆరోపిస్తున్నారు. ఇటీవల జరిగిన అధికారుల ముఖాముఖీలోనూ కాలనీవాసులు ఫిర్యాదు చేశా రు. కానీ అధికారులు స్పందిచకపోవడంతో కాలనీ సంక్షేమసంఘం అధ్యక్షుడు విశ్వప్రకాష్, ఉపాధ్యక్షుడు దామోదర్‌రావు, ఇన్‌చార్జి ప్రధాన కార్యదర్శి రామరాజు, కోశాధికారి ఉప్పలయ్య, రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ కమిషనర్ చంద్రవదన్‌ను కలిసి బుధవారం వినతిప్రతం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం దుకాణాలవల్ల కలుగుతున్న ఇబ్బందులపై ఆయనకు వివరించారు. సాయంత్రం అయిందంటే చాలు బహిరంగంగా మద్యం సేవిస్తున్నారని పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని వారు చంద్రవదన్‌కు వివరించారు. వచ్చే ఏడాదైనా కాలనీలో మద్యం షాపులకు అనుమతి ఇవ్వొద్దని వారు విజ్ఞప్తిచేశారు.

బొల్లారం రైతుబజార్‌లో కూరగాయల ధరలు

తిరుమలగిరి: కిలో ఒక్కింటికి రూపాయల్లో.... టమాట-43, బెండకాయలు-25, వంకాయలు-25, క్యారట్-38, దోసకాయలు-15, చిక్కుడు కాయలు-48, పొట్ల-18, సొర-13, మునగ-33, గోకరకాయలు-25, బీన్స్-38, బీట్‌రూట్-21, దొండ కాయలు-25, ఆలుగడ్డలు-14, కాకరకాయలు-18, చామగడ్డ-25, బీరకాయలు-18, కీర-13, క్యాప్సికం-28, పచ్చిమిర్చి 23, క్యాబేజీ-15, క్యాలిఫ్లవర్-13, ఉల్లిగడ్డలు-26.

Hello Andhra Jyothi
హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలోని సమస్యలను ఈ నెంబర్‌లకు ఫోన్ చేసి తెలపొచ్చు

సికింద్రాబాద్ 99854 11024, బోయిన్ పల్లి 8179335234
మారేడ్‌పల్లి 90145 32199, చిలకలగూడ9849821758
బౌద్ధనగర్ 90000 44454, అడ్డగుట్ట 99854 13813
తిరుమలగిరి 89784 41431

డబుల్ బెడ్‌రూంల నిర్మాణానికి ఇళ్లు ఖాళీ చేయాలి

- ఖాళీ చేయని పక్షంలో నల్లా, విద్యుత్ కనెక్షన్లు కట్ చేయిస్తాం: ఆర్డీఓ చంద్రకళ
- ఇళ్లు ఖాళీ చేయడానికి నిరాకరించిన సుభాష్ చంద్రబోస్‌నగర్ వాసులు

బస్తీవాసులతో మాట్లాడుతున్న ఆర్డీఓ చంద్రకళ

బౌద్ధనగర్: సీతాఫల్‌మండి డివిజన్‌లోని సుభాష్‌చంద్రబోస్‌నగర్‌లో ఇళ్లను ఖాళీ చేస్తే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి పనులు మొదలు పెడతామని సికింద్రాబాద్ ఆర్డీఓ చంద్రకళ స్థానిక బస్తీవాసులను ఆదేశించారు. బుధవారం సుభాష్ చంద్రబోస్‌నగర్‌లో ముషీరాబాద్ మండల తహసీల్దార్ సుజాత, స్థానిక కార్పొరేటర్ సామల హేమ, హౌసింగ్‌బోర్డు అధికారులతో కలిసి పర్యటించారు. సుభాష్‌చంద్రబోస్‌నగర్‌లో మొత్తం 29కుటుంబాలుండగా... ఎనిమిది కుటుంబాలు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణంతో తమకు అన్యాయం జరుగుతుందని, తాము ఇళ్లను ఖాళీ చేయమని ఆర్డీఓకు తేగేసి చెప్పారు. పదిహేను గజాలు స్థలం ఉన్నవారికి మూడు ఇళ్లు కేటాయిస్తారని, ముప్పై, నలభై గజాల స్థలం ఉన్నవారికి కేవలం రెండు ఇళ్లను కేటాయించారని ఆర్డీఓ వద్ద మొరపెట్టుకున్నారు. అధికారులు, బస్తీవాసులకు కొద్దిసేపు వాదోపావాదనలు జరిగాయి. ప్రభుత్వ స్థలంలో ఉంటున్నవారు తప్పకుండా ఖాళీచేయాలని, బస్తీవాసులు ఖాళీ చేయకపోతే నోటీసులు పంపించి నల్లా, విద్యుత్ కనెక్షన్లు కట్ చేయిస్తామని, తరువాత ఇళ్లను ఖాళీ చేయిస్తామని ఆర్డీఓ బస్తీవాసులకు సూచించారు. ప్రభుత్వ చేపట్టే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి ఆటంకం కలిగిస్తే ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. తమకు న్యాయం జరిగే వరకూ ఎట్టిపరిస్థితుల్లో ఇళ్లను ఖాళీ చేసేది లేదని, ఎలా ఖాళీ చేయిస్తారో తాము చూస్తామని బస్తీవాసులు తెగేసి చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు వీజే లక్ష్మణ్‌రావు, శ్రీనివాస్, దుర్గ, జలంధర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలం కాదు: స్థానికులు

సీతాఫల్‌మండి డివిజన్ సుభాస్ చంద్రబోస్‌నగర్‌లో తాము ఉంటున్నది.. ప్రభుత్వస్థలం కాదని... తాము కొనుగోలు చేసి ఇళ్లను కట్టుకున్నామని స్థానికులు వాపోతున్నారు. రజాకార్ల హాయంతో తామ తాతలు నిజాం సర్కార్ వద్ద ఈ స్థలం కొన్నారని, తరువాత ప్రభుత్వం కొంతమందికి పట్టాలు ఇచ్చిందని తెలిపారు. సుభాష్‌చంద్రబోస్‌నగర్‌లో తాము ఉంటున్న స్థలానికి సంబంధించిన డ్యాక్‌మెంట్లు ఉన్నాయని వారు తెలిపారు.

అందరికీ ఒకటే న్యాయమా...

సుభాష్‌చంద్రబోస్‌నగర్‌లో డబుల్ బెడ్‌రూం రూమ్ ఇళ్ల కేటాయింపులో అన్యాయం జరుగుతుందని, నిర్మాణపనులు ప్రారంభం కాకముందే ఇళ్లను కేటాయించారని, తనకు 70 గజాలు స్థలం ఉందని, ప్రభుత్వం ఒకటే డబుల్ బెడ్ రూమ్ ఇంటిని కేటాయించిందని, దీనితో తనకు అన్యాయం జరుగుతుందన్నారు.

- జి.మల్లేష్, సుభాష్‌చంద్రబోస్‌నగర్

ప్రభుత్వం పునఃపరిశీలించాలి

పదిహేను గజాల స్థలం ఉన్నవారికి రెండు ఇళ్లను కేటాయించారు. నలభై గజాల స్థలం ఉన్న మాకు కేవలం ఒక్క ఇంటిని మాత్రమే కేటాయించారన్నారు. దీంతో తాము తీవ్రంగా నష్టపోతున్నాం. ప్రభుత్వం పునఃపరిశీలించాలి.

- షీలా, సుభాష్‌చంద్రబోస్‌నగర్

ఇళ్ల కేటాయింపులో గూడుపుఠాణీ..

బస్తీలో నివసిస్తున్న కొంతమంది నాయకులు డబుల్‌బెడ్‌రూం ఇళ్ల కేటాయింపులో గూడుపుఠాణీ చేశారు. ప్రభుత్వం అందరికీ న్యాయం చేయాలి. ఇప్పుడుంటున్న ఇళ్లను ఖాళీ చేయమని నాయకులు, అధికారులు బెదిరింపులకు పాల్పడుతున్నారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం.

- రాజమణి, సుభాష్‌చంద్రబోస్‌నగర్

బస్తీవాసులకు అన్యాయం: మేకల సారంగపాణి

మేకల సారంగపాణి వద్ద వాపోతున్న స్థానికులు

సుభాష్‌చంద్రబోస్‌నగర్‌లో కొంతమందికి డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణంతో అన్యాయం జరుగుతుందని టీడీపీ సికింద్రాబాద్ నియోజకవర్గ ఇంచార్జి మేకల సారంగపాణి ఆరోపించారు. బుధవారం సుభాష్‌చంద్ర బోస్‌నగర్‌లో టీడీపీ నాయకులు పర్యటించారు. బస్తీ వాసులు తమబాధను టీడీపీ నాయకులకు వివరించారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ ప్రభుత్వం సమస్యను సానుకూలంగా పరిష్కరించాలని, అధికారులు బస్తీవాసులను బెదిరించటం సరికాదన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు టీడీపీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ర్యాల మహేందర్‌యాదవ్, భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి: వెంకటరమణి

సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటరమణి

అడ్డగుట్ట: భారతీయ జనతా పార్టీ కార్యక్రమాల్లో కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటరమణి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అడ్డగుట్ట డివిజన్‌లో బుధవారం జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సికింద్రాబాద్ ఇంపిరియల్ గార్డెన్‌లో ఈనెల 26న జరిగే ముఖ్యసభకు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాంమాదవ్ పాల్గొంటారని, సభను విజయవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదే విధంగా పార్టీ కార్యక్రమాల్లో కార్యకర్తలు అభిమానులు, సీనియర్ నాయకులందరూ చురుకుగా పాల్గొనాలని కోరారు. నవభారత్ నిర్మాణం కోసం సెప్టెంబరు 17న బూత్ స్థాయిలో బీజేపీ నాయకులు పనిచేయాన్నారు. కార్యక్రమంలో బీజేపీ నగర అధ్యక్షుడు ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, సికింద్రాబాద్ అసెంబ్లీ కన్వీనర్ కె.హరి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గీత, నగర సీనియర్ నాయకులు కన్నాభిరాం, డివిజన్ అధ్యక్షుడు నరేందర్, ఎల్లంకి వీరేశం, కిషన్ మెర్చా నాయకుడు నాగేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

● ఉచిత దంత పరీక్షలు

హైదరాబాద్‌కు చెందిన 'పన్నినీయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్స్' హాస్పిటల్ వైద్య బృందం బుధవారం తుకారాంగేట్‌లోని సన్నిత స్వచ్ఛంద సంస్థ సేవా ఆశ్రమం డైరెక్టర్ వి.ఉషారాణి ఆధ్వర్యంలో ఆశ్రమంలోని విద్యార్థులకు ఉచితంగా డెంటల్ పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

- అడ్డగుట్ట

● కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్

శెనాయ్ క్రీడామైదానం చౌరస్తా నుంచి తుకారాంగేట్ వెళ్ళే రహదారిలో వందలాదిమంది విద్యార్థులు చదివే ఓ ప్రైవేట్ స్కూల్ ముందు కంచలేకుండా ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వైర్లు.

-మారేడుపల్లి

నార్త్‌జోన్ పోలీసుల యూఐ మేళా

మేళాలో పాల్గొన్న పోలీస్ అధికారులు

బోయిన్‌పల్లి: సికింద్రాబాద్ ఇంపీరియల్ గార్డెన్‌లో బుధవారం నార్త్‌జోన్ పరిధిలోని పోలీస్‌స్టేషన్ల ఎస్ఐ, సీఐలతో పాటు డీసీపీ సుమతి ఆధ్వర్యంలో యూఐ మేళా నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్న మండపాల వద్ద గట్టి భద్రత ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రాత్రి వేళలో మండపాల పరిసరాలలో నిఘా ఏర్పాటు చేయాలని, గస్తీ ముమ్మరం చేయాలన్నారు. నిమజ్జనోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సూచించారు. విగ్రహాలను ప్రజలు తిరిగే రోడ్లపైన, కాలిబాటపైన ప్రతిష్ఠించి ట్రాఫిక్‌కు అడ్డంకులు కలిగించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండపాల వద్ద వీడియో కెమెరాలు, సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసేందుకు నిర్వాహకులు తెలియపరచాలని సూచించారు. మండపాల వద్ద ఎమర్జెన్సీ ల్యాంప్ ఉండేలా చూడాలని పోలీసులకు డీసీపీ సుమతి వివరించారు. కార్యక్రమంలో ఏసీపీలు రంగారావు, శ్రీనివాసరావు, సీఐలు శ్రీధర్, జానయ్య, జగన్‌లతో పాటు వివిధ పోలీస్‌స్టేషన్ల ఎస్ఐలు పాల్గొన్నారు.

● వైద్య శిబిరం

కాకగూడలో బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. అనంతరం డాక్టర్లతో కంటి పరీక్షలు చేయించుకుంటున్న కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే జి.సాయన్న తదితరులు.

- మారేడుపల్లి

నేడు జాబ్ కనెక్టివిటి ప్రోగ్రాం

తిరుమలగిరి: నార్త్‌జోన్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం బొల్లారం పోలీస్‌స్టేషన్ పరిధిలో జాబ్ కనెక్టివిటి జాబ్ మేళా-2017ను నిర్వహిస్తున్నట్లు బొల్లారం ఇన్‌స్పెక్టర్ మహేశ్వర్ బుధవారం తెలిపారు. బొల్లారం రిసాలాబజారులో జరుగుతుందని చెప్పారు. మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు కొనసాగుతుందన్నారు. ఆసక్తిగల నిరుద్యోగ యువతీ యువకులు తమతమ ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో వచ్చి తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

నవరాత్రులకు మండపాల ముస్తాబు

● రేపటి నుంచి వినాయక ఉత్సవాలు ● తరలొస్తున్న గణనాథులు

వాహనాల్లో మండపాలకు తరలొస్తున్న గణనాథులు

సికింద్రాబాద్: మత సామరస్యతకు ప్రతీకగా నిలిచే వినాయక చవితి ఉత్సవాలు ఈనెల 25 నుంచి ప్రారంభం కానున్నాయి. ఆబాల గోపాలం భక్తి ప్రవృత్తులతో కొలిచే గణనాథులను ప్రతిష్టించడానికి లష్కర్‌లో మండపాలు ముస్తాబవుతున్నాయి. సికింద్రాబాద్, కంటోన్మెంట్‌లలోని కాలనీలు, బస్తీలు, మురికివాడలు, ప్రధాన కూడళ్లు, అంతర్గత వీధుల్లో మండపాలను నిర్వాహకులు సన్నద్ధం చేస్తున్నారు. ప్రతి ఏడాది మాదిరిగా ఈ సంవత్సరం కూడా గణేష్ నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడానికి, భక్తులను ఆకట్టుకునేందుకు ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, భక్తజన మండళ్ల ప్రతినిధులు, యువజన సంఘాల సభ్యులు వినూత్న భక్తి, ఆధ్యాత్మిక కార్యక్రమాల రూపకల్పనపై దృష్టి సారించారు. వినాయక మండపాల తయారీ, గణేష్ విగ్రహాల తరలింపు తదితర పనులతో సర్వత్రా కోలాహల వాతావరణం నెలకొన్నది.

సిద్ధమవుతున్న మండపాలు

ABN ఆంధ్రజ్యోతి

మట్టి గణపతే.. మహా గణపతి

నేడు ఏబీఎన్, ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ

పంపిణీకి సిద్ధంగా ఉన్న మట్టి గణనాథులు

చిలకలగూడ: పర్యావరణ పరిరక్షణ కోసం ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో గురువారం మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమం జరగనుంది. మట్టి గణపతే... మహాగణపతి నినాదంతో ఏడు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న మాదిరిగా ఈ యేడాది కూడా మట్టి గణపతి విగ్రహాలను ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో పంపిణీ చేస్తోంది.

విగ్రహాల పంపిణీ కేంద్రాల వివరాలు...

1. బోయిన్‌పల్లి బాపూజీనగర్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద సాయంత్రం 4గంటలకు కంటోన్మెంట్ బోర్డు పాలకమండలి మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ముఖ్యఅతిథిగా విచ్చేయనున్నారు.

2. పద్మారావునగర్, కౌతా కల్యాణ మండపం (స్వరాజ్య ప్రెస్) సాయంత్రం 4 గంటలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ ఎన్.రామచంద్రరావు ప్రత్యేక అతిథిగా సినీనటి నిత్యాశెట్టి (దేవుళ్లు ఫేం) విచ్చేయనున్నారు.

'రైల్వే ఇంజనీర్ల సమస్యలు పరిష్కరించాలి'

చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న రైల్వే ఉద్యోగులు

లాలాపేట్: రైల్వే ఇంజనీర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఇండియన్ రైల్వే టెక్నికల్ సూపర్‌వైజర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. బుధవారం లాలాగూడాలోని రైల్వే గ్యారేజీ వర్క్‌షాప్ ఆవరణలో ఆల్ ఇండియా డిమాండ్స్ డే నేపథ్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం సుమారు 1200మంది ఉద్యోగుల సంతకాలు సేకరించి లాలాగూడా చీఫ్ వర్క్ షాప్ మేనేజర్‌కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జోనల్ కార్యదర్శి ఎన్‌వీ.రమణ మూర్తి మాట్లాడుతూ ఏడో పే కమిషన్‌లో సవరణలు చేయాలని, పాత పెన్షన్ స్కీమ్ ను అమలు చేయాలని, సీనియర్ సెక్షన్ ఇంజనీర్లకు గ్రూప్‌బి గెజిటెడ్ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే జోనల్ సెక్రటరీ రమణమూర్తి, అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, కోశాధికారి కిషోర్ పాల్గొన్నారు.

సంతోషిమాత ఆలయంలో హుండీ లెక్కింపు

అడ్డగుట్ట: సికింద్రాబాద్ రెజిమెంటల్‌బజారులోని శ్రీ కాశీ విశ్వనాథ(దర్జి గుడి) ఆలయంలో బుధవారం ఆలయ ఈఓ సురేందర్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు జరిగింది. ఇరవై రోజులకుగాను రూ.57,221 నగదు ఉన్నట్లు ఈఓ చెప్పారు. హుండీ లెక్కింపు లో ఆలయ ధర్మకర్త రామ్మోహన్ తో పాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కావలెను

సికింద్రాబాద్ పరిధిలో ఓటర్ ఐడి సర్వే చేయుటకు యువతీ, యువకులు ట్యాబ్ ఆపరేటర్స్ కావలెను.

సెల్: 8885120044, 8074094830

ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి

హరిబాబు : 9985411086
అంజయ్య : 99859 21364
డి.వి.అశోక్ : 99859 21365

ఓఎస్‌డీ పోస్టు మాదిగలకే కేటాయించాలి: ఎంఎస్ఎఫ్

ఉప్పల్: ఓఎస్‌డీ పోస్టు మాదిగలకు ఇవ్వకుంటే ఓయూను స్థంబింపజేస్తామని ఎంఎస్ఎఫ్ తెలంగాణ యూనివర్సిటీల ఇన్‌చార్జి అలెగ్జాండర్ పేర్కొన్నారు. ఓయూలో కొద్ది కాలంగా ఖాళీగా ఉన్న ఓఎస్‌డీ బాధ్యతలను మాదిగ సామాజికవర్గానికి చెందిన ప్రొఫెసర్‌కు అప్పగించాలని ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా ఉన్నతపదవుల్లో మాదిగ సామాజికవర్గాలకు చెందిన వారిని ఎంపిక చేయాలని లేకపోతే ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.

మెస్ డిపాజిట్‌లను తొలగించాలి: ఏబీవీపీ

వీసీ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు

ఉప్పల్: ఉస్మానియా యూనివర్సిటీలో హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థులకు మెస్ డిపాజిట్‌లు తీసుకోకుండా హాస్టల్, మెస్‌లను ప్రారంభించాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఓయూలోని పరిపాలన భవనం ముందు ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు రాఘవేందర్, పగిడిపల్లి శ్రీహరి మాట్లాడుతూ ఓయూలో తరగతులు ప్రారంభించి 15 రోజులు గడుస్తున్నా ఇంతవరకు హాస్టల్, మెస్‌లను ప్రారంభించలేదని, దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్, చందు, సుమన్, ప్రవీణ్, పాండు, మహేస్, దేవా, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం'

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నిరుద్యోగ జేఏసీ నాయకులు

ఉప్పల్: టీఎస్‌పీఎస్సీ పరీక్షలు నిర్వహించడంలో విఫలమవడంతో పాటూ నిరుద్యోగ యువత జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ జేఏసీ చైర్మన్ కోటూరి మానవతారాయ్ ఆరోపించారు. బుధవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ముందు నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత నెల 18వ తేదిన నిర్వహించిన ఫిజికల్ డైరెక్టర్ పరీక్షల్లో టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రం సీరీస్‌లో ప్రశ్నలు తప్పుగా వచ్చాయన్నారు. పరీక్షలు రద్దు చేయడంలో టీఎస్‌పీఎస్సీ పూర్తిగా విఫలమైందన్నారు. కార్యక్రమంలో ఓయూ ఎన్ఎస్‌యూఐ నాయకుడు మస్కాపురం నరేష్, ఓయూ నాయకులు బూసిపల్లి లచ్చిరెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, శ్రీకాంత్, గోవింద్, చరణ్, మధు, జగన్నాథరావు, తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితి, గణేష్ నిమజ్జనం, బక్రీద్ పురస్కరించుకుని నగరంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా బుధవారం లాలాపేట్‌లో పికేట్ ఏర్పాటు చేశారు.

- లాలాపేట్

త్రీస్టార్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులకు సత్కారం

అసోసియేషన్ సభ్యులను సత్కరిస్తున్న స్థానిక నాయకులు

బౌద్ధనగర్: సీతాఫల్‌మండిలో ఐదురోజులు పాటు శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించిన త్రీస్టార్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులను బుధవారం స్థానిక నాయకులు ఘనంగా సత్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు బొగ్గుల కృష్ణ, చైర్మన్ చెన్నయ్యగౌడ్, కమిటీ సభ్యులు సందీప, భాస్కర్ రావు, లక్ష్మణ్‌రావు, జీవీ కృష్ణ, రాజేందర్, కృష్ణ, భోనగిరి శ్రీనివాస్, అశ్విన్, బాలాజీలను స్థానికనాయకులు చంద్రశేఖర్, విష్ణు, మహాత్మాచారి తదితరులు పూలదండలు వేసి, శాలువా కప్పి, జ్ఞాపికలందజేసి సత్కరించారు.

మట్టి గణపతులను పూజించాలి: సాయన్న

మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సాయన్న, కంటోన్మెంట్ బోర్డు ఉపాధ్యక్షుడు జె.రామకృష్ణ

రెజిమెంటల్‌బజారులో మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న జీహెచ్ఎంసీ కో-ఆప్షన్ కమిటీ సభ్యుడు నర్సిహ ముదిరాజ్

మారేడుపల్లి: మట్టి గణపతులను పూజిద్దాం... పర్యావరణాన్ని కాపాడదామని కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న అన్నారు. మారేడుపల్లి శ్రీ సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయం వద్ద జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జి.సాయన్న పాల్గొని మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరవాసులు ఇప్పుడిప్పుడే మట్టి విగ్రహాలవైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రధాన లక్ష్యంగా గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు ఉపాధ్యక్షుడు జె.రామకృష్ణ, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ టి.ఎన్.శ్రీను, ఆలయ చైర్మన్ ఆర్.వెంకటేశ్వర్లు, ధర్మకర్తలు మాధవరావు, సంతోష్, శివకుమారి, రాజేశ్వర్‌శర్మ, నాయకులు పిట్ల నగేష్, నారాయణ, భాస్కర్ తదితరులు ఉన్నారు.

మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

బోయిన్‌పల్లి: కంటోన్మెంట్ 1వ వార్డు పరిధిలోని సంజీవయ్య కాలనీలో బుధవారం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. రాబోయే తరాలకు ఆదర్శంగా నిలిచేందుకు మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠించి వాటినే పూజించాలనే సంకల్పంతో ప్రతి ఇంటికీ మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వరదారాణి, కల్యాణ్ అజిత్, శ్రీకాంత్, సాగర్, లక్ష్మి, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులు

బౌద్ధనగర్: పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని సికింద్రాబాద్ ఆర్డీఓ చంద్రకళ అన్నారు. బుధవారం ఉదయం చిలకలగూడ కట్టమైసమ్మ, పోచమ్మ ఆలయం వద్ద మట్టివిగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ఆర్డీఓతో పాటు జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ ఉపకమిషనర్ రవికుమార్, సీతాఫల్ మండి డివిజన్ కార్పొరేటర్ సామల హేమ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. స్థానికులకు, భక్తులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు తోబుల సరస్వతి, అనితా, నాయకులు తోబుల విష్ణు, జలంధర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

రెజిమెంటల్‌బజారులో..

అడ్డగుట్ట: సికింద్రాబాద్ రెజిమెంటల్‌బజారులో జీహెచ్ఎంసీ కో-ఆప్షన్ కమిటీ సభ్యుడు నర్సింహ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రాంతవాసులకు ఉచితంగా గణపతి విగ్రహాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాంపల్లి గోపిబాబు, నీలంకర్ ముదిరాజ్, సందీప్, కాసిరెడ్డి, నాగేందర్‌రెడ్డి, బాలాజీలు పాల్గొన్నారు.

ఇంటింటికి మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న జంపన ప్రతాప్ యువసేన

చిలకలగూడలో మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న ఆర్డీఓ చంద్రకళ, ఉపకమిషనర్ రవికుమార్, తదితరులు

'డిటెన్షన్ విధానంతో పేద విద్యార్థులకు నష్టం'

ఓయూ రిజిస్ట్రార్‌కు వినతిపత్రం ఇస్తున్న డిగ్రీ, పీజీ కాళాశాలల యాజమాన్య సంఘం ప్రతినిధులు

ఉప్పల్: డిగ్రీ, పీజీ కళాశాలల్లో డిటెన్షన్ విధానం అమలుతో విద్యార్థులు తీవ్ర నష్టపోతారని డిగ్రీ, పీజీ ప్రైవేట్ కళాశాల అసోసియేషన్ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం డిగ్రీ, పీజీ కళాశాలలో డిటెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టడానికి చే స్తున్న ప్రయత్నాలను విరమించుకోవాలని కోరుతూ ఓయూ రిజిస్ట్రార్ ప్రో. గోపాల్‌రెడ్డికి అసోసియోషన్ అధ్యక్షుడు రమణారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. అనంతరం ప్రతినిధులు మాట్లాడుతూ ఈ విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు తీవ్రంగా నష్టపోవడంతో పాటు ఉన్నత చదువులకు దూరం అవుతారని అన్నారు. ఇప్పటికే విద్యా సంవత్సర ప్రవేశాలు జాప్యం జరుగుతున్నాయని వాపోయారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ వీసీ దృష్టికి ఈవిషయాన్ని తీసుకువెళ్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

● హరితహారం

బొల్లారం స్నేహకాలనీలోని గౌతమి టెక్నో స్కూల్‌లో బుధవారం హరితహారం నిర్వహించారు. అందులో భాగంగా విద్యార్థులు యాజమాన్యం కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మిర్యాల సతీష్‌కుమార్, కో-ఆర్డినేటర్ రినా తదితరులు ఉన్నారు.

- తిరుమలగిరి

Hello Andhra Jyothi
హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, సంబంధిత చిత్రాలు, సమాచారాన్ని వాట్సప్ ద్వారా పంపాలన్నా ఆంధ్రజ్యోతి ప్రతినిధిని ఈ కింది సెల్ నెంబర్లలో సంప్రదించండి

మియాపూర్: 9885619096
మాదాపూర్: 9703663744
రాయదుర్గం: 9246394121
శేరిలింగంపల్లి: 9989299155
చందానగర్: 8498809082
భెల్‌కాలనీ: 9348999990
ఐడీఏబొల్లారం: 9550604756
హైదర్‌నగర్: 9985400078
గచ్చిబౌలి: 9949848421,
వివేకానందనగర్: 9390881116

మందులు అందుబాటులో ఉంచండి

24గంటలూ వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు: హఫీజ్‌పేట యూహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ వైష్ణవి

జ్యోతి వారధి

మియాపూర్: ఓల్డ్‌హఫీజ్‌పేట పట్టణ ఆరోగ్య కేంద్రం సమస్యలపై ప్రజలు జ్యోతి వారధికి ఫిర్యాదు చేశారు. ఎమర్జెన్సీ మందులు అందుబాటులో లేవని, 24గంటలు వైద్యులు ఆస్పత్రిలో ఉండటం లేదని, కొన్ని ప్రాంతాల్లో గర్భిణులకు రెగ్యులర్‌గా పరీక్షలు చేయడం లేదని తెలిపారు. ప్రతిరోజు ఓపీ విభాగంలో 100నుంచి 200మంది వివిధ వైద్యపరీక్షల కోసం ఆస్పత్రికివస్తే చాలామందిని కొండాపూర్ ఏరియా ఆస్పత్రికి వివిధ కారణాలతో పంపిస్తున్నారని, ఆరోగ్యకేంద్రంలో చెత్తాచెదారం పేరుకుపోయినా సిబ్బంది శుభ్రం చేయడం లేదని వారు తెలియజేశారు. ఈ విషయాలను హఫీజ్‌పేట పట్టణ ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ వైష్ణవి దృష్టికి తీసుకువెళ్లగా ఆమె స్పందించారు.

హఫీజ్‌పేట పట్టణ ఆరోగ్య కేంద్రం

సమస్య: రోగులకు ఇచ్చే కొన్నిరకాల మందులు అందుబాటులో లేవు. వాటిని ఏర్పాటు చేయండి

సమాధానం: ఆస్పత్రికి వచ్చేరోగులకు అన్నిరకాల మందులను ఇండెంట్ ప్రకారం అందుబాటులో ఉంచాం. కొన్నిరకాల సిరప్‌లు మాత్రం అందుబాటులో లేవు. ఎమర్జెన్సీ మందుల కోసం కొండాపూర్ ఏరియా ఆస్పత్రికి. రిఫర్ చేస్తున్నాం.

- వాసు, మియాపూర్

సమస్య: మదీనగూడలో గర్భిణీల పరీక్షల కోసం ఏఎన్ఎంలు రావడం లేదు.

సమాధానం: మదీనగూడ ప్రాంతంలో రెగ్యులర్‌గా పనిచేస్తున్న ఏఎన్ఎం సెలవుపై వెళ్లడంతో అక్కడికి పరీక్షలకోసం వెళ్లడం లేదు. ప్రత్యామ్నాయ ఏర్పాటు త్వరలోనే చేస్తాం.

-డి.శంకర్‌గౌడ్, మదీనగూడ

సమస్య: 24గంటలు వైద్యులు అందుబాటులో ఉండటం లేదు. అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోండి.

సమాధానం: జిల్లా ఆరోగ్యకేంద్రానికి సంబంధించి కొన్ని సమావేశాలు జరుగుతుండటం, పని ఒత్తిడి మూలంగా అప్పుడప్పుడు వైద్యులు అందుబాటులో ఉండటం లేదు. కానీ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటాం.

- అరుణ, ఓల్డ్‌హఫీజ్‌పేట

సమస్య: ఆస్పత్రి పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను తరలించడంలో జాప్యం జరగడంతో అపరిశుభ్రంగా ఉంది. చర్యలు తీసుకోండి.

సమాధానం: స్థానిక కార్పొరేటర్ దృష్టికి చెత్త విషయం తీసుకువెళ్లడం జరిగింది. పేరుకుపోయిన చెత్తను సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా జాప్యం జరుగుతున్నమాట వాస్తవమే. సమస్యను త్వరలో పరిష్కరిస్తాం.

- శశికళ, సప్తగిరి కాలనీ

సమస్య: చిన్నారులకు వాక్సిన్ వారంలో ఏ రోజు వేస్తున్నారు.

సమాధానం: ప్రతి బుధ వారం చిన్నారులకు ప్రత్యేకంగా చిన్నారులకు వ్యాక్సిన్ వేయడం జరుగుతుంది. వచ్చిన వారందరికి వ్యాక్సిన్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం.

- ఎలిజబెత్, ఓల్డ్‌హఫీజ్‌పేట

జ్యోతి వారధి

మంచినీటి సమస్య ఉందా ?

'ఆంధ్రజ్యోతి' దృష్టికి తీసుకురండి

మాదాపూర్ డివిజన్ జలమండలి కార్యాలయ పరిధిలోని ప్రాంతాలల్లో మంచినీటి సమస్య ఉందా? అధిక బిల్లులు వస్తున్నాయా ? వేసవిలో నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదా? రెండు కనెక్షన్‌లు ఉన్నా ఒకే కుళాయికి నీళ్లు వస్తున్నాయా? సమయపాలన పాటించకుండా నీటి సరఫరా చేస్తున్నారా? ఇంకా మీ ప్రాంతంలో మంచినీటి సరఫరాకు పైపులైను వేయ్యలేదా? కలుషిత నీటి సరఫరా జరుగుతుందా? నీరు రోడ్లపై వృథాగా పోతుందా? నీటి సరఫరా కోసం డబ్బులు డిమాండ్ చేస్తున్నారా? కొత్త కనెక్షన్‌లు మంజూరు చేయడంలో జాప్యం చేస్తున్నారా? ట్యాంకర్ బుక్‌చేసుకోవడంలో జాప్యం చేస్తున్నారా? బుక్‌చేసుకోవడంలో ఏమైన ఇబ్బందులు పడుతున్నారా? ప్రతి సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన పరిష్కారం కాలేదా? ఆంధ్రజ్యోతి దృష్టికి మీ పేరు, ప్రాంతం, అక్కడి సమస్యల గురించి చెప్పండి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తాం.

- మదాపూర్

ఫోన్ చేయాల్సింది ఈ ప్రాంతాల వారు..

నవభారత్‌నగర్, ఇజ్జత్‌నగర్, హఫీజ్‌పేట, రాఘవేంద్రకాలనీ, మసీద్‌బండ, సుదర్శన్‌నగర్, పత్రికానగర్, సిద్ధిఖ్‌నగర్, అంజయ్యనగర్, మాదాపూర్, కావూరీహిల్స్, అయ్యప్ప సొసైటీ, ఆంధ్రబస్తీ, సాయినగర్, గుట్టలబేగంపేట, అరుణోదయ కాలనీ, చంద్రనాయక్‌తండా, కొత్తగూడ, కొండాపూర్, శ్రీరాంనగర్, పీజేఆర్‌నగర్, కాకతీయహిల్స్, కుమ్మరబస్తీ, అమర్ కో-ఆపరేటివ్ సొసైటీ

తేదీ: ఈ నెల 24, 25, 26 (బుధ, గురు, శుక్ర వారం)
సమయం: ఉ. 8 నుంచి మ. 10 గంటల వరకు
సాయంత్రం 3 నుంచి 5 గంటల వరకు
ఫోన్, వాట్సప్ చేయాల్సిన నెం: 97036 63744
email: slpzone99@gmail.com

లోకల్ గైడ్

localguide

నల్లగండ్ల మార్కెట్‌లో కూరగాయల ధరలు

శేరిలింగంపల్లి: (కిలో రూపాయాల్లో)టమాట 45, వంకాయ 30, బెండకాయలు 40, బీరకాయ 30, క్యాబేజీ 15, క్యారెట్ 35, దొండకాయలు 38, చిక్కుడు కాయలు 50, గోరుచిక్కుడు 40, ఆలుగడ్డ 23, దోసకాయ 25, చామగడ్డలు 40, క్యాప్సికం 40, బీన్స్ 50, కాకర 45, ఉల్లిగడ్డ 30, పచ్చిమిర్చి 50, కీరా 30, సొరకాయ(ఒకటి) 20, పాలకూర 10కి 4కట్టలు, కొత్తిమీర 20కి4కట్టలు, మెంతికూర 10కి 4కట్టలు, తోటకూర 10కి 4, గోంగూర 10కి 4కట్టలు, ములక్కాయలు 20కి 5.

గురువారం సంతలు

మాదాపూర్: మాదాపూర్‌లోని ఎస్సీబస్తీలో సంత
చందానగర్: చందానగర్ ముస్లింబస్తీ రహదారిపై సంత
మియాపూర్:జేపీఎన్‌నగర్ విశ్వనాథగార్డెన్, ఓల్డ్‌హఫీజ్‌పేటలో

ఆధ్యాత్మికం

మాదాపూర్: గురువారం అయ్యప్ప సొసైటీలోని సాయిబాబాదేవాలయంలో ఉ. 5గంటలనుండి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

ఐడీఏబొల్లారం: ఐడీఏబొల్లారంలోని సాయిబాబా దేవాలయంలో ఉ.5- మ.12.30గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

మియాపూర్: శ్రీధర్మపురిక్షేత్రంలోని సాయిబాబా, హెచ్ఎంటీస్వర్ణపురి, పాతమియాపూర్, గోక్గుల్‌ప్లాట్స్, బీకేఎన్‌క్లేవ్‌లోని సాయిబాబా దేవాలయాల్లో ఉ.6-మ.12గంటల వరకు పూజలు, కాగడ హారతి.

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించాలి: బీజేపీ

ఐడీఏబొల్లారం: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని బీజేపీ రాష్ట్ర మజ్దూర్‌సెల్ జాయింట్ కన్వీనర్ కొత్వాల్ కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం ఐడీఏబొల్లారం బీజేపీ కార్యాలయంలో ఆయన స్థానిక కార్యకర్తలతో సమావేశమయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమం సమయంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించాలన్న సీఎం కేసీఆర్ టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సెప్టెంబరు 17ను తెలంగాణ విమోచన దినంగా ప్రకటించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. తెలంగాణాలో పుట్టిన ప్రతిబిడ్డ సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినంగా ప్రకటించాలనిచేస్తున్న ఉద్యమాలు టీఆర్ఎస్ ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రకటించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండపాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలి: గంగాధర్

రాయదుర్గం: వినాక మండపాల వద్ద ఇతరులకు ఇబ్బందులు కలగకుండా ఉత్సవ కమిటీలు జాగ్రత్తలు తీసుకోవాలని రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ గంగాధర్ తెలిపారు. బుధవారం రాయదుర్గం పీఎస్ పరిధిలోని పీస్ కమిటీ సభ్యులతో ఆయన పీఎస్ ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక మండపాల నిర్వాహకులు తీసుకోవాల్సిన చర్యలను ఆయన సూచించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ గంగాధర్

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

రాయదుర్గం: కొత్తగూడ సబ్‌స్టేషన్ 11కేవీ ఫీడర్ పరిధిలో రోడ్డువిస్తరణ పనులవలన గురువారం ఉదయం 10నుంచి మ.. 1గంట వరకు శ్రీరాంనగర్, బి.సి.బ్లాక్‌లు, పెరల్‌విలేజ్ , గౌతమిసొసైటీ, కొండాపూర్ ఏరియాఆస్పత్రి ప్రాంతంలో, 2 నుంచి సా. 4 గంటల వరకు శ్రీరామ్‌నగర్ ఏ-బ్లాక్, శరత్ ఫంక్షన్ హాల్ వెనుక విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సమ్మయ్య తెలిపారు.

ఏఎస్‌రాజునగర్ ఫీడర్ పరిధిలో..

కూకట్‌పల్లి: ఏఎస్‌రాజునగర్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా గురువారం వెంకటేశ్వరస్వామి ఆలయం, ఏఎస్‌రాజునగర్‌లోని రోడ్డు నెంబర్లు 1,2, 3లో ఉ. 10 నుంచి మ. 2:30వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

వివేకానందనగర్‌కాలనీ ఫీడర్‌లో..

వివేకానందనగర్‌కాలనీ ఫీడర్ పరిధిలోని వివేకానందనగర్‌కాలనీ ప్రధాన రహదారి, డీఏవీ స్కూల్, రిలయన్స్ ఫ్రెష్ ఎదురుగా, సీనియర్ సిటిజన్స్ పార్కు సమీపంలో ఉ. 10గంటల నుంచి మ. 2:30వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్‌స్కూల్ (తెలుగు సార్వత్రిక విద్యాపీఠం)లో 10వ తరగతి, ఇంటర్ చదవాలనుకునే విద్యార్థులు అడ్మిషన్లు పొందవచ్చని సహాయ కో-ఆర్డినేటర్ పులీందర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. వివరాలకు 9951356569 నెంబర్‌లో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

ప్రతిష్ఠాత్మక అవార్డుకు ఎంపికైన హెచ్‌సీయూ విద్యార్థిని

అబంటి బెనర్జీ

సెంట్రల్‌యూనివర్సిటీ: హైదరాబాద్ సెంట్రల్‌యూనివర్సిటీ ఎస్ఎన్ స్కూల్ డిపార్టుమెంట్ ఆఫ్ డ్యాన్స్ విద్యార్థిని అబంటి బెనర్జీ ప్రతిష్టాత్మకమైన ఇరాస్మస్ ముండస్‌స్కాలర్‌షిప్-2017అవార్డుకుబెనర్జీఎంపికయ్యారు. యూనివర్సిటీ ఆఫ్ క్లిర్‌మాంట్‌యువర్జన్(ఫ్రాన్స్), నార్వేజియన్ యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, యూనివర్సిటీఆఫ్ రోహెమ్‌పాంట్(లండన్),యూనివర్సిటీ ఆఫ్ సెజ్‌డ్(హంగేరీ)సంయుక్తంగా అవార్డుకు ఎంపికచేశాయి.

మట్టి వినాయకులనే పూజించాలి

పర్యావరణ గణేశ్‌లను పంపిణీ చేసిన జెడ్సీ, కార్పొరేటర్లు

మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న జడ్‌సీ హరిచందన, డీసీ మమత, సుప్రీయదీక్షిత్, కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్, తదితరులు

శేరిలింగంపల్లి: ప్రతి ఒక్కరూ మట్టివినాయకులనే పూజించాలని జీహెచ్ఎంసీ వెస్ట్‌జోన్ కమిషనర్ హరిచందన ప్రజలకు పిలుపు నిచ్చారు. బుధవారం శేరిలింగంపల్లిసర్కిల్‌పరిధిలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో విద్యార్థులకు మట్టిగణపతులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హరిచందన ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహాలు పంపిణీ చేసి మాట్లాడారు. ప్లాస్టరాఫ్ ఫ్యారెస్ విగ్రహాల వాడకాన్ని పూర్తిగా మానివేయాలని మట్టివినాయకులనే పూజించి పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు. మట్టి విగ్రహాలతో పాటు దోమల నివారణలో కూడా విద్యార్థులు భాగస్వాములు కావాలని ఆమె అన్నారు.ఉపకమిషనర్ మమత, కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణ, ప్లాస్టరాఫ్ ప్యారిస్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సుమారు 1000 విగ్రహాలను పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడుఅరవింద్ రెడ్డి,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హిందుస్తాన్ పెట్రోలియం ఆధ్వర్యంలో..

ప్రతి ఒక్కరూ మట్టిగణపతులను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని హిందుస్తాన్ పెట్రోలియం సేల్స్‌మేనేజర్ సుప్రియా దీక్షిత్ అన్నారు. బుధవారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గంగాఫిల్లింగ్ స్టేషన్‌లో మట్టిగణపతుల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ఆమెహాజరై చందానగర్ ఇన్‌స్పెక్టర్ తిరుపతిరావుతో కలిసి గణపతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లింగంపల్లి మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, హెచ్‌పీగ్యాస్ అధినేత రాజేశ్వరరెడ్డి, గంగా ఫిలింగ్ స్టేషన్ అధినేతలు మమతారెడ్డి, అనంతరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో...

శేరిలింగంపల్లి హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్లగండ్ల హుడాకాలనీ, తారానగర్‌లో మట్టిగణపతులను పంపిణీ చేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కొండా విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వెయ్యి గణపతులను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.

మాదాపూర్‌లో..

మాదాపూర్: మాదాపూర్‌లోని వార్డు కార్యాలయంలో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో మట్టివినాయక విగ్రహాలను కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మట్టివిగ్రహాలను పూజించాలని ప్రభుత్వం సైతం పర్యావరణ పరిరక్షణకు నడుంబిగించిందన్నారు. కార్యక్రమంలో లాలునాయక్, కృష్ణ, సాంబయ్య, అశోక్ పాల్గొన్నారు.

మట్టిగణపతే మహాగణపతి: పూజిత

పర్యావరణ పరిరక్షణ కోసం వినాయక చవితికి మట్టిగణపతులనే పూజించాలని హఫీజ్‌పేట డివిజన్ కార్పొరేటర్ పూజితజగదీశ్వర్‌గౌడ్ అన్నారు. బుధవారం హఫీజ్‌పేట డివిజన్ కార్యాలయంలో స్థానికులతో కలిసి గణేష్ ప్రతిమలను స్థానిక కాలనీ వాసులకు పంపిణీ చేశారు.

విద్యార్థుల అవగాహన ర్యాలీ

భెల్‌కాలనీ:మట్టి వినాయకుడిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం..అంటూ భారతీయ విద్యాభవాన్స్ పాఠశాల విద్యార్థులు బుధవారం భెల్ టౌన్‌షిప్‌లో ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ, కాలనీలోగల ప్రధాన రహదారులపై మట్టి వినాయకుళ్లతో ర్యాలీ చేపట్టారు. భవన్స్ ప్రైమరీ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం, వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కల్పించి మట్టి విగ్రహాల తయారీపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించి మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. ఇందులో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ రామహనుమాన్ మాట్లాడుతూ పూజల్లో మట్టి విగ్రహాలు ఉపయోగించడం అనాదికాలంగా వస్తున్న సంప్రదాయమన్నారు.

హైదర్‌నగర్ అభివృద్ధిపై శ్వేతపత్రం

ఎమ్మెల్యేను కోరిన డివిజన్ కార్పొరేటర్ జానకీ రామరాజు

వివేకానందనగర్‌కాలనీ: మంత్రి కేటీఆర్ దత్తత తీసుకొన్న హైదర్‌నగర్ డివిజన్ అభివృద్ధికి నియోజకవర్గముఖ్యప్రజాప్రతినిధి అడ్డుగా నిలుస్తున్నారని డివిజన్ కార్పొరేటర్ జానకీరామరాజు ఆరోపించారు. డివిజన్‌అభివృద్ధి, తనపై జరుగుతున్న ప్రచారంపై ఆయన బుధవారం జలవాయువిహార్‌లోని కార్పొరేటర్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.

ఇటీవల డివిజన్ పరిధిలోని కృష్ణవేణి కాలనీవాసులు డ్రైనేజీ సమస్య విషయంలో తన కార్యాలయం ముందు ధార్నాలో స్థానిక ఎమ్మెల్యే పాత్ర ఉందని ఆయన ఆరోపించారు. కాలనీలో పలు సమస్యలు పరిష్కరించామని, చిన్న సమస్యకు దర్నా చేయాల్సిన అవసరమేముందన్నారు. ఎమ్మెల్యే హైదర్‌నగర్ డివిజన్‌లో ఎన్ని నిధులు ఖర్చు చేసి అభివృద్ధి చేపట్టారో చెప్పాలని, వీకర్‌సెక్షన్‌లో బోర్లు వేయించకుండా, అపార్ట్‌మెంట్స్ ప్రాం తాల్లో బోర్లు వేయించడం ఎంతవరకు సమంజసమని పేర్కొన్నారు.

అడ్డగుట్ట సొసైటీలో మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్ కొరకు రూ.3 కోట్లు మంజూరు చేయిస్తే.. సదరు నిధులు ఎమ్మెల్యే మంజూరు చేయించినట్లు చెప్పుకోవడం సరైన పద్దతి కాదన్నారు. తాను చిరువ్యాపారుల నుంచి పెద్దఎత్తున వసూలు చేస్తున్నట్లు వస్తున్న ఆరోపణలను నిరూపించాలన్నారు. సర్కిల్‌కు ఒక్కటే ఎయిర్‌టెక్ మిషన్ ఉండడం వల్ల డ్రైనేజీ సమస్యల పరిష్కారం ఆలస్యమవుతోందన్నారు. ఇప్పటివరకు డివిజన్‌లో చేపట్టిన పనులపై ఎమ్మెల్యే శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

డివిజన్ అభివృద్ధికి19కోట్లతో ప్రణాళిక
-ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

వివేకానందనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ అభివృద్ధికి రూ.19కోట్ల నిధులు మంజురు చేయించి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తెలిపారు. డివిజన్ అభివృద్ధిని పట్టించుకోవడం లేదని, అభివృద్ధికి అడ్డుపడతున్నారని కొందరు చేస్తున్నట్లు ఆరోపణలను ప్రజలు నమ్మవద్దని ఆయన పేర్కొన్నారు. మంచినీటి సమస్య పరిష్కారానికి రిజర్వాయర్లు, పైపులైన్ల నిర్మాణం చేపట్టి బల్క్ సప్లయి విషయంలో, రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. మంత్రి కేటీఆర్ దత్తత తీసుకొన్న డివిజన్ కావడంతో ఆయన సహకారంతో నిధులు తీసుకొస్తున్నామని, ఎమ్మెల్యే నిధులు నుంచి రూ.48లక్షలు విడుదల చేసి అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. అనుమానం ఉన్న వాళ్లు అధికారులను అడిగి తెలుసుకోవచ్చని సూచించారు. డివిజన్ అభివృద్ధి విషయంలో బహిరంగ చర్చకు సిద్ధమని ఆయన ప్రకటించారు.

ABN ఆంధ్రజ్యోతి

మట్టి గణపతే మహా గణపతి..

చందానగర్‌లో నేడు 'ఏబీఎన్- ఆంధ్రజ్యోతి' విగ్రహాల పంపిణీ

చందానగర్:ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం గురువారం చందానగర్ గాంధీ విగ్రహం వద్ద పంపిణీచేయనున్నారు.గురువారం సా. 4గంటలకు పంపిణీ కార్యక్రమం ఉంటుంది. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు హాజరు కానున్నారు.

మార్వాడీల ఆభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే

రాజస్థాన్ మార్వాడీ సమాజ సభ్యులతో ఎమ్మెల్యే గాంధీ

చందానగర్: మార్వాడీ సమాజ అభివృద్ధి కోసం తాను కృషి చేస్తానని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తెలిపారు. చందానగర్ డివిజన్ పీజేఆర్ ఎన్‌క్లేవ్ రోడ్డులో మార్వాడీ సమాజం ఆధ్వర్యంలో నిర్మించిన దుర్గాదేవి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు.మార్వాడీ సమాజ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పరిరక్షించండి: గాంధీ

రాఘవేంద్రకాలనీతో మొక్కను నాటుతున్న ఎమ్మెల్యే గాంధీ

గచ్చిబౌలి: ప్రతి ఒక్కరు మొక్కలు నాటి అవి చెట్లయ్యేవ రకు వాటిని పరిరక్షించాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ అన్నారు. కొండాపూర్ రాఘవేంద్రకాలనీ ఏ,బీ-బ్లాక్‌లో బుధవారం ఆయన కాలనీ వాసులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొక్కలను మనం సంరక్షిస్తే అవి మనలను పరిరక్షిస్తాయని, మొక్కల వల్ల వాతావరణ కాలుష్యం నుంచి బయటపడవచ్చని తెలిపారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా హరితహారం చేపట్టిందని.. దీనికి ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జగన్, బస్వరాజు, కోశాధికారి కృష్ణారావు, సహాయక కార్యదర్శిం చందు యాదవ్, టీఆర్ఎస్ నాయకులు ఉప్పలపాటి శ్రీకాంత్, నాగరాజు పాల్గొన్నారు. మంజీర నీటి సరఫరాకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు.

కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన కార్పొరేటర్లు

మియాపూర్: హఫీజ్‌పేట డివిజన్ ప్రాంతంలో మూడు ఫుట్ఓవర్ బ్రిడ్జిలు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి కేటీఆర్‌కు కార్పొరేటర్లు పూజిత, జగదీశ్వర్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కార్పొరేటర్ల అభ్యర్థన మేరకు రాష్ట్ర మున్సిపల్, ఐటీశాఖ మంత్రి కేటీఆర్ మూడు ఫుట్‌వోర్ బ్రిడ్జిలను మంజూరు చేసినందుకు డివిజన్‌తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. మదీనగూడ, ఆల్విన్‌కాలనీ, మియాపూర్ క్రాస్‌రోడ్డు ప్రాంతాల్లో ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు మంజూరయ్యాయన్నారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
హరిబాబు : 9985411086
బాలరాజు : 9985410659
సతీష్‌బాబు : 9985921392

మండపాల వద్ద చెత్తను స్వచ్ఛ ఆటోలకు అందజేయాలి: వెంకన్న

చందానగర్: వినాయక చవితి పర్వదినాల్లో మండపాల వద్ద ఏర్పడిన చెత్తచేదారంను స్వచ్ఛ ఆటోలకు అందజేయాలని చందానగర్ సర్కిల్-21 ఉపకమిషనర్ టి.వెంకన్న కోరారు. వివిధ కాలనీలో ఏర్పాటు చేసిన మండపాల వద్ద ఏర్పడే చెత్తను రోడ్లపై వేయద్దని ఆటోలకు అందజేయాలని కోరారు.

యూజీడీ పనులను పరిశీలించిన కార్పొరేటర్

డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న రాగం

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని లింగంపల్లి పాతగ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయ్యనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ బుధవారం పరిశీలించారు. చాలా కాలంగా డ్రైనేజీతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఈ పనులతో మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. గ్రామంలోని అన్ని వీధుల్లో యూజీడీ పైపులైన్లు వేయ్యనున్నట్లు ఆయన తెలిపారు. పనులు త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వీరేశంగౌడ్, కృష్ణయాదవ్, కుమార్‌యాదవ్, సోమయ్యయాదవ్, వినయ్ పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

నాగభూషన్ మృతదేహం

చందానగర్: కడుపునొప్పి భరించలేక యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చందానర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. ఎస్సై సైదులు తెలిపిన వివరాల ప్రకారం... రాజమండ్రికి చెందిన నాగభూషన్(30) శేరిలింగంపల్లి డివిజన్ బాపూనగర్‌లో నివాసం ఉంటూ అపర్ణ సైబర్ జోన్‌లో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నాడు. కొంత కాలం నుంచి కడుపునొప్పితో భాదపడుతున్నాడు. బుధవారం డ్యూటీకి వెళ్లకుండా ఇంటి దగ్గర ఉన్నాడు. నాగభూషన్ కుతూరు వర్ష పాఠశాలకు వెళ్లింది. భార్య నందిని ఇళ్లల్లో పనిచేడానికి వెళ్లింది. భార్య నందిని తిరిగి ఇంటికి వచ్చింది. తలుపులు ఎంత తట్టిన తెరువకపోవడంతో ఇంటి యజమానికి తెలిపింది. చుట్టు ప్రక్కల వారు తలుపులు తెరిచి చూడగా చున్నితో ఫ్యాన్‌కు ఉరివేసుకోని మృతి చెందాడు. మృతుడి భార్య నందిని పోలీసులకు ఫిర్యాదు మేరకుకేసు నమోదు చేసుకోని మృతదేహంను పోర్టు మార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై సైదులు తెలిపారు.

ఇద్దరు పిల్లలతో డాక్టర్ అదృశ్యం

రాయదుర్గం: ఓ డాక్టర్ తన ఇద్దరు పిల్లలతో కలిసి ఇంటి నుంచి వెళ్లి అదృశ్యమైన సంఘటన రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ గంగాధర్ తెలిపిన వివరాల ప్రకారం... గచ్చిబౌలి టెలికాంనగర్‌లోని ఎల్ అండ్ టీ టవర్స్‌లో నివసించే డాక్టర్ శ్వేతాచౌదరి తన ఇద్దరు పిల్లలు చేతన్, వేదలతో కలిసి మంగళవారం సాయంత్రం ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఎంత వెతికినా ఫలితం లేకపోవడంతో ఆమె భర్త అహాషేక్ చౌదరి రాయదుర్గం పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశాడు. ఈ శ్వేతాచౌదరి ఫోన్ నుంచి ఓ మెసేజ్ వచ్చిందని డైవర్స్ పిటిషన్ వేశానని నేను పిల్లలతో ఉన్నానని, కలిసేందుకు ప్రయత్నం చేయవద్దంటూ మెసేజ్ వచ్చిందని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

గచ్చిబౌలి: గచ్చిబౌలి వినాయక్‌నగర్ వెంకటేశ్వరస్వామి గుడి సమీపంలోని పార్కులో గుర్తుతెలియని మృతదేహాన్ని బుధవారం కనుగొన్నారు. రాజేంద్రనగర్ కిస్మత్‌పూర్‌కు చెందిన ముదావత్ భరత్‌నాయక్ ఉదయం 11.30 గంటలకు పార్కుకు వెళ్లగా గుర్తుతెలియని 50నుంచి 55ఏళ్ల వయస్సు ఉన్న వ్యక్తి చెట్ల కింద పడిఉన్నాడు. అది గమనించిన భరత్‌నాయక్ గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అప్పటికే అతను మృతిచెందినట్లు పోలీసులు గుర్తించి పోసుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. మూర్ఛవ్యాధి వల్ల మృతిచెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు.

హైటెక్స్‌లో కేబుల్ నెట్ ఎక్స్‌పోలో ఉంచిన ఎలక్ట్రానిక్ పరికరాలు -మాదాపూర్

ఇష్టారాజ్యంగా పార్కింగ్.. పట్టని పోలీసులు

కొండాపూర్ వైట్‌ఫీల్డ్ వద్ద రోడ్డుపైనే వాహనాల అక్రమ పార్కింగ్

మదాపూర్: హైటెక్‌సిటీ, ఐటీ కారిడార్‌లకు దగ్గరలో నివాసం ఉంటే కార్యాలయాలకు వెళ్లే సమయం ఆదా అవుతుందని కొంత మంది సాఫ్ట్‌వేర్, ఉద్యోగులు, కుటుంబాలతో గడిపేందుకు ఎక్కువ సమయం కేటాయించవచ్చని, మరి కొందరు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని, ఇంకొందరు తమ నివాసాలను కొండాపూర్, వైట్‌ఫీల్డ్‌లో ఏర్పాటు చేసుకున్నారు. కానీ చుట్టూ కార్యాలయాలు ఉండటంతో ట్రాఫిక్ పెరిగి వారి ఆశలు అడియాశలవుతున్నాయి. చుట్టు పక్కల ఏర్పాటు చేసిన సంస్థలకు సరైన పార్కింగ్ సౌకర్యాలు లేక ప్రతి ఉద్యోగి కారులో వస్తుండడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతోందని స్థానికులు వాపోతున్నారు. వైట్ పీల్డ్‌భవనాల చుట్టూ నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్‌మార్క్ బిల్డింగ్ వినయ్ భవనం, 3 క్యూబ్‌భవనాల్లోని కార్యాలయాలకు ఉద్యోగులు క్యాబ్ వాహనలు ఇష్టానుసారంగా పార్కింగ్ చేస్తున్నారు. దీంతో కాలనీలోని రోడ్లపై ఇరువైపులా వాహనదారులు, పాదచారులు వెళ్లలేని పరిస్థితి. ఇప్పటికే జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు రోడ్డు పక్కల నో పార్కింగ్ సూచికలను ఏర్పాటు చేసినా యధేచ్ఛగా వాహనాలను నిలుపుతున్నారు.

తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం...

నివాసాల ముందున్న రోడ్ల పైన చుట్టు పక్కల కార్యాలయలకు చెందిన ఉద్యోగులు, క్యాబ్‌లు, ద్విచక్ర వాహనాలు ఇష్టారాజ్యంగా పార్కింగ్ చేయడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ముఖ్యంగా కొత్తగూడ, కొండాపూర్ నుంచి ఉద్యోగులు ఐటీ కారిడార్‌కు వేళ్లేందుకు ప్రత్యామ్నాయ దారిగా వైట్‌ఫిల్డ్ మార్గాన్ని ఏంచుకోవడం, రోడ్డుపక్కనే ప్రైవేట్ వాహనాలను నిలపడంతో ఉదయం, సాయంత్రం గంటల తరబడి తీవ్ర ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ఈసమస్యను పరిష్కరించేదుకు జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి..

\- శ్యాం, స్థానికుడు

నో పార్కింగ్‌లో పార్క్‌చేసే చర్యలు..

నో పార్కింగ్ ప్రాంతాల్లో పార్కింగ్‌లకు పాల్పడుతున్న వాహన దారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. ముఖ్యంగా ట్రాఫిక్ తీవ్రత అధికంగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు తీసుకుంటాం.

\- నర్సింగ్‌రావు, మాదాపూర్ ట్రాఫిక్ సీఐ

గస్తీ ఏర్పాటు చేయాలి..

ఐటీ ఉద్యోగులు, కార్యాలయాలు అధికంగా ఉండే ప్రాంతాల్లో రోడ్డుకిరువైపులా వాహనాలను పార్కింగ్ చేయకుండా కేవలం సూచిక బోర్డులుంచితే సరిపోదు, అలాంటి ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు గస్తీ కూడా ఉండేలా చూడాలి. ఏ ఒక్కరు వారి వాహనాన్ని అడ్డుగా నిలిపిన గంటల తరబడి ట్రాఫిక్ ఇబ్బందులు తలెతుతాయి.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి: నవతారెడ్డి

రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నవతారెడ్డి

చందానగర్: అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలి చందానగర్ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి తెలిపారు. చందానగర్ డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్‌లో హడ్కో నిధుల ద్వారా నిర్మిస్తున్న త్రాగునీరు పైప్‌లైన్ నిర్మాణ పనులను. గంగారం జాతీయ రహదారి నుంచి గంగారం పెద చెరువులోని కోనేరు వరకు రూ.18.50లక్షల జీహెచ్ఎంసీ నిధుల ద్వారా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపట్టిని పలు అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో నిర్మించాలని అధికారులను కోరారు. గణేష్ నిమజ్జనం కంటే ముందుగానే సీసీ రోడ్డును నిర్మించాలని డీఈఈ మణిపాల్‌కు సూచించారు. కార్యక్రమంలో జలమండలి మేనెజర్ సుబ్రహ్మణ్య రాజు, ఏఈఈ రాజ్యలక్ష్మి, వార్డు మెంబర్ సులోచన తదితరులు ఉన్నారు.

నానక్‌రాంగూడలో రోడ్లు అస్తవ్యస్తం

నానక్‌రాంగూడలో అస్తవ్యస్తంగా మారిన రోడ్డు

రాయదుర్గం: నానక్‌రాంగూడ గ్రామంలో రోడ్లు అస్తవ్యస్తంగా మారాయని దీంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతోందని గ్రామస్తులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇప్పటికైనా రోడ్డు వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

27న మున్నూరు కాపు సంఘం సదస్సు

కరపత్రం ఆవిష్కరిస్తున్న పుట్టం పురుషోత్తమ్‌రావు, తదితరులు -గచ్చిబౌలి

మాదాపూర్‌లో ఓ సెలూన్‌లో మట్టివినాయకులను పంపిణీచేస్తున్న సినీ డైరెక్టర్ కల్యాణ్‌కృష్ణ

హైటెక్ సిటీలో మిర్చీస్ రెస్టారెంట్‌ను ప్రారంభిస్తున్న దర్శకుడు బోయపాటి శ్రీను

కుషాయిగూడ మార్కెట్‌లో కూరగాయల ధరలు

ఏఎస్‌రావునగర్: కుషాయిగూడ మార్కెట్‌లోని హోల్‌సెల్, రిటైల్‌లలో కూరగాయల ధరలు బుధవారం కేజీ చొప్పున ధర రూపాయలలో ఈ విధంగా ఉన్నాయి బీన్స్-40, బీరకాయ-30, పచ్చిమిర్చి-30, టమాట-40, బెండకాయ-35, వంకాయ-30, కాకరకాయ30, గోకరకాయ-30, క్యాప్సికమ్-35, ఆలుగడ్డ-15, కీర-25, దోసకాయ-35, సొరకాయ ఒక్కటి-25, చామగడ్డ 30, బీట్‌రూట్-40, క్యాబేజి-20, క్యారెట్-50, ఉల్లిపొర-40, ఉల్లిగడ్డ-30, గుమ్మడికాయ-25, నిమ్మకాయలు డజను-24, మునక్కాయ ఒక్కటి-2, చొప్పున అమ్మకాలు జరుగుతున్నాయి.

Hello Andhra Jyothi
హలో.. ఆంధ్రజ్యోతి

ఉప్పల్ - 93910 50676, కాప్రా - 9347516565
నాచారం - 9703261459, ఏఎస్‌రావునగర్ -9848266193
రామంతాపూర్ - 9849046476, బోడుప్పల్ - 9394969799, మేడిపల్లి - 9703026910

నేడు మహేష్‌నగర్ వార్డు కార్యాలయంలో
మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

ఏఎస్‌రావునగర్: వినాయక చవితిని పురస్కరించుకుని గురువారం ఏఎస్‌రావునగర్ డివిజన్ మహేష్‌నగర్‌లోని వార్డు కార్యాలయంవద్ద మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు కార్పొరేటర్ పజ్జూరి పావనీరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30గంటలకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో దాదాపు 2వేల విగ్రహాలను ప్రజలకు అందజేయనున్నట్లు తెలిపారు. పరిసర కాలనీల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

● అభినందనలు

తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ శ్రీరాములును బుధవారం మేరు సంఘం ప్రతినిధులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సింగు విష్ణు, సతీష్, కరుణాకర్, జనార్దన్, శ్రీనివాస్, నర్సింగరావు, దీపక్, తదితరులు పాల్గొన్నారు.
- రామంతాపూర్

మేడ్చల్ జిల్లా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం
ఉపాధ్యక్షుడిగా సోమశేఖర్‌గౌడ్

రామంతాపూర్ : మేడ్చల్ జిల్లా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం ఉపాధ్యక్షుడిగా రామంతాపూర్ వెంకట్‌రెడ్డినగర్‌లోని విజ్ఞాన జ్యోతి పాఠశాల కరస్పాండెంట్ వేములకొండ సోమశేఖర్‌గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యారెడ్డి నియామకపు పత్రాన్ని బుధవారం అందజేశారు. అనంతరం సోమశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల యజమానులు సోమశేఖర్‌గౌడ్‌ను అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఉప్పల్ : ఉప్పల్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని ఆర్‌టీఏ, శాంతినగర్ ఫీడర్‌ల మరమ్మతుల కారణంగా గురువారం సరఫరాలో అంతరాయం నెలకొంటుందని సంబంధిత ట్రాన్‌కో ఏఈ రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఆర్‌టీఏ ఫీడర్ పరిధిలో లక్ష్మారెడ్డి కాలనీ, ఆర్‌టీఏ కార్యాలయం, సరస్వతి కాలనీ, ఉప్పల్ చౌరస్తా నుంచి నాగోల్ రోడ్డు వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందని, అదే విధంగా మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శాంతినగర్ ఫీడర్ పరిధిలోని సత్యానగర్, విజయపురి కాలనీ, హనుమసాయినగర్, సూర్యనగర్ కాలనీ ప్రధాన రహదారి, ఉప్పల్ బస్టాప్ నుంచి నల్ల చెరువు వరకు సరఫరాలో అంతరాయం నెలకొంటుందని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఆయన కోరారు.

అపరిశుభ్రతకు నిలయం
ఉప్పల్ సర్కిల్ కార్యాలయ ప్రాంగణం

ఉప్పల్: ఉప్పల్ సర్కిల్ కార్యాలయం ప్రాంగణం అపరిశుభ్రతకు నిలయంగా మారింది. మున్సిపల్ కార్యాలయం వెనుక భాగంలో ఉన్న ఖాళీ ప్రదేశంలో ఎన్నో రోజులుగా తుప్పుపట్టిన ట్రాక్టర్, ఎల్‌ఈడీ బల్బుల ఏర్పాటు కోసం తొలగించిన వీధి దీపాలు, ఇనుపరాడ్లు, పైపులు నిండిపోవడంతో పాటు చెత్తాచెదారం పేరుకుపోవడంతో ఆ ప్రాంతమంతా అపరిశుభ్రంగా మారింది. నిరుపయోగంగా మారిన సామాగ్రి తొలగించే విషయంలో సంబంధిత అధికార యంత్రాంగం పట్టింపులేని ధోరణితో వ్యవహరిస్తుందని పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఒక వైపు స్వచ్ఛ భారత్ అంటూ ప్రకటనలు గుప్పించే అధికారులకు మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో కుప్పలు తెప్పలుగా పడి ఉన్న వస్తు సామాగ్రి కనిపించడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు ఇకనైనా స్పందించి ఈ విషయంలో తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

తుప్పుపట్టిన ట్రాక్టర్

పాడైపోయిన వీధి దీపాలు

చెత్తాచెదారంలో ఇనుపరాడ్లు, నిరుపయోగంగా ఉన్న పైపులు

నిరుపేద ఎంబీసీల అభ్యున్నతికి కృషి

● ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్

రామంతాపూర్: నిరుపేదల ఎంబీసీల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం రామంతాపూర్ దోబీఘాట్‌ను సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఉప్పల్ సర్కిల్‌లో అధికంగా ఉన్న రజకుల సమస్యల పరిష్కారం కోసం సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలన జరుపుతున్నట్లు, రజకుల సమస్యలు, జీవన స్థితిగతులను తెలుసుకుని ప్రభుత్వానికి పూర్తి నివేదికను సమర్పించనున్నట్లు ఆయన వెల్లడించారు. కూడు, గూడు, గుడ్డ కరువై ఎందరో రజకులు అష్టకష్టాలు పడుతున్నారని, ప్రతి రజకుడు సమాజంలో తల ఎత్తుకుని తిరిగేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఆయన వెల్లడించారు. బట్టలు ఉతికేందుకు నీటిలో కలిపే కాస్టిక్ సోడా కారణంగా చర్మవ్యాధుల అస్వస్థతకు రజకులు గురవుతున్నారని, ఈ నేపథ్యంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వాషింగ్ మిషన్లు, బట్టలు ఉతికి ఆరేసే యంత్రాలు తదితర సౌకర్యాలను కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక ఫెడరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేఖర్, శానిటరీ సూపర్ వైజర్ సుదర్శన్, కార్పొరేటర్లు మేకల అనలారెడ్డి, గంధం జ్యోత్స్న, గోపు సరస్వతి, టీఆర్ఎస్ నాయకులు మేకల హన్మంత్‌రెడ్డి, గంధం నాగేశ్వరరావు, గోపు సదానంద్, రజక సంఘం ప్రతినిధులు శానిటరీ జవాన్లు, ఎస్ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

రామంతాపూర్ దోభీఘాట్‌ను పరిశీలిస్తున్న తాడూరి శ్రీనివాస్ తదితరులు

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద
రోడ్డు పనుల ప్రారంభం

రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్

ఉప్పల్: ఉప్పల్ మార్కెట్ దగ్గరలో నూతనంగా నిర్మిస్తున్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద రూ.16 లక్షల వ్యయంతో చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే ఎన్‌వీఎ్‌ఎస్ ప్రభాకర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కార్యాలయం పూర్తి అయితే ప్రజలకు ఎంతో అనువుగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్ మేకల అనలా హన్మంత్‌రెడ్డి, బీజేపీ నాయకులు గొరిగె కృష్ణ, మహంకాళి లక్ష్మణ్, రావుల బాలక్రిష్ణగౌడ్, ఈగ శ్రీనివాస్, ఎం.ఫణీంధర్ తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి వీఆర్వోపై చర్య తీసుకోండి..

మేడిపల్లి : మేడిపల్లి వీఆర్వో అవినీతికి పాల్పడుతూ లంచాలు ఇచ్చిన అనర్హులు ప్రభుత్వ భూమిలో రాత్రికి రాత్రే నిర్మాణాలు కొనసాగిస్తున్నా కళ్లు మూసుకుని నిజమైన లబ్ధిదారుల నిర్మాణాలు ఆపుతూ అన్యాయం చేస్తున్నారని స్థానిక ఎంపీటీసీ సభ్యుడు కూతాడి నర్సింహ్మ మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న వీఆర్వోపై విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని కూతాడి కోరారు.

గణేష్, బక్రీద్ పండుగలను

ప్రశాంతంగా జరుపుకోవాలి

● బి.విఠల్‌రెడ్డి, నాచారం సీఐ

నాచారం : గణేష్ ఉత్సవాలు, బక్రీద్ పండుగలను అన్ని వర్గాల ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని నాచారం స్టేషన్ హౌజ్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌వో) బి.విఠల్‌రెడ్డి పేర్కొన్నారు. మండప నిర్వాహకులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. రాచకొండ పోలీస్ కమిషనర్ నిర్దేశించిన నియమ నిబంధనలను పాటించాలని ఆయన తెలిపారు. నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని మండప నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల నుంచి అనుమతులు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ముఖాముఖి ఇంటర్వ్యూలో ఆయన మండప నిర్వాహకులకు పలు సలహాలు, సూచనలు చేశారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగిన చర్యలను చేపడుతున్నామని ఆయన అన్నారు. గణేష్ మండపాల వద్ద అనుమానిత వ్యక్తులు ఎవరైనా అనుమానాస్పదంగా కనబడితే పోలీస్‌స్టేషన్‌లో సమాచారాన్ని అందించాలని ఆయన తెలిపారు.

● **ప్రశ్న :** భద్రత విషయంలో ఎలాంటి చర్యలను చేపడుతున్నారు?

సమాధానం : నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా, సెక్టార్ల వారీగా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలను చేపడతాం.

● **ప్రశ్న :** మండప నిర్వాహకులకు ఇచ్చే సూచనలు ఏమిటి?

బి.విఠల్‌రెడ్డి , సీఐ

సమాధానం : నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని మండపాలను ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు అనుమతులు తీసుకోవాలి. మండపాల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు పాటించాలి. ఆధ్యాత్మిక భావనను పెంపొందించేలా ఉత్సవాలను జరుపుకోవాలి. రాత్రి 10 గంటల తరువాత మండపాల వద్ద మైక్‌లను వినియోగించకూడదు.

● **ప్రశ్న :** గణేష్ ఉత్సవాలలో డీజేలకు అనుమతి ఉందా?

ఇంటర్వ్యూ...

సమాధానం : గణేష్ ఉత్సవాలలో డీజేలకు అనుమతి లేదు. డీజేలను పెట్టి శాంతి భద్రతలకు భంగం కలిగించవద్దు. శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే తగిన చర్యలను తీసుకుంటాం. అంతేకాకుండా మండపాల వద్ద భక్తి గీతాలను మాత్రమే పెట్టుకోవాలి.

● **ప్రశ్న :** మండపాల వద్దకు వచ్చే మహిళా భక్తుల భద్రతకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

సమాధానం : మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మండపాల వద్దకు వచ్చే మహిళలకు భద్రతపరంగా తగిన చర్యలను తీసుకుంటున్నాం.

● **ప్రశ్న :** ప్రజలకు మీరు ఇచ్చే సలహాలు, సూచనలు ఏమిటి?

సమాధానం : అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు సమీప ప్రాంతాలలో కనిపించిన వెంటనే పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందించాలి. మండపాల వద్దకు మద్యం తాగి రావద్దు. మండపాల వద్ద రోజు రాత్రివేళల్లో కమిటీ సభ్యులు నిద్రించేలా చర్యలు తీసుకోవాలి. మండపాల సమీప ప్రాంతాల్లో ఎలాంటి బాణసంచాలను కాల్చకూడదు. ప్రజలు శాంతియుతంగా గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలి.

నేడు బోడుప్పల్‌లో ఉచితంగా మట్టి గణపతుల పంపిణీ

పంపిణీకి సిద్ధంగా ఉన్న మట్టి వినాయకులు

బోడుప్పల్: గణేష్ ఉత్సవాలను పురస్కరించుకుని బోడుప్పల్ మున్సిపాలిటీలో గురువారం ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు కమిషనర్ ఆర్.ఉపేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పర్యావరణానికి హానికలుగకుండా ప్రజలకు అవగాహనను కల్పించేందుకు రసాయనాలు వాడని మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలందరూ మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠించి పూజించాలని ఆయన కోరారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు పంపిణీ చేసేందుకు రెండు వేల విగ్రహాలను సిద్ధంగా ఉన్నాయని ప్రజలు మున్సిపల్ కార్యాలయంలో ఉచితంగా తీసుకోవచ్చునని ఆయన స్పష్టం చేశారు.

కాప్రా చెరువును సందర్శించిన సైబరాబాద్ కమిషనర్ సందీప్ శాండిల్య, రాచకొండ జాయింట్ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషిలకు మట్టి వినాయక విగ్రహాలను బహుకరిస్తున్న ఏఎస్‌రావునగర్ కార్పొరేటర్ పజ్జూరి పావనీరెడ్డి, చిత్రంలో డీసీ ఎస్.పంకజ, టీఆర్ఎస్ నాయకుడు పి.మణిపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

వినాయక నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన

ఏఎస్‌రావునగర్: కాప్రా, చర్లపల్లి చెరువులను బుధవారం సైబరాబాద్ పోలీస్ కమిషనర్, రాచకొండ ఇన్‌చార్జ్ పోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్య, జాయింట్ కమిషనర్ తరుణ్ జోషిలు సందర్శించారు. వినాయక నవరాత్రోత్సవాలలో భాగంగా ఆయా చెరువులలో కొనసాగుతున్న నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిమజ్జన కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యేటట్లు కృషి చేయాలని సూచించారు. ప్రమాదాలు జరగకుండా గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, నిమజ్జన విగ్రహాలను ఎప్పటికప్పుడు తొలగించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో డీసీపీఉమామహేశ్వర శర్మ, కుషాయిగూడ ఏసీపీ సయ్యద్ రఫీక్, కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎస్.పంకజ, ఇన్‌స్పెక్టర్ కే.చంద్రశేఖర్, కార్పొరేటర్ పజ్జూరి పావనీరెడ్డి, గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు సీహెచ్ మల్లేష్ వంశరాజ్, పి.మణిపాల్‌రెడ్డి, రుద్రగోని రామచంద్రం గౌడ్, జొండ్ల ప్రభాకర్‌రెడ్డి, దేవనాదం, బైరి భాస్కర్‌గౌడ్, బాలకృష్ణారెడ్డి, పాండుగౌడ్, ఏఎంఓహెచ్ డాక్టర్ మంజుల పాల్గొన్నారు.

కాప్రా సర్కిల్ యాదవ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న నగర మేయర్ బొంతు రామ్మోహన్ సతీమణి, ఆల్ యాదవ్ ఉమెన్స్ ఫ్రంట్ చైర్మన్ బొంతు శ్రీదేవి, పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో యాదవ సంఘం ప్రతినిధులు రమేష్ యాదవ్, అనిల్ యాదవ్, శ్రీకాంత్, గోపాల్, రాధ, మల్లేష్, వెంకట్, టీఆర్ఎస్ నాయకులు జొండ్ల ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. - ఏఎస్‌రావునగర్

అభివృద్ధి పనుల్లో

నాణ్యతా ప్రమాణాలను పాటించాలి

● మున్సిపల్ ఈఈ రాజయ్య

అభివృద్ధి పనులలో వాడుతున్న ఇసుకను పరిశీలిస్తున్న మున్సిపల్ ఈఈ రాజయ్య

రామంతాపూర్: అభివృద్ధి పనులలో కొరవడిన నాణ్యత శీర్షికన బుధవారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రచురితమైన వార్తా కథనానికి ఉప్పల్ మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు స్పందించారు. ఈ మేరకు హబ్సిగూడ రవీంద్రనగర్‌లోని వీరరాజారెడ్డి పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులలో వాడుతున్న ఇసుక, కంకర పొడిని మున్సిపల్ ఈఈ రాజయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులలో కాంట్రాక్టర్లు తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలను పాటించాలని, లేనిపక్షంలో నిబంధనల మేరకు చర్యలు తప్పవని హెచ్చరించారు. సర్కిల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో ఇంజనీరింగ్ అధికారులు పరిశీలిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అదే విధంగా పార్కులో అభివృద్ధి పనుల కోసం వాడుతున్న నిర్మాణ సామగ్రిని తొలగించి నాణ్యత గల ఇసుక, కంకర పొడి తదితర నిర్మాణ సామగ్రిని వినియోగించాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆయన ఆదేశించారు.

ఉల్లాసంగా... ఉత్సాహంగా...

షిప్స్ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

రామంతాపూర్: రామంతాపూర్ లింగారెడ్డి గార్డెన్స్‌లో బుధవారం షిప్స్ జూనియర్ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు ఉల్లాసంగా.. ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా పాశ్చాత్య, శాస్త్రీయ సంగీతాలకు అనుగుణంగా విద్యార్థిని, విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని పేర్కొన్నారు. అదే విధంగా విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా విద్యాబోధనను అందిస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఆయన వెల్లడించారు. విద్యార్థులు విలువైన తమ సమయాన్ని వృథా చేసుకోకుండా నిర్దిష్టమైన లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలని, తమ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఎ.శ్రీనివాస్‌రావు, డైరెక్టర్ ఎ.దుర్గాప్రసాద్, ప్రిన్సిపాల్ పి.రాజిరెడ్డి అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

'మట్టి గణపతే... మహా గణపతి' అనే నినాదంతో రామంతాపూర్ సత్యసాయి విద్యా సంస్థల విద్యార్థులు మట్టి వినాయక విగ్రహాలను తమ చిట్టి చేతులతో రూపొందించారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల చైర్మన్ గడ్డం సాయికిరణ్, ప్రిన్సిపాల్ గడ్డం వెంకట్, ఉపాధ్యాయులు తదితరులు విద్యార్థులను అభినందించారు. - రామంతాపూర్

ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి

నరేష్ : 99859 08909

ఎం. అరుణ్ : 99854 02127

ఆంధ్రజ్యోతి
ఉప్పల్ నియోజకవర్గం
18
హైదరాబాద్ గురువారం 24 ఆగస్టు 2017

మట్టి గణపతే... మహా గణపతి...

● ఏబీఎన్... ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నేడే మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

ఉప్పల్: మట్టి గణపతే... మహా గణపతి... అనే నినాదంతో ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఎకో ఫ్రెండ్లీ మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేపడుతుంది. కార్యక్రమంలో భాగంగా గురువారం ఉప్పల్ ప్రశాంత్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో ఉచితంగా భక్తులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయనుంది. గురువారం సాయంత్రం 4 గంటలకు విగ్రహాలను భక్తులకు అందజేస్తారు.

సాయి ఐశ్వర్య కాలనీలో

వినాయక మండపం కూల్చివేతపై మండిపాటు

● కబ్జాదారుల చర్యలపై కాలనీ సంక్షేమ సంఘం నిరసన

మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపాలిటీ పరిధిలోని పర్వతాపూర్ శ్రీ సాయిఐశ్వర్య కాలనీలోని పార్కు స్థలంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం కూల్చివేయడంపట్ల కాలనీ నివాసితుల సంక్షేమ సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. వినాయక నవరాత్రులను పురస్కరించుకుని కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పార్కు స్థలంలో వినాయక మండపం ఏర్పాటు చేయించారు. అయితే కొందరు గుర్తుతెలియని వ్యక్తులు సదరు మండపాన్ని కూల్చివేయడాన్ని సంక్షేమ సంఘం తీవ్రంగా పరిగణిస్తూ నిరసన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎం. రాజేందర్ రెడ్డి, పద్మారెడ్డి, ఇంద్రారెడ్డి తదితరులు బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మండపం కూల్చివేత పార్కు స్థలం కబ్జాదారుల పనేనని ఆరోపించారు. కాలనీలోని సర్వే నంబర్లు 16, 17లలో సుమారు రూ. 10 కోట్ల విలువైన 4.20 ఎకరాల పార్కు స్థలం తాము కాపాడాలని యత్నిస్తుంటే అది కబ్జాదారులకు రుచించక అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్కు స్థలం పరిరక్షణకు ఎంతకైనా పోరాడుతామని కబ్జాదారుల ఆటలు సాగనిచ్చేదిలేదని అన్నారు. పార్కు స్థలం పరిరక్షించాలని, కబ్జాదారులపై తగిన చర్యలు తీసుకోవాలని మరో మారు కాలనీ సంక్షేమ సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ సమావేశంలో అశోక్ రెడ్డి, మధుకుమార్, బి. రాజు, లత, రాధిక, వసంత అనిత పాల్గొన్నారు.

గణేశ్ ఉత్సవ సమితి ఖండన..

కాలనీలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాన్ని గుర్తు తెలియని వ్యక్తులు కూల్చివేయడాన్ని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఖండించింది. గణేశ్ మండపాన్ని ధ్వంసం చేయడం అంటే హిందువుల మనోభావాలు దెబ్బతీసినట్లేనని సమితి ప్రతినిధులు రేవల్లి రాజు, చిత్తరంజన్ రెడ్డి, బీజేపీ నాయకులు రఘువర్ధన్ రెడ్డి, పవన్ రెడ్డి అన్నారు. బాధ్యులను గుర్తించి కఠినచర్యలు తీసుకోవాలని వారు కోరారు.

వినాయక విగ్రహం ఏర్పాటులో వివాదం

రామంతపూర్: కాలనీలో వినాయక విగ్రహం ఏర్పాటు విషయంలో వివాదం తలెత్తింది. రామంతపూర్ ఎస్ఎంఆర్ వినయ్ గేటెడ్ కమ్యూనిటీలో ప్రతి యేటా వినాయక నవరాత్రి ఉత్సవాలు జరుగుతాయి. ఈ సారి కూడా స్థానిక కమిటీ ఏర్పాట్లు చేసింది. ఈ లోగా మరో బృందం కూడా విగ్రహం పెట్టేందుకు సన్నహాలు చేస్తుండటంతో కమిటీ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో మాటా మాటా పెరిగింది. రెండు వర్గాలు రోడ్డు మీదకు వచ్చి బైఠాయించారు. ఒకే కాలనీలో రెండు విగ్రహాలు పెట్టొద్దు అంటూ దర్నా చేశారు. ఉప్పల్ సీఐ నర్సింగరావు కల్పించుకొని ఇరు వర్గాలను సముదాయించారు. ప్రతిసారి మాదిరిగానే ఈ సారి కూడా ఉత్సవాలు నిర్వహించుకోవాలని చెప్పి వివాదాన్ని సద్దుమణిగేలా చేశారు.

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తికి రిమాండ్

ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి

రామంతాపూర్: గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించిన సంఘటన ఉప్పల్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రామంతాపూర్‌లో జరిగింది. ఎక్సైజ్ పోలీసుల కథనం ప్రకారం రామంతాపూర్ సాయికృష్ణనగర్‌లో నివసించే ఉదయ్ రాజ్ (26) గంజాయిని విక్రయిస్తున్నాడు. దీంతో విశ్వసనీయ సమాచారం మేరకు మల్కాజిగిరి ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రదీప్‌రావు ఆదేశాలకు అనుగుణంగా మల్కాజిగిరి జిల్లా టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, ఉప్పల్ ఎక్సైజ్ ఎస్ఐ కె.బాలక్రిష్ణలు దాడి జరిపి సదరు నిందితుడిని అదుపులోకి తీసుకోవడంతో పాటు అతని వద్ద నుంచి 310 గ్రాముల గంజాయితో పాటు అతని ఇంటి ఆవరణలో పెంచుతున్న నాలుగు గంజాయి మొక్కలను, రూ.3,100లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అతను ఇచ్చిన సమాచారం మేరకు దూల్‌పేటలోని ఓ ఇంటిపై దాడి జరిపి 240 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. తదుపరి గంజాయి విక్రయదారుడిని రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పీర్జాదిగూడ శంకర్‌నగర్‌లో మున్సిపల్ కమిషనర్ పర్యటన

బోడుప్పల్: ఫీర్జాదిగూడ మున్సిపాలిటీ పరిధిలోని శంకర్‌నగర్‌లో కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక కమ్యూనిటీ హాల్ ఆవరణలో కొనసాగుతున్న వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు.

అనంతరం స్థానికుల విన్నపం మేరకు కాలనీ వాసులకు ఇబ్బందికరంగా పరిణమించిన గేదెల కొట్టాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గేదెల కొట్టాలను జనావాసాలకు దూరంగా ఏర్పాటు చేసుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా యజమానులు తగు జాగ్రత్తలు వహించాలని ఆయన సూచించారు. లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించి ఆయన గేదెల కొట్టం యజమానులకు నోటీసులను జారీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ వెంట ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ సుకృతారెడ్డి, టీఆర్ఎస్ నాయకులు బండి సతీష్‌గౌడ్, నర్సింహ ఉన్నారు.

గేదెల కొట్టాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి

రజక వృత్తిదారులకు అధునాతన యంత్రాలు

● ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్

రజకుల దోభీఘాట్‌ను పరిశీలిస్తున్న ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, తదితరులు

ఉప్పల్ : ఉప్పల్ నియోజకవర్గంలో రజక వృత్తిదారులకు ప్రభుత్వం నుంచి అధునాతన యంత్రాలు అందజేస్తామని తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం ఆయన చిలుకానగర్ డివిజన్‌లో రజకుల దోభీఘాట్‌ను సందర్శించారు. ఆయనతో పాటు చిలుకానగర్ డివిజన్, ఉప్పల్ డివిజన్ల కార్పొరేటర్లు గోపు సరస్వతి, మేకల అనలారెడ్డిలు సందర్శించారు. ఈ సందర్భంగా తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ చిలుకానగర్ డివిజన్‌లో రజకులు దుస్తులు శుభ్రం చేసేందుకు అధానాతన యంత్రాలను అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు గోపు సదానంద్, రజకసంఘం నాయకులు రాములు, ఉప్పల్ సర్కిల్ శానిటరీ సూపర్‌వైజర్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సమ్మేళనం సదస్సును విజయవంతం చేయండి

● ఆమ్ ఆద్మీ పార్టీ

సదస్సు పోస్టర్‌ను విడుదల చేస్తున్న నాయకులు

ఉప్పల్ : ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 9న నిర్వహించ తలపెట్టిన రైతు సమ్మేళన సదస్సును విజయవంతం చేయాలని ఆ పార్టీ తెలంగాణ అధికార ప్రతినిధి సుదర్శన్ భారత్ పిలుపునిచ్చారు. బుదవారం ఉప్పల్‌లోని పార్టీ కార్యాలయంలో సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రైతులు విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటున్నప్పటికీ కేంద్రంలో ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బొమ్మ వెంకటేశ్వర్లు, బి.మహేందర్‌నాయక్, మాడూరు సుధాకర్, రవి, బిక్షపతి, కృష్ణమూర్తి, సాయికిరణ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

గాయత్రి హిల్స్ సంక్షేమ సంఘం

నూతన కార్యవర్గం ఎన్నిక

జడ్పీటీసీ మంద సంజీవరెడ్డికి వినతిపత్రం సమర్పిస్తున్న గాయత్రిహిల్స్ సంక్షేమ సంఘ ప్రతినిధులు

బోడుప్పల్: బోడుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని గాయత్రిహిల్స్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. ఈ సంఘం అధ్యక్షుడిగా కందాడి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పబ్బాల సుభాష్, కోశాధికారిగా ఆకుల రామకృష్ణ, ఉపాధ్యక్షుడిగా కె. వెంకట్‌రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శులుగా ఎ.రాజేంద్రప్రసాద్, కె.విక్రమ్‌లతో పాటు ప్యాట్రన్‌గా కెర్నల్ జాబ్, సలహాదారుడిగా డాక్టర్ కందుల విజయ్‌కుమార్, మరో 7మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం సంఘం సభ్యులు జడ్పీటీసీ మంద సంజీవరెడ్డిని కలిసి తమ కాలనీ సమస్యల పరిష్కారానికి తగిన సహకారాన్ని అందించాలని కోరారు.

కుషాయిగూడలో బాలుడి అదృశ్యం

అదృశ్యమైన బాలుడు అదిల్(ఫైల్ ఫొటో)

ఏఎస్‌రావునగర్: ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ బాలుడు అదృశ్యమైన సంఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. హెచ్‌బి కాలనీ వెంకటేశ్వరనగర్‌కు చెందిన ఎండీ ఇబ్రహీం కుమారుడు ఎండీ అదిల్(13) స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. కాగా ఉదయం 8గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన అదిల్ తిరిగి రాలేదు. దీంతో కుటుంబసభ్యులు పాఠశాలతో పాటు, బంధు మిత్రుల ఇళ్లలో వాకబు చేసినా ఫలితం లేకపోవడంతో చేసేదిలేక సాయంత్రం కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. బాలుడి ఆచూకీ తెలిసిన వారు కుషాయిగూడ పోలీసులను సంప్రదించాలని ఇన్‌స్పెక్టర్ కే.చంద్రశేఖర్ తెలిపారు.

Hello Andhra Jyothi
హలో.. ఆంధ్రజ్యోతి
మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ కింది నెంబర్లలో సంప్రదించండి.
- హిమాయత్‌నగర్- 9985406882
- అఫ్జల్‌గంజ్ -9985499090
- బర్కత్‌పుర- 9391109283
- నాంపల్లి - 9885034776

ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

బషీర్‌బాగ్ రోడ్‌లో ఫుట్‌పాత్‌పై ఉన్న వ్యాపార ప్రకటన బోర్డులను తొలగిస్తున్న సిబ్బంది-హిమాయత్‌నగర్‌లో గణపతి విగ్రహాలను తరలిస్తున్న దృశ్యం

హిమాయత్‌నగర్: జీహెచ్‌ఎంసీ సర్కిల్-16 పరిధిలోని హిమాయత్‌నగర్ డివిజన్‌లోని హిమాయత్ నగర్, బషీర్‌బాగ్, నారాయణగూడ మెయిన్ రోడ్లలో ఫుట్‌పాత్‌లు ఆక్రమించి వ్యాపారం నిర్వహిస్తున్న వాణిజ్య సంస్థలపై జీహెచ్‌ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు ఉక్కుపాదం మోపారు. 'ఆంధ్రజ్యోతి దినపత్రిక' అబిడ్స్ జోన్‌లో 'ఆక్రమిస్తున్నారు..అద్దెకిస్తున్నారు' అనే శీర్షికతో మంగళవారం ప్రచురితమైన కథనానికి జీహెచ్‌ఎంసీ అధికారులు స్పందించారు. ఇందులో భాగంగా బుధవారం టౌన్‌ప్లానింగ్ అధికారి ఉమ ఆధ్వర్యంలో హిమాయత్‌నగర్ మెయిన్, బషీర్‌బాగ్‌లలో ఫుట్‌పాత్‌లు ఆక్రమించి వ్యాపారం చేస్తున్న వ్యాపార సంస్థల మడిగెలను తొలగించారు. హిమాయత్‌నగర్‌లో రోడ్డుపై వినాయక విగ్రహాలు పెట్టి వ్యాపారం చేస్తున్న వ్యాపారులతో విగ్రహాలను రోడ్డు నుంచి తొలగించి ఫుట్‌పాత్‌పై పెట్టించారు. చైనీస్ ఫాస్ట్‌ఫుడ్‌కు సంబంధించిన వస్తువులను తొలగించారు.

ఇలా అనేక ఫుట్‌పాత్ ఆక్రమణలను అధికారులు ఈ సందర్భంగా తొలగించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీపీవో ఉమ మాట్లాడుతూ ఫుట్‌పాత్‌లు అక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యాపారులను హెచ్చరించినట్లు తెలిపారు.

● హరితహారం

అబిడ్స్‌లోని స్టాన్లీ జూనియర్, డిగ్రీ మరియు పీజీ కాలేజీలో బుధవారం నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో పాల్గొన్న హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, గన్‌ఫౌండ్రీ డివిజన్ కార్పొరేటర్ మమతా సంతోష్‌గుప్తా, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

-అఫ్జల్‌గంజ్

నూతన కార్యవర్గం

తెలంగాణ వైద్య విదాన పరిషత్ నూతన కార్యవర్గం ఎన్నికైంది. పరిషత్ ఛైర్మన్‌గా పి. శ్రీనివాస్, కోఛైర్మన్‌గా అహ్మద్ అబూ, జి. సంజీవ, కన్వీనర్ జి. లక్ష్మయ్య, కోశాధికారి పి. వెంకటేశ్వర్లు, ఎం. సాంబయ్యలు నూతనంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షుడు ఎండి. షబ్బీర్ అహ్మద్ అభినందించారు.

- అఫ్జల్‌గంజ్

ప్రేమ్‌సింగ్ రాథోడ్‌కు సన్మానం

తెలంగాణ మూసీ రివర్ డెవలప్‌మెంట్ ఫ్రంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ప్రేమ్‌సింగ్ రాథోడ్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బుధవారం బీజేపీ బేగంబజార్ డివిజన్ సీనియర్ నాయకుడు బోయిని వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజేష్ కరువ తదితరులు పాల్గొన్నారు -అఫ్జల్‌గంజ్

గణపతి ఉత్సవాలకు పటిష్ఠ బందోబస్తు

● సీఐ మధుకర్ స్వామి

నాంపల్లి: వినాయక ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని హబీబ్‌నగర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ మధుకర్ స్వామి కోరారు. అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మెపుతామని హెచ్చరించారు. బుధవారం సేవక్‌నగర్ బస్తీలో గణేశ్, బక్రీద్ ఉత్సవాల సందర్భంగా కమ్యూనిటీ పోలీసింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నవరాత్రోత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రజలు కూడా వదంతలను నమ్మవద్దని, ప్రతీ ఒక్కరూ పోలీసులకు పూర్తిగా సహకరించాలని కోరారు. వినాయక మండపాల నిర్వాహకులు ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలు,. మార్గదర్శకాలను పాటించాలని కోరారు. ముఖ్యంగా మండపాల వద్ద ఇద్దరు వ్యక్తులు నిరంతరం ఉండాలి, పటిష్ఠంగా ఉన్న వైర్లను వాడాలి, అలానే అగ్ని ప్రమాదాలు వంటివి జరగకుండా చూసుకోవాలని కోరారు. అనుమానాస్పంద వ్యక్తులు కనిపిస్తే చాలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు విజయకృష్ణ, బస్తీవాసులు పాల్గొన్నారు.

ముగ్గురు రౌడీ షీటర్ల బైండోవర్

నాంపల్లి: వినాయక ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా.. శాంతయుత పరిస్థితుల కల్పించేందుకు ముందు జాగ్రత్త చర్యలకు హబీబ్‌నగర్ పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో పలువురు నేరగాళ్లను అరెస్టు చేసి బైండోవర్ చేశారు. రౌడీషీటర్లు మహమ్మద్ సాధిఖ్ (27) మహమ్మద్ హనీఫ్ (49) ఎం. హనీఫ్ (45)లను అదుపులోకి తీసుకుని మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. శాంతిని భంగ పరిచే శక్తులను ఎట్టిపరిస్థితుల్లో కూడా ఉపేక్షించేదిలేదని హబీబ్‌నగర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ పి.మధుకర్ స్వామి హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీ సులకు ప్రజలు సహ కరించాలన్నారు.

● రాందేవ్ బాబా విశాల్ శోభాయాత్ర

జయబాబా రాందేవ్ రాజస్థానీ మిత్ర మండల్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన రాందేవ్ బాబా విశాల్ శోభాయాత్రలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్. భగవంత్‌రావు, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నందకిశోర్ వ్యాస్, కార్పొరేటర్లు మమతాగుప్తా, పరమేశ్వరీ సింగ్, బేగంబజార్ డివిజన్ అధ్యక్షుడు రాజు సింగ్, బీజేపీ నాయకులు కె. ఉదయభాస్కర్‌రావు పాల్గొన్నారు.

-అఫ్జల్‌గంజ్

'ఫుట్‌పాత్‌లు ఆక్రమిస్తే చర్యలు'

అఫ్జల్‌గంజ్: గోషామహల్‌లో ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని అధికారులు బుధవారం చేపట్టారు. రోడ్డులో పాదచారులకు ఇబ్బందులు కలుగకుండా ఫుట్‌పాత్‌పై వెలిసిన పలు వ్యాపారాలు, డబ్బాలను జేసీబీ సహాయంతో తొలగించారు.ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

ఉస్మానియా ఆస్పత్రి ఓపీ విభాగంలో .. రోగులకు అందే వైద్యసేవలు

అఫ్జల్‌గంజ్: రాష్ట్రంలో నిరుపేద రోగులకు పేరుప్రఖ్యాతలు గాంచిన ఉస్మానియా ఆస్పత్రికి ప్రతిరోజు వెయ్యినుంచి 2వేల వరకు రోగులు వస్తుంటారు. అయితే ఇంత రద్దీగా ఉన్న ఈ ఆస్పత్రిలో ఏఏ విభాగాల్లో ఏఏ రోజు వైద్యసేవలు అందుతాయో గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన రోగులకు తెలియక అయోమయపడుతుంటారు. అయితే వారికి ఏఏ వార్డులో ఎక్కడ చికిత్సలు అందుతాయో అనే వివరాలను ఆంధ్రజ్యోతి సమాచారాన్ని అందిస్తుంది. ప్రతిరోజు ఉదయం 9గం.లనుంచి మధ్యాహ్నం 12గం.లవరకు ఓపి విభాగం సేవలందుతాయి. సిటీ సర్జరీ మాత్రం సోమవారంనుంచి శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 12గం.లనుంచి 1గంటవరకు ఉంటుంది. ఓపికి వచ్చే రోగుల వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఓపి భవనంలోనే నిర్వహిస్తారు.

హెచ్‌ఓడీ విభాగం	రూం నెం.	ఓపీచూసే వారం	హెచ్‌ఓడీ పేరు
జనరల్ మెడిసిన్	217, 218	సోమవారం నుంచి శనివారం వరకు	డా.ఎస్.మనోహర్
కార్డియాలజీ	208	సోమవారం నుంచి శనివారం వరకు	డా.వైవి.సుబ్బారెడ్డి
ఎడ్రోకానాలజీ	221	సోమ, మంగళ, గురు, శుక్ర	డా.జయంతి రమేశ్
నెఫ్రాలజీ, మెడికల్ గ్యాస్ట్రో	227	మంగళ, శుక్ర, శని	డా.మనిషాసహాయ్, డా.పాండురంగారావు
ఎంట్రాలజీ	221, 227	సోమ, బుధ, గురు, శని	
డెర్మటాలజీ	222	సోమవారం నుంచి శనివారం వరకు	
ఆప్తమాలజీ	215	సోమవారం నుంచి శనివారం వరకు (మంగళ, శుక్రవారాల్లో ఆపరేషన్లు ఉంటాయి)	
న్యూరాలజీ	213	సోమ, మంగళ, గురు, శుక్ర	డా.శ్రీరంగలక్ష్మి
పీడియాట్రిక్స్	22/బి	సోమవారం నుంచి శనివారం వరకు	
జనరల్ సర్జరీ	206	సోమవారం నుంచి శనివారం వరకు	డా.బి.నాగేందర్
న్యూరో సర్జరీ	214	సోమ, మంగళ, గురు, శుక్ర	డా.ప్రేమ్‌జిత్‌రాయ్
సిటి సర్జరీ	208	సోమవారం నుంచి శనివారం వరకు	డా.మార్కండేయశర్మ
ఆర్థోపెడిక్స్	124, 125	సోమవారం నుంచి శనివారం వరకు	డా.జిఇఎస్.మూర్తి
ప్లాస్టిక్ సర్జరీ	202	సోమవారం నుంచి..శని	డా.నాగప్రసాద్,